Ar 0003 439

సంపుటము – III A
నెం. 3

12 మార్చి, 1999
శుక్రవారము,
శక సం. 1920,
ఫాల్గుణం – 21.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు
అధికార నివేదిక
విషయ సూచిక

		పేజీ నెం.
1.	సభా కార్యక్రమము : — వాయిదా తీర్మానముల అనుమతి గురించి	289 –
2.	ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు	291
3.	స్వల్ప వ్యవధి ప్రశ్న	357
4.	జీరో అవర్	365
5.	1999–2000 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన – ఎనిమిదవ రోజు. అభ్యర్థన నెం. XX – వైద్య, ఆరోగ్య సేవలు (ప్రతిపాదించబడినవి)	381
6.	అనధికార తీర్మానము : భూ సంస్కరణల చట్టానికి సవరణ గురించి (కొనసాగింపు)	392
7.	సభా కార్యక్రమము	400

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1999.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యువమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బుచ్చయ్య చౌదరి
		శ్రీ కె. జయరాం
		శ్రీ కరణం రామచంద్రరావు
		శ్రీ బషీరుద్దిన్ బాబూఖాన్
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ పి. వెంకటేశన్
కార్యదర్శి	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
పంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
		శ్రీ కె. తుల్జానందసింగ్
ఉప కార్యదర్శులు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
పహోయు కార్యదర్శులు	:	శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
		శ్రీ పి. కాశిరాజు
		శ్రీ కె. హరివారాయణరావు
		శ్రీ పి. వెంకటరామారావు
		శ్రీ ఎం.ఎ. సిద్దిఖీ
		శ్రీ ఎస్.ఆర్.పి. వర్మరాజు
		శ్రీ బి. పద్మారెడ్డి
		శ్రీ మహమ్మద్ దావూద్ అలీ
		శ్రీ జి.ఎస్. గోపాలకృష్ణ
		శ్రీ జి. నారాయణరెడ్డి
		శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి
		శ్రీమతి బి. కనకరామలక్ష్మి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ ఎస్. రాజ సదారామ్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్పులు
అధికార నివేదిక
పదవ శాసనసభ
(పదహారవ సమావేశము : పదిహేడవ రోజు)

శుక్రవారము, మార్చి 12, 1999.

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)
(గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

సభా కార్యక్రమము:
వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(ప్రతిపక్ష పార్టీలకు చెందిన గౌరవ సభ్యులందరు వారి, వారి స్థానాలలో నిలబడి, వారు ఇచ్చిన వాయిదా తీర్మానాలపై మాట్లాడడానికి ప్రయత్నించారు.)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- అధ్యక్ష, ఇవాళ రళీతుల పైన అత్యాచారాలు జరుగుతున్నాయి. వాళ్ల పరిస్థితి చాలా హీనంగా వున్నది.

Mr. Speaker:- I have received four adjournment motion notices.

The first Adjournment motion given notice of by Sri P. Nageswara Rao, Sri Ch. Rajeswara Rao, Sri Vanka Satyanarayana, Sri K. Subba Raju, Sri K. Ramakrishna, Sri D. China Mallaiah, Sri Ch. Vittal Reddy, Sri G. Yadagiri Reddy, Sri M. Anjaneyulu, Sri V. Abbayya and Sri U. Narayana Rao, with regard to the day-to-day robberies in trains and buses in the State, especially in three Express trains on Wednesday and Thursday in Tenali area, has been disallowed.

They can discuss tomorrow, as Home demands are coming up for discussion. Or if they want to discuss separately, they may give notice.

The second adjournment motion given notice of by Smt. N. Lakshmiparvathi with regard to the luring the women trainees of V.D.O. Training Centre by the Chief Inspector in-charge, Matron to satisfy the desires of Principal to attract them with gifts etc., at Samalkot near Kakinada Town, has been disallowed.

Please come in other form.

The third adjournment motion given notice of Sri N. Raghava Reddy, Sri Ch. Raji Reddy, Sri Jakka Venkaiah, Sri M.A. Gafoor, Sri N. Narsimha Reddy, Sri N. Ramchan Rao, Smt. P. Bharathi, Sri D. Rajagopal, Sri S. Venkata Veeraiah, Sri Kunja Bojji, Sri K. Ramulu, Sri J. Ranga Reddy and Sri T. Chenchaiah, with regard to the attack of Sri Gopal, a dalit person who went to see a movie by the upper caste people in Toleru Village, Dhanwada Mandal in Mahboobnagar district, has been disallowed.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు చర్చ చేయవద్దు. వేరే నోటీసు యివ్వవచ్చు. 22 వేయమన్నారు. వేస్తాను.

The fourth adjournment motion given notice of by Sri P. Janardhan Reddy, Sri Gade Venkat reddy, Sri J.C. Diwakar Reddy, Sri M. Kodanda Reddy, Sri Kanna Lakshminarayana, Sri K. Rambhupal Reddy, Sri D.S. Redya Naik, Dr. D.L. Ravindra Reddy, Sri M. Sashidhar Reddy, Sri D. Nagendar, Sri T. Jeevan Reddy, Sri N. Varadarajulu Reddy, Sri R. Damodar Reddy, Sri R. Venkat Reddy, Sri E. Pratap Reddy, Sri S. Sambaiah, Sri N. Venkata Rama Raju, Sri M. Narayana Reddy, Sri M. Sikhamani Smt. K. Jyothi Devi, Sri G. Muddukrishnama Naidu, Sri D. Rajasekhar, Sri Kothakota Prakash Reddy, Sri T.S.L. Naickar and Sri P. Indra Reddy, with regard to the R.T.C. Drivers' recruitment for filling up of the backlog posts by accepting kick-backs, has been disallowed.

అనుమతి గురించి;

Please come in other form. You give notice. I will try to adjust.

(Interruptions)

Today we will takeup Irrigation demands. You discuss whenever transport Demands come. Or if you want to give notice, you may give. We will allow.

శ్రీ పి; జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):– అధ్యక్షా, 304 క్రింద ఇస్తారా?

మిస్టర్ స్పీకర్:– ఒకె; మీరు అగ్రీ అయితే నాకు అబ్జక్షన్ లేదు; నిన్నటి నుంచే 304లు పోస్ట్‌పోన్ అవుతూ వస్తూన్నాయి;

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):– అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:– మీరు నోటీసు యివ్వండి. నేను ఎలా చేస్తాను. జీరో అవర్‌లో రెయిజ్ చేయండి. ఇప్పుడు కాదు. లేకపోతే 304 యివ్వండి.

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

సాగునీటి పథకాలకు నాబార్డ్ సహాయం

161–

*4644– శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి):– సర్వశ్రీ జి. వీరశివారెడ్డి (కనుమాపురం), పాటూరు రామయ్య (నిడుమోలు), ఎన్. రామమోహనరావు (మంగళగిరి) శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి), సర్వశ్రీ జక్కా వేంకయ్య (అల్లూరు), ఎస్.వి.సిహెచ్. అప్పల నాయుడు (బొబ్బిలి), పంతల రామచంద్రారెడ్డి (పాయిలపాడు), జి. గోవర్ధన్ (కామారెడ్డి), శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచనపూడి), శ్రీ జి. విజయ రామారావు (గడ్వాల):– పెద్దతరహా, మధ్య తరహా సాగునీటిపారుదల సంస్థల ద్వారా దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని అసంపూర్తిగా వున్న సాగునీటి పథకాలను పూర్తి చేయుటకు నాబార్డ్ ఏదైనా సహాయాన్ని అందిస్తోందా;

(ఱ) అయినచో, జిల్లాలవారీగా, పనులవారీగా అందగల సహాయ మొత్తం ఎంత?

భారీ, మధ్య తరహా సాగునీటిశాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):– (అ) అవునండీ. 1995, ఏప్రిల్ నుండి 'నాబార్డు' సహాయం అందడం ప్రారంభమయింది.

(ఱ) వివరాలను సభా సమక్షంలో వుంచడమయింది.

నాబార్డు – ఆర్.ఐ.డి.ఎఫ్ – I క్రింద మంజూరైన పథకాలు

రూ.లక్షలలో

చరుస సంఖ్య.	ప్రాజెక్టు పేరు.	రంగం.	సవరించిన ధర.	నాబార్డు సహాయం.	ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వాటా.	ఆయకట్టు (హెక్టార్లలో)
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
	<u>విశాఖపట్టణం జిల్లా</u>					
1.	అడ్డరోవగెడ్డ	చిన్నతరహా	18.54	14.60	3.94	49
2.	గుండుబోడుగెడ్డ	డిటో	55.90	19.65	36.25	90
3.	కాములగెడ్డ	డిటో	21.00	21.09	0.00	127
4.	కాముగెడ్డ	డిటో	35.90	16.75	19.15	127
5.	జాజిగెడ్డ	డిటో	73.59	57.27	16.32	259
	<u>విజయనగరం జిల్లా</u>					
6.	రోవగెడ్డ	డిటో	46.84	27.00	19.84	74
7.	వెంగళరాయసాగరం	మధ్యతరహా	2793.83	2415.00	378.83	10000
8.	ఆంధ్ర	డిటో	2618.68	1733.00	885.68	3816
	<u>శ్రీకాకుళం జిల్లా</u>					
9.	డబరసింగిగెడ్డ	చిన్నతరహా	64.65	89.54	0.00	400
10.	కరింగడల	డిటో	378.72	531.18	0.00	1141

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
	ప్రకాశం జిల్లా					
11.	మూసి అనకట్ట	డిటో	52.48	41 48	11.00	488
12.	అడ్డవాగు	డిటో	101.57	56.98	44.59	203
13.	భవనాసి ఎల్.ఐ.ఎస్.	ఎత్తిపోతల పథకం	24.23	13.68	10.55	1538
14.	అడ్డంకి ఎల్.ఐ.ఎస్.	డిటో	12.41	2.04	10.37	812
15.	ఉప్పమగలూర్	డిటో	14.30	6.80	7.50	880
	గుంటూరు జిల్లా					
16.	పిల్లేరువాగు	చిన్నతరహా	55.56	23.78	31.78	232
17.	పులిపాడు ఎల్.ఐ.ఎస్.	ఎత్తిపోతల పథకం	28.94	28.94	0.00	1273
18.	చిత్తగడ్డపాడు ఎల్.ఐ.ఎస్	డిటో	44.29	33.67	10.62	1548
19.	శివపురం ఎల్.ఐ.ఎస్	డిటో	41.88	23.70	18.18	1244
20.	రింగంగుంట్ల ఎల్.ఐ.ఎస్	డిటో	6.03	4.48	1.55	349
21.	అంబాడిపూడి ఎల్.ఐ.ఎస్	డిటో	17.20	14.70	2.50	535
22.	పుట్లగూడెం ఎల్.ఐ.ఎస్	డిటో	32.37	32.37	0.00	1009
23.	బలుసుపాడు ఎల్.ఐ.ఎస్	డిటో	15.74	15.74	0.00	375
24.	రవెం ఎల్.ఐ.ఎస్	డిటో	31.00	30.00	1.00	715
25.	పెద్దనంబిపాడు ఎల్.ఐ.ఎప్	డిటో	86.00	58.81	27.19	3547
26.	కొప్పర్రు ఎల్.ఐ.ఎస్	డిటో	96.51	96.51	0.00	1951

(1)	(2)	(3)	(4)	(5)	(3)(6)	(7)
	<u>నెల్లూరు జిల్లా</u>					
27.	బండకిందపల్లి	చిన్నతరహా	10.32	9.36	0.96	70
28.	వీరరెడ్డిపాలెం	డిటో	92.83	44.10	48.73	140
	<u>అనంతపురంజిల్లా</u>					
29.	పాపాగ్ని నది	డిటో	1828.60	939.30	889.30	1700
30.	యోగి వేమన రిజర్వాయరు ప్రాజెక్టు	మధ్య తరహా	4281.15	2321.25	1959.90	5213
	<u>కడప జిల్లా</u>					
31.	బొక్కిసేరు	చిన్నతరహా	85.00	94.80	0.00	220
32.	కారేటివాగు	డిటో	144.00	99.14	44.86	840
33.	తాండ్రశిలవాగు	డిటో	222.97	104.32	118.65	370
34.	ముగ్గవంక	మధ్యతరహా	2175.64	1749.00	429.64	5200
	<u>చిత్తూరుజిల్లా</u>					
35.	పాలెంవంక	చిన్నతరహా	48.26	22.17	26.00	400
36.	మునుగువంక	డిటో	106.99	43.94	63.05	219
37.	వేపనపల్లినది	డిటో	92.77	50.03	42.74	121
	<u>కర్నూలుజిల్లా</u>					
38.	శరణాంవంక	డిటో	83.90	33.17	50.73	152
39.	వరదరాజస్వామిగుడి	మధ్య తరహా	2200.03	1204.50	995.53	5351

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
	అదిలాబాద్‌జిల్లా					
40.	సోనాపూర్	చిన్నతరహా	21.97	10.00	11.97	385
41.	బురేడిగూడెం	డిట్టో	80.00	55.00	25.00	132
42.	చెలమలవాగు	మధ్యతరహా	2597.20	1323.00	1274.20	2429
43.	వట్టివాగు	డిట్టో	4108.00	2713.50	1394.50	3926
44.	సాల్నాం	డిట్టో	1168.27	915.00	253.27	9716
	కమ్మంజిల్లా					
45.	టీరిపల్లి	చిన్నతరహా	938.33	579.66	358.87	800
46.	ఎర్రగుంటపాడు	డిట్టో	31.50	20.75	10.75	45
47.	చెవుమాదవరం ఎల్.ఐ.ఎస్	ఎత్తిపోతల పథకం	148.70	32.00	116.70	2064
48.	తరిపేరు	మధ్య తరహా	2053.86	1559.00	494.86	10000
	కరీంనగర్‌జిల్లా					
49.	పెద్దవాగు	చిన్నతరహా	85.41	90.00	0.00	600
50.	రంగాపురం స్కీమ్	డిట్టో	36.96	36.96	0.00	606
51.	పెద్ద చెరువు	డిట్టో	20.79	9.00	11.79	138
52.	వంగర	డిట్టో	12.90	12.75	0.15	121
	మెదక్‌జిల్లా					
53.	హల్దివాగు	చిన్నతరహా	97.42	64.92	32.50	1174
54.	ఎర్రన్నవాగు	డిట్టో	21.40	15.75	5.65	162

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
	మహబూబ్‌నగర్‌జిల్లా					
55.	చిన్‌కోడ్	చిన్నతరహా	33.04	33.04	0.00	89
56.	దేశాయిచెరువు	డిటో	53.64	34.50	19.14	95
	నల్గొండజిల్లా					
57.	పెద్దవాగు	డిటో	1009.00	521.46	487.54	1000
58.	కొండభీమన్నపల్లి	డిటో	44.00	32.00	12.00	162
59.	ముసుగోడువాగు	డిటో	24.87	18.40	6.47	80
	నిజామాబాదుజిల్లా					
60.	కళ్యాణివాగు	పెద్దతరహా	550.70	387.00	163.70	2570
61.	గుజ్జలవాగు	చిన్నతరహా	264.85	112.00	152.85	70
62.	పొతంగల్‌వాగు	డిటో	61.74	27.00	34.74	425
63.	సింగితమ్	పెద్దతరహా	434.30	331.00	103.30	2570
64.	గుండ్లవాగు	చిన్నతరహా	13.54	8.54	5.00	95
65.	లక్ష్మిసాగర్	డిటో	28.93	32.54	0.00	350
66.	కుప్పకంటి	డిటో	118.55	110.00	8.55	410
67.	కొలాస్‌నాలా	మధ్య తరహా	2848.90	1419.00	1429.00	3645
	రంగారెడ్డిజిల్లా					
68.	రవలపల్లి	చిన్నతరహా	83.84	39.13	44.71	160
69.	సర్పనపల్లి	డిటో	54.70	41.39	13.31	162
	మొత్తం:		35188.02	22708.13	12724.64	97058

నాబార్డు – ఆర్.ఐ.డి.ఎఫ్ – II క్రింద మంజూరైన పథకాలు

వరుస సంఖ్య	ప్రాజెక్టు పేరు	రంగం	సవరించిన ధర	నాబార్డు సహాయం	ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వాటా	ఆయకట్టు (హెక్టార్లలో)
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
	విశాఖపట్టణంజిల్లా					
1.	శేషుగెడ్డ రిజర్వాయర్	చిన్నతరహా	126.81	114.13	12.68	200
	విజయనగరంజిల్లా					
2.	వరహాలగెడ్డ (కృష్ణానగర్)	డిటో	264.43	237.99	26.44	360
3.	తిరుమలగెడ్డ	డిటో	160.35	144.31	16.04	219
	శ్రీకాకుళంజిల్లా					
4.	వంశధార ప్రాజెక్టు	పెద్దతరహా	3397.91	2000.00	1397.91	8094
	ప్రకాశంజిల్లా					
5.	రాళ్లపాడు	మధ్య తరహా	2300.00	1930.00	370.00	7518
6.	మెపాడు	డిటో	518.00	466.20	51.80	5000
	తూర్పుగోదావరి జిల్లా					
7.	సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజి	పెద్దతరహా	900.00	810.00	90.00	404848
8.	కోరింగ రెగ్యులేటర్	డిటో	100.00	90.00	10.00	9312

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
9.	జి.డబ్ల్యు.డెల్టా సిస్టం	పెద్దతరహా	1183.70	1065.33	118.37	210770
10.	గన్నవరం అక్వీడెక్ట్	డిటో	2769.00	1716.00	1053.00	18211
	<u>గుంటూరుజిల్లా</u>					
11.	పోతర్లంక	డిటో	221.00	135.50	85.50	2024
	<u>నెల్లూరుజిల్లా</u>					
12.	నక్కలగండి రిజర్వాయర్	చిన్నతరహా	372.16	180.00	192.16	485
13.	గొడ్డేరు ఆనకట్ట		150.00	135.00	15.00	1202
14.	లింగన్న పాలెం	డిటో	51.38	46.24	5.14	146
	<u>అనంతపురంజిల్లా</u>					
15.	టిబిపి క్రింద హెచ్.ఎల్.ఎమ్.సి	పెద్ద తరహా	550.00	276.00	274.00	1567
16.	టిబిపి క్రింద జీబీసి	డిటో	623.00	223.00	402.00	7514
17.	టిబిసి-హెచ్.ఎల్.సి 1,2వ దశ	డిటో	3405.00	1935.00	1470.00	11177
	<u>కడపజిల్లా</u>					
18.	లోయర్ సగిలేరు	మధ్య తరహా	830.00	747.00	883.00	4757
19.	రెడ్డిపల్లి	చిన్నతరహా	87.34	78.79	8.75	150
20.	సంచేరియా	డిటో	90.32	81.29	9.03	200
21.	అప్పర్ సగిలేరు	మధ్య తరహా	166.00	149.00	17.00	2187

చిత్తూరుజిల్లా

22·	నంజెర్లవాగు	చిన్నతరహా	135·00	121·50	13·50	315
23·	కంటిమడుగు	డిట్టో	148·15	133·33	14·82	350
24·	గాజులేరు	డిట్టో	98·74	88·87	9·87	168
25·	పెదలిగుండ్లక	డిట్టో	32·40	14·14	18·26	51
26·	కందుకూరు ఫీడరుకాలువ	డిట్టో	133·40	120·06	13·34	489
27·	సాకిరేవుల వంక	డిట్టో	43·20	23·46	19·74	60
28·	పెదవంక	డిట్టో	60·00	54·00	6·00	114
29·	పి·టి·ఎం·ముదమూర్	డిట్టో	38·12	29·70	8·24	46
30·	మన్నారవంక	డిట్టో	120·00	108·00	12·00	160

అదిలాబాదుజిల్లా

31·	పోచమ్మకుంట	చిన్నతరహా	23·35	20·50	2·85	41
32·	రాల్లపాడు	డిట్టో	24·95	21·90	3·05	43
33·	కన్నేరుగాన్	డిట్టో	19·90	14·95	4·95	41
34·	పల్లవొర్రి	డిట్టో	64·80	58·32	6·48	138
35·	నోనాపూరి	డిట్టో	24·82	22·02	2·80	40
36·	స్వర్ణ	మధ్య తరహా	300·00	196·00	104·00	3621
37·	పాపన్నచెరువు	చిన్నతరహా	50·76	45·68	5·08	71
38·	చింతల బొర్రి	డిట్టో	157·27	139·17	18·10	243

ఖమ్మంజిల్లా

39·	చిన్నపాలవొర్రి	డిట్టో	21·00	18·90	2·10	41
40·	సుద్దరువు	డిట్టో	78·25	70·42	7·83	124
41·	మల్లెతోట	డిట్టో	86·57	78·00	8·57	210
42·	గుబ్బతోగు	డిట్టో	150·00	135·00	15·00	283
43·	బుగ్గవాగు	డిట్టో	98·00	88·20	9·80	140
44·	చింతలచెరువు	డిట్టో	170·00	153·00	17·00	509
45·	చింతలగండివాగు	డిట్టో	54·4	48·96	5·44	92

కరీంనగర్‌జిల్లా

46.	బొమ్మెన	చిన్నతరహా	420.00	323.97	96.03	980
47.	నక్కవాగు	డిటో	303.60	173.83	129.77	425

మెదక్‌జిల్లా

48.	బొల్లారం మతడి	మధ్యతరహా	115.80	104.22	11.58	1219
49.	బుగ్గరమన్నచెరువు	చిన్నతరహా	28.50	20.50	8.00	53
50.	లింగాపూర్	డిటో	40.00	36.00	4.00	61
51.	ఈరచెరువు	డిటో	130.00	117.00	13.00	204

మహబూబ్‌నగర్‌జిల్లా

52.	యర్రగట్టువాగు	డిటో	56.20	38.65	17.55	73
53.	ధ్యమరంవాగు	డిటో	132.35	119.12	13.23	180
54.	అమర్ని చెరువు	డిటో	91.00	82.00	9.00	130
55.	బెక్కమ్	డిటో	195.00	175.50	19.50	520
56.	కోయిలసాగర్	మధ్య తరహా	285.98	171.31	114.67	4856
57.	రుద్రసముద్రం	చిన్నతరహా	20.10	18.09	2.01	92
58.	ప్రియదర్శిని జూరాలప్రాజెక్ట్	పెద్దతరహా	2692.00	1615.46	1076.54	20620

నల్గొండజిల్లా

59.	దిండి	మధ్య తరహా	541.60	486.54	54.06	6210
60.	పోతలమడుగు	చిన్నతరహా	75.00	67.50	7.50	105
61.	ఎలమలమంద	డిటో	40.00	36.00	4.00	80
62.	గుర్రంబోడు ఎల్.ఐ.ఎస్	ఎపిఎస్ఐడిసి	236.00	212.40	23.60	1088
63.	భీమలింగం	చిన్నతరహా	91.52	82.37	9.15	222
64.	కంగలవాగు	డిటో	380.00	135.00	245.00	681
65.	బెక్కట్ల	డిటో	94.10	31.50	62.60	92

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
	నిజామాబాద్‌జిల్లా					
66·	పతాదివాగు	చిన్నతరహా	145·00	130·50	14·50	350
67·	లింగంపల్లి	డిటో	21·21	17·29	3·92	50
68·	సిద్దంపుటివాగు	డిటో	57·10	51·39	5·71	110
69·	రామడవాగు	మధ్య తరహా	30·00	75·00	55·00	2025
	రంగారెడ్డిజిల్లా					
70·	కోటిపల్లివాగు	డిటో	222·00	149·79	70·21	3723
71·	తల్లండుగువాగు	చిన్నతరహా	39·52	33·30	6·22	50
72·	కుమ్మరపల్లి	డిటో	48·00	43·20	4·80	68
73·	షాషీర్‌పేటవాగు	డిటో	79·76	27·00	52·76	126
	వరంగల్‌జిల్లా					
74·	వర్ధన్నపేట ఎఫ్·డి·పథకం	డిటో	155·60	139·83	15·77	889
75·	పాకాల చెరువు	మధ్య తరహా	646·10	577·00	69·10	7363
	పెరశి మొత్తం		27911·72	19656·12	8252·60	755976

నాబార్డు–ఆర్·ఐ·డి·ఎఫ్–III క్రింద మంజూరైన పథకాలు

వరుస సంఖ్య	ప్రాజెక్టు పేరు	రంగం	సవరించిన ధర	నాబార్డు సహాయం	ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వాటా	ఆయకట్టు (హెక్టార్లలో)
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
	కృష్ణాజిల్లా					
1·	దొడ్డదేవరపాడు	ఎపిఎస్ ఐడిసి	25·30	22·77	2·53	89
2·	పొల్నంపల్లి	డిటో	23·96	21·57	2·39	77
3·	మలకాపురం	డిటో	21·34	19·20	2·14	81
4·	పోచవరం–1	డిటో	37·40	33·66	3·74	87
5·	పోచవరం–2	డిటో	11·00	9·90	1·10	28
6·	నందలూరు–1	డిటో	14·80	13·31	1·49	38
7·	సొల్చిరువోలులంక	డిటో	40·70	36·63	4·07	273
8·	కొడపటికలు–2	డిటో	14·30	12·87	5·43	35
	శ్రీకాకుళంజిల్లా					
9·	పెడిగం	మధ్య తరహా	140·00	93·60	46·40	516
	ప్రకాశంజిల్లా					
10·	పాలేరునదిపెడాము వంతెన	చిన్నతరహా	529·00	476·10	52·90	400
11·	పాలేరు	మధ్య తరహా	157·00	94·00	63·00	712
12·	కంభం	డిటో	83·00	72·00	11·00	2046

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
	తూర్పుగోదావరిజిల్లా					
13·	తొర్రిగెడ్డ	మధ్యతరహా	806·00	560·00	246·00	8137
14·	వగల్నాడు	పెద్దతరహా	5446·00	2000·00	3446·00	14165
	పశ్చిమ గోదావరిజిల్లా					
15·	విజయ్‌రాయ్ ఆనకట్ట	మధ్యతరహా	159·00	140·00	19·00	4339
	గుంటూరుజిల్లా					
16·	చాపిడివాగు	చిన్నతరహా	266·03	239·43	26·60	360
17·	రాయపూడి	ఎపిఎస్ ఐడిసి	726·00	653·40	72·60	1903
18·	ఎడుపల్లి	ఎపిఎస్ ఐడిసి	30·00	27·00	3·00	405
	చిత్తూరుజిల్లా					
19·	కుమ్మర పల్లి	చిన్నతరహా	34·30	30·87	3·43	46
20·	బొనమండ వంక	చిన్నతరహా	99·87	89·88	9·99	146
21·	ఎల్లమవంక	చిన్నతరహా	44·90	40·41	4·49	60
22·	మల్లవంక	చిన్నతరహా	57·75	51·98	5·77	88
23·	పావల్లవంక	చిన్నతరహా	23·57	23·57	0·00	220
24·	పెద్దవంక	చిన్నతరహా	35·08	31·57	3·51	52
25·	పెద్దేరు	మధ్యతరహా	574·00	504·66	69·34	1040
26·	ఆలేటికోనవంక	చిన్నతరహా	142·17	127·95	14·22	200
27·	ఎగువపూడి	డిటో	116·70	105·03	11·67	162

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
28.	చింతలవారి	చిన్నతరహా	30.80	27.72	3.08	42
29.	అరపుకోన	డిటో	142.64	128.38	14.26	220
30.	ఆరయి	డిటో	453.15	407.84	45.31	605
	<u>కర్నూలుజిల్లా</u>					
31.	మయలూరు	ఎపిఎస్ ఐడిసి	47.30	42.57	4.73	243
	<u>అదిలాబాద్‌జిల్లా</u>					
32.	వట్టివాగు దశ-2	మధ్య తరహా	2500 00	2375.00	125.00	5989
33.	నంబాల	ఎపిఎస్ ఐడిసి	145.00	130.50	14.50	473
	<u>ఖమ్మంజిల్లా</u>					
34.	పంగిడి	చిన్నతరహా	164.49	148.04	16.45	334
35.	తుమ్మపెంట	ఎపిఎస్ ఐడిసి	107.99	97.19	10.80	832
36.	సిరిపురం	డిటో	106.38	95.74	10.64	313
37	మోటపురం	డిటో	56.66	51.00	5.66	259
38.	కప్పలబంధం	డిటో	158.40	142.56	15.84	405
	<u>కరీంనగర్‌జిల్లా</u>					
39.	మిరపచెరువు	చిన్నతరహా	35.00	31.50	3.50	96
	<u>మెదక్‌జిల్లా</u>					
40.	పెంగలపల్లి	చిన్నతరహా	122.00	109.80	12.20	284

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
41·	ఉజిలంపాడు	మిన్నతరహా	97·13	87·42	9·71	235
42·	పులకుర్తి	ఎపిఎస్ ఐడిసి	95·16	86·55	9·61	
43·	తోర్నాల	డిబో	97·57	87·81	9·76	
44·	అమ్మరబాదు	డిబో	75·01	67·51	7·50	
	<u>మహబూబ్‌నగర్‌జిల్లా</u>					
45·	ముసలపల్లి	ఎపిఎస్ ఐడిసి	160·22	158·40	1·82	539
46·	ముద్మల్	డిబో	450·99	446·48	4·51	1984
47·	గోపాలపురం	డిబో	194·00	192·06	1·94	567
48·	తూరుపుగర్నపాడు	డిబో	29·00	28·71	0 29	101
49·	రాజోలు	డిబో	123·00	121·77	1·23	607
50·	ఉట్కూరు	డిబో	250·97	248·49	2·48	1012
51·	బుదమర్రు	డిబో	77·00	76·23	0 77	219
52·	అమరవింతల	డిబో	490·00	441·00	49·00	1942
53·	కురుమూర్తిస్వామి	ఎపిసి ఐడిసి	850·00	765·00	85·00	1821
54·	కొండదొడ్డి	డిబో	162·00	145·80	16·20	607
	<u>నల్గొండజిల్లా</u>					
55·	ఆసిఫ్‌నహర్	మధ్య తరహా	200·00	74·88	125·12	2901
	<u>నిజామాబాద్‌జిల్లా</u>					
56·	పోచారం	మధ్య తరహా	398·00	284·80	113·20	713
57·	గురజకుంట	మిన్నతరహా	35·25	31·73	3·52	50

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
	రంగారెడ్డిడిల్లా					
58.	మంగలమడుగువాగు	చిన్నతరహా	70.00	63.00	7.00	202
59.	కొర్రివాగు	డిటో	64.98	58.48	6.50	105
60.	పెద్దవాగు	డిటో	71.05	63.95	7.10	113
61.	మ్మెసమ్మవాగు	డిటో	73.18	65.86	7.32	109
	వరంగల్‌కిల్లా					
62.	మరులవాగు	చిన్నతరహా	63.90	57.51	6.39	100
63.	గండికుంట	డిటో	92.00	82.80	9.20	162
	వెరశి మొత్తం:		17950.39	13055.44	4894.95	59889

నాబార్డు–ఆర్.ఐ.డి.ఎఫ్– IV క్రింద మంజూరైన పథకాలు

రూ. లక్షలలో

వరుస సంఖ్య.	ప్రాజెక్టు పేరు.	రంగం.	సవరించిన ధర.	నాబార్డు సహాయం.	ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వాటా.	ఆయకట్టు (హెక్టార్లలో).
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
	కృష్ణాడిల్లా					
1.	సెనగపాడు ఎల్.ఐ.ఎస్	ఎపిఎస్ ఐడిసి	40.23	32.02	8.21	202
2.	వింతలపాడు ఎల్.ఐ.ఎస్	డిటో	85.40	67.45	17.95	202
3.	కాడవటికల్లు ఎల్.ఐ.ఎస్	డిటో	259.30	204.66	54.64	688

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
4·	వెల్మకోటపాలెం ఎల్·ఐ·ఎస్	ఎమిఎస్ ఐడిసి	124·00	98·06	25·94	364
5·	తోటరావులపాడు ఎల్·ఐ·ఎస్	డిట్టో	74·00	58·38	15·62	162
6·	వేములపల్లి–I ఎల్·ఐ·ఎస్	డిట్టో	99·62	78·94	20·68	324
7·	వేములపల్లి–II ఎల్·ఐ·ఎస్	డిట్టో	38·95	30·88	8·07	162
8·	వేములపల్లి–III ఎల్·ఐ·ఎస్	డిట్టో	12·07	9·70	2·37	33
9·	వేములపల్లి–I ఎల్·ఐ·ఎస్	డిట్టో	125·94	99·48	26·46	324
10·	వేములపల్లి ఎల్·ఐ·ఎస్	డిట్టో	86·87	68·96	17·91	243
	<u>విశాఖపట్టణంజిల్లా</u>					
11·	పెద్దేరు	మధ్య తరహా	3507·00	3156·30	350·70	6460
	<u>విజయనగరంజిల్లా</u>					
12·	గొలుసులమెట్ట	చిన్నతరహా	225·00	202·50	22·50	350
13·	ఎదురంపులగెడ్డ	డిట్టో	56·65	50·99	5·66	212
14·	గుర్లగెడ్డ	డిట్టో	400·00	360·00	40·00	1174
	<u>శ్రీకాకుళంజిల్లా</u>					
15·	వంశధార దశ–I (మిగిలిన పనులు)	పెద్దతరహా	3682·00	1600·00	2082·00	8240

(1)	(2)	(3)	(4)	(6)	(7)	
	ప్రకాశంజిల్లా					
16.	తమ్మవరం ఎల్-ఐ-ఎస్	ఎమిఎస్ ఐడిసి	768.00	607.30	160.61	1963
17.	బొడ్డపాడు I & II ఎల్-ఐ-ఎస్	డిట్టో	101.00	80.29	20.71	225
18.	పోలవరం ఎల్-ఐ-ఎస్	డిట్టో	76.00	59.80	16.20	325
19.	తలకొండపాడు ఎల్-ఐ-ఎస్	డిట్టో	57.80	45.67	12.13	145
	తూర్పుగోదావరిజిల్లా					
20.	పేరవరం	పెద్దతరహా	100.00	90.00	10.00	645
21.	సుబ్బారెడ్డిసాగర్	మధ్య తరహా	969.00	695.25	273.75	4005
	పశ్చిమ గోదావరిజిల్లా					
22.	గోస్తానది డ్రెయిన్-కాలువ 11.568 కి.మీ. మండి 33.796 కి.మీ. వరకు	మధ్య తరహా	380	342	38.00	14000
	గుంటూరుజిల్లా					
23.	అమీన్‌పాకొచ్ పాలెం	ఎమిఎస్ ఐడిసి	85.55	66.23	19.32	227
24.	కర్రివాగు ఎల్-ఐ-ఎస్.	డిట్టో	814.03	644.47	169.56	1295
25.	ములకలూరు ఎల్ఐఎస్	డిట్టో	87.00	67.85	19.15	243
26.	ఎలమంద-I	డిట్టో	44.05	34.40	9.65	93
27.	ఎలమంద-II ఎల్ఐఎస్	డిట్టో	43.32	33.66	9.66	109

(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
	చిత్తూరుజిల్లా					
28.	గాజులేరు	చిన్నతరహా	202.90	182.61	20.29	480
	ఖమ్మంజిల్లా					
29.	వేములూర్–II ఎల్ఐఎస్	ఎపిఎస్ ఐడిసి	300.19	237.38	62.81	647
30.	మద్దులమడ	చిన్నతరహా	121.00	108.90	12.10	244
31.	రోలువాగు	డిటో	89.27	80.34	8.93	368
32.	మొండికుంట	డిటో	58.00	52.20	5.80	81
33.	మోతపురం–I ఎల్ఐఎస్	ఎపిఎస్ ఐడిసి	149.57	116.72	32.85	437
34.	ఎరవండి ఎల్.ఐ.ఎస్.	డిటో	306.00	241.24	64.76	729
35.	రామానుజవరం ఎల్ఐఎస్	డిటో	118.00	93.10	24.90	373
	మెదక్‌జిల్లా					
36.	నక్కవాగు మతడి	చన్నతరహా	103.93	93.54	10.39	139
37.	పెదగండి చెరువు	డిటో	51.90	46.71	5.19	80
	మహబూబ్‌నగర్‌జిల్లా					
38.	మహబూబఖాద్ద ముద్దం	ఎపిఎస్ ఐడిసి	60.36	49.81	10.55	283
	వెరశి మొత్తం:		13903.90	10187.88	3716.02	46268

శ్రీమతి వై. సీతాదేవి:– అధ్యక్షా, నాబార్డ్ వాళ్లు రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కోసం ఖర్చు పెట్టడానికి మనకు చాలా ఫండ్స్ యివ్వడం జరుగుతోంది. చాలా వరకు మీడియం ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్‌కు ఎంతో ఉపయోగంగా వుండే ఎన్నోపూర్తికాని స్కీమ్స్ అన్నీ పూర్తి చేయడానికి అవకాశం కలుగుతోంది. కానీ మాకు తెలిసిన విషయం ఏమిటంటే ఈ ఆర్.ఐ.డి.ఎఫ్ వన్, టు, త్రీ పేటన్నిటిలోకూడా ఎక్కువ నిధులు కేటాయించినా కూడా ఈ రోజు వరకు ప్రోగ్రెస్ చాలా తక్కువగా వుందని చెప్పి ప్రభుత్వ దృష్టికి వచ్చింది? దాదాపు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు ఎన్ని పూర్తి చేయగలిగారు? ఎంత ఆయకట్టు స్థిరీకరించగలిగారు? అలాగే మైనర్ ఇరిగేషన్‌లో కూడా ఆయకట్టు ఎంత పొటెన్షియల్ యుటిలిటీకి తేసుకరావడం జరిగింది? తరువాత ఆర్.ఐ.డి.ఎఫ్. టులో వెస్ట్ గోదావరి, ఈస్ట్‌గోదావరి డిస్ట్రిక్ట్‌లలోస్కోప్‌నవచ్చిన తరువాత వారికోసం ప్రత్యేకంగా శాంక్షన్‌చేయడం జరిగింది. ఆ శాంక్షన్‌లో అర్డర్ కాటన్‌బ్యారేజ్‌కి రు. 8 కోట్లో, లేక రు. 10 కోట్లో శాంక్షన్ చేశారు. మరి అసలు ఇంతవరకు ఎజెన్సీ కూడా ఫిక్స్ చేయలేదనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అదే విధంగా గన్నవరం ఆక్విడెక్టు వున్నది. ఆ ఆక్విడెక్టునాలుగు నెలల్లో పూర్తి చేశారు. ఒరిజనల్ ఆక్విడెక్టు నాబార్డు క్రింద రిపేర్స్‌కు ఇచ్చినపుడు ఈ రోజు వరకు ఎజెన్సీ ఫిక్స్‌చేసి దానిని పూర్తి చేయలేకపోతున్నారనేది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వాస్తవంగా అయితే టోటల్ ఎమౌంట్ రు. 147 కోట్లు శాంక్షన్ చేయడం జరిగింది. డౌట్ ఆఫ్ నాబార్డు కాంపొనెంట్ రు. 77 కోట్లు దీనికి మొత్తం ఎంత ఆయకట్టు స్థిరీకరణలోకి 1999వ సంవత్సరం మార్చిలోగా తేసుకవస్తారా? ప్రత్యేకంగా జూరాల ప్రాజెక్టు క్రింద రు. 56 కోట్లు, రు. 47.87 కోట్లు కన్‌స్ట్రక్షన్ ఆఫ్ పేరవరం లిఫ్ట్ ఇరిగేషన్ కోసం యివ్వడం జరిగిందని చెప్పారు. అది ఎప్పుడు మొదలు పెడతారు? రు. 550 కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని చెప్పడం జరిగింది. ఏ, ఏ ప్రాజెక్టులు పూర్తి చేశారు? ఏ విధంగా పూర్తి చేశారనేది మంత్రివర్యులు మాకు ఇచ్చిన డిటెయిల్డ్ నోట్‌లో లేదు. అవి కూడా చెప్పమని వారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఏ, ఏ స్కీములు ఏ, ఏ జిల్లాలో ఇచ్చారని గౌరవ సభ్యులు అడిగారు. జిల్లాల వారీగా మేజర్ ఇరిగేషన్‌లో, మీడియం ఇరిగేషన్‌లో, మైనర్ ఇరిగేషన్‌లో ఏ, ఏ స్కీములు ఇచ్చామనేది స్కీముల వైజ్‌గా గాకుండా నాబార్డు ఇచ్చిన సహాయం, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పెటుకున్న షేర్, ఆయకట్టు వివరాలతోటి టేబుల్ మీద వుంచాను. అదే విధంగా గౌరవ సభ్యులు అడిగిన గన్నవరం ఆక్విడెక్టు, గోదావరి బ్యారేజ్ పనులు కూడా ముమ్మరంగా సాగుతున్నాయి. గన్నవరం ఆక్విడెక్టు ఈ సీజన్‌లో పూర్తి చేస్తున్నాము. ఇప్పటివరకు 250 స్కీములకు నాబార్డు సహాయం తీసుకోవడం జరిగింది. దానిలో రివైజ్డ్ కాస్ట్ మొత్తం రు. 954 కోట్లుగా నిర్ధారించడం జరిగింది. దానిలో రు. 660 కోట్లు నాబార్డు నుంచి తీసుకున్నాము. రు. 294 కోట్లు గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నుంచి పెడుతున్నాము. దీనికి రు. 9,61,151 ఎకరాలు స్టెబిలైజేషన్ కొత్తగా ఆయకట్టు వస్తుందని నిర్ధారించడం జరిగింది. ఈ నాబార్డు సహాయం ఆర్.డి.ఐ.ఎఫ్ వన్, టు, త్రీ మరియు ఫోర్ ఫేజెస్‌లో

తీసుకోవడం జరిగింది. ఇవన్నీ కూడా షెడ్యూల్ ప్రకారం జరుగుతున్నాయి. ఈ సీజన్‌లో జరగవలసిన పనులన్నీ కూడా జూన్ మాసాంతానికి ఆర్.ఐ.డి.ఎఫ్. వన్ మరియు టు పూర్తి చేయాలని షెడ్యూల్ వేశాము. ఆ రకంగా కార్యక్రమాలు తీసుకుంటున్నామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ జి. వీరశివారెడ్డి:– అధ్యక్షా, 1995వ సంవత్సరం ఏప్రిల్ నుంచి నాబార్డు సహాయం అందుతున్నది. ఇంతవరకు ఎన్నో ప్రాజెక్టులు ఈ నాబార్డు సహాయం క్రింద పూర్తి చేయడం జరిగింది. నాబార్డు నుంచి తీసుకున్న నిధులు వెనుకబడిన ప్రాంతాలకు మరియు దుర్భిక్ష ప్రాంతాలకు ఎక్కువ మొత్తం కేటాయించే అవకాశం వున్నదా? నాబార్డు నుంచి పెద్ద తరహా నీటి ప్రాజెక్టులకు సహాయం అందించే అవకాశం వున్నదా? ఒక్క గుంటూరు జిల్లాకు 11 స్కీములు ఇచ్చారు. మొత్తం రాయలసీమలో నాలుగు జిల్లాలకు కలిసి 10 స్కీములకు మాత్రమే సహాయం ఇచ్చారు. వెనుకబడిన ప్రాంతాలకు, దుర్భిక్ష ప్రాంతాలకు నాబార్డు సహాయం రాబోయే కాలంలో ఖర్చు పెట్టే విధంగా ఏదయినా ప్లాన్ చేస్తారా? ఎన్ని సాగు నీటి పథకాలు పూర్తి అయ్యాయి? ఇప్పుడు నాబార్డు సహాయం అందించిన పథకాలు ఎప్పటిలోగా పూర్తి అవుతాయి? రాయలసీమ ప్రాంతానికి సాగునీటి పథకాలు పూర్తిగా అమలు అయ్యేందుకు ఎంత మొత్తం నాబార్డు నుంచి అందిస్తారు?

9.10 ఉ. శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, నాబార్డు సహాయం కూడా కరువు పీడిత ప్రాంతాలకు, కొండ ప్రాంతాలకు, వెనుకబడిన ప్రాంతాలకు యివ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అయితే గౌరవ సభ్యులు స్కీములు లెక్క గాకుండా ఎమౌంట్ చూడాలని మనవిచేస్తున్నాను. గుంటూరు జిల్లాలో ఎక్కువ స్కీములు తీసుకున్నారని చెబుతున్నారు. అవి కేవలం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు. నాగార్జునసాగర్ ఆన్ గోయింగ్ స్కీమ్స్ పూర్తి చేయడం కోసం తీసుకున్న ఎమౌంట్ చాలా తక్కువ. అదేవిధంగా రాయలసీమ జిల్లాల్లో ఈ నార్మ్స్ క్రింద ఏవయితే ప్రాజెక్టులు వచ్చాయో అవన్నీ తీసుకున్నాము. ఆ రకంగా కర్నూల్‌లో వరదరాజస్వామిగుడి కానీ అదే విధంగా కడపలో బుగ్గవంక, అదే విధంగా రాయలసీమ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పథకాలు జిల్లాల వారీగా లిస్ట్‌లో ఇచ్చాను. రాయలసీమలో ఎన్.ఎ.బి.ఎ. క్రింద పోస్ట్ అయ్యే ప్రాజెక్టులు కూడా ఆ నార్మ్స్ క్రింద వచ్చేటట్లు చెయ్యేరు ప్రాజెక్టు కూడా తీసుకున్నాము. అదీ గాకుండా ఎ.పి. టు ని కూడా రాయలసీమకే కేటాయించాము. ఆ రకంగా వివిధ పద్దుల క్రింద వున్న ఎమౌంట్‌ను బ్యాలెన్స్ చేయడం కోసం జిల్లాలో ఇతర శాఖలలో, ఇతర పద్దులలో ఆర్.ఐ.డి.ఎఫ్. వన్ కానీ, టు కానీ, త్రీ కానీ, ఫోర్ కానీ కవర్ కాని జిల్లాలకు ఎన్.ఎ.బి., ఎ.పి. త్రీ ఓ ఇ.సి.ఎఫ్ నిధులు కూడా ఆ జిలోల్లో ఖర్చు పెడుతున్నాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, నల్గొండ జిల్లాలో 62వ స్కీము వారు ఇచ్చిన లిస్ట్‌లో గుర్తింబోడు అనేది వున్నది. రు. 236 లక్షల తోటి అది పూర్తి చేశారు. కానీ కరెంటు యివ్వలేదు. కరెంట్ లేకపోవడం వలన వారు సాగు చేసుకునే పరిస్థితి లేదు.

అక్కడ అంతా గిరిజనులే. అలాంటి వాళ్లకు వెంటనే కరెంట్ కనెక్షన్ ఇపిస్తారా? లేకపోతే మనం ఇచ్చినది అంతా వృధా అయ్యే పరిస్థితి. అది కూడా సాగర్ రీహాబిలిటేషన్ క్రింద ఇచ్చిన ఊరు. అందుకని వాళ్లకు అన్ని విధాల కూడా ప్రోత్సాహం ఇవ్వవలసిన అవసరం వున్నది. గిరిజనులకు అది పూర్తిచేసి యివ్వకపోవడం వలన 'తలాపున చెరువు పెట్టుకుని దాహానికి చచ్చినట్లు' వున్నది. రెండవది చాతిగొరారం మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు వున్నది. 30 కిలోమీటర్ల కాలువ మూసి నుంచి వున్నది. దానికి చెరవు కుంటలు నిండుకుంటా పోతూ వుంటుంది. డైరెక్ట్ సాగు వున్నది. నీజాం కాలం నాటిది. ఇప్పటి వరకు దానికి ఏమీ చేయలేదు. మొత్తం తలుపులన్నీ శిథిలం అయి నీరు పోతున్నది. దాని కొరకు డబ్బు కేటాయించడం కోసం ఏమయినా ప్రయత్నం చేస్తారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, గుర్రంబోడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము గురించి రంగారెడ్డిగారు కూడా అడిగారు. దానికి వెంటనే విద్యుత్ కనెక్షన్ కావాలని అడిగారు. దానికి కావలసిన చర్యలన్నీ తీసుకుని ఈ సీజన్‌లోనే దానికి విద్యుత్ ఇచ్చే ప్రయత్నం చేస్తాము. అదే విధంగా శాలిగౌరారం ప్రాజెక్టులకు సంబంధించి నా దగ్గర సమాచారం లేదు. రెడ్డిగారు చెప్పిన ప్రాజెక్టు కూడా ఈ నార్మ్స్‌లో ఫిట్ అయితే నాబార్డుకు కూడా పోస్ట్ చేయిస్తానుని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్.వి.సిహెచ్. అప్పలనాయుడు:– అధ్యక్షా, మంత్రిగారు చాలా వివరంగా సమాధానం టేబుల్‌పైన వుంచారు. ఈ రాష్ట్రంలో వున్న మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏ ఏస్టేజ్‌లలో వున్నాయి? అవి ఎంత కాలంగా పెండింగ్‌లో వున్నాయి?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలుసు. ఇవన్నీ కూడా 20, 30 సంవత్సరాల క్రితం ప్రారంభం అయి పనులు జరగక కుంటు పడిన ప్రాజెక్టులన్నీ కూడా నాబార్డు అసిస్టెన్స్ క్రింద తీసుకున్నాము అదే విధంగా చిన్న అప్పలనాయుడుగారు అడిగారు. విజయనగరం జిల్లాలోని ఆంధ్ర, పెంగళరాయసాగరం ప్రాజెక్టులు 1975–76వ సంవత్సరంలో ఫౌండేషన్ వేసిన ప్రాజెక్టులు ఈ సంవత్సరం పూర్తి చేసి మొత్తం భూములకు నీరు యివ్వడం జరిగింది. ఆ రకంగా లాంగ్ పెండింగ్ ప్రాజెక్టులన్నీ కూడా మైనర్, మీడియం, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో నాబార్డు సహాయం తీసుకోవడం జరిగింది. ఆ రకంగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తున్నామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ వీంతల రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, గౌరవనీయ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి దయవలన ఈ నాబార్డు స్కీములు ఎప్పుడు లేని విధంగా రాష్ట్రంలో ఈ రోజు పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా రాయలసీమ దుర్భిక్ష ప్రాంతమయిన నాలుగు జిల్లాలో చాలా పనులు జరుగుతున్నాయి. ఈ నాబార్డు పనులు పూర్తి చేయడానికి

నిర్దిష్టమైన కాలపరిమితి ఏమయినా విధించారా, ఈ స్కీములు పూర్తి అయితే అదనంగా ఎన్ని ఎకరాలు సాగులోకి వస్తాయి? ఇప్పుడు ఆర్·ఐ·డి·ఎఫ్ వన్, టు, త్రీ మరియు ఫోర్ అని చెబుతున్నారు· ఇంకా ఫైవ్, సిక్స్ అని చెప్పి ఇంకా అదనంగా నాలుగు క్రింద కొత్తగా ఏవయినా పనులు మంజూరు చేస్తారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, లోను తీసుకున్న మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలనే నిబంధనలు వున్నాయి· లోను తీసుకున్న తరువాత మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తున్నాము· ఆ రకంగా ఆర్·ఐ·డి·ఎఫ్ వన్, జూన్‌కంతా పూర్తి చేయాలని, టు ఈ సంవత్సరాంతానికి పూర్తి చేయాలని, త్రీ 2000 కు పూర్తి చేయాలని, ఫోర్ 2001 కంతా పూర్తి చేయాలని నిర్దిష్టమైన కాలపరిమితి తీసుకుని ఈ ప్రాజెక్టులు మొదలు పెట్టాము· ఇప్పుడు పూర్తి చేసిన ప్రాజెక్టుల వలన 1,21,666 ఎకరాలు ఈనాటికి సేద్యంలోకి తీసుకరావడం జరిగింది· మొత్తం పూర్తి అయితే 9 లక్షల ఎకరాల స్టెబిలైజేషన్ అయకట్టు క్రియేట్ అవుతుంది·

శ్రీమతి ఇ· సీతారామమ్మ:– అధ్యక్షా, గుంటూరుజిల్లాలో పోతారు లంక స్కీముకు నాబార్డు సహాయ, రు· 221 లక్షలు· 2 వేల హెక్టార్ల భూమి సాగులోకి రావాలని కోరాము· అది ఎప్పటిలోగా తయారు అవుతుంది? మేము కాంట్రిబ్యూషన్ కూడా ఇచ్చాము· ఆయకట్టు ఎప్పుడు విస్తీర్ణం చేస్తారు·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఈ పోతారు లంక స్కీము మేజరు స్కీము· దానికి నాబార్డు సహాయం 221 లక్షల రూపాయలు· మొత్తం 2 వేల ఎకరాలు సాగులోకి వచ్చే ప్రాజెక్టు కాబట్టి ఈ జూన్‌కంతా పూర్తి చేసి పాగు నీరు ఇస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను·

9·20 ఉ· శ్రీ గద్దె బాబూరావు (విజయవాడ పశ్చిమ):– అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి ఒక విషయం తెస్తున్నాను· ఈ రోజు సభ ప్రశాంతంగా, త్వరగా మొదలయినందుకు గౌరవ సభ్యులకు తమ ద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నాను·

శ్రీకాకుళం జిల్లా మద్దివలస ప్రాజెక్టును సువర్ణముఖి నది మీద 1976లో ప్రారంభించారు· ఇప్పటికి 20 సంవత్సరాలయింది· ఇది 5 మండలాలకు సంబంధించినది· అట్లాగే ఉంది· 24 వందల ఎకరాలకు సాగు నీరు, త్రాగు నీరు అందించే ప్రాజెక్టు ఈ మధ్య దీనికి రు· 75 కోట్లు గ్రాంట్ ఇచ్చారని తెలిసింది· ఎంతవరకూ వాస్తవం? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? పార్ట్‌లేగా రెండు, మూడు నెలలలో కనీసం 1000 ఎకరాలకు అయినా ఇచ్చే ఏర్పాటు ఉందా? 1978లోనే ఓరిస్సా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల ఒప్పందం అయింది· తోటపల్లి రిజర్వాయర్–కం–బ్యారేజ్ క్రింద శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో 1,65,000 ఎకరాల అయకట్టు ఉంది· ఇది చాలా ముఖ్యమైనది· వెనుకబడిన జిల్లాలకు సంబంధించినది· దీని మీద ఇంతకు ముందు సభలో మంత్రిగారు హామీ ఇచ్చారు· పర్య తీసుకోలేదు· చెప్పాలి· ఎప్పటిలోగా రెండు స్కీములను పూర్తి చేస్తారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, గత సభలో బాబూరావుగారు మద్దులవలస గురించి అడిగారు. తప్పకుండా టేకప్ చేస్తామని హామీ ఇచ్చాము. నాబార్డ్ క్రింద తీసుకోలేదు. ఎ-ఐ-డి-పి- క్రింద తీసుకున్నాము.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:– నాబార్డ్ నుంచి మన రాష్ట్రంలో ఈ రకంగా ఫైనాన్స్ చెయ్యడం ఎప్పటి నుంచే ప్రారంభం అయింది? ఇప్పటి వరకూ ఎన్ని ప్రాజెక్ట్స్ చేశారు? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? ప్యాకేజ్ కండిషన్స్ ఏమిటి? రీపేమెంట్ ఎప్పటి నుంచి చెయ్యాలి? ఇంట్రస్ట్ రేట్ ఎంత? బి-సి- ఏరియాలకు ప్రిఫరెన్స్ ఇవ్వాలి. గవర్నమెంట్ అప్రూవ్ చేసిన పెండింగ్ స్కీమ్స్ జాబితాను టేబుల్ మీద పెడతారా? ప్యాకేజీలో ప్రత్యేకంగా ఏ క్లిప్స్ ఆఫ్ స్కీమ్స్ తీసుకుంటారు? లిఫ్ట్ ఇరిగేషన్, స్మాల్ టెన్షన్, క్రొత్త స్కీములు తీసుకునే అవకాశం ఉందా? బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌కు ప్రిఫరెన్స్ ఇచ్చే ఆలోచన ఉందా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– నేను ముందే చెప్పాను. 1995లో స్టార్ట్ అయిందని చెప్పాను- 250 స్కీములను తీసుకున్నాము- రు- 954 కోట్లు నాబార్డ్, మన రాష్ట్ర ప్రభుత్వం కలిపి ఖర్చు చేస్తోంది. సర్వే జరిగినా, వేరియస్ క్లియరెన్సుల వల్ల, ఫైనాన్స్ అసిస్టెన్స్ లేక, టెక్నికల్ రీజన్స్ వల్ల పెండింగ్ ఉన్న వాటి లిస్టును గౌరవ సభ్యులకు అందిస్తాను- 12 శాతం ఇంట్రస్ట్ పడుతుంది. ఆ ప్రాజెక్ట్ పూర్తి అయిన మూడు సంవత్సరాల తరువాత నుంచే లోన్ రీపేమెంట్ చేసే బాధ్యత ఉంటుంది. ఆ విధంగా చెయ్యడానికి గవర్నమెంట్ అగ్రిమెంట్‌కు వచ్చింది. కరువు పీడిత ప్రాంతాలకు, వెనుకబడిన ప్రాంతాలకు కన్‌ఫర్మ్ చెయ్యాలని, మొదలు పెట్టి, నిధుల కొరత వల్ల ఆగిపోయిన చోట ప్రయారిటీ ఇచ్చి, కంప్లీట్ చేస్తున్నాము.

శ్రీ కె-ఆర్- సురేష్‌రెడ్డి (బాలకొండ):– అధ్యక్షా, ఈ స్కీమ్స్ అన్నీ కూడా ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలలో నీటి వనరులు మెరుగుచెయ్యడానికి ప్రత్యేకించి తీసుకున్న స్కీములు. కప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా శాంక్షన్ చేసిన స్కీమ్స్- మా అవేదన ఏమంటే, కృష్ణా, గోదావరి జిలాలు ఉన్నాయి- ఇంకా చాలా నదులు ఉన్నాయి- ఈ నదీ జిలాలు ఇరిగేషన్‌కు ట్యాగ్ చేసి, నాబార్డ్ అసిస్టెన్స్‌తో టేకప్ చెయ్యడానికి ప్రతిపాదన ఉందా? మంత్రిగారి స్టేట్‌మెంట్ చూస్తే ఆర్-ఐ-డి-ఎఫ్–1ని చూస్తే – ఆర్-ఐ-డి- ఎఫ్–4తో కంపేర్ చేసినప్పుడు కేటాయింపులు తగ్గిపోతున్నాయి- ఆర్-ఐ-డి-ఎఫ్–1లో రు- 300 కోట్లు ఉంటే, ఆర్-ఐ-డి-ఎఫ్–4కి వచ్చేసరికి కేవలం రు-130 కోట్లకి తగ్గింది- రాష్ట్రప్రభుత్వం నుంచి ప్రపోజల్స్ రావడం లేదని కేంద్రం నుంచి రిమైండర్స్ వచ్చాయా? కేంద్రంలో ఆ రోజున గల ఫైనాన్స్ మినిస్టర్ చిదంబరంగారు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చారు- ఆర్-ఐ-డి-ఎఫ్‌లో శాంక్షన్ చేసిన డబ్బు ఖర్చు కావడం లేదన్నది వాస్తవమా? మెరుగుపరచడానికి ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:– ఆర్·ఐ·డి·ఎఫ్ అమ్మి రాష్ట్రాల కంటే ప్రాజెక్ట్‌లో మనమే ముందు ఉన్నాము· కంప్లీషన్‌లో రెండవ స్టేట్‌లో ఉన్నాము· ఇరిగేషన్‌కే కాకుండా రోడ్స్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ సెక్టార్స్‌కి కూడా వర్తించేట్లు స్కీమ్స్ తేసుకుంటాము· ఎలొకేషన్‌లో ఏ మాత్రం వదలకుండా వాడుకోవడం జరుగుతోంది· ఆ రకంగానే పనులు పూర్తి చేస్తున్నాము· కేంద్రం నుంచి ఎక్కువగా పంపుతున్నారు అనే అపవాదు ఉంది తప్ప తక్కువ అనే అపవాదు లేదు·

శ్రీ కె· రామకృష్ణ (అనంతపూర్):– రు· 900 కోట్ల వాబార్డ్ లోన్‌తో ప్రాజెక్ట్‌ను చేపట్టడం జరుగుతోంది· నాబార్డ్ పెట్టిన ప్రమాణాలవరంగా పనులు చెయ్యడం లేదు అనే మాట చెబుతున్నారు· వాస్తవమా, కాదా? మడ్డిలేరు? హెచ్·ఎల్ సి, పెడబలి ప్రాజెక్ట్‌లో పాటించడం లేదు· యోగి వేమన రిజర్వాయర్‌కి సంబంధించి రైతులకు కాంపెన్‌సేషన్ ఇవ్వకపోతే, వారంతా అడ్డం వచ్చి, పనులు నిలిపిన మాట వాస్తవమా?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:– దురదృష్టం వారికి తెలుసు· ఆ ప్రాంతంలో టెండర్స్ సెటిల్‌మెంట్‌కే రెండు, మూడు సంవత్సరాలు పడుతుంది· అయినాసరే సెటిల్ చేసి, మడ్డిలేరు, పెడబిలి పెండింగ్ వర్క్స్ కంప్లీట్ చెయ్యడం జరిగింది· కెనాల్ వర్క్స్ ఈ పేజ్‌లో చేస్తాము· ల్యాండ్ ఎక్విజిషన్‌లో సమస్య లేదు· డబ్బు ఇవ్వలేదని అనడం వాస్తవం కాదు· అక్కడ ప్రొసీజర్‌లో డిలే ఉంటే పరిశీలించి, చర్యలు తేసుకుంటాము·

శ్రీ ఎస్· వెంకట వీరయ్య (పాలేరు):– నాబార్డ్ ఆర్థిక సహాయంతో ఆర్·ఐ·డి·ఎఫ్–4లో మురాపురం, సెకెండ్, థర్డ్, ఫిఫ్త్‌లో, వర్సింహగూడెం, ఆర్·ఐ·డి·ఎఫ్–1 మరియు 2లో ఖమ్మం జిల్లాలో ఇంక్లూడ్ అయినాయి· ఇవి ఎప్పటిలోగా చేస్తారు? నాబార్డ్ ఆర్థిక సహాయంతో చెరువుమాదారం లిఫ్ట్ ఇరిగేషన్‌కు క్లెనింగ్ లేక, పూర్తి సామర్థ్యంలో నీరు వినియోగించుకోలేకపోవడంతో, దానిని చేపడతామని హామీ ఇచ్చారు· నాబార్డ్ క్లెనింగ్‌కు నిధులు ఇస్తారా?

శ్రీ పి· కనకసుందర రావు (తాడేపల్లిగూడెం):– ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు కోట్లాది రూపాయలు వాబార్డ్ నుంచి తెచ్చి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న విషయం అందరికీ తెలుసు· మంత్రిగారు కూడా కృషి చేస్తున్నారు· ఆ దురదృష్టం ఏమిటో కానీ తాడేపల్లి రూరల్ మండలంలో ఆప్ ల్యాండ్ ఏరియా పెదతాడేపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పెండింగ్‌లో ఉంది· లిస్ట్‌లో లేదు· శాంక్షన్ అయిందనీ అధికారులు అంటారు· ఇంక్లూడ్ చెయ్యాలి· లేకపోతే సిరాహారదీక్ష చెయ్యాల్సి ఉంటుంది·

శ్రీ బులకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ):– వేములూరు ఉంది· దీనికి కుడి, ఎడమ కాలువలు ఉన్నాయి· రైట్ కెనాల్ ఎప్పుడో పూర్తకాలం పీర్మించారు· రెబ్బుకిమ్మది· రైట్ కెనాల్ ఎక్స్‌టెండ్, చేసి, ఎక్స్‌పాన్షన్ చేస్తే 1500 ఎకరాలకు అదనంగా నీరు ఇచ్చే అవకాశం ఉంది· గౌరవ మంత్రిగారి దృష్టికి తెచ్చాము· గిరిజనులకు, దళితులకు

సంబంధించింది కనుక, లిఫ్ట్ లేకుండానే 1500 ఎకరాలకు నీరు అందే అవకాశం ఉంది. దానికి రు. 50 లక్షలు ఖర్చవుతుంది. సర్వే అయి, ఎస్టిమేట్స్ తయారయినాయి. ఈ టైంలో మంత్రిగారు మంజూరు చేస్తే గిరిజనులు దళితులు సంతోషపడతారు. గుర్రంగోడు లిఫ్ట్ విషయం రాఘవ రెడ్డిగారు చెప్పారు. నిర్ణయం అయింది. కరెంట్ లేక అగిపోయింది. కాలువలు పూడి పోతున్నాయి. ఎన్.ఎస్.పి. కెనాల్స్‌వి. కనుక రిపేర్ చేసి, కరెంటు ఇవ్వాలి. రెండు విషయాలలో మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– ఇరిగేషన్ డిమాండ్ వస్తుంది. అప్పుడు మాట్లాడండి. ఇప్పటికే 40 నిమిషాలు అయింది.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూర్):– సురేష్‌రెడ్డిగారు చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా 1994లో ఈ స్కీమ్స్ తీసుకున్నారు. 250 స్కీమ్స్ తీసుకున్నారని చెప్పారు. టోటల్ ఎంత ఎమౌంట్ లోన్‌గా వస్తుంది? అగ్రిమెంట్ అయ్యేటప్పుడు 13 శాతం వడ్డీ అన్నారు. దానిని 14 శాతానికి ఎన్‌హాన్స్ చేశారు. ఎన్ని స్కీమ్స్ కంప్లీట్ అయినాయి? ఆర్.ఐ.డి.ఎఫ్–1 నుంచి 4 వరకూ ఎన్ని స్కీమ్స్ అయినాయి? ఎంత అయకట్టు వచ్చింది? మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ స్కీములు ఎప్పుడు టేకప్ చేస్తారు? అడుసుమిల్లిలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కావాలని అడుగుతున్నాము. ఈ సంవత్సరం కొన్ని తీసుకున్నారు. మా స్కీము లేదు. ఇందుకు ఏవయినా గ్రేడ్ లైన్స్ ఉన్నయా? లేకపోతే ప్రభుత్వ పక్షాలకు తీసుకుంటాం తప్ప వేరే వారికి లేదు అనేది క్రైటీరియా పెట్టుకుని చేస్తారా?

మిస్టర్ స్పీకర్:– స్కీము ఒకరికే ఎట్లా ఉపయోగిస్తుంది? అందరికీ ఉపయోగిస్తుంది కదా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, అదిలాబాదు జిల్లాలో 13వ తేదీన 'అర్నాటో' గ్రామంలో 12 సంవత్సరాల క్రితం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశారు. కరెంటు ఉంది. పెన్‌పెల్నెస్ వేశారు. కాలువలు త్రవ్వారు. నీరుపారడం లేదు. నాబార్డ్ లోన్ తీసుకుని, పనులు చేసినా, రైతులకు లాభసాటిగా ఉండి, నీరు ఇవ్వలేకపోతున్నారు. ఎందుకు డిలే అవుతోంది? నీరు రావడం లేదు. ఎందుకు?

శ్రీ వంకా సత్యనారాయణ:– ప్రియారిటీ బ్యాక్‌వర్డ్, ట్రయిబల్స్‌కు మీనహాయించి, మిగతా చోట్ల ఎక్కువ ఇచ్చినట్లుగా ఉంది. పశ్చిమ గోదావరి జిల్లాలో 50 సంవత్సరాల నుంచీ ట్రయిబల్ ఏరియాగా ఉన్న చోట కొవ్వాడ కెనాల్ మీద ఎల్ అండ్ డి పేట వద్ద ప్రాజెక్ట్ కడితే మొత్తం ఏరియా సస్యశ్యామలంగా అవుతుంది. నర్సాపురం, తణుకు, భీమవరం మూడు తాలూకాలలో ఉపయోగిస్తుంది. ఎప్పుడు అడిగినా కడతాము అంటారు.

ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. ఈ స్కీమ్స్‌లో ఎందుకు ఇంక్లూడ్ చెయ్యలేదు? ట్రయిబల్ ఏరియా అది. మొత్తం బెల్ట్ అంతా ముంపుకు గురి కాకుండా ఉంటుంది. ఎందుకు ప్రయారిటీ ఇవ్వరు?

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ):– నాబార్డ్ – ఆర్.ఐ.డి.ఎఫ్–11లో కనగల్‌బాగ్‌లో రు. 3.50 లక్షలతో స్కీము మంజూరు చేశారు. టెండర్స్ పిలిచారు. 20 శాతం టెండర్స్ లెస్‌కి వచ్చాయి. పని మొదలు పెట్టాలి. ఇది సీజన్. అదే రేటుకి వేరే కాంట్రాక్టర్ వస్తే ఇచ్చి, ఈ సీజన్‌లోనే పని చేయిస్తారో? ఆర్.ఐ.డి.ఎఫ్–4(2)లో నల్గొండలో కొన్ని ప్రాజెక్ట్స్ పంపారు; వాటిని ఎప్పటిలోగా శాంక్షన్ చేయిస్తారు?

శ్రీ టి.ఎస్.ఎల్. నాయకర్ (సంపర):– అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో పిఠాపురం బ్రాంచ్ కెనాల్ ఇన్‌కంప్లీట్‌గా ఉంది. 1982లో స్టార్ట్ చేశారు. పూర్తి కాలేదు. నాబార్డ్ లిస్ట్‌లో ఇంక్లూడ్ కాలేదు. ఎస్.ఇ., ఇరిగేషన్ రు. 5 కోట్లతో రికమెండ్ చేశారు. నాబార్డ్ పనులలో ఇంక్లూడ్ చెయ్యాలి. ఇంక్లూడ్ చేసి ఎన్ని సంవత్సరాలలో కంప్లీట్ చేస్తారు?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, గతంలో చెప్పాను. నా నియోజకవర్గంలో నాబార్డ్ నిధులు రాకుండా చేశారు. గొట్టా బ్యారేజ్ క్రింద మూడు చోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు ఇచ్చారు కానీ పని ఇంత వరకూ మొదలు కాలేదు. పాతపట్నం, పోరమండలంలో కొన్ని వందల ఎకరాలు సాగుకు వచ్చే అవకాశం ఉంది. మూడు చోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు గుర్తించారు. త్వరలోనే రూపకల్పన చేస్తే, రైతులకు మంచి జరుగుతుంది.

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల):– నా నియోజక వర్గంలో మాడగులలో గత 30 సంవత్సరాలుగా మీడియం ఇరిగేషన్‌కు సంబంధించి పెద్దేరు రిజర్వాయరు రాక, రైతులు తీవ్రమైన ఆందోళన చేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో విజయ భాస్కర రెడ్డిగారు రాయి వేశారు కానీ దాని అతీగతీ పట్టించుకోని పరిస్థితిలో ఈ మధ్యనే నాబార్డ్ స్కీములో రు. 38 కోట్లతో మంజూరు చేశారు. ఇందుకు ముఖ్యమంత్రిగారినీ, తుమ్మల నాగేశ్వరరావుగారిని అభినందిస్తున్నాను. కానీ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ రాలేదు. అది కూడా ఇస్తే బాగుంటుంది. జనం ఉత్సాహంగా ఉన్నారు. అనేక కార్యక్రమాలు చేస్తారని చూస్తున్నారు. రైవాడ, కోనాం రిజర్వాయర్ల నిర్మాణం జరిగినా, లేకేజ్ ఉన్నాయి. లేకేజ్‌ను అరికట్టాలి. పెద్దేరు రిజర్వాయర్‌కు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:– గౌరవ సభ్యులు తమ నియోజక వర్గాలలో ఎన్నో స్కీములు తీసుకోవాలి, పూర్తి చెయ్యాలి అనే కోరిక ఉండడంలో తప్పు లేదు. ఎన్ని స్కీములు తీసుకున్నారు, ఎన్ని పూర్తి చేశారు. ఎప్పటికి చేస్తారు అనే వివరాలు స్కీము వారీగా ఇచ్చాను. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ రాజకీయపరంగా శాంక్షన్స్ చేస్తున్నారా అన్నారు. అదేం లేదు. గతంలో ప్రారంభించి, శంఖుస్థాపనలకే పరిమితం అయి, పూర్తి

కానివి పూర్తి చేస్తున్నాము. కొత్తవి టేకప్ చెయ్యడం లేదు. రాజకీయపరంగా ఏమీ చెయ్యడం లేదు. కేవలం బ్యాంక్ వారు ఆమోదించిన స్కీమ్స్ కానీ, ఫారెస్ట్ క్లియరెన్స్ క్లియర్‌గా ఉన్న వాటిని కానీ, టెక్నికల్ ఫీజిబిలిటీ గల స్కీమ్స్ కానీ, గతంలో మొదలుపెట్టి, పూర్తి కాని వాటికి కానీ ప్రయారిటీ ఇచ్చారు. గ్రౌండ్‌లెవ్స్ ఉన్నాయి. మైనర్ ఇరిగేషన్‌లో 9.40| 40 హెక్టార్లకు మించినటువంటి స్కీమ్‌లనే తీసుకోమని చెప్పారు. దాంట్లో కూడ ఉ | కాంపన్‌సేషన్ కాని, ల్యాండ్ ఎక్విజిషన్ కాని 15 శాతం కంటె ఎక్కువ ఉండకూడదని చెప్పడం జరిగింది. హెక్టారుకు 75 వేల రూ.లకు మించకూడదని చెప్పడం జరిగింది. అందులో కూడ వెనుకబడిన ప్రాంతాలు, ఆన్ గోయింగ్ స్కీమ్స్‌మాత్రమే తీసుకోమని చెప్పడం జరిగింది. కేవలం రెండు సంవత్సరాల్లో పూర్తయే స్కీమ్‌లను మాత్రమే తీసుకోమని చెప్పడం జరిగింది. కాబట్టి రిపేర్సు కాని, మోడ్రనైజేషన్ కాని ఇందులో పెట్టలేదు. ఇది కంటిన్యూస్ ప్రోగ్రామ్. ప్రతి సంవత్సరం కూడ తీసుకొంటూ పోతున్నాం ఇప్పటికే మొదలు పెట్టినటువంటి స్కీమ్‌లన్నీ ఆన్ షెడ్యూల్ పూర్తి చేస్తున్నా రంగారెడ్డిగారూ, రాఘవరెడ్డిగారు, వెంకటరెడ్డిగారూ చాల మంది ఆయా స్కీమ్స్ గురిం చెప్పారు. మిగతా సభ్యులందరికీ కూడ స్కీమ్స్ ఉంటాయి. అయితే ప్రయారిటీ బట్టి, ప్రాంతం యొక్క వెనుకబాటుతనం, దాని యొక్క ఎమర్జన్సీని బట్టి తీసుకోవడం జరుగుతుంది. కొవ్వాడ కాలువ కూడ ఆర్.ఐ.డి.ఎఫ్ లో ప్రొజెక్టు చేశాం. ఇట్లా స్కీమ్‌ల వైజ్‌గా చెప్పడం సాధ్యం కాదు కాబట్టి, ఏ యే స్కీమ్స్‌ను ప్రొజెక్టు చేశాం సభ్యులకు ఆ లిస్ట్ పంపిస్తాను.

శ్రీ టి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):– సార్.... నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎ.జె.వి. బుచ్చి మహేశ్వరరావు (అల్లూవరం):– సార్ నాకు కూడ ...

మిస్టర్ స్పీకర్:– ఇరిగేషన్ డిమాండ్స్ ఇచ్చినపుడు మాట్లాడండి. ఆల్‌రెడీ 40 నిమిషాలయింది. క్వశ్చన్ నంబర్ 4229, మినిస్టర్ ఫర్ పంచాయితీరాజ్.... .

డా. కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం....

శ్రీ టి. బుచ్చయ్య చౌదరి:– స్పీకర్ సార్....

Mr. Speaker:- How can I? This is question hour.

శ్రీ టి. బుచ్చయ్య చౌదరి:– సార్, ఇది చాల ఇంపార్టెంట్....

Mr. Speaker:- I know that irrigation is important. But in question hour you cannot get all those answers. మీరు డిమాండ్స్ వచ్చినపుడు క్లారిఫికేషన్స్‌లో అడగండి కావాలంటే·

(అంతరాయాలు)

I am sorry, already forty minutes are over for one question.

శ్రీ ఎన్· అంజనేయులు (ఎల్లారెడ్డి):- గ్రామీణ ప్రాంతాల్లో నీటిపారుదల కోసం నిధులు మంజూరు చేస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను· ప్రత్యేకంగా వెనుకబడిన జిల్లా అయిన నిజమాబాద్ జిల్లాలో పోతంగల్ ప్రాజెక్టు కాలువలను పూర్తి చేయడానికి నిధులివ్వడం జరిగింది· అయితే అది పూర్తయి 16 సంవత్సరాలు గడుస్తున్నా, ప్రాజెక్టులో నీరు ఉన్నా దానిని మనం వాడుకోలేని పరిస్థితిలో ఉన్నాం· దీని క్రింద మొత్తం 475 ఎకరాల ఆయకట్టు ఉంది· అయితే వాస్తవానికి 100 ఎకరాలకు కూడ నీరు పారడం లేదు· అధికారుల, ఇంజనీర్లు తప్పుడు సమాచారం ఇస్తున్నారు· గౌరవ మంత్రివర్యులకు గతంలో కూడ నేను చెప్పడం జరిగింది· కాబట్టి ప్రాజెక్టు యొక్క పూర్తి నీటి సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకొనేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా?

శ్రీ టి· బుచ్చయ్య చౌదరి:- అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో అత్యంత దయనీయమైన పరిస్థితిలో ఉండి, ఒక వైపు వరదలతో మునుగుతూ, మరో వైపు కరవుకాటకాలతో తల్లడిల్లే గోకవరం మండలంలోని సూరంపాలెం ప్రాజెక్టు గురించి ఎటువంటి కార్యక్రమాలు తీసుకొంటారో చెప్పలేదు···

మిస్టర్ స్పీకర్:- లిస్ట్‌లో ఉన్న స్కీమ్స్ పూర్తి చేస్తున్నారా, లేదా అడగాలండీ· ఐ యామ్ సారీ·

శ్రీ టి· బుచ్చయ్య చౌదరి:- గోకవరం మండల పరిస్థితి మీకు కూడ తెలుసు అధ్యక్షా· సూరంపాలెం ప్రాజెక్టు మరియు తారకరామ ఎత్తిపోతల పథకం – ఈ రెండింటి గురించి ఎటువంటి చర్యలు తీసుకొంటారు?

Mr. Speaker:- If you go beyond the question, I cannot allow it.

శ్రీ ఎ·వి·వి· బుచ్చి మహేశ్వరరావు:- అధ్యక్షా, నా ఇష్యూ మూడు నియోజక వర్గాలకు సంబంధించినది· 10 మండలాలు ముంపిగిపోతున్నాయి· కోనవరం నేట్ గట్టు గురించి ఈమధ్యనే లోక్‌సభ స్పీకర్ జి·ఎం·సి· బాలయోగిగారి దృష్టికి తీసుకొని వెళ్లగా,

నాబార్డులో పెట్టిస్తామని చెప్పారు. కాని దీంట్లో రాలేదు. నేను మీ ద్వారా కోరుతున్నాను కోనవరం స్పేట్ గట్టు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయిస్తారా, లేక నాబార్డు నుండి ఇస్తారా తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. రాజగోపాల్ (అచంట):– పశ్చిమ గోదావరి జిల్లాలో కొవ్వాడ కాలువ, ఎల్ అండ్ డి పేట వద్ద రిజర్వాయర్ కడతామని చెప్పి ముఖ్యమంత్రిగారు, మీరు కూడా హామీ ఇచ్చారు. అది నాబార్డు క్రింద శాంక్షన్ అయిందా, లేదా, శాంక్షన్ కాకపోతే, మీరు ఎప్పటిలోగా దానిని శాంక్షన్ చేయడానికి ప్రయత్నం చేస్తారు?

శ్రీ టి. భర్తయ్య (పాలకొండ):– 1987వ సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లాలో సుమారు తొమ్మిది మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రారంభించడం జరిగింది అందులో చాల వరకు కంప్లీట్ అయినా, గిరిజనుల కోసం, గిరిజనులకు సంబంధించిన జంపర్‌కోట మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు మాత్రం ఇంకా పూర్తి కాలేదు. దానిని ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారు?

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):– అధ్యక్షా, ఈ మధ్య మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను కొత్తగా శాంక్షన్ చేయడం జరిగింది. వాటన్నింటిని నాబార్డులో తీసుకొంటామని చెప్పడం జరిగింది. కాని ఇప్పటివరకు తీసుకోలేదు. వీటిని ప్లాన్ అండ్ నాన్-ప్లాన్ క్రింద తీసుకొంటే, సంవత్సరాలు గడుస్తాయి కాని, పనులు పూర్తి కావు. కాబట్టి కొత్తగా శాంక్షన్ చేసిన మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను కూడ నాబార్డులో ఇన్‌క్లూడ్ చేస్తారా, లేదా?

శ్రీ పి. సింగన్న దొర (పోలవరం):– సార్.. నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– మధ్యాహ్నం డిమాండ్స్ వస్తున్నాయి. అప్పుడు అడగండి.

శ్రీ పి. సింగన్న దొర:– సార్, గిరిజనులకు సంబంధించిన ఇష్యూ. ఒక గిరిజన శాసనసభ్యుడిగా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– ఇక్కడ గిరిజన శాసనసభ్యులు, ఎస్.సి., బి.సి., సభ్యులంతా ఉండరండీ. ఆర్ ఎం.ఎల్.ఎస్ ఆర్ ఈక్వల్. ఏమిటో మీ పాయింట్ చెప్పండి.

శ్రీ పి. సింగన్నదొర:– అధ్యక్షా, రాష్ట్రంలో గిరిజనులు ఎక్కువుగా ఉండే జిల్లాలు తొమ్మిది ఉన్నాయి. మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో గిరిజన ప్రాంతాలను బాగా ఇగ్నోర్ చేసి ఇచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లాలో నా నియోజక వర్గంలోని కొవ్వాడ కాలువ ఉంది. అదే విధంగా లక్ష్మీపురం ఆనకట్ట ఉంది. ఇది దాదాపు 8 వేల ఎకరాలకు నీరు అందిస్తుంది. ఈ భూములన్నీ గిరిజనులకు చెందినవే. అదే విధంగా

పాతపశ్చిమ దగ్గర కొవ్వాడ కాలువకు అవుట్ ఫ్లో స్కీమ్స్, పోలవరం దగ్గర ఎత్తిపోతల పథకం గురించి కూడ ప్రతిపాదనలు ఉన్నాయి· వీటి గురించి బోట్‌లో ఏమి చెప్పలేదు· కాబట్టి వీటిని కూడ నాబార్డు స్కీమ్‌లో చేరుస్తారా, లేదా తెలుపవలసిందిగా కోరుతున్నాను·

Sri Basheeruddin Babu Khan (Bhodan):- Speaker Sir, under the RIDF-IV no scheme has been included in the NABARD schemes. When I was in cabinet I had raised the issue of supplementation scheme for the Nizamsagar which is a silted reservoir. The Chief Minister assured that he would consider two schemes for Nizamabad district Viz., one is Kuppa which is a lift irrigation scheme and the second one is Kandakurthi to supplement the Nizamsagar ayacut. But these two were not included. I would like to know whether the Minister would include these two also in the NABARD scheme.

శ్రీ డి· యాదగిరి (రామన్నపెట)):– మా జిల్లాకు సంబంధించి వీడు స్కీమ్స్‌ను చేర్చారు· ఇందులో చేరవలసిన స్కీమ్స్ ఇంకా చాల ఉన్నాయి· భీమలింగ కాలువ ఒక్క దానినే చేర్చారు· ఇంకా మూడు స్కీమ్‌లకు సంబంధించిన పనులను అర్ధాంతరంగా ఆపారు· వాటిని పూర్తి చేయడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు? అదే విధంగా భూములు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్విస్తామన్నారు· ఇంతవరకు ఇవ్వించలేదు· వాటిని ఎప్పటిలోగా ఇవ్విస్తారు?

శ్రీ డి· వినమల్లయ్య (ఇందుర్తి):– సార్, మీమ్మల్ని ఇబ్బంది పెట్టినందుకు క్షమించాలి· నా ప్రాంతం అంతా మెట్ట ప్రాంతం· మీకు తెలియంది కాదు· కమీగరం మీడియం ప్రాజెక్టు కాలువను వెడల్పు చేయడానికి, గట్టు ఎత్తు పెంచడానికి గాను డి·డి·ఆర్·సి·లో నాలుగుసార్లు ప్రపోజ్ చేయడం జరిగింది· అయితే నాబార్డు ఈ స్కీమ్‌ను అంగీకరిస్తునే లేకపోతే చేయలేం అన్నారు· అదే విధంగా సింగరాయ ప్రాజెక్టు కూడ ఉంది· కాబట్టి ఈ రెండింటిని నాబార్డు స్కీమ్‌లో ఇన్‌క్లూడ్ చేసి, ఆ ప్రాంతాల అభివృద్ధికి ప్రయత్నం చేస్తారా అవి మీ ద్వారా అడుగుతున్నాను·

9·50 ఉ· శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి (మెట్‌పల్లి):– నాబార్డు క్రింద ఆర్థిక సహాయం అందించడానికి ఫస్టు ప్రయారిటీ ఇవ్వబడిన ప్రాంతాలకని మంత్రిగారు చెప్పారు· నా నియోజకవర్గంలో కతలాపూరు మండలం, మేడిపల్లి మండలం ఇవ్వబడి వున్నాయి· కతలాపూరులో కల్వకోట గ్రామం వుంది· అక్కడ ఉన్న ప్రాజెక్టుతో వీరు లింక్ అవుతుంది· అలాగే మేడిపల్లి కాసారం గ్రామంలో వీరు లింకవుతోంది· ఈ రెండూ నాబార్డు క్రింద తీసుకుని వీటిని చేపడతారా అవి మీ ద్వారా అడుగుతున్నాము·

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):– నా నియోజకవర్గంలో అంబడిపూడి, పుట్లగూడెం స్కీములు గత 10 సంవత్సరాల నుంచి అట్లాగే పెండింగులో వున్నాయి. వీటిని ఎప్పటికి పూర్తి చేస్తారు? అట్లాగే బెల్లంకొండ మండలం బోధనం ఫేజ్ 1,2,3 నాబార్డు క్రింద తీసుకునే ప్రపోజల్సు వచ్చాయి. మంత్రిగారు చెప్పినట్లు అది స్పకిల్సు లేవు. అన్నిటికీ టెక్నికల్‌గా రికమెండు చేశారు. ఇది చాలా వెనుకబడిన ప్రాంతం. కాబట్టి ఈ సంవత్సరం తీసుకునే వాటిలో తీసుకుంటారా? అట్లాగే వెంకటరెడ్డిగారు అడిగినట్లు ఇంక్రిమెంటు 13 శాతం నుంచి 14 శాతం చేశారా లేదా? మంత్రిగారు సమాధానం చెప్పలేదు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– గౌరవ సభ్యులకు చెప్పాను, మైనర్ ఇరిగేషనులో ఉన్న నారమ్ము ఏమేటి? మీడియం ఇరిగేషనులో ఉన్న నారమ్ము ఏమిటి? సి.డబ్ల్యు.సి. ఆమోదం పొందివుంది, మేజరులోగాని, మైనరులోగాని ప్లానింగు కమీషను నుంచి ఆమోదం ఉండిఉండాలి. అవసరమైన అన్ని క్లియరెన్సులూ వచ్చి వుండాలి. అదేవిధంగా రూ. 20 కోట్ల నుంచి 25 కోట్ల పెట్టుబడిలోపల ఉన్నవాటికి ప్రయారిటీ యిస్తున్నారు. సర్వే డిజైన్సు, ఎస్టిమేట్సు మొత్తం బెండరు పిలవడానికి రెడీగా వుంటేనే నారమ్ములోకి తీసుకుంటున్నారు. అదే విధంగా 2 – 3 సంవత్సరాలలో పూర్తి చేస్తారనే విశ్వాసం వారికి కలిగితేనే, టెక్నికల్ టీము సర్వే చేసి చూసిన తర్వాతనే ఆమోదం యిస్తున్నారు. సూరంపాలెం, కొవ్వాడ యింకా సభ్యులు అడిగిన యితర అన్ని ప్రాజెక్టులూ యిప్పటికే ప్రాజెక్టు చేశాము. అయితే వాళ్లనారమ్ములో రావడం లేదనుకున్న వాటిని రిజెక్టు చేస్తున్నారు. ప్రయత్నం జరుగుతోంది. రూ. 380 కోట్ల ప్రాజెక్టులు నాబార్డులో పెండింగు ఉన్నాయి. వాటిని పర్‌స్యూచేస్తూ, శాంక్షను కాగానే, క్లియరెన్సులు తెచ్చుకుని ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని మైనర్, మీడియం, మేజర్ ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలనే ఆలోచనతో ముందుకు పెడుతున్నాం. పనులకు తగినట్లు నిధులు విడుదల చేస్తున్నాము. నిధులకు తగ్గట్టు టెండరు పిలిచి పూర్తి చేస్తాము. గౌరవ సభ్యులు చెప్పినవన్నీ ప్రభుత్వ ఆలోచనలో వున్నాయి. నారమ్ములో ఫిట్ అయినవన్నీ నాబార్డులో ప్రాజెక్టు చేస్తాము. ఎ.ఐ.డి.పి. గాని, యితర అసిస్టెన్సుల కోసం గాని ప్రయత్నం చేసి సూరంపాలెం, కొవ్వాడ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు

162–

*4229– సర్వశ్రీ పి. జనార్ధనరెడ్డి, గాదె వెంకటరెడ్డి, డి.ఎల్. రావీంద్రా రెడ్డి (మైదుకూర్), ఎం. కోదండ రెడ్డి (ముషీరాబాద్), కన్నా లక్ష్మీనారాయణ, డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్), కె.ఆర్. సురేష్ రెడ్డి, జె.సి. దివాకర రెడ్డి (కాడిపత్రి), డి. నాగేందర్ (అసిఫ్‌నగర్), ఎన్. వరదరాజులు రెడ్డి, ఇ. ప్రతాప రెడ్డి (అత్మకూర్), ఎం. శిఖామణి (కొడుమూర్):– పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జవహర్ రోజగార్ యోజన నిధులు విడుదల్నెనందువలనను, 10వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిన విధంగా నిధులు ప్రాప్తించినందువలనను ఇంతవరకు రాష్ట్రంలోని గ్రామాలలో రోడ్లు వేయటం, డ్రెయినేజి పథకాలు, త్రాగునీటి సౌకర్యాలు మున్నగునటువంటి అభివృద్ధి పనులను గ్రామపంచాయతీలు చేపట్టగలిగినను విషయం వాస్తవంకాదా;

(ఆ) అయినచో, పంచాయతీల కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులను పొందటానిక్కె ప్రభుత్వం చేసిన ప్రయత్నాలెవ్వి?

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి డా· కోడెల శివప్రసాదరావు:–(అ) (ఆ) గ్రామపంచాయతీలే గ్రామాలలో జవహర్ రోజ్‌గార్ యోజన నిధులతో అభివృద్ధి పనులను చేపట్టాయి· 10వ ఆర్థిక సంఘం విషయంలో విద్య, ఆరోగ్యం గ్రామీణాభివృద్ధి వంటి స్థానిక సంస్థల ప్రాధమిక విధుల నిమిత్తం 10వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి కేంద్ర ప్రభుత్వం సవరించిన మార్గదర్శక సూత్రాలను రూపొందించింది· కేంద్రం నుండి మరిన్ని నిధులు పొందేలా ప్రభుత్వం గట్టి ప్రయత్నాలను చేపట్టింది·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, గ్రామ పంచాయతీలలో జె·ఆర్·వై· క్రింద అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు· ఈ జె·ఆర్·వై· నిధులు సెంట్రల్ గవర్నమెంటు ఫండ్స· జన్మభూమి కార్యక్రమం క్రింద రాష్ట్రప్రభుత్వం వాటా, ఎవర్నైతే పార్టిసిపేట్ చేస్తున్నారో వారి వాటా అని పెట్టడం జరిగింది· స్టేట్‌గవర్నమెంటు వాటాలో జె·ఆర్·వై· నిధులు కలుపుతున్నారా? అయితే ఈ జె·ఆర్·వై· ఫండు 1995–96, 96–97, 98–99, 99–2000లలో ఎంత మొత్తం రిలీజు అయ్యింది· జన్మభూమిలో ఎంత డబ్బు కన్వర్టు చేయడం జరిగింది· అదే విధంగా 10వ ఆర్థిక సంఘం విషయంలో విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి వంటి స్థానిక సంస్థల ప్రాధమిక విధుల నిమిత్తం 10వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి కేంద్రప్రభుత్వం సవరించిన మార్గదర్శక సూత్రాలను రూపొందించింది – అని చెప్పారు· 10వ ఆర్థిక సంఘం నిధులు ఎంత రిలీజ్ అయ్యాయి?

డా· కోడెల శివప్రసాదరావు:– ఈ పథకం క్రింద కేంద్రప్రభుత్వం 80 శాతం నిధులు దానికి రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం నిధులు మ్యాచింగ్‌గా రాష్ట్రంలో జె·ఆర్·వై· పథకాలు అమలు చేస్తున్నాము· రాష్ట్రానికి గత 3 సం·లుగా ఎంత వచ్చిందనీ అడిగేరు· 1996–97 సం·కి రూ· 173 కోట్ల 72 లక్షల 39 వేలు రావడం జరిగింది· 1997–98 సం·కి రూ· 194 కోట్ల 10 లక్షల 51 వేలు రావడం జరిగింది· 1998–99 సం·కి రూ· 146 కోట్ల 29 లక్షల 92 వేలు రావడం జరిగింది· జన్మభూమి పథకంలో జె·ఆర్·వై· నిధులను మళ్లించడం గాని, దానిని ఉపయోగించుకోవడం గాని జరగలేదు· ఇది కేవలం 70 శాతం నిధులు గ్రామ పంచాయితీలకు యివ్వడం జరుగుతున్నది· అదే విధంగా జడ్·పి·లకు 15 శాతం, మండల పరిషత్తులకు 15 శాతం కేటాయించడం జరుగుతుంది· పంచాయితీలలో గ్రామ సభలు ఏర్పాటు చేసుకుని అస్తులు – అనగా రోడ్లు, భవనాలు వంటి మిగతా కార్యక్రమాలకు

గాను గ్రామ సభలలో ఎంపిక చేసుకుని పనులు చేయడం వారి యిష్టానికి వదలి వేస్తున్నాము. మండలాల్లో జిల్లా జనరల్ బాడీ లో నిధులు ఏ విధంగా ఉపయోగించుకోవాలో వారికి వదలిపెడుతున్నాము. ఈ జె.ఆర్.వై. వినియోగం విషయంలో ఎవరి అధికారము, కోక్యమూ లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఈ సంవత్సరం 2 ఇన్స్టాల్మెంట్లు మన రాష్ట్రానికి వచ్చాయి. దీనికి స్టేట్ గవర్నమెంటు యివ్వవలసిన 20 శాతం నిధులు దానికి యివ్వడం జరిగింది. మొత్తం జె.ఆర్.వై. నిధులు గ్రామీణాభివృద్ధి పథకాల కోసం కేటాయించడం జరిగింది. అదే విధంగా 10వ ఫైనాన్స్ కమీషన్ డబ్బులు గురించి చెప్పారు. 1996–97 సం.నుంచి 4 విడతలుగా కేంద్రప్రభుత్వం విడుదల చేసింది. 2 సార్లు 1996–97, 97–98 సంవత్సరాలకు 2 ఇన్స్టాల్మెంట్లు యివ్వడం జరిగింది. 1998–99, 99–2000లకు సంబంధించిన మిగతా 2 ఇన్స్టాల్మెంట్లు తీసుకురావడం కొరకు ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు సప్లిమెంటరీకి సమాధానం చెబుతూ జె.ఆర్.వై. నుంచి జన్మభూమికి నిధులు ట్రాన్స్ఫర్ చేయలేదని అంటున్నారు. ఇది వాస్తవ విరుద్ధం. నేను దృష్టాంతం చూపిస్తాను. కడపలో డి.డి.ఆర్.సి.లో రెవ్యూ జరిగినపుడు ప్రభుత్వం యిచ్చిన సమాచారం మేరకే చెబుతున్నాను. జె.ఆర్.వై. నుంచి గ్రామ పంచాయితీల నుంచి, ఆర్.డబ్ల్యు.ఎస్. నుంచి నిధులు డైవర్ట్ చేస్తున్నారని స్పష్టంగా చెప్పడం జరిగింది. వాస్తవ విరుద్ధమైన ప్రకటనలు చేయకుండా దయచేసి ఖచ్చితమైన సమాధానం యివ్వండి. 10వ ఫైనాన్సు కమీషను జన్మభూమికి 1996–97, 97–98, 98–99లో ఎంత నిధులు యిచ్చారు? జె.ఆర్.వై. 1996–97, 97–98, 98–99 ఈ 3 సంవత్సరాలలో ఎన్ని నిధులు యిచ్చారు? దయనీయమైన పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. గ్రామ పంచాయితీలకు యిచ్చే నిధులు కూడా జన్మభూమిలో డైవర్ట్ చేశారు. దయచేసి దీనికి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

10.00 | ఉ. మిష్టర్ స్పీకర్:– మీరు శాటిస్ఫై కానందున అలా అనుకొంటున్నారు కానీ మంత్రిగారు సమాధానం పూర్తిగా చెప్పారు.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– జె.ఆర్.వై. నిధులు ఇవ్వలేదని స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. దయచేసి దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు:– ఉపజనిత ప్రశ్నలకు సమాధానం చెప్పడం చాలా కష్టం సార్. జే.ఆర్.వై. నిధుల విషయంలో గ్రామ పంచాయతీలు గ్రామసభలు పెట్టుకొని ఏ కార్యక్రమానికి ఎంత ఖర్చుచేయాలి, ప్రయారిటీ, ఎక్స్పెక్టేషన్ తెలియజేసినప్పుడు వారికి గ్రాంట్లు ఇవ్వడం జరుగుతుంది. ఇందులో ఎవరి కోక్యం

ఉండదని మనవి చేస్తున్నాను· గ్రామసభలు జన్మభూమి కార్యక్రమం మాపించుకొని చేస్తున్నారు అంటే అది వారి ఇష్టం· ప్రభుత్వం ఈ విషయంలో ఎటువంటి గైడ్‌లైన్స్ పెట్టలేదు· గత మూడు సంవత్సరాల కె·ఆర్·వై· నిధుల వివరాలు అడిగారు· 98–99లో గ్రాంటు తక్కువ రావడం జరిగింది· 96–97లో రు· 177 కోట్ల 72 లక్షలు, 97–98లో రు· 194 కోట్ల 10 లక్షలు, 98–99లో 146 కోట్ల 29 లక్షలు రావడం జరిగింది· లక్డావాలా కమిటీ రికమండేషన్స్ ప్రకారం సబ్సిడీ హోగ్రాం క్రింద దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న జనాభాకు మనం ఇచ్చే సబ్సిడీ తగ్గించడం జరిగింది· లక్డావాలా నివేదిక ప్రకారం మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులను పునరుద్ధరించమని కోరడం జరిగింది· ఇంతకుముందే కాంగ్రెస్‌పార్టీ తరఫున పార్లమెంటులో ఎంతమంది సభ్యులున్నా ఎక్కడయినా గానీ ఎప్పుడూ గానీ ఈ లక్డావాలా రికమండేషన్స్ గురించి చెప్పలేదు· 10వ ఫైనాన్స్ కమీషన్ గురించి గత మూడు సంవత్సరాల నుండి 96–97లో రు· 87 కోట్ల 75 లక్షలు, 97–98లో రు· 65 కోట్ల 81 లక్షలు, 98–99లో రు· 87 కోట్ల 75 లక్షలు రావడం జరిగిందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను·

Sri Gade Venkat Reddy:– Sir, we don't like to make controversy about this issue. లక్డావాలా రికమండేషన్స్ యున్నెటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం వున్నప్పుడు ఇచ్చింది· దానిపై వ్యతిరేకిస్తూ రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నప్పుడు కాంగ్రెస్‌పార్టీ దానిని సపోర్ట్ చేసిందనే విషయం మంత్రిగారు మర్చిపోవచ్చు· జవహర్ రోజ్‌గార్ ద్వారా గ్రామ పంచాయతీలకు 80 శాతం, జడ్పీలకు 20 శాతం ఇవ్వవలసి ఉండగా, గ్రామ పంచాయతీల కోటా తగ్గించి, జడ్పీల కోటా తగ్గించి ఎం·పి·పి·లకు 15 శాతం రోజ్‌గార్ నిధులు ఇస్తున్న మాట వాస్తవమా? రెండవ విషయం ఈ ఫండ్స్ గ్రామాలలో బి·సి·లు, దళితుల జనాభాను బట్టి వస్తుంది· గ్రామసభలలో యాక్షన్ ప్లాన్ తయారు చేస్తారు· అది డీవియేట్ చేసి బలహీన వర్గాలకు రోడ్లు వేయకుండా ఇతర ప్రాంతాలకు ఖర్చుచేస్తున్న మాట వాస్తవమా? గ్రాంటు రాలేదని కొందరు డీల్డ్ కలక్టరు గారికి రిపోర్టు చేసిన మాట వాస్తవమా? 20 శాతంతో గ్రామ సభలలో జన్మభూమి కార్యక్రమాలు చేశారనేది వేరే విషయం· జడ్పీ ఫండ్స్ నుండి 20 శాతం, ఆర్·డబ్ల్యు·ఎస్· ఇఫ్‌ఎస్, జవహర్ రోజ్‌గార్ గానీ డైవర్ట్ చేసిన మాట వాస్తవమా? ఈ మూడు అంశాలకు మంత్రిగారు సమాధానం చెప్పాలి· మనకు 10వ ఫైనాన్స్ కమీషన్ ఏప్రిల్ 7, 1995న వచ్చింది· దాని కాలపరిమితి మార్చి 31, 2000 వరకు ఉంది· 5 సంవత్సరాలకు రు· 484 కోట్లు మనకు రావలసి ఉండగా ఇప్పటికి 2 విడతలు మాత్రమే ఇచ్చినట్లుగా తెలుస్తున్నది· మిగిలినవి ఎప్పుడు ఈ పంచాయతీలకు ఇస్తారో మంత్రిగారు చెప్పాలి·

శ్రీ టి· జీవన్‌రెడ్డి (జగిత్యాల):– గౌరవ మంత్రిగారిని రెండు స్పెసిఫిక్ క్వశ్చన్స్ వేస్తున్నాను· 10వ ఫైనాన్స్ కమీషన్ నిధులు విడుదల చేయడానికి గ్రామ పంచాయతీల నుండి 30 శాతం నిధులు విరాళాలు వసూలు చేసినపుడే నిధులు విడుదల చేస్తామని

రాష్ట్రప్రభుత్వం నిర్దిష్టమయిన ఆదేశాలు విడుదల చేసిన మాట వాస్తవమా? దీని ఫలితంగా వివిధ గ్రామ పంచాయతీలలో 10వ ఫైనాన్స్ కమీషన్ నిధులు ఖర్చు కాకుండా మిగిలిపోతున్న విషయం వాస్తవమా? రెండవది రాజీవ్‌గాంధీగారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహణకు సరిపోను ఆర్థికబలం సమకూర్చాలనే భావంతో ప్రత్యక్షంగా ఢిల్లీ నుండి గ్రామాలకు నిధులు చేరేవిధంగా జవహర్ రోజ్‌గార్ యోజన పథకం రూపొందించారు. మన ప్రథమ ప్రధానమంత్రి అయిన స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూగారి పేరుతో రూపొందించబడిన ఈ పథకం మన ఆంధ్ర రాష్ట్రంలో మంచి ప్రజాదరణ పొందింది. కేంద్రప్రభుత్వం ప్రస్తుతం ఈ పేరును మార్చి గ్రామీణ సమృద్ధి యోజన అని పెట్టారు. దీనిని మన ఆంధ్ర రాష్ట్ర శాసనసభలో తిరిగి జవహర్ రోజ్‌గార్ యోజన పేరుమీద కార్యక్రమాలు కొనసాగే విధంగా తీర్మానం చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాద రావు:– జే.ఆర్.వై. నిధులు గతంలో 80 శాతం గ్రామ పంచాయతీలకు 20 శాతం జడ్‌పిలకు ఉన్నాయి. కానీ ఇటీవల వచ్చిన భారతప్రభుత్వం వారి గైడ్‌లైన్స్ ప్రకారం 15 శాతం జడ్.పి.లకు, 15 శాతం ఎం.పి.పీ.లకు 70 శాతం గ్రామ పంచాయతీలకు ఇవ్వడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. జడ్.పి.లకు ఇస్తున్నదాంట్లో 22.5 శాతం ఎస్.సి., ఎస్.టి.లకు వారి అవసరాలకు సౌకర్యాలకు ఖర్చుచేయాలి. ఇందులో డైవర్షన్ ఉండడానికి వీలులేదు మిగిలిన డబ్బు విషయంలో జడ్ పిలు, ఎం.పి.పీ.లు వారి సమావేశాలలో నిర్ణయం తీసుకొంటారు. యాక్షన్‌ప్లాన్, ప్రయారిటీస్ ఇంప్లిమెంట్‌షన్ పై వారు నిర్ణయం తీసుకొంటారు. ఇందులో గవర్నమెంట్ వత్తిడి లేదు. 10వ ఫైనాన్స్ కమీషన్ 96-97లో ప్రారంభం అయింది. వారు 1999–2000 సంవత్సరం నాటికి నాలుగు విడతల ఎడ్‌హాక్ గ్రాంటు విడుదల చేయాలి. ఒక ఇన్‌స్టాల్‌మెంట్ భారతప్రభుత్వం నుండి తీసుకొన్న తరువాత యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వగానే రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా రెండు విడతలు రిలీజ్ చేశారు. మూడవది శాంక్షన్ చేశారు. మనం యుటిలైజేషన్ సర్టిఫికెట్ పంపగానే మూడవది కూడా విడుదల చేయడం జరుగుతుంది. ఇది ఐపోగానే చివరి ఇన్‌స్టాల్‌మెంట్ 2000 సంవత్సరం నాటికి ఇవ్వడం జరుగుతుంది. భారతప్రభుత్వం వారి గైడ్‌లైన్స్ ప్రకారం గ్రామ పంచాయతీలకు పబ్లిక్ కంట్రిబ్యూషన్ 30 శాతం ఇవ్వాలని మొట్టమొదట ఇన్‌స్టాల్‌మెంట్ ఇచ్చారు. రెండు, మూడు విడతలకు వచ్చేప్పటికి 1:1 అంటే నూటికి నూరు శాతం కంట్రిబ్యూషన్ వుంటే తప్ప ఖర్చు పెట్టడానికి వీలులేదని చెప్పారు. ఆ ప్రకారమే చేస్తున్నాము. 100 శాతం కంట్రిబ్యూషన్ కష్టం అవుతుందని భావించి దానిని 30 శాతానికి తగ్గించమని భారతప్రభుత్వాన్ని కోరడం జరిగింది. జన్మభూమి అంటే భయపడే స్థితికి కాంగ్రెస్‌వారు వచ్చారు. జన్మభూమి ఫోబియా పెట్టుకోకండి. అది మర్చిపోయి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ తెలుసుకోవడం మంచిదని తెలియజేస్తున్నాను.

Mr. Speaker:- Question No. 163 (7316) is postponed at the request of the Members.

వైద్య, ఆరోగ్య శాఖచే యాంటీబయాటిక్ మందుల కొనుగోలు

164-

*8621-సర్వశ్రీ ఎంసురాజన్ (సత్యవేడు), టి. పండరి (జూకల్), ఆర్. చంద్ర శేఖర్ రెడ్డి, ఎ. బ్రహ్మణయ్య (బందర్), జి.-బాబూరావు, చింతల రామచంద్రారెడ్డి, కె. వీటీ నాయుడు, జి. బుచ్చయ్య చౌదరి, ఎన్. అంజనేయులు, రెడ్డి సత్యనారాయణ, జి. విజయ రామారావు, టి. భద్రయ్య, జి. గోవర్ధన్:- వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) టెండర్లు వేస్తున్న వారు అసాధారణ రేట్లను కోట్ చేయడంవల్ల యాంటీ బయాటిక్ మందుల కొనుగోలులో వైద్య, ఆరోగ్య శాఖ భారీగా నష్టపోతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ప్రభుత్వ సంస్థల నుండి మాత్రమే కోటేషన్లను పిలవాలని వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, తాము దేనిని కోట్ చేస్తే దానినే వైద్య, ఆరోగ్య శాఖ వారు అంగీకరిస్తారన్న దృష్టితో ప్రభుత్వ సంస్థలు కూడా అసాధారణ రేట్లను కోట్ చేస్తున్నాయా;

(ఈ) అయినచో, ఈ విషయమై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

వైద్య, ఆరోగ్య శాఖమంత్రి (డా।। ఎన్. జనార్ధనరెడ్డి):- (అ) లేదండీ.

(ఆ) యాంటీబయాటిక్ మందుల సరఫరాను ప్రభుత్వ రంగ సంస్థలకు పరిమితం చేయడమైనది. ఇతర మందుల విషయంలో అటువంటి పరిమితులు ఏవీ విధించలేదు.

(ఇ) లేదండీ.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

10.10 ఉ. శ్రీ ఎ. బ్రాహ్మణయ్య:- అధ్యక్షా, ఆరోగ్యశాఖా మంత్రిగారి సమాధానంలో మొదటి ప్రశ్నకు 'లేదండి' అని సమాధానం ఇచ్చారు. కాని ఈ యాంటీ బయాటిక్స్‌ను 28 రకాలు కొనుగోలు చేసే విషయంలో, ప్రభుత్వ రంగ సంస్థల నుండి

రేటు కాంట్రాక్టు పద్ధతి మీద కొనుగోలు చేసేటపుడు, అదే ప్రభుత్వ రంగ సంస్థలు వరల్డ్ బ్యాంకు నిధులనుంచి కొనుగోలు చేసే తరుణంలో పిలిచే టెండర్లలో వున్న రేట్లకు ఈ రేట్లకు చాలా వ్యత్యాసం వుంది. అందువల్ల వైద్య ఆరోగ్య శాఖకు సుమారుగా రు. 28.00 కోట్ల నష్టం సంభవిస్తోంది అనేది మొదటి ప్రశ్న. దానికి 'లేదండి' అని సమాధానం చెప్పారు.

మరొక విషయం ఏమిటంటే, ఈ ప్రభుత్వ రంగ సంస్థలు – వైద్య ఆరోగ్య శాఖ కొనుగోలు చేసే మందుల విషయంలో, మన రాష్ట్రంలోనూ, ఇతర రాష్ట్రాలలోనూ కోట్ చేసే రేట్లలో వ్యత్యాసం వుందని రాష్ట్ర హెల్త్ సిస్టమ్స్ ప్రాజెక్టు డైరక్టర్‌గారు అంగీకరించడం కూడా జరిగింది. దయచేసి మంత్రిగారిని మీ ద్వారా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. వ్యత్యాసం వుండగా లేదని వారు సమాధానం చెప్పారు, వారు వివరణ చెప్పాలని కోరుతున్నాను

డా|| ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇది 1994 జూలై 1 నాడు ఫస్టు రేటు కాంట్రాక్టు తీసుకోవడం జరిగింది. ఈ ప్రశ్న దాదాపు 1 సంవత్సరం క్రితం వేస్తే ఈ రోజు వచ్చింది. డ్రగ్ పర్చేజింగ్ సిస్టమ్‌ను స్ట్రీమ్‌లైన్ చేయడం జరిగింది. యాంపిసిలిన్ ప్రతి స్ట్రిప్ మీదా ప్రస్తుతం గవర్నమెంట్ లోగో వుండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. చాలా వరకు రేట్లు తగ్గి, 1994లో కోట్ చేసిన దానికంటె కొన్ని రెట్లు తక్కువకు ఈనాడు మనం పర్చేజ్ చేస్తున్నాము. అందువల్ల ఎలాంటి లాస్ కూడా లేకుండా చేసుకోవడం జరుగుతోంది. ఈ విషయంలో కొంతమంది పబ్లిక్ ఇంటరెస్టెడ్ లిటిగేషన్ కూడా హైకోర్టులో వేసారు. The High Court held that the question of the Government purchasing life-saving drugs from Public Sector Undertakings is quite reasonable.

ఈవిధంగా జడ్జిమెంట్ కూడా ఇవ్వడం జరిగింది. రు. 28.00 కోట్లు నష్టం వస్తోందని అన్నారు. మన బడ్జెట్ రు. 30.00 కోట్లతో డ్రగ్స్ పర్చేజ్ చేస్తే, రు. 28.00 కోట్ల నష్టం మనం భరిస్తున్నామని అంటే, అది అవాస్తవం. గవర్నమెంటు అన్ని కరాల చర్యలు తీసుకుని ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాకుండా చూడడం జరుగుతోంది.

కర్నూలు జిల్లాలో రక్షిత మంచినీటి సరఫరా పథకాలు

165–

*8141– శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి (పాణ్యం):– పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) 1998–99 సంవత్సరాలలో కర్నూలు జిల్లాలో వేయడ్డిన రక్షిత మంచినీటి సరఫరా పథకాల సంఖ్య ఎంత;

(ఆ) సదరు పథకాలకు ఏ మేరకు నిధులను కేటాయించారు?

పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి (డా· కోడెల శివప్రసాదరావు):– (ఆ) 1998–99లో అమలు కోసం 525 రక్షిత నీటిసరఫరా పనులను వేపట్టడమయింది·

(ఆ) రూ· 9·30 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది·

శ్రీ కె· రాంభూపాల్ రెడ్డి:– అధ్యక్షా, 525 వాటర్ స్కీమ్స్‌ను టేకప్ చేసామని మంత్రిగారి సమాధానంలో చెప్పారు· ఇందులో ఎన్ని పూర్తి చేసారు? ఈ స్కీములు అన్నీ సెంట్రల్ గవర్నమెంట్ స్కీముల క్రింద శాంక్షన్ చేయడం జరుగుతోంది· అవి పూర్తయిన తరువాత మెయిన్టెనెన్స్‌కు డబ్బులు ఇవ్వకపోవడంవల్ల కొన్ని స్కీమ్స్ పక్కాగా పనిచేయడం లేదు· అందుచేత , వాటికి మీరు మెయిన్టెనెన్స్ డబ్బులు రిలీజ్ చేస్తారా? కర్నూలు జిల్లాలో మొత్తం వాటర్ స్కీమ్స్ అన్నీ పూర్తి చేయడానికి రు· 20·00 కోట్లు అవసరం వుంటే కేవలం రు· 9·00 కోట్లను మాత్రమే రిలీజ్ చేయడం జరిగింది· ఆ మిగిలిన డబ్బులను ఎప్పటిలోగా ఇచ్చి పనులను పూర్తి చేస్తారు? తెలుపుతారు. యాగంటిపల్లి స్కీమ్ సెంట్రల్ గవర్నమెంట్‌నుండి శాంక్షన్ చేయడం జరిగింది· ఇంతవరకు దగ్గర దగ్గర 3 సంవత్సరాల్నైనా అది కంప్లీట్ కాలేదు· దానినీ తొందరగా పూర్తి చేస్తారా? కర్నూలు జిల్లాలో కొన్ని స్కీమ్స్‌ను టేకప్ చేయడం జరిగింది· వాటినన్నిటికీ మొత్తం ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

డా11 కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, కర్నూలు జిల్లాలో 525 వాటర్ స్కీమ్స్ కోసం రు· 19·93 కోట్ల విలువైన పథకాలను వేపట్టడం జరిగింది· ఇప్పటివరకు రు· 9·28 కోట్లను ఖర్చు చేయడం జరిగింది· 164 స్కీమ్స్‌ను కంప్లీట్ చేయడం జరిగింది· మిగతా వాటిని కూడా నిధుల లభ్యతను బట్టి, – ఎందుకంటే వీటికి అయ్యే ఖర్చు రు· 19·93 కోట్లు – వేపట్టడం, పూర్తి చేయడం జరుగుతుంది· ఈ రోజు రాష్ట్రంలో అన్ని జిల్లాలలో కూడా కేటాయించిన నిధుల కన్నా కూడా వేపట్టిన వాటర్ స్కీమ్స్ సంఖ్య కాని, నిధుల యొక్క మొత్తం కాని ఎక్కువగా తేపుకోవడం జరిగింది· నిధుల లభ్యత పరిగా లేకపోయినప్పటికీ కూడా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని శాంక్షన్ చేయడం జరిగింది· రాబోయే రోజులలో నిధులను కేటాయించి స్కీమ్స్‌ను కంప్లీట్ చేస్తాము· కంప్లీట్ అయిన స్కీములు, పూర్తయి అమలులో వున్న స్కీముల మెయిన్టెనెన్స్ కోసం – వాస్తవానికి గ్రామ పంచాయతీలు పూర్తయిన స్కీములను మేము అప్పగిస్తామని మాట ఇచ్చిన తరువాత – వారికి ఇవ్వడం జరిగింది· కాని వారికి వున్ననిధుల కొరత వల్ల కాని, ఇతర ఇబ్బందుల వల్ల కాని ఆ స్కీములను నడపలేని పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర నిధుల నుంచి ఆ స్కీములను నడపడానికి నిధులను కేటాయించింది· అవి నడపడానికి ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తేపుకుంటోంది·

అదేవిధంగా కర్నూలు జిల్లాలో సమస్యాత్మక గ్రామాలు ఏవైతే వున్నాయో, వాటికోసం 8 సి-పి-డబ్ల్యు-ఎస్- స్కీములు చేపట్టడం జరిగింది- 7 స్కీములను కంప్లీట్ చేయడం జరిగింది- రాబోయే రోజులలో ఆ మిగిలిన ఒక స్కీము కూడా కంప్లీట్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను-

శ్రీ కె- రాంభూపాల్‌రెడ్డి:– సర్, మంత్రిగారు గ్రామ పంచాయతీలే మెయిన్‌టెయిన్ చేసుకుంటాయని చెబుతున్నారు- ఒక్కొక్క స్కీమ్ 8, 9 గ్రామాలకు లింకప్ అవుతోంది- ఏ గ్రామ పంచాయతీ అయినాటేకప్ చేయడం కష్టమవుతోంది- సెపరేట్‌గా డబ్బులు ఇచ్చి మెయిన్టెనెన్స్ చేసే విధంగా చూడండి- కర్నూలు జిల్లాకు మొన్న ఇచ్చిన డి-ఒ-లో ఒక్క పైసా కూడా కేటాయించలేదు- ఆర్-డబ్ల్యు-ఎస్-స్కీమ్‌లో, పోయినసారి అన్ని జిల్లాల కన్నాకర్నూలు జిల్లాకు తక్కువ డబ్బులు ఇచ్చారు కాబట్టి అన్ని జిల్లాలతోపాటు కర్నూలు జిల్లాకు సమానంగా డబ్బులు ఇవ్వండి-

డా11 కోడెల శివప్రసాదరావు:– ఈ మెయిన్టెనెన్స్ ఆఫ్ ది స్కీమ్స్ విషయానికి వస్తే, గ్రామ పంచాయతీ పరిధిలో ఒక స్కీమ్ వుంటే, ఆ గ్రామానికి మాత్రమే నీటి సరఫరా చేసే వాటికి అయితే కనుక గ్రామ పంచాయతీ నిధుల నుంచి, 6, 7 గ్రామాలకు సంబంధించి ఒకే మండలంలో వుంటే ఆ స్కీముకు మండల నిధులనుంచి డబ్బులను ఇస్తామని మేము ఇచ్చిన తరువాత ఆ స్కీమ్‌ను ఎగ్జిక్యూట్ చేస్తున్నాము- రాష్ట్ర నిధులనుంచి ఈ స్కీములు కంప్లీట్ చేసి మండలాలకు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత- దానిని వారే నడుపుకోవాలి- వారు నిధులు లేక కాని, ఇతర ఇబ్బందుల వల్ల కాని స్కీములను నడపడంలేదు- ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకుని రక్షిత మంచినీటి పథకాలకు, గ్రామాలకు పరిమితమ్మై, ప్రభుత్వం డబ్బులను ఇస్తోంది- ఇటీవల కాలంలో విడుదల చేసిన నిధులలో కూడా కర్నూలు జిల్లాకు గణనీయంగా నిధులను విడుదల చేయడం జరిగింది-

పోలీసు స్టేషన్లకు స్వంత భవనాలు

166–

*4721–(సి)– సర్వశ్రీ శేతంశెట్టి వెంకటేశ్వర రావు (ఎల్లవరం), ఎల్-బి-దుక్కు (శృంగవరాకోట), ఎన్- గోపాలరావు (కోట్టూర్), కె- చిట్టినాయుడు (పాడేరు):– హోం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) రాష్ట్రంలోని కొన్ని పోలీస్ స్టేషన్లకు స్వంత భవనాలు లేని విషయం వాస్తవమేనా; అయినచో, వాటి సంఖ్య ఎంత;

(ఆ) వాటి నిర్మాణానికిగాను ఎ-సి-డి-ఎఫ్- నుండి విధులను సమకూర్చుమని శాసన సభ్యులను ప్రభుత్వం కోరిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఎన్ని పోలీసుస్టేషన్ల భవన నిర్మాణాలకు నిధులను మంజూర్చారు?

హోంశాఖ మంత్రి (శ్రీ ఎ· మాధవ రెడ్డి):– (ఆ) అవునండి· 421 పోలీసు స్టేషన్లకు సొంత భవనాలు లేవు·

(ఆ) అవునండి·

(ఇ) 96 పోలీసు స్టేషను భవనాల నిర్మాణం కోసం శాసనసభ్యులు నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ రూ· 203·63 లక్షల మొత్తాన్ని తీసుకున్నది· ప్రస్తుతం ఉన్న పోలీసు భవనాలకు పునరుద్ధరణ, మరమ్మతులు మున్నగువాటి కోసం శాసనసభ్యులు నుండి పోలీసు గృహ నిర్మాణ సంస్థ రూ· 67·51 లక్షల మొత్తాన్ని కూడ తీసుకున్నది·

శ్రీ శేతంసెట్టి వెంకటేశ్వర రావు:– సర్, రాష్ట్రం మొత్తం మీద 421 పోలీసు స్టేషన్లకు భవనాలు లేవు, 96 పోలీసు స్టేషన్లకు మాత్రం శాసన సభ్యుల నిధులమంటే భవనాలను టేకప్ చేసామని మంత్రిగారు అన్నారు· వాటి నిర్మాణం ఏదశలో వుంది, పూర్తయిందా, లేదా? ఇంకా 325 పోలీస్టేషన్ల భవన నిర్మాణం చేయాల్సి ఉంది· ఈ 10·20 సంవత్సరం బడ్జెట్టులో ఎంత సొమ్ము నీటి నిమిత్తం కేటాయించారు· గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే ఎస్·ఐ·, సి·ఐ·, మరియు డి·ఎస్·పి·లకు క్వార్టర్స్ లేక ఇబ్బందులకు గురౌతున్నారు· వీరికి క్వార్టర్లను నిర్మించడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉందా? తెలియజేయండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రం మొత్తం మీద 1,618 పోలీసు స్టేషన్లు ఉన్నాయి· 421 పోలీసు స్టేషన్లు ప్రయివేటు భవనాల్లో నడుస్తున్నాయి· మిగతావి ప్రభుత్వ భవనాల్లో, ఇతర శాఖల భవనాల్లో ఉన్నాయి· కొన్ని భవనాలను వివిధ ఫండ్స్ క్రింద పూర్తి చేయడం జరిగింది· 8వ ఫైనాన్స్ కమీషన్ 152 పోలీసుస్టేషన్స్‌చేశాము· 9వ ఫైనాన్స్ కమీషన్ క్రింద 20 పోలీసు స్టేషన్స్ పూర్తి చేశాము· 10వ ఫైనాన్స్ కమీషన్ క్రింద 51 భవనాలు చెపట్టడం జరిగింది· స్టేట్ స్పెషల్ ప్లాన్ క్రింద మమారు 325 పోలీస్ స్టేషన్స్‌ని పూర్తి చేశాము· ఎక్స్‌ట్రామిస్ట్ ఏరియాల్లో 15 కోట్ల రూపాయలలో గత సంవత్సర 135 పోలీస్ స్టేషన్స్ మంజూరు చేశాము· పనులు చేయడం జరుగుతోంది· కాన్‌స్టిట్యూషన్ డెవలప్‌మెంట్ ఫండ్ నుండి 96 పోలీసు స్టేషన్స్‌ని మొదలు పెట్టాము· అందు చాలా వరకు పూర్తి చేశాము· జన్మభూమి కార్యక్రమం క్రింది 50 భవనాలు స్టార్ట్ చేశాము· చాలా వరకు పూర్తి చేశాము· ఫేజ్‌డ్ మ్యానర్‌లో అన్ని పోలీసు స్టేషన్లకు భవన నిర్మాణాలు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం హడ్కో క్రింద 168 పోలీసు స్టేషన్లని ఈ మధ్యనే మంజూరు చేసుకొన్నాము· పోలీసు స్టేషన్లకు క్వార్టర్లకు స్థలం చూపించమని గౌరవ శాసనసభ్యులకు, ఎస్·పి·లకు లేఖలు వ్రాశాము· ఇటువంటివి 168 భవనాలు చేపడుతున్నాము· గౌరవ సభ్యులు, స్థలం చూపించినట్టయితే మండల హెడ్ క్వార్టర్స్‌లో

5, 10 పోలీసు భవనాలు నిర్మించడానికి అవకాశం ఉంటుంది. ఇవన్నీ ఫేజ్‌డ్ మేనరులో ఒకటి రెండు సంవత్సరాలలలో అన్ని మండల కేంద్రాలలో పోలీసు స్టేషన్లకు పక్కా భవనాలు నిర్మాణం చేయబోతున్నాము.

కలెక్టర్ల అధికారాల వికేంద్రీకరణ

167–

*8584– పర్వతశ్రీ వంకా సత్యనారాయణ, కె. సుబ్బరాజు (విజయవాడ–పడమర), జి. యాదగిరి రెడ్డి, ఎం. కంజపేయులు (హిందూపూర్), సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్): రెవెన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రెవెన్యూ శాఖలో అధికార వికేంద్రీకరణ ద్వారా కలెక్టర్ల పనిభారాన్ని తగ్గించాలనే నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) పరిపాలనా సౌలభ్యం కొరకు ప్రతి జిల్లాకు ఒక అదనపు కలెక్టర్‌ను నియమించాలన్న నిర్ణయాన్ని అమలు చేయడంలో చాలా కాలంగా జాప్యం జరుగుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమి?

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ బి. దేవేందర్ గౌడ్):– (అ) అవునండి.

(ఆ) ఈ విషయం పరిశీలనలో వుంది.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

Sri Vanka Satyanarayana:– Sir, the Hon'ble Minister has said 'Yes' to the question 'A' and to the question 'B' he said that the matter is under consideration. Sir, the question is very clear. 'Whether it is also a fact that implementation of the decision to appoint one Additional Collector to each district for administrative convenience is being delayed since a long time. పెన్డింగ్ అన్నారు. అండర్ కన్సిడరేషన్ అన్నారు. ఇవి ఎప్పటిలోపు ఎగ్జిక్యూషన్‌కి వస్తుంది. జిల్లా కలెక్టర్లకు వర్క్ లోడ్ ఎక్కువైపోయింది. వర్క్ లోడ్ తగ్గించి ఎఫెక్టివ్‌గా డెసిషన్ తీసుకోడానికి ఎఫెక్టివ్ అండర్ కన్సిడరేషన్ పేరుతో ఎంత కాలం వాయిదా వేస్తారు? ఎప్పుడు ఎగ్జిక్యూషన్‌లోకి తీసుకు వస్తారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, వారు అడిగిన ప్రశ్న రెవిన్యూ శాఖలో అధికారాల వికేంద్రీకరణ ద్వారా కలెక్టర్ల పని భారాన్ని తగ్గించాలని నిర్ణయించిన మాట వాస్తవమేనా అని అడిగారు. దానికి సమాధానంగా అవునండి అన్నాను. దానికి తగినట్లు ఆర్డరును జారీ చేశాము. క్యాబినెట్ సబ్ కమిటీ ఈ విషయమ్మీ చర్చించింది. ఆఫీసర్ల రికమండేషన్స్‌ని పరిశీలించాము. రెవిన్యూ శాఖలో సి.ఎల్.ఆర్ స్థాయి నుండి క్రింది స్థాయివరకు అన్ని బ్యాంచెస్‌లో మేము తగ్గించుకొంటూ వచ్చాము. పవర్స్ డెలిగేట్ చేశాము. దానికి తగినట్లు ఆర్డరును జారీ చేయడం జరిగింది. నాన్ క్యాడర్ జాయింట్ కలెక్టరు కావాలని అన్నారు. ఇప్పుడున్న జాయింట్ కలెక్టర్లని అడీషనల్ కలెక్టరుగా చేయండని అన్నారు. అది ప్రభుత్వ ఆలోచనలో ఉంది. దీనిపై ఇంకానిర్ణయం తీసుకోలేదు. నిర్ణయం తీసుకొంటే ఏవిధమైన పవర్స్ ఇవ్వాలి, ఫంక్షన్స్ ఏమిటనే ఆలోచన మేము పరిశీలిస్తున్నాము. ప్రస్తుతం ఎటువంటి నిర్ణయాలు తీసుకోడం లేదని తెలియజేస్తున్నాను.

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.కి కిరాయి బస్సులు

168–

*8806– సర్వశ్రీ ఎం.ఎ. గాఫూర్ (కర్నూల్), జె. రంగారెడ్డి, ఎన్. నరసింహా రెడ్డి, డి. రాజగోపాల్, పాటూరు రామయ్య, జక్కా వెంకయ్య, ఎన్. రాఘవ రెడ్డి, ఎన్. రామ మోహనరావు, టి. చెంచయ్య (సంతనూతలాపాడు), శ్రీమతి పి. భారతి, సర్వశ్రీ కె. రాములు (ఇబ్రహింపట్నం), ఎస్. వెంకట వీరయ్య, కె. వెంకటనర్సయ్య (మధిర), కంజా బొడ్డి (బద్వాచాలం), సిహెచ్. రాజిరెడ్డి (జనగాం):– రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. యాజమాన్యం 1800 ప్రయివేటు బస్సులను కిరాయికి తీసుకోవాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, నిర్దేశించిన నిబంధనలు, షరతులు ఏవి;

(ఇ) అది ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. పని తీరును ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందను విషయం కూడా వాస్తవమేనా?

రవాణాశాఖ మంత్రి (శ్రీ కె. చంద్రశేఖరరావు):– (అ) లేదండీ.అద్దెపధకం క్రింద 700 బస్సులను అద్దెకు తీసుకోవాలని కార్పొరేషన్ నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని అనుసరించి, నియమ, నిబంధనలతోపాటు ప్రయివేటు పారిశ్రామిక వేత్తల నుండి దరఖాస్తులను కోరుతూ 1998, డిసెంబరు 1999, ఫిబ్రవరిలో పత్రికా ప్రకటనల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ ప్రకటనలను విడుదలచేసింది.

(ఆ) తమ వాహనాలను ఇవ్వజూపే ప్రయివేటు పారిశ్రామిక వేత్తలకు ఈ క్రింది నియమ, నిబంధనలను నిర్దేశించడమయింది.

వరుస సంఖ్య	రకం	వి.యు. సగటున	మోడల్‌కనీస వయస్సు	*చెల్లించదగు అద్దె చార్జీలు	
				1995 నుండి లేదా ఆతరువాత	1993 నుండి 1994 వరకు
				రూ. పై.	రూ. పై.
1.	హ్యా-టెక్	450-500	1998 లేదా ఆతరువాత	6.36	—
2.	లక్జరీ	450-500	1998 లేదా ఆతరువాత	6.09	—
3.	ఎక్స్‌ప్రెస్	400-450	1997 లేదా ఆతరువాత	5.82	—
4.	డీల్క్స్ ఆర్డనరీ	300-350	1993 లేదా ఆతరువాత	6.98	6.51
5.	నగరం	200-250	1993 లేదా ఆతరువాత	7.91	7.29

* ఇదివరకే నడుపబడుతున్నటి వాహనాలతోసహా, ప్రస్తుతం చెల్లించదగు అద్దె ఛార్జీలను తెలుపుతుంది.

ఒప్పంద కాలం:-

రకం	మోడల్	ఒప్పంద కాలం
1. హ్యాటెక్	1998 లేదా ఆతరువాత	ప్రవేశపెట్టిన తేదీనుండి 3 సంవత్సరాల కాలానికి 3, 4 సంవత్సరాల ఆఖరునాటికి బస్ కండీషను ఫిట్‌నెస్‌కు లోబడి దీనిని 4, 5 సంవత్సరాలకు పొడిగించవచ్చును.
2. లగ్జరీ	1998 లేదా ఆతరువాత	
3. ఎక్స్‌ప్రెస్	1997 లేదా ఆతరువాత	
2) డీల్క్స్	1997లేదా ఆతరువాత	– డిట్టో –
ఆర్డనరీ	1993 నుండి 1996	ప్రవేశపెట్టిన తేదీనుండి 2 సంవత్సరాలు.
నగరం		

(ఇ) లేదండీ· సంస్థ పనితీరుపై ఎటువంటి ప్రతికూల ప్రభావం ఉండదు· అద్దెపధకంవల్ల మూలధన వ్యయం, నిర్వహణ వ్యయం తగ్గుతుంది·

శ్రీ ఎం·ఎ· గఫూర్:– అధ్యక్ష, మొదటి ప్రశ్నకు ఆర్·టి·సి· యాజమాన్యం 1800 ప్రయివేటు బస్సులు అద్దెకు తీసుకొంటున్నారా అంటే లేదని సమాధానం చెప్పారు· సంస్థ అధ్యక్షులు, గౌరవ శాసనసభ్యులు ఇచ్చిన పేపర్ ప్రకటనలో 18 వందల బస్సులు అద్దెకు తీసుకొంటున్నామని చెప్పారు· ఆ పేపర్ కటింగ్ మీకు ఇస్తాను· సత్యదూరమైన సమాచారం సభకి ఇవ్వడం న్యాయమా? ఆర్·టి·సి· సంస్థ కున రాష్ట్రం గర్వించదగ్గ విధంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థ· ఈ ప్రభుత్వంకి ఇతరత్రా ప్రభావాలు ఏమున్నాయో మాకైతే అర్థం కావడం లేదు· ప్రపంచ బ్యాంకు షరతులపై ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తున్నారని మేమంటే కాదని అంటున్నారు· 700 ప్రయివేటు బస్సులు అద్దెకి తీసుకొంటున్నామని అన్నారు· 1995లో ఆర్·టి·సి· ఒక సర్వే నిర్వహించింది ప్రయివేటు బస్సులు అద్దెకి తీసుకోవడం వల్ల ఆర్·టి·సి·కి కి·మీ·కి 70 పైసల నష్టం కలుగుతోందని ఆర్థిక అంశాల ద్వారా ఆ సర్వేలో తేలింది· మరి అవిధంగా ప్రయివేటు 10·30 వారికి స్లాక్ సీజను వుంటుంది· ప్రయివేటు బస్సులలో జనం వుండరు, ఉ· అయినప్పటికీ వాటిని నడపక తప్పదు· డబ్బులు పేచేయకా తప్పదు· ఆ విధంగా చేయడంవల్ల ఆర్·టి·సి·కి నష్టాలు వస్తున్నాయి· ప్రయివేటు వారికి లాభాలు వస్తున్నాయి· ప్రయివేటు వారికి లాభాలను పంచడానికిగాను, ఆర్·టి·సి· వారు బస్సులు హైర్ తీసుకోవడం ఎందుకు? తామే స్వయంగా మూలధనం సమకూర్చుకోవచ్చు కదా? పత్రికలలో మూలధనం సమస్యగా వుందని ప్రకటనలు చేస్తున్నారు· డిపోలు అవసరం లేని చోట్ల కూడా రాజకీయ ప్రభావం కోసం, 21 కొత్త డిపోలను పెడతామంటున్నారు· దానికి ఎంత డబ్బు ఖర్చు అవుతుందో గమనించండి· డిపోలను పెట్టేబదులు, ఆ డబ్బుతో ఆర్·టి·సి·కి బస్సులు కొనుక్కుని, స్వయంగా నడుపుకోవచ్చు· దానివల్ల ఆర్·టి·సి· వారికి లాభాలు కూడా వస్తాయి·

1995లో దీనిని ప్రయివేటు పరం చేయడం మూలంగా ఆర్·టి·సి·కి కి·మీటరుకు 70 పైసలు నష్టం వస్తున్నదని తేలింది· అయినప్పటికీ దీనిని కొనసాగించడం ఎందుకు? కనుక ఈ విషయమై పునరాలోచన చేస్తారా? తరువాత 700 బస్సులను 10 శాతానికి లోబడి హైర్‌కు తీసుకుంటున్నామన్నారు· ఎంప్లాయీస్ అంతా భయపడుతున్నారు· ఇలా ప్రతి సంవత్సరం 10 శాతంగా పెంచుతూ పోతే, చివరకు ఆర్·టి·సి· జీరో అయ్యే పరిస్థితులు ఏర్పడుతాయి· ఇది వాస్తవమా కాదా? 21 డిపోలను పెట్టడం కోసం గానీ, బస్‌స్టేషన్స్‌ను ఏర్పాటు చేయడానికిగాను ఏదైతే ఖర్చు పెడుతున్నారో దానిని బస్సులను కొనడానికి ఖర్చు చేసే ప్రయత్నం చేస్తారా? అలాగే వరల్డ్ బ్యాంక్ కండిషన్స్‌లో దీనికి కూడా ఏమైనా భాగం వుందా? తెలుపవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను·

శ్రీ కె. చంద్రశేఖర రావు:– అధ్యక్షా, ప్రభుత్వం అనేక పర్యాయాలు, అనేక సందర్భాలలో, చాలా స్పష్టంగా తన నిర్ణయాన్ని చెప్పడం జరిగింది. ఆర్.టి.సి. అన్నది మన రాష్ట్రానికి వున్నటువంటి పబ్లిక్ రంగ సంస్థలలో ఉజ్వలతకలిగిన సంస్థ అని అటువంటి పరిస్థితులలో ఎటువంటి సందర్భంలోనూ ఆర్.టి.సి.ని ప్రయివేటు పరం చేసే ఆలోచనే ఈ ప్రభుత్వానికి లేదు. గఫూర్‌గారికి వరల్డ్ బ్యాంకు ఆలోచన వస్తున్నది ప్రపంచ బ్యాంకులో ఆర్.టి.సికి సంబంధించినటువంటి లావాదేవీలు ఏమీ లేవు. అలాగే 1 శాతం బస్సులను అద్దెకు తీసుకోవడానికి సంబంధించి, 1950లో అన్ని రాష్ట్రాల స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ యాక్టు ఒకటి వుంది. దాని ప్రకారం చేయడం జరుగుతోంది. ఇది సెంట్రల్ గవర్నమెంటు యాక్టు. 64/1950 ప్రకారం ఆరోజులలో ఆర్.టి.సి వారు బస్సులను అద్దెకు తీసుకోవడం అన్నది ఒరిజినల్ స్టాట్యుటార్యాలో పొందుపరచడం జరిగింది. కాబట్టి ఈ బస్సులను అద్దెకు తీసుకోవడం అన్నది ఇప్పుడు కొత్తగా చేపట్టిన చర్యకాదు. రెజల్యూషన్ నెంబర్.7/1979, డేటెడ్ 23.1.1979న సెక్ ప్రక్రియవుంది. ఆరోజున కొన్ని బస్సులు అద్దెకు లేసుకోవడం జరిగింది దాని తరువాత రెజల్యూషన్ నెం. 73/1984, డేటెడ్ 6.6.1984లో కొన్ని బస్సులు తీసుకున్నారు. ఆరోజున తీర్మానం చేయబడింది. A.P.S.R.T.C. has resolved to hire 5% fleet in the district level and 10% fleet in Visakhapatnam and in Hyderabad twin-cities. అని ఆరోజున రెజల్యూషన్ చేశారు. నెం. 187/1985లో కూడా కొన్ని బస్సులు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా 1992లో, నెం. 2/1992 రెజల్యూషన్ చేసి 10 శాతం బస్సులను తీసుకోవాలని ఆరోజున పెట్టారు. ఇటీవలి కాలంలో ఇంతకు ముందు నేను చెప్పినట్టుగా మీనిట్స్ నెం. 2/1998లో ఈ 700 బస్సులు తీసుకోవాలని వుంది. గఫూర్‌గారు అడిగారు 10 శాతం తీసుకోవడానికి ఎంతవరకు పరిమితమవుతారని? ప్రతిసంవత్సరం పెంచుతారాని కూడా అడిగారు. అటువంటి ప్రతిపాదన ఏమీ లేదు. ఈ 10 శాతానికే కట్టుబడి వుండటం జరుగుతుంది. భవిష్యత్తులో కూడా ప్రతిసంవత్సరం తీసుకునే ఆలోచన లేదు.

(అంతరాయం)

శ్రీ ఎం.ఏ. గఫూర్:– 1995లో ప్రయివేటు బస్సులకు సంబంధించి వాళ్లు స్టడీ చేశారు. అందులో ప్రయివేటు బస్సుల వాళ్లు లాంగ్ డిస్టెన్స్ మాత్రమే రన్ చేస్తున్నారు. షార్ట్ డిస్టెన్స్ మరియు సిటీ సర్వీసులను తీసుకోవడం లేదు. దీని వల్ల కి.మీకు 70 పైసలు మనకు నష్టం వస్తున్నదని 1995లో తేలిన మాట వాస్తవమా? ఈ స్టడీ గూర్చి రివ్యూ చేసుకోవాల్సి వుంది? మీరు రివ్యూ చేస్తారా?

శ్రీ కె. చంద్రశేఖర రావు:– గఫూర్‌గారు నేను సత్యదూరమైన విషయం చెపుతున్నానంటూ, వారే చెపుతున్నారు ఈ ఆర్.టి.సి. బస్సులు, ప్రయివేటు వారినుండి హైర్ చేసుకోవడం అయ్యే ఖర్చును అంచనా వేసుకున్న ప్రకారం హైటెక్ బస్సు మీద

కి·మీటరుకు 9 పైసలు, లగ్జరీ బస్సుల మీద కి·మీ. కు 27 పైసలు, ఎక్స్‌ప్రెస్ బస్సులకు కి·మీ·కు 57 పైసలు, అర్బనరీ బస్సుకు ఒక కి·మీ·కు 91 పైసలు, సిటీ బస్సుకు, కి·మీ·కు 97 పైసలు చొప్పున హైర్ చేసుకున్న బస్సుల మీద ఆర్·టి·సి·కి ఎడిషనల్‌గా లాభాలు వస్తున్నాయి తప్ప నష్టం రావడం లేదు· 700 బస్సులకు హైర్ చేసుకుంటే ఒక ఆర్థిక సంవత్సరానికి 11 కోట్ల 95 లక్షల రూపాయల అదనపు ఆదాయం ఆర్·టి·సి· ఆర్జించే అవకాశం వుంది· This is the estimation of A.P.S.R.T.C.

చిత్తూరు జిల్లాలో చేతివృత్తుల పనివారికి అధునిక పనిముట్ల పంపిణీ

169–

*8551– శ్రీ చింతల రామచంద్రారెడ్డి:– చెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చిత్తూరు జిల్లాలో చేతివృత్తుల పనివారికి రూ· 12·18 కోట్ల మేరకు సబ్సిడీ ఋణాలను, అధునాతన పనిముట్లను చెనుకబడిన తరగతుల సంస్థ ద్వారా పంపిణీ చేయడానికి ప్రభుత్వం తలపెటినదా:

(ఆ) చిత్తూరు జిల్లాలో 1·25 లక్షల చేతివృత్తి పనివారు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ప్రభుత్వం చేతివృత్తుల పనివారికి అధునాతన పనిముట్లను ఎప్పటిలోగా పంపిణీ చేస్తుంది;

(ఈ) చేతివృత్తుల పనివారి ప్రయోజనార్థం ప్రభుత్వం చేపట్టిమన్న ఇతర కార్యక్రమాల వివరాలేవి?

చెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖమంత్రి (శ్రీ జి· శ్యామ్‌సుందర్):– (అ) లేదండీ· 1998–99 సంవత్సరానికి చెట్టుబడి పినియోగం రూ· 11·11 కోట్లు·

(ఆ) లేదండీ· ప్రభుత్వం ఈ కార్యక్రమం క్రింద 26554 లబ్ధిదార్లను గుర్తించింది·

(ఇ) పరికరాల పంపిణీని 1998–99, 1999–2000లలో కొనసాగిస్తుంది·

(ఈ) లేదండీ. 'ఆదరణ' కార్యక్రమం క్రింద మీనవా నేతివృత్తులవారికి ప్రయోజనం చేకూర్చే నిమిత్తం ప్రభుత్వం ఏ ఇతర కార్యక్రమాలను చేపట్టడంలేదు.

వీంతల రామచంద్రా రెడ్డి:– అధ్యక్షా, మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో ఈ పెనుకబడిన వారిని ఆదుకునే నిమిత్తం మన గౌరవ ముఖ్యమంత్రిగారు చంద్రబాబు నాయుడుగారు, ఈ చేతివృత్తుల వారికోసం "ఆదరణ" పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించడాన్ని గూర్చి ఈ సందర్భంగా వారికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంద్వారా చేతి వృత్తుల వారికి ప్రభుత్వం ఎంత ఖర్చు పెడుతున్నది? దాని ద్వారా ఎంతమంది చేతి వృత్తుల వారు లబ్ధిపొందారు? ఇంకా చాలా మందికి అవకాశం లభించక మిగిలి పోయారు. వారికి సహాయం అందలేదు. ఆ మిగిలిన వారికి కూడా ఈ ప్రభుత్వం సహాయం చేస్తుందా? మరో విషయం ఏమంటే ఈ ఆదరణ కార్యక్రమంలో లబ్ధిదారులకు ప్రభుత్వం పనిముట్లను ఇస్తున్నది. ఆ ఇచ్చిన దాని మీద చాలా ఫిర్యాదులు వున్నాయి. అదేమిటంటే మార్కెటు ధరకంటె ఎక్కువగా ఈ పరికరాలను ప్రభుత్వం చేతి వృత్తుల వారికి ఇస్తున్నదని. ఇది వాస్తవమా కాదా? కనుక ప్రభుత్వం ఈ పనిముట్లకు లబ్ధిదారులకు ఇవ్వడంలో ఐ.ఎస్.ఐ. లాంటి ప్రామాణికాలను ఏమైనా నిర్ణయించిందా? ఏవిధమైన ప్రమాణాలను తీసుకోవడం జరుగుతోందని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ డి. శ్యామ్‌సుందర్ శివాజి:– ఆదరణ కార్యక్రమం క్రింద రెండు సంవత్సరాలకుగాను, అంటే రెండు ఆర్థిక సంవత్సరాలకుగాను 625 కోట్ల రూపాయలతో కార్యక్రమాన్ని నిర్ణయించడం జరిగింది. ఈ 625 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలోని చేతి వృత్తుల వారు 10 లక్షల మందికా ప్రయోజనాన్ని పొందుతారు. అవిధంగా ఈ కార్యక్రమాన్ని నిర్ణయించడం జరిగింది. సభ్యులు అడిగినట్లుగా మిగిలిన వారికి కూడా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని అమలు చేసి, ఆ ఆర్థిజన్‌ను కూడా కవర్‌చేసేందుకుగాను, ప్రతిసంవత్సరం ఈ కార్యక్రమం నడుపబడుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. పనిముట్ల రేట్లులో అక్కడక్కడ కంప్లయింట్లు వచ్చిన మాట
10-40 వాస్తవమే. మార్కెటు రేటు కంటే తక్కువగా లోకల్ మార్కెటు రేటుకు సమానంగా
ఉ- పనిముట్లు అందించే కార్యక్రమం చేయడం జరిగింది. కలక్టర్లుకు పూర్తి అధికారాలు ఇవ్వడం జరిగింది. ప్రతి సరఫరాదారుడు దగ్గర ఒక సంవత్సరం గ్యారెంటు పిరియడ్ తీసుకొన్నాము. దాని గురించి కంపెనీ దారుడు దగ్గర 5 శాతం సరఫరా దారుడు దగ్గర 10 శాతం డబ్బులు ఒక సంవత్సరం పాటు పెండింగ్ పెట్టి గ్యారెంటి పిరియడ్ పూర్తి అయిన తరువాత కంప్లీటు పేమెంటు చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

జుడీషియల్ కస్టడీ నుండి నేరస్థులు తప్పించుకొనుట

170–

*4610– సర్వశ్రీ పి· జనార్ధనరెడ్డి, ఎం· కోదండ రెడ్డి, డి· వాగేందర్, కె·ఆర్· సురేష్ రెడ్డి, డి·ఎల్· రవీంద్రారెడ్డి, శ్రీమతి వై· దేవకీదేవి, శ్రీ జి· వీరశివా రెడ్డి:– హోం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియచేయగలరా:

(ఎ) భద్రతా సిబ్బంది అలసత్వం, లాలుచీల కారణంగా గత ఒక సంవత్సర కాలంలో హైదరాబాద్ నగరంలో కోర్టులు ముస్తుగు వాటికి హాజరవుతూ దాదాపు 10 మంది కరడుగట్టిన నేరస్థులు జ్యుడిషియల్ కస్టడీ నుండి తప్పించుకున్న విషయం వాస్తవమేనా;

(బి) అసంతృప్తితో వున్న, అవాంఛనీయ సిబ్బందిని భద్రతా విధులకు చాలాకాలం నియమించడం వల్ల, వారు లాభార్జనకై సదరు నేరస్థులు తప్పించుకోవడానికి దోహదపడిన విషయం కూడా వాస్తవమేనా;

(సి) అయినచో, అందుకు బాధ్యులైన వ్యక్తులెవరు?

హోం శాఖమంత్రి (శ్రీ ఎ· మాధవరెడ్డి):– (ఎ) లేదండి, 1996లో (9) మంది, 1997లో (4) మంది, 1998లో (2), 1999లో ఇప్పటి వరకు (2) ఖైదీలు తప్పించుకున్న మాట వాస్తవమే· కేవలం మీర్జా ఫయాజ్ బేగ్ అనబడే కరడుకట్టిన నేరస్థుడు నాంపల్లి కోర్టు నుండి, 19·12·96 నాడు తప్పించుకున్నాడు· తరువాత జమ్మూ అండ్ కాశ్మీరులో జరిగిన ఎన్ కౌంటర్‌లో అతను మరణించినట్లు తెలియవచ్చినది·

(బి) లేదండీ, భార్యభర్తారాహిత్యం దృష్టిలోకి వచ్చినప్పుడల్లా డిపార్టుమెంటు పరంగా చర్య తీసుకోవటం జరుగుతుంది· ఇప్పటివరకు 18 మంది పోలీసు అధికారులను సస్పెండుచేసి వారిపై డిపార్టుమెంటు పరమైన చర్య తీసుకోవటం జరిగింది·

(సి) ఖైదీలను ఎస్కార్టు చెయ్యటానికి (3) ప్లాటూన్లను (ఒక ప్లాటూను సి·ఆర్·పిఎఫ్ క్వార్టర్ నుండి ఒక ప్లాటూను రంగారెడ్డి జిల్లా నుంచి, ఒక ప్లాటూను సి·ఎ·ఆర్·సి·పి·యల్ నుంచీ) రోజేషను పద్ధతిపై పంపటం జరుగుతున్నది·

(డి) ఖైదీలు తప్పించుకొనటానికి బాధ్యులయిన 18 మంది పోలీసు సిబ్బందిని సస్పెండ్ చేసి వారిపై శాఖాపరమైన చర్యలను చేపట్టడమయినది·

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంటు క్వొశ్చన్. ఈ మధ్య శాంతిభద్రతలు పూర్తిగా విషమం అవుతున్నట్లు కనిపిస్తున్నాయి. రోజు మర్డరు కేసులు, రేపు కేసులు, జైలుకు పోకడం జరుగుతున్నది. మొన్న నిజామాబాదు జైలు నుంచి 72 మంది ఖైదీలు పారిపోయారు. భద్రతా సిబ్బంది అలసత్వం, లాలూచీల కారణంగా గత ఒక సంవత్సర కాలంలో హైదరాబాద్ నగరంలో కోర్టులు మున్నగు వాటికి హాజరవుతూ దాదాపు 10 మంది కరడుగట్టిన నేరస్థులు జ్యుడిషియల్ కస్టడీ నుండి తప్పించుకున్న విషయం వాస్తవమేనా? అంటే లేదండి అన్నారు. 1996ల 9 మంది, 1997లో 4 గురు 1998లో 2 1999లో ఇప్పటివరకు 2 అన్నారు అంటె మార్చి వరకా ఫిబ్రవరి వరకా చెప్పలేదు. కరడుకట్టిన నేరస్థుడు మిర్జా ఫయాజ్ బేగ్ అన్నారు. ఇంతకు ముందన్న నేరస్థులు ఎవరు? వారు ఏమి చేశారు? జమ్ము కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్లో ఒకరు చనిపోవడం జరిగిందని చెప్పారు. జమ్ము కాశ్మీర్ వరకు ఎట్లా పోగలిగినాడు. జైళ్ళలో చాలా అవినీతి పెరిగిపోయింది. ఖైదీలు దగ్గర డబ్బులు తీసుకొని ఒక సెల్ నుంచి మరొక సెల్‌లోకి మారుస్తున్నారు. మంత్రిగారికి తెలుసో లేదో కాని మేము వినడం జరిగింది. డబ్బులు, బ్యాంది, వీస్కీ బాటిల్స్ ఇస్తే వారిని మంచిగా ట్రీటుమెంటు చేస్తున్నారు. కొంతమంది హాస్పటల్స్‌లో జాయిన్ అయి ఇళ్ళకు వెళ్ళిపోతున్నారు. క్రిమినల్స్‌ను వదిలివెస్తున్నారు. ఇవి అన్నీ బయటకు వస్తున్నాయి. దీని మీద ఏమి చర్యలు తీసుకొంటున్నారు, క్రిమినల్, డెకాయిట్స్, మర్డర్, రేపు కేసుల్లో ఇన్‌వాల్వ్ అయినటువంటి వాళ్ళు జైలుకు వెళ్ళి పారిపోతున్నారు. ప్యాంటును వుంటే ఎట్లా పారిపోతున్నారు? జైలు సిబ్బందితో కొల్యూడ్ అయితేనే వారు పారిపోతున్నారు. నిజామాబాదు జైలు నుంచి 72 మంది పారిపోయిన దాని మీది రిపోర్టు అసెంబ్లీ టేబుల్ మీద పెడతామని అన్నారు. ఇంతవరకు పెట్టలేదు. ఈ సంఘటన మీద ఎంక్వైరీ చేయించారా? చేయిస్తే ఆ రిపోర్టు టేబుల్ మీద పెడతారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు గత సంవత్సరం ప్రశ్న అడిగారు. నేను ఇప్పటివరకు సమాధానం చెప్పాను. ఈ నాలుగు సంవత్సరాల నుంచి మొత్తం 17 మంది పారిపోయారు నిజా నుంచి తప్పించుకొని పోయారు. అందులో ఒకరు ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఒక 10 మందిని అరెస్టు చేయడం జరిగింది. ఇంకా 6 గురిని అరెస్టు చేయవలసిన అవసరం ఉన్నది. నిజామాబాదు జైలునుంచి 72 మంది తప్పించుకొన్నారు. ఇప్పటివరకు 43 మందిని అరెస్టు చేశాము ఇంకా 29 మందిని అరెస్టు చేయవలసిన అవసరం ఉన్నది. దాని మీద జుడిషియల్ ఎంక్వైరీ రిపోర్టు రావలసిన అవసరం ఉన్నది. సిబ్బందితో ఖైదీలు కుమ్మక్కై పారిపోతున్నారని చెప్పారు. అందులో వాస్తవం లేదు. సిబ్బందికి కూడా సస్పెండు కావాలని, పనిష్‌మెంటుకు గురి కావాలని వారికీ ఉండదు. ఖైదీలు తప్పించుకొన్న సందర్భంలో సిబ్బందిని సస్పెండు చేయడమో, ఎంక్వైరీ చేయించడమో ఇవి అన్నీ కూడా చేస్తూనే ఉన్నాము. జైళ్ళో కూడా కొంతమంది అవినీతి పరులు ఉన్నారని చెప్పారు. అమూల్యమైన సూచనలు ఇస్తే మార్పులు తీసుకోని వస్తాము. ఈ రాష్ట్రంలో 50 సంవత్సరాలు కాంగ్రెస్ వారు పరిపాలించారు.

(అంతరాయం)

వారు అన్నగానికి చెబుతున్నాను. శాంతిభద్రతలు విఫలం అయినట్టు అగుపడుతున్నాయని అన్నారు అండి. పచ్చకామెర్లు ఉన్నప్పుడు పచ్చగానే అగుపడుతుంది.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, 45 సంవత్సరాలు మేము పరిపాలించామని అన్నారు.

(అంతరాయం)

నేను అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సరైన సమాధానం చెప్పలేదు. మేము ఏది మాట్లాడినా 45 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలన అని మాట్లాడుతారు. నిజామాబాదులో 72 మంది ఖైదీలు పారిపోవడం జరగలేదు. ఇది మీ చరిత్రలోనే జరిగింది. జరిగిన దానికి ఒప్పుకోండి. ముఖ్యంగా మీరు హోం మంత్రి అయిన తరువాత రోజు పేపరు చూస్తే 10 సంవత్సరాల అమ్మాయి రేపు అని వస్తుంది.

మిస్టర్ స్పీకర్:- జైలుకు సంబంధించి మాట్లాడండి. రేపుల శాంతిభద్రత మీద చర్చ అప్పుడు మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నల్గొండ జిల్లాలో వ్యక్తి చనిపోయాడు. ఆ చంపిన వ్యక్తి లిస్టులో ఉన్నాడా? జైల్లో నుంచి పారిపోయిన వ్యక్తి 7 గురుని మర్డరు చేశాడు. ఇంకా 7గురుని మర్డరు చేస్తామని అంటున్నారు. ఈ ప్రభుత్వం ఎఫెక్టివ్‌గా పనిచేసి ఇటువంటి సంఘటనలు రిపీటు కాకుండా మాడాలి. వీరు ఒట్టిగా బొక్కగా, ఎగతాలిగా మీరు 45 సంవత్సరాలు పరిపాలించారు. అది పద్ధతా అని మనవిచేస్తున్నాను. మీర్జా ఫయాజ్ బేగ్ అన్న ఆయన ఎన్‌కౌంటర్లో చనిపోవడం జరిగింది. ఈయన ఎవరు? ఏమైనా కేసులు ఉన్నాయా? పారిపోయిన వాళ్ళు లిస్టు ఇచ్చారు. వారిపై ఎటువంటి కేసులు ఉన్నాయి? వాళ్ల పేర్లు తెలియచేయండి. వాళ్ల పేర్లు చెబితే ప్రజలు అయినా పట్టుకొని మీకు అప్పచెబుతారు.

10.50 ఉ. శ్రీ ఎ. మాధవరెడ్డి:- డీటెయిల్స్ ఇస్తాను. మీర్జా ఫయాజ్ బేగ్ అనే అతను ఐ.ఎస్.ఐ. ఏజంట్. కృష్ణప్రసాద్ అనే పోలీస్ ఆఫీసర్‌ను చంపిన కేసులో అతను ఉన్నాడు జమ్ము కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్‌లో అతను చనిపోవటం జరిగింది. మిగిలిన .. మంది ఏయే కేసులలో ఇన్‌వాల్వ్ అయి ఉన్నారో డిటెయిల్స్ ఉన్నాయి, చదవమంటే చదువుతాను, పంపించమంటే పంపిస్తాను

మిస్టర్ స్పీకర్:– ఆ రికార్డ్స్ సబ్‌మిట్ చేయండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నల్గొండ జైలులో ఉన్న రియాదుద్దీన్ ఎప్పుడు జైలు నుండి తప్పించుకున్నాడని అడిగారు. 1992లో వారి గవర్నమెంట్ అధికారంలో ఉన్నప్పుడే జైలు నుండి తప్పించుకున్నాడు. జైలునుండి తప్పించుకున్నప్పుడు కాంగ్రెస్‌వారే అధికారంలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ టైమ్‌లో కానీయండి, తెలుగుదేశం పార్టీ టైమ్‌లో కానీయండి అతను జైలునుండి తప్పించుకున్నాడు. తప్పించుకున్నటువంటి ఆ నిందితులను పట్టుకోవటానికి తగు చర్యలు తీసుకుంటున్నాము. ఈ రోజు హోంమినిష్టర్‌గా మాధవరెడ్డి ఉన్నడు, శాంతిభద్రతలు బాగోలేవని అంటున్నారు. ఇంక అటువంటి వాడికి ఒక్క నెల ఇస్తే ఈ రాష్ట్రం మొత్తం.....

(అంతరాయం)

Mr. Speaker:- Don't Provoke the House.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– సర్. నేను నాలుగు సంవత్సరాలనుండి హోంమినిష్టర్‌గా ఉంటున్నాను. జనార్ధన్‌రెడ్డిగారు ఒక్క నెల ఉంటే భూకబ్జాలు, దౌర్జన్యాలు, దహనకాండలు అయిపోతాయి సర్. నేను 4 సంవత్సరాలనుండి ఉన్నాను, 4 సంవత్సరాలనుండి ఉంటూ కూడా రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎట్లా కాపాడుతున్నామో తెలుసు. అనవసరంగా విమర్శలు చేయకండి.

Mr. Speaker:- Postponed Question No. 8499

శ్రీ కె. రామచంద్రరాజు:– అధ్యక్షా, 'ఎ' ప్రశ్నకు సమాధానం రాయలసీమ థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్...

(అంతరాయం)

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూర్):– వారి అసమర్థతను కప్పిపుచ్చుకోవటానికి ఈ విధంగా మాట్లాడుతున్నారు సర్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– ఏమి మాట్లాడుతున్నారు సర్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– చేతకాదు,

(అంతరాయం)

Mr. Speaker:- Please take your Seats. This is not correct. I do not permit like this.

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి:- అధ్యక్షా, ····

(అంతరాయం)

Sri T. Jeevan Reddy:- Let him withdraw his words.

Mr. Speaker:- What is this? I stopped him also. Don't argue with me. Other than Janardhan Reddy, I will not permit any one else. After 10.00 a.m., single supplementaries. Please come to the point.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఆయన రాజకీయాలలోకి రానప్పుడు నేను హోంమినిష్టర్‌గా ఉన్నాను· ఆయనకు తెలియదేమో, తెలుసుకోండి· రికార్డ్స్ తీసి చూడండి· నువ్వు బచ్చాగాడివిగా ఉండేవాడివి అప్పుడు·

శ్రీ ఎ· మాధవరెడ్డి:- నాకు అవకాశం ఇవ్వండి సర్· నీలాంటి వాళ్ళను చాలామందిని చూశాను, నేను బచ్చాగాడిని కాదు· సర్పంచ్, సమితి ప్రెసిడెంట్, ఎమ్·ఎల్·ఎ·గా మూడుసార్లు గెలిచాను· నీలాగా డొర్జన్యాలు చేసి, భూకబ్జాలు చేసి రాజకీయాలలోకి రాలేదు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- భూకబ్జా అంటున్నారు, హోంమినిష్టర్‌గా ఉండి ఏమి చేస్తున్నారు? చేతగాని హోంమినిష్టర్ సర్· దమ్ము, ధైర్యం ఉంటే చర్య తీసుకోమనండి· మరలా ఏమ్మైనా అంటే అడవారు ముందుకు వస్తారు· అసమర్ధ హోంమినిష్టర్, చేతగాని హోంమినిష్టర్· 4 సంవత్సరాలనుండి ప్రజలను పరిపాలిస్తున్నారు, 4 సంవత్సరాల నుండి హోంమినిష్టర్‌గా ఉన్నాడు, అసమర్ధ హోంమినిష్టర్·

Mr. Speaker:- Janardhan Reddy Garu, please take your seat. I don't permit like this.

శ్రీ ఎ· మాధవరెడ్డి:- మాధవరెడ్డి హోంమినిష్టర్‌గా ఉన్నాడు కాబట్టి ఇవన్నీ జరుగుతున్నాయని మొదట మాట్లాడాడు· అటువంటివాళ్ళను చాలామందిని చూశాను· రెండవసారి హోంమినిష్టర్‌గా చేసినవారు ఈ రాష్ట్రంలో ఎవరూ లేరు· నాలుగు సంవత్సరాలు హోంమినిష్టర్‌గా ఉన్నాను· ఈ రోజు ఎవరూ కూడా విమర్శించరు, శాంతిభద్రతలు కాపాడి ఈ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని చూస్తున్నాను·

శ్రీ బి· జీవన్‌రెడ్డి:– మినిస్టర్ నోటికి వాద్దు, అదుపు లేదు సర్·

Mr. Speaker:– Why do you bother? Please take your seat.

శ్రీ బి· జీవన్‌రెడ్డి:– నువ్వు రాజకీయాలకు రాకముందు, నువ్వు సర్పంచ్ కాకముందు, నువ్వు నిక్కరు మీద ఉన్నప్పుడు ఆయన హోంమినిష్టర్ అయ్యాడు·

Mr. Speaker:– Please resume your seats.

శ్రీ ఎ· మాధవరెడ్డి:– నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి సార్·

మిస్టర్ స్పీకర్:– మీరిద్దరూ తిట్టుకోండి, ప్రజలు మాస్తూ ఉంటారు వాటీజ్ దిస్?

శ్రీ బి· జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, ····

(అంతరాయం)

Mr. Speaker:– Don't argue with me. Janardhan Reddy Garu, what is your supplementary? Please listen to me. Except Janardhan Reddy who has put the question, I will not allow any one else.

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:– వారి అసమర్థతను కప్పిపుచ్చుకోవటానికి ప్రయత్నిస్తున్నారు సర్·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మీ ద్వారా మనవిచేసేదేమంటే ఆయన హోం మినిష్టర్‌గా ఉన్నాడు· అయన్ను నేను అడిగిన ప్రశ్న ఏమిటి సర్·

శ్రీ ఎన్· నరసింహారెడ్డి:– ఆరుగురు చచ్చిపోయారు సర్· మాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి సర్·

Mr. Speaker:– You discuss under Home Demands. Please don't disturb.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నేను చిమని అడిగాను? వారి పేరేమిటి మీర్ ఫయాజ్ బేగ్ ఎవరు, ఏ కేసులో వారిని తీసుకెళ్ళారు చెప్పండని అడిగాము సర్· నేను అడిగిన తరువాత ఆయన ఏమన్నాడు సర్? హోంమినిష్టర్‌గా జనార్ధన్‌రెడ్డి ఒక్క నెల ఉంటే··· ఏదో అన్నాడు సర్, మీరు అంతలోనే మైక్ బంద్ చేశారు· ఆ విషయం ఎందుకు వచ్చింది సర్?

Mr. Speaker:- That is why I have cut the mike. Please put supplementary.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఆయన రాజకీయాల్లోకి రాకముందే నేను హోంమినిష్టర్‌గా ఉన్నానని చెప్పాను· రాష్ట్రంలో హోంమినిష్టర్ ఉన్నాడు, ముఖ్యమంత్రి ఉన్నాడు· నన్ను భూకబ్జా దారుడనని అన్నారు· నేను మీ ద్వారా మనవిచేసేదేమంటే ఈ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అయినది· ఏ ఎంక్వయిరీ అయినా వేసుకోమనండి· దేనిక్కావాసిద్ధంగా ఉన్నాను· చేతకాని మాటలు, అసమర్థ మాటలు మాట్లాడవద్దు అని చెప్పండి సర్· మంత్రులను వార్న్ చేయండి సర్·

Mr. Speaker:- What is your supplementary?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– నేను మనవిచేసేదేమంటే వీరు ఏయే కేసులలో ఉన్నారో చెప్పమనండి· తరువాత ఏయే కేసులలో ఎవరెవరు ఉన్నారు· ఎప్పడెప్పుడు బయటకు పోయారు అనేది చెప్పమనండి· నల్గొండ జైలులో ఎవర్నితే మర్డర్ చేశారో ఆ వ్యక్తి ఈ వ్యక్తేనా అని అడుగుతున్నాను·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– జనార్ధన్‌రెడ్డిగారి ప్రశ్నకు నేను స్పష్టంగా సమాధానం చెప్పాను· వారు నేను హోంమినిష్టర్ అయిన తరువాత ఇవన్నీ అయ్యాయని అంటేనే నేను రెండవసారి సమాధానం చెప్పవలసి వచ్చింది తప్ప జనార్ధన్‌రెడ్డిగారిని నేను ఏదో అనాలని, దానితో లిడ్ పోందాలని కాదు·

శ్రీ డి· నాగేందర్:– అధ్యక్షా, ఏమిటి సర్? హోంమినిష్టర్‌గారు ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే ఎట్లా సర్·

(అంతరాయం)

శ్రీ ఎ· మాధవరెడ్డి:– నాగేందర్‌కు సంతోషమే వాకు తెలుసు, మన్ను కూర్చో·

Mr. Speaker:- Please Nagender, take your seat.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నేను ప్రశ్నకు సమాధానం చెబుతున్నాను సర్. వారు అవన్నీ అన్నందుకే నేను రెండవసారి అన్నాను. లేకుంటే నేనెందుకు అంటాను సర్. మీర్జా ఫయాజ్ బేగ్ విషయానికి వస్తే అతను ఐ.ఎస్.ఐ. ఎజంట్, పోలీస్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్‌ను చంపిన దాంట్లో ఉన్నాడు. అతను జమ్మూ, కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడు. నల్గొండ రియాడుడ్డెన్ విషయం అడిగారు. మొన్న జరిగిన మర్డర్ విషయం అడిగారు. 1992లో అతను కూడా జైలు నుండి తప్పించుకున్నాడు. హైదరాబాదులో జైళ్ళనుండి తప్పించుకున్నవారి మొత్తం రికార్డు గత నాలుగు సంవత్సరాల వివరాలతో సహా ఉన్నది. ఎవరెవరు వీయే కేసులలో ఇన్‌వాల్వ్ అయ్యారు. ఎవరిని ఎప్పుడు అరెస్ట్ చేశామో అన్ని డిటెయిల్స్ కావాలంటే రికార్డ్స్ ఉన్నాయి. చదవమంటే చదువుతాను, లేదంటే పంపిస్తాను.

Mr. Speaker:- Please send them.

WATER PIPELINE AT MUDDANUR UNDER RAYALASEEMA THERMAL POWER STATION

(Q.No. 108 (8499-W) postponed from 4-3-1999)

11-00 ఉ. శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి:– స్పీకర్ సర్, దెబ్బతిన్న పైప్‌లైను రిపేర్‌చేయడానికి ఎంత ఖర్చయింది? రెండవ దశకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా రెడ్డిగా ఉంచబడిన మాట వాస్తవమేనా? రెండవ దశ ఎప్పుడు చేపడతారు, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? బ్యాలన్స్ పైప్‌లైన్స్‌ను పూడ్చడానికి టెండర్లు పిలిచిన మాట వాస్తవమేనా? టెండర్లు పిలిచి పని ఎందుకు ఆపారు? రెండవ పైప్‌లైన్ కూడా సుమారు సగం పూర్తయిన మాట వాస్తవమేనా? అక్కడ పశువులు, మనుషులు చనిపోతున్నారన్ని కారణంగా అక్కడి లోకల్ పీపుల్ కోర్టుకు వెళ్ళి 1999 వర్షాకాల సీజన్ వచ్చేలోపల పూడ్చివిధంగా డైరెక్షన్ తెచ్చిన మాట వాస్తవమేనా? ఇంజనీర్స్ చెప్పారని ముందు టెండర్స్ పిలవడం జరిగింది ఇప్పుడు అవసరం లేదంటున్నారు. ముందు ఎందుకు టెండర్స్ పిలిచారు? ఇప్పుడు ఎందుకు వద్దంటున్నారో మంత్రిగారు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

(శ్రీ డి. బుచ్చయ్య చౌదరి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ కె. రామచంద్రరాజు:– అధ్యక్షా, గౌ. సభ్యులు చెప్పినట్లు 1996లో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పైప్‌లైన్ మరమత్తులు చేయడానికి రు. 83 లక్షలు ఖర్చయింది. రెండవ దశ ఎప్పటిలోగా పూర్తి చేస్తామని అడిగారు. దానికి టెక్నికల్, ఎకనామికల్ క్లియరెన్స్ 1994లో రు. 1045 కోట్లకు ఇవ్వడం జరిగింది. ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నుండి, ఓ.సి.ఎఫ్. నుండి నిధులు సమీకరించడానికి ప్రయత్నాలు

చేస్తున్నాం· అయితే ఈ ప్రయత్నాలు కార్యరూపందాల్చలేదు· 1997 నవంబర్‌లో ఇన్సార్మ్ అనే ఇటాలియన్ కంపెనీ ముందుకొచ్చింది· 1998 ఏప్రిల్‌లో బి·హెచ్·ఇ·ఎల్·కూడా ముందుకొచ్చింది· జంపింక్ అనే వెనా కంపెనీకూడా ముందుకొచ్చింది· మొ మూడు కంపెనీల నుండి 22·12·1998న ఆఫర్స్ రాగా వాటిని 23·12·1998న తెరిచారు· ఈ ఆఫర్స్‌ను 22·2·1999న ఎన్·టి·పి·సి·కి టెక్నికల్ కన్‌సల్టేషన్‌కు పంపడమయింది· ఈనెల 15 నాటికి ఎన్·టి·పి·సి· నుండి వస్తాయని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాం· అయితే ఈరోజు ఎన్·టి·పి·సి· నుండి ఒక టీము ముద్దనూరుకు వెళ్లడమయింది· ఈ ప్లేప్లెన్ 11 కిలోమీటర్లు వేయడానికి టెండర్లు పిలవడం జరిగింది· అయితే టెండర్లు పిలిచిన తరువాత ఎన్·టి·పి·సి· కన్‌సల్టెన్సీ వారు రెండు దశ పూర్తిచేస్తారు కదా, దానిని మళ్లీ ఇప్పుడు పూడ్చినట్లయితే దాదాపు 4 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది అని చెప్పడం జరిగింది· రాయలసీమ వెనుకబడిన ప్రాంతం కాబట్టి లోవోల్టేజి సమస్యను నివారించడానికి రెండవ దశ తప్పనిసరిగా పూర్తిచేయాలి కాబట్టి రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చినందువల్ల వారు టెండర్లు పిలవడం జరిగింది· టెండర్లు పిలిస్తే మొ మూడు కంపెనీలు వచ్చాయి· దానిని కన్‌సల్టెన్సీలో తీసుకొని వారియొక్క టెక్నికల్ టీడ్స్‌ను పరిశీలించిన తరువాత జూన్ నెల నాటికి ఫైనల్ చేస్తాం·

శ్రీ ఎన్· పరదరాములు రెడ్డి:– స్పీకర్ సర్, మనం ఎక్కువరేటు పెట్టి పవర్ ఎక్కడెక్కడో కొంటున్నాం· మనకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ఉంది· రెండవ దశ చేపట్టకపోవడం అనేది చాల దురదృష్టకరమైనది· వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ఉండి పనిచేపట్టకుండా ప్రభుత్వం వాయిదాలు వేస్తున్నాది· ఈ ప్లేప్లెన్ వల్ల పశువులు, మనుషులు చనిపోతున్నారి కాబట్టి వెంటనే పూడ్చమని కోర్టు డైరెక్షన్ ఇచ్చినప్పటికే వారికి కావలసిన వారికి టెండర్లు రాలేదనే ఉద్దేశంతో ఈ ప్లేప్లెన్ నిర్మాణాన్ని ఆపడం జరిగింది· దానికి ఖచ్చితమైన సమాధానం మంత్రిగారు చెప్పాలి· ఇంజనీర్స్ ముందు టెండర్స్ ఎందుకు పిలిచారు, తరువాత ఎందుకు వద్దంటున్నారు·

శ్రీ కె· రామచంద్రరాజు:– అధ్యక్షా, ఈ రెండవ దశ ప్రాజెక్టు నిర్మాణానికి 2వ ప్లేప్లెన్ అవసరముందని, నీటి పరఫరా కోసం ఈ రెండు ప్లేప్లెన్లకు కావలసిన వెడల్పు కందకం మొదటి దశలోనే త్రవ్వడం జరిగిందా? రెండవ ప్లేప్లెన్ ఎరెక్ట్ చేయడం కొరకు 16 కిలోమీటర్ల వరకు కాంక్రీట్ సపోర్ట్ కూడా వేయడం జరిగింది· రెండవ ప్లేప్లెన్ 1·5 కిలోమీటర్ల మేరకు మ్మిలవరం రిజర్వాయర్ నుండి వేయడం జరిగింది· రెండవ దశ కాంట్రాక్టు నిర్ణయమైన వెంటనే పన్నెండు నెలల్లో రెండవ ప్లేప్లెన్ వేసి పూర్తి చేయవచ్చు· ఈ రెండవ ప్లేప్లెన్ వేయడానికి కందకంలో ఇసుక నింపితే తిరిగి తీయడానికి సుమారు రు·4 కోట్లు ఖర్చవుతుంది· వర్షాకాలంలో ఆ ప్లేప్లెన్ దెబ్బ తినకుండా నిరంతరంగా కాపలా కాని రెండవ దశ శాంక్షన్ అయినవెంటనే అది పూర్తి వేస్తారు· రెండవ ప్లేప్లెన్‌కు కూడా కొంతవరకు క్రాస్డ్ డ్రాయినేజి కూడా చేయడం జరిగింది· దీనిని

దృష్టికి తెచ్చుకుని ఈ రెండవ దశ పూర్తిచేయాలనే పట్టుదలతో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. జూన్ నాటికి రెండవ దశ ప్రారంభించడానికి అన్ని రకాలైన పనులను పూర్తిచేస్తామని మీ ద్వారా గౌ. సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

డా. కె.ఎస్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారేమో చాల మంచివారు. కాని వారు సమాధానం చాస్తున్నారు. శాండ్ ఫిల్లింగ్ చేస్తే రావాటర్ ప్లెయిన్‌కు నష్టం జరగకుండా పవర్ ఇసరేట్ చేయడానికి ఎల్.అండ్.టి. వారికి కాంట్రాక్ట్ ఇచ్చారు. మంత్రిగారు చెప్పినట్టు ఎల్ అండ్ టి. వారు కొంతపని చాచాపు రు. 90 లక్షల పని పూర్తిచేశారు. తరువాత శాండ్ ఫిల్లింగ్‌కు టెండర్లుపిలిచారు, ఆ టెండర్లు కాంపిటీటివ్ టెండర్లు జరిగాయి. దీనిమీద జమ్మలమడుగు శాసనసభ్యులు ఒక చిట్టు కాగితం మీద సి.ఎం.గారికి ఒక లెటర్ ఇచ్చారు. ఈ టెండర్స్ సరిగా జరగలేదు, క్యాన్సిల్ చేయమని చెప్పారు. దానిమీద సి.ఎం.గారు ఎనర్జీ సెక్రటరీకి కొన్ని ఆదేశాలిస్తూ పంపించారు. ఆ లెటర్‌ను మీకు పంపిస్తున్నాను. శ్రీ పుష్పాడ నాగేశ్వర రావుగారు శ్రీ కె. రామకృష్ణగారు సి.ఎం. గారికి, మంత్రిగారికి రాశారు. గతంలో మీరు చేసిన పోరపాట్ల వల్ల శ్రీశైలంలో విద్యుచ్ఛక్తి నిలిచిపోయింది. అలాగే కె.టి.పి.ఎస్.లో. మీరు చేసిన పొరపాటు వల్ల విద్యుచ్ఛక్తి జనరేషన్‌కు నష్టం జరిగింది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని దయచేసి ఈ టెండర్లను ప్రాసెస్ చేసి పిజన్నీని ఫిక్స్ చేయమని కోరారు. దాని మీద కూడా ప్రభుత్వం స్పందించలేదు. సమాధానం చాల బాధ్యతారహితంగా ఉంది. సెకండ్ స్టేజ్ ఆర్.టి.పి.పి.కి ఈ రావాటర్ ప్లెయిన్ చేస్తామంటున్నారు. ఇది వాస్తవ విరుద్ధం. దయచేసి మీరు శేషాచాలకు పోకుండా మీ పార్టీ శాసనసభ్యుడు మిమ్మల్ని డిక్టేట్ చేశారని కాకుండా అక్కడ అవసరముంది కాబట్టి టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కూడా మీకు సలహా ఇచ్చినప్పటికీ ఖాతరు చేయకుండా దానిని ఆర్.టి.పి.పి. సెకండ్ స్టేజ్‌కు లింకప్ చేస్తున్నారు. అది తప్పు దయచేసి ఇప్పుడైనా సరే మీరు ఆలోచించండి. ప్రాకోర్టుకు ఈ గవర్నమెంట్ ఇచ్చిన అఫిడవిట్‌లో కూడా చెప్పింది. Since the respondents have stated in the counter-affidavit the reasons for the delay and also undertaken steps for completion of the work of filling the trenches before commencement of monsoon in the year 1999 అని క్యాటగారికల్‌గా బోర్డు వారే కౌంటర్ అఫిడవిట్ ఫైల్ చేశారు ప్రాకోర్టు డివిజన్ బెంచ్‌ముందు. కాబట్టి దయచేసి మీరు మాన్‌సూన్ ఆన్‌సెట్ అయ్యేలోపల ఈ శాండ్ ఫిల్లింగ్ పనులన్ని పూర్తి చేస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

11.10 ఉ.

శ్రీ కె. రామకృష్ణ:– అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలోనే ఉంది. వర్షాకాలంలో కాపలా పెడతాము ప్లెయిన్‌కి అన్నారు. టెండర్స్ పిలిచారు. పిలిచిన తరువాత వర్క్ ఇచ్చే ముందు వీరశివారెడ్డి, రామసుబ్బారెడ్డి రిప్రజెంట్ చేశారు. సరే పెరిష్ చెయ్యవచ్చు. పెరిష్ చేసి, ప్లెవల్లెడ్ చెయ్యాలి కానీ రాజకీయ కారణాల వల్ల చెయ్యడం మంచిది కాదు. శ్రీశైలంలో దెబ్బతిన్నారు. ఇక్కడ కాపలా పెడితే అవుతుందా? ప్లెయిన్ కాపలా వల్ల ఉంటుందా? శ్యాండ్ ఫిల్ చెయ్యడానికి, ఆర్.టి.పి.పి రెండవ దశకి విమయినా సంబంధం ఉందా? శ్యాండ్ ఫిల్ చెయ్యడం చిన్న వర్క్. టెండర్స్‌లో పొరపాట్లు

ఉంటే, ఎక్సెస్ ఉంటే ఇవ్వాలని లేదు. ఏదయినా సరి చెయ్యాలి కానీ స్వయం నిర్వహిత గుంట సంస్థ అని చెబుతూ, రాజకీయ కారణాలతో ఈ విధంగా చెయ్యడం సమంజసం కాదు. ఎర్నాకులానికి అయినా వేస్తారా? ఆర్.టి.పి.పి. రెండవ దశను ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ కె. రామచంద్ర రాజు:– గౌరవ సభ్యులు రవీంద్రారెడ్డిగారు మాట్లాడుతూ పువ్వాడ నాగేశ్వరరావుగారు ముఖ్యమంత్రిగారికి లెటర్ వ్రాశారని అన్నారు. వాస్తవమే. వ్రాశారు. అంతకు ముందు 1993లో టెండర్స్ పిలిచారు. ఇరుగురు టెండర్స్ వేశారు. కానీ ఎవరూ ముందుకు రాలేదు. రాష్ట్రప్రభుత్వానికి ఏ విధంగానూ ఫైనాన్స్ ఇన్వాల్వ్‌మెంట్ లేకుండా, అంతా వారే భరించేలా పిలిచారు. 23.12.98 వరకూ ఎవరూ రాలేదు. 23.12.98 నాటికి మూడు కంపెనీలు వచ్చాయి. టెండర్స్‌లో పాల్గొంటాము. ప్రాజెక్ట్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము అని వారు వ్రాశారు. ఎన్.టి.పి.పి. కన్సల్టెన్సీకి ఈ రకంగా ముగ్గురు సిద్ధంగా ఉన్నారు, త్వరగా పూర్తి చేస్తామన్నారని వ్రాశాము, మార్చి 15వ తేదీన వచ్చి, మొత్తం ప్రాజెక్ట్‌ను తాము పరిశీలించి, టెక్నికల్ పేపర్‌తో ఫైనల్టేజ్‌చేయిస్తామని, అప్పుడు గవర్నమెంట్ ఫైనల్టేజ్ చెయ్యవచ్చని వారన్నారు. అక్కడి నుంచి ఈ రోజు వచ్చింది. ముఖ్యమంత్రిగారు వెడతారు. జూన్‌లోగా ఫైనల్టేజ్ చేసి, 36 నెలలలో పూర్తి చేస్తామని చెబుతున్నాను. పని చెయ్యాలనే ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్ట్ నిర్మించేటప్పుడు ప్లెప్‌ల్నెన్ పూడ్చినా, మళ్ళీ తియ్యాలి. మళ్ళీ పూడ్చుకోవాలి. కొంత వరకూ ప్లెప్‌ల్నెన్ వేశారు. స్ప్రింక్లర్స్ కట్టాము. ఇప్పుడు ముందుకు వచ్చారు. కనుక పని అయిపోతుంది అంతేకానీ వేరే రాజకీయ దురుద్దేశం లేదు. రామకృష్ణగారు అడిగారు. ప్రాజెక్ట్‌కి, ఆ వర్క్‌కి ఏం సంబంధం అన్నారు. రెండవ దశ చెయ్యాలని ప్లానింగ్‌లో పెట్టాము. బ్రించ్ కూడా రెండు ప్లెప్‌ల్నెన్స్‌కి సరిపడా త్రవ్వాము. ముందుకు వచ్చారు పని చెయ్యడానికి కనుక మళ్ళీ పూడ్చడం ఎందుకని ఆపాము. ప్రాజెక్ట్ టేకప్ చేసిన తరువాత 36 మాసాలలో పూర్తి చేస్తామని వారు వ్రాశారు. మూడు సంవత్సరాలలో అయిపోతుంది. 11 కి.మీ. ప్లెప్‌ల్నెన్ పూడ్చడం అంటే సంవత్సరం పడుతుంది. రెండూ ఒకసారి చెయ్యాలని నిర్ణయం తీసుకున్నామని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:– అధ్యక్షా, సెకెండ్ ఫేజ్‌ను తీసుకోవాలి. దానికి అభ్యంతరం లేదు. ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా తీసుకోవాలి. కానీ ఇప్పుడు ఇక్కడ ఉండే గోతులు పూడ్చడం కోసం టెండర్స్ పిలిచారు. టెక్నికల్ ఇబ్బంది అని ఇప్పుడు మానుకుంటున్నాము అంటున్నారు. ఈ ఇబ్బంది అప్పుడు తెలియదా? కన్సల్ట్ చెయ్యలేదా? ఎ.పి.ఎస్.ఇ.బి. వారు ఆ రోజులలో ఎందుకు టెండర్స్ పిలిచారు? పిలిచిన తరువాత దానిలో అధికార పార్టీ శాసన సభ్యుల జోక్యం ఉందా, లేదా? టెక్నికల్‌గా పోతే ఫరవాలేదు. అధికార పార్టీ వారు జోక్యం చేసుకుని పనులు ఆపితే ఎట్లా మాట్లాడితే అభివృద్ధి అంటారు. అభివృద్ధి జపం చేస్తారు. అధికార పార్టీలో ఇద్దరు శాసనసభ్యులు జోక్యం చేసుకున్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట):– అధ్యక్షా, పేరు చెప్పమనండి. అధికార పార్టీ సభ్యులు అంటే ఎట్లా?

శ్రీ ఎం.ఎ. గఫూర్:– లెటర్స్ ఉన్నాయి. దయచేసి పరిశీలించాలి. రంగారెడ్డిగారి పేరు లేదు. వారెందుకు రెయిట్ అవుతున్నారు? భుజాలు ఎందుకు తడుముకుంటున్నారు? మీకు ఆ లెటర్స్ కాపీలు పంపుతున్నాను. ఆ పేరు ఆయనకు చెప్పండి. పేరు చెప్పి, వివాదానికి పోదలుచుకోలేదు. టెండర్స్ పిలిచారు. మూడు కంపెనీల వారు ముందుకు వచ్చారు. మంచి చెడ్డలు చూసి నిర్ణయం తీసుకుంటే మాకు అభ్యంతరం లేదు. కేవలం వారి పార్టీ శాసనసభ్యుల తోక్యం వల్ల పనులు ఆపితే, వర్షాకాలంలో పశువులు పడిపోతాయి. ప్రమాదాలు జరుగుతాయి. కపలా పెడతామంటున్నారు. వర్షానికి కాపలా పెడతారా? వర్షాకాలంలో నీరు వస్తే ఎంతవరకూ ఆపుతారు? పనులు తీసుకుంటారా? దీనిని రెండవ దశకు ముడిపెడితే నష్టం వస్తుంది ఈ విషయం పరిశీలించాలి.

శ్రీ కె. రామచంద్ర రాజు:– గఫూర్‌గారు టెక్నికల్‌గా అప్పుడు ఆలోచించకుండా ఎందుకు టెండర్స్ పిలిచారు అన్నారు. 1998 మేలో టెండర్స్ పిలిచారు. జూన్‌లో వాటిని ఓపెన్ చేశారు. మొదటి రీచ్ నుంచి అయ్యబూరు వడ్డెర లేబర్ సి.ఎం. గోపాల్ పెట్టారు. రెండవ రీచ్ వద్ద డి. కాశిరెడ్డి, కె.ఎం. సుబ్బారెడ్డి, ఆర్. శ్రీరాములు రెడ్డి పెట్టారు. మూడవ రీచ్ వద్ద బి వి. సుబ్బారెడ్డి, ఆర్. శ్రీరాములురెడ్డి, పి. వేణుగోపాల రెడ్డి పెట్టారు. నాలుగవ రీచ్ వద్ద వేణుగోపాల రెడ్డి, శ్రీరాములురెడ్డి, బి.వి. సుబ్బారెడ్డి పెట్టారు. అయిదవ రీచ్ వద్ద శ్రీ కన్‌స్ట్రక్షన్స్ కార్పొరేషన్, ఎం.ఎస్ హెడ్కో, సి.ఎం. గోపాల్ పెట్టారు. మొదటి రీచ్‌కి 33.74 శాతం ఎక్సెస్ పెట్టారు. రెండవ దానిలో 55 శాతం ఎక్సెస్ పెట్టారు. రెండవ రీచ్‌లో 31.13 శాతం, 40.61 శాతం, 45.34 శాతం ఎక్సెస్ పెట్టారు. మూడవ రీచ్‌లో 29.22 శాతం, 43 శాతం, 55.13 శాతం ఎక్సెస్ పెట్టారు. నాలుగవ రీచ్‌లో 30.04, 40.51 శాతం ఎక్సెస్ 49.69 శాతం ఎక్సెస్ పెట్టారు. అయిదవ రీచీలో 46 శాతం, 58 శాతం, 108 శాతం ఎక్సెస్ పెట్టారు. ఎక్సెస్ వచ్చాయి కనుక ఆ రకంగా జరిగింది. డిసెంబర్‌లో ఎన్.టి.పి.సి కన్సల్టెంట్స్‌ని పిలిస్తే ముగ్గురు వచ్చారు. కనుక రెండవ స్టేజీ అవుతుంది. ఫైనల్ స్టేజిలో రు. 15 వందల కోట్లతో రెండవ స్టేజీకి ముందుకు వచ్చారు. ఆ మూడు కంపెనీలు మంచి వరల్డ్‌వైడ్ ఫేమస్ కంపెనీలు. ఖచ్చితంగా పని అవుతుంది. ఇప్పుడు మళ్లీ గోతులు పూడ్చడం అంతే, మళ్లీ త్రవ్వాల్సి ఉంటుంది. వర్షా కాలంలో జాగ్రత్తగా చూస్తే సరిపోతుంది. ముందు పైప్‌లైన్స్ పని పూర్తి చెయ్యాలని కండిషన్ పెట్టాము. ఏ విధంగానూ ఇబ్బంది లేకుండా ఈ పని పూర్తి చేస్తాము. దీనికి ఒక సంవత్సరం పడుతుంది.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి:– రెండు భాగాలు సమాధానంలో ఉన్నాయి. వాటర్ పైప్‌లైన్ కందకం పూడ్చడం. రెండవది, రెండవ దశ ఆర్.బి.పి.పి. పూర్తి చెయ్యడం. 22.39 కి.మీ. స్కీము అయింది. 40 శాతం, 30 శాతం ఎక్కువ అన్నారు. ఎల్.అండ్.టికి 100 శాతం ఎక్సెస్‌తో ఇచ్చారు. ఎల్ అండ్ టి. వారికి స్టాండర్డ్ టెక్నికల్

11.20 ఉ. ఏడ్స్ కన్నా ఎంత పర్సెంటీ ఎక్కువతో ఇసుక పూడ్చే పని అప్పగించారు? 11 కి.మీ. మిగతాపని పైపులైను పూడ్చకపోవడం వల్ల పశువులు పడిపోయిన సంఘటనలు వున్నాయి. అది కాకుండా, పైపులైను దెబ్బతినే ప్రమాదం వుందని ఎక్సుపర్టులు చెప్పడం జరిగింది. దీనిపై సీరిస్ ఆఫ్ ఆర్టికిల్స్ 'వార్తా' పత్రికలో వ్రాశారు. పైపు లైను దెబ్బతినితే మొత్తం పవర్ జనరేషన్ దెబ్బ తినిపోతుందని చెప్పారు. దానిని రెండవ స్టేజీతో లింకప్ చేయకుండా వుండాలి. హైకోర్టులో డివిజన్ బెంచి లో శ్రీ మోతీలాల్ బి.నాయక్, శ్రీ చలమేశ్వరరావు డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. పబ్లిక్ ఇంటరెస్టు లిటిగేషన్ కింద ఉస్మానియా యూనివర్సిటి ప్రొఫెసర్ ఒకాయన కేసు వేయడం జరిగింది. పైపులైను పూడ్చకపోతే, జనరేషన్ ఆగిపోయే పరిణామాలు వస్తాయి అంటె, అలా కాకుండా, మాన్‌సూన్ మొదలు అయ్యే లోపల 11 కి.మీ పూడ్చేపని చేపడుతుందని, బోర్డు మరియు గవర్నమెంటు కూడా కోర్టులో ఎస్యూరెన్సు ఇవ్వడం జరిగింది. అది ఏమి అయింది; దయచేసి మంత్రిగారు చెప్పాలి? రెండవ స్టేజి, ఏ దశలో వుంది? ఎవరికి అప్పగించారు? ఎడిబికి, ఇటాలియన్ సంస్థ వచ్చింది, వారికి ఇస్తున్నామని ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందు చెప్పారు ఒకసారి. ఎప్పుడు మొదలు పెడతారు? మొదటి స్టేజీలో పైపులైనును ఎప్పుడు పూర్తి చేస్తారు చెప్పాలి?

శ్రీ కె. రామచంద్ర రాజు:– అధ్యక్షా, మిగిలిన 11 కి.మీ. కూడా పైపులైను పూడ్చాలంటె సమయం పడుతుంది. ఎప్పుడు అయితే యీ మూడు సంస్థలు ముందుకు వచ్చారో, పైపులైను పూడ్చడానికి 9 నెలలు పడుతుంది. దానిని మళ్ళీ తీసివేయాలి. మళ్ళీ సెకండ్ పైపులైన్ దాంట్లో పెట్టాలి.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి:– అధ్యక్షా, అది కాదు...

శ్రీ కె. రామచంద్ర రాజు:– టెండర్సు పిలిచేనాటికి, దీన్ని యీ 10 కి.మీ. కూడా ఎల్ అండ్ టి. వారికి ఇవ్వలేదు. దీనికి కూడా పైపులైనుకు సుమారు అప్పుడు కూడా అరుగురు కాంట్రాక్టర్లకు ఇచ్చాము; వారిలో నలుగురు మాత్రమే బాగా చేశారు. తరువాత, యీ టెండర్సు ఇచ్చేనాటికి రెండవ స్టేజీ కాంట్రాక్టర్సు రారనే ఉద్దేశ్యంతో యీ పైపులైను పూడ్చేస్తామనే ఉద్దేశ్యంతో చేయడం జరిగింది. మూడు కంపెనీలు ముందుకు వచ్చాయి. పూడ్చడం, కొంత కన్‌స్ట్రక్షన్స్ కూడా కట్టాము, వేసు అవుతుంది, కాబట్టి జూన్‌లో సెటిల్‌చేస్తే 2వ దశకు కూడా వస్తుంది. పైపులు దాంట్లో పెడితే, ప్రభుత్వానికి 4 కోట్లు కలిసి వస్తుందనే ఉద్దేశ్యంతో నిర్ణయం తీసుకోవడం జరిగింది. రెండవ దశ ఖచ్చితంగా, సెలవిస్తాను. మూడు కంపెనీలు వచ్చాయి. ఏ ఏ కంపెనీలు వచ్చాయని అడిగారు. ఇటాలియన్, చైనా, బీహెచ్ఇఎల్ వారు వచ్చారు. ఎగ్రిమెంటు చేసుకోవాలి – టెక్నికల్‌గా ఫీజిబిలిటి చూడాలి. చేయగలరా లేదా? వారు ఇచ్చిన లెక్కల ప్రకారం అప్పాయి అవుతుందా లేదాయని ఎన్.టి.పి.సి వారిని అడుగుతారు. ఈరోజు వారు వచ్చారు;

ముద్దనూరు వెళ్ళారు. చూసిన తరువాత, ఏ కంపెనీ చేయగలుగుతుంది: సమర్థతనుబట్టి, అప్పుడు ఫైనల్‌గా పిలిచి టెండర్లు తెప్పిస్తామని శ్రీ రవీంద్రారెడ్డిగారికి మనవి చేస్తున్నాను. జూన్‌లోగా ఫైనాన్షియల్ చేస్తాము.

(ఇంటరప్షన్స్)

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– హైకోర్టు డివిజన్ బెంచి జడ్జిమెంటు ఇచ్చింది....

ఛైర్మన్:– మినిష్టరుగారు క్లియర్‌కట్‌గా చెప్పుతున్నారు. టెండర్లు పిలిచిన మాట వాస్తవమని. రెండవ స్టేజికి మూడు కంపెనీలు ముందుకు వచ్చాయి. జూన్‌లోగా ఫైనలైజ్ చేసి, వర్కు బిగిన్ చేస్తామంటున్నారు.

డా. డి.ఎఫ్. రవీంద్రారెడ్డి:–మూడు సంవత్సరాలు అయిపోయింది. 6 సంవత్సరాలు ఏడు సంవత్సరాలు పడుతుంది. యీ ప్రాజెక్టును వేస్తేపవర్ జనరేషన్ పోతుంది. హైకోర్టు జడ్జిమెంటు ఇచ్చారా లేదా? మీరు హైకోర్టులో ఎస్యూరెన్సు ఇచ్చారు. కంటెంప్టుకు పోతే ఏమీ అవుతుందండి?

శ్రీ కె. రామచంద్రరాజు:– ఎప్పటిలోగా పూర్తిచేస్తారని అడిగారు. ఇది స్టేజ్ అవుతుంది. మళ్ళీ యీ ప్రాజెక్టును పూర్తిచేయాలి. అది ఉద్దేశ్యం – ఇంకొకటి కాదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మొదట కాంట్రాక్టు ఎల్ అండ్ టి వారికి ఇచ్చారు. వారికి ఎంత పర్సెంటు ఎక్సెస్ ఇచ్చారు చెప్పండి? రెండవ స్టేజి వర్కు కూడా ఎవరికి ఎలాట్‌మెంటు చేశారు. ఎంత పర్సెంటేజ్ వుంది? ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు. హైకోర్టులో ఎలక్ట్రిసిటీ బోర్డు, గవర్నమెంటు ఒప్పుకున్నది. పని కంప్లీట్ చేస్తామని హైకోర్టులో ఎఫిడవిట్ ద్వారా ఒప్పుకున్న తరువాత ఎందుకు యివ్వడం లేదు? సమాధానం చెప్పాలి? మూడవది, ఎల్ అండ్ టికి ఎంత ఎక్సెస్‌కు ఇచ్చారు. సెకండు కాంట్రాక్టరుకు ఎంత ఎక్సెస్‌కు కంప్లీట్ చేశారు. హైకోర్టుకు పోయిన తరువాత డైరెక్షన్ ఇచ్చిన తరువాత వర్కు ఎందుకు ఇవ్వడం లేదు? క్లియర్ కట్‌గా వారి ఎం.ఎల్.ఏల పేర్లు వున్నాయి. లిస్టు వుంది. వారు చెప్పితే ముఖ్యమంత్రిగారు ఆపారు. దీంట్లో రాజకీయాలు ఏమిటి సార్... ఇప్పటికే, నాలుగున్నర సంవత్సరాలు అయింది మీ పరిపాలన. యీ విధంగా ప్రభుత్వం చేస్తుంటే ఎట్లా? ఇప్పటికే శ్రీశైలం ప్రాజెక్టును నీటిలో ముంచేశారు. కొత్తగూడెం పవర్ ప్రాజెక్టును తగుల పెట్టారు. దీన్ని కూడా అదేవిధంగా చేస్తామంటే ఎట్లా? ఇది పూర్తి చేస్తే ఎట్లా? రాష్ట్రప్రజలను ఏమి చేస్తుంది? ఎక్కడికి తీసుకెళ్తున్నారు చెప్పమనండి?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మంత్రిగారు స్పష్టంగా చెప్పుతున్నారు· దీంట్లో దాపరికం ఏమీ లేదు· మంత్రిగారు చెప్పింది కూడా అనుమానంగా వున్నది· గౌరవ మంత్రిగారు చెప్పారు· శ్రీశైలం పవర్ హౌసు మునిగినప్పుడు ఎలక్ట్రిసిటి బోర్డు వారు రాత్రింబవళ్ళు పనిచేసినందుకు అభినంధించడం జరిగింది; నిజంగా అభినంధిస్తున్నాను; ఆర్రోజు అభినందించాను; ఈ రోజు అభినందిస్తున్నాము· యుద్ధ ప్రాతిపదిక మీద రిజనరేట్ చేశారు· 1996 ఆగస్టులో స్పెషల్నెను పూర్తి చేసేస్తామని చెప్పారు; 1996 నుంచి యీ రోజువరకు యుద్ధప్రాతిపదిక మీద ఎందుకు పనిచెయలేకపోయారు? రెండవ దశ పనిచేయడానికి స్కీమల్నేనియస్‌గా పని ప్రారంభించండి? ఫ్రాంకోరుస్లో ఒప్పుకున్నారు; కాబట్టి, 100 పర్సెంటు ఇచ్చి ఎవరిచేత్తనా చేయించాలి; రెండవ దశనుపూర్తిచెయడానికి ఎందుకు జాప్యం చేస్తున్నారు? మీ అధికార పార్టీగాని, ఎవరు అయినా యీ పనులు చేయకుండా అడ్డుపడుతున్నారా? అని శ్రీ గఫూర్‌గారు అడిగారు· దానికి సమాధానం లేదు; మూడు సమస్యలు గురించి చెప్పారు; ఎక్ అండ్ టి గాని, బి;హెచ్;ఇ;ఎల్·కు గాని, 100 పర్సెంటు ఎక్కువ యిచ్చి పూర్తిచేయడానికి చిత్తశుద్ధిలేదు; ఇంకా ఎన్నోచేయాలి; వర్కు కంప్లీట్ చెయాలి; ఫీది చేయకుండా, డబ్బు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు; ఎన్;టి;పి;సి ఆక్షేపణ వుందని అంటున్నారు; ఆక్షేపణ ఎందుకు? క్లియరెన్సు ఇవ్వలేదా? చిత్తశుద్ధి వుంటె పనిచేయించండి? జాప్యం చేస్తున్నారు· కాబట్టి నష్టం వస్తుంది; 1996లో ఒప్పుకున్నారు – స్పెషల్నెను రెబ్బతిన్నది? దీనిని రెండవ దశలో స్కీమల్నేనియస్‌గా ఎందుకు పూర్తి చెయడంలెదు; ఏ ప్రకారంగా చెయడానిక ఒప్పుకున్నారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? వ్రాంకోరుస్ ఎగ్రిమెంటు ఏమిటి? ఆ వివరాలు చెప్పాండి;

శ్రీ కె· రామచంద్రరాజు:– అన్ని చెప్పుతాను· శ్రీ పి· జనార్ధన్‌రెడ్డిగారు ఎల్· అండ్ టి· వారికి ఎందుకు ఇవ్వలేదు అన్నారు· 1996లో వేసిన స్పెషల్నెను రెబ్బతిన్నది· మార్చేసి యుద్ధప్రాతిపదికపై చేయడానికి బి·హెచ్·ఇ·ఎల్·వారు ఉన్నారు· కాంట్రాక్టు ఇవ్వలేదు· ఇప్పుడు సెకండ్ స్టేజిలో వారు వచ్చి పరిశీలించిన తరువాత మార్చి 15కు టెక్నికల్ ఫిట్ అన్ని ఫైనల్ చేస్తాము· జూన్, మే నెలాఖరు నాటికి ఫైనల్‌గా టెండరు బీడ్సును ఫైనల్ చేస్తాము· ఎట్టి పరిస్థితుల్లో అయినా దీనిని రెండవ స్టేజిని స్టార్టు చేస్తాము· రెండవ స్పెషల్నెనును కూడా పెట్టాము· ముందు పూర్తి చేసిన తరువాత ప్రాజెక్టు ప్రారంభించాలని చెప్పాము· 36 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు· బాల్‌రెడ్డిగారు ఏమీ తెలియకుండా ఏమి అంటారంటె, ఏమి చేస్తున్నారని అంటున్నారు· ఎల్ అండ్ టి· వారు 1996లో యుద్ధప్రాతిపదిక మీద పూర్తి చేశారు,

11·30 ఉ· మొట్టమొదటి స్పెషల్నెను సరిగా పనిచేయకపోతే ప్రాజెక్టు ఏవిధంగా పనిచేస్తుంది? గౌరవసభ్యులు గఫూర్‌గారు మాట్లాడుతూ, మంత్రిగారు సమాధానం సరిగా చెప్పలేదన్నారు, టెండర్స్ పిలిచాం, పనులు చేస్తున్నాం, సెకండ్ స్టేజ్ పనులు పూర్తి చేయడానికి మూడు కంపెనీలు వచ్చాయి, స్పెషల్నెనుకు త్వివ్విన దాన్ని మళ్ళీ పూడ్చి, తర్వాత తీయాలంటే అనవసర ఖర్చు అవుతుందనే ఉద్దేశ్యంతో దాన్ని కూడా పెంకడు

స్టేజీలో పూర్తి చేయాలని అనుకున్నాం, 36 మాసాల్లోగా ఈ ప్రాజెక్టు పనులను పూర్తిచేసి రాయలసీమకు అప్పజెప్పడం జరుగుతుందని గౌరవసభ్యులందరికీ మనవి చేసుకుంటున్నాను.

ఛైర్మన్:– ప్రభుత్వం వైపు నుంచి స్పష్టమైన సమాధానం వచ్చింది, జూన్‌లోగా పూర్తి చేస్తామని అన్నారు, యింకా మీరు ఏమి మాట్లాడతారండీ?

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:– అధ్యక్షా, 1996లోనే సెకండ్ స్టేజి పనులను మొదలుపెట్టమని అడిగాం, 97లో అడిగాం, 98లో కూడా అడిగాం, వెంటనే చేపడతాం, అని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది; అప్పటి మినిష్టర్‌గారు కూడా చెప్పారు, ఈ మంత్రిగారు కూడా చేపడతామని అంటున్నారు, అక్కడ మనుషులు, పశువులు చనిపోయి ప్రజలు నా నా యిబ్బందులు పడుతున్నారు, పిలిచిన టెండర్స్‌లో జూన్‌లోగా పనులు పూర్తి చేయాలని కోరుతున్నాను, రెండవ దశ కావాలనుకుంటే, మీరు ఎప్పుడైనా మొదలుపెట్టండి, కేవలం హామీలతో కాలయాపన చేస్తున్నారు, తెలుగుదేశం పార్టీ వారికి పనులు రాలేదని పనులు ఆపుజేశారు, నాదగ్గర లెటర్స్ ఉన్నాయి, యిగి వాస్తవం, వెంటనే పిలిచిన టెండర్లతో పనులు చేపట్టాలని కోరుతన్నాను.

శ్రీ కె. రామకృష్ణ:– అధ్యక్షా, కొద్దిగా ఈ విషయాన్ని అందరూ వింటే బాగుంటుంది, అధికారులు మంత్రిగారిని తప్పుదారి పట్టిస్తున్నారు, అధికారులు యిచ్చిన సమాచారం వాస్తవదూరం, గౌరవ మంత్రివర్యులు మంచివారే, అయనకు అలాంటిది ఏమీ లేదు ఇందులో. ఎ.పి.ఎస్.ఇ.బి. ఛైర్మన్ పార్థసారథిగార్కి వీరశివారెడ్డిగారు స్పష్టంగా చెప్పారు, కొన్ని కారణాల వల్ల స్యాండ్ ఫిల్లింగ్ రద్దు చేయమని యింతకు ముందు విజ్ఞప్తి చేసిన మాట వాస్తవమా? కాని సాంకేతిక నిపుణులతో చర్చించిన తర్వాత ఈ పెన్‌పులెన్స్ క్యాన్సిల్ చేసినచో ఆర్.బి.పి.పి.కు భద్రత ఏర్పడుతుంది, తద్వారా మాత్రమే సెకండ్ స్టేజీకు పోవడానికి వీలవుతుందని స్పష్టంగా చెప్పారు, సెకండ్ స్టేజ్‌ను చేయమని చెబుతున్నాం, మేరు కూడా అంగీకరించారు, అయిదారు సంవత్సరాలు పడుతుంది, చేయండి, పెన్‌పులెన్ స్యాండ్ ఫిల్లింగ్ చేయనందువల్ల ప్రమాదాలు జరిగాయి, మంత్రిగారు సమాధానం చెబుతూ, నేను మనుషులను కాపలా పెట్టాను అని అంటున్నారు, కాయినా గతంలో కొన్ని సంఘటనలు జరిగాయి. శ్రీశైలం ప్రాజెక్టులో చిన్న పొరపాటు వల్ల ప్రమాదం ఏర్పడింది, పొరపాట్లు జరగకుండా చూడండి, ఇక్కడ మీరు ప్రిస్టేజికి వెళ్లకండి, ఫలానా వ్యక్తికి పనులు యివ్వమని మేము చెప్పడం లేదు, మీకు యిష్టమైన వ్యక్తికి యిమ్మకోండి, లేక నామినేషన్స్ మీద యివ్వండి, మాకు సంబంధం లేదు, కాని స్యాండ్ ఫిల్లింగ్ మాత్రం చేయండి. మంత్రిగారు అధికారులు యిచ్చిన తప్పుడు సమాచారాన్ని మాత్రం చాలా ఓపిగ్గా చెబుతున్నారు. మేము అడిగినదానికి మాత్రం వేరే సమాధానం చెబుతున్నారు, స్యాండ్ ఫిల్లింగ్ చేయండి, లేకపోతే మీబోర్డుద్వారా చేయండి, మాకు ఎటువంటి అభ్యంతరం లేదు, ఆ పనిని లెటర్స్ వ్రాసి ఆపుజేస్తారా?

అవిధంగా ఉత్తరాలు వ్రాసి పనులను ఆపుజేస్తే ఎలా? మీకు యిష్టం వచ్చిన వారికి యిచ్చి పని పూర్తి చేయండి, యిది చాలా ముఖ్యమైన విషయం, చేస్తారా, లేదా అని అడుగుతున్నాను·

శ్రీ కె· రామచంద్రరాజు:– అధ్యక్షా, గౌరవసభ్యులు వరదరాజులరెడ్డిగారు రెండవ దశ పూర్తి చేయలేదనే విషయంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, చాలాసార్లు వాద్ధానాలు చేశారు, పని యింతవరకు ప్రారంభింవలేదు, యిపుడు కూడా వాగ్ధానం యిస్తున్నారు, పని ప్రారంభిస్తారా, లేదా, కాంట్రాక్టును ఫైనలైజ్ చేసి స్యాండ్ ఫిల్లింగ్ పనులు చేస్తారా? అని అడుగుతున్నారు, ఆయన ఆవేదన అర్ధం చేసుకున్నాను· స్యాండ్ ఫిల్లింగ్ 11 కి·మీ· చేయాలంటే ఒక సంవత్సరం పడుతుంది· మేము ప్రయత్నం చేశాం, డిసెంబర్‌లో ఈమూడు కంపెనీలు రెండవ స్టేజ్ పనులను యిమ్మీడియేట్‌గా పూర్తి చేస్తామని ముందుకు వచ్చాయి, అంతేగాని పార్టీ నాయకులు లేక కాంట్రాక్టర్లు చెబితే ఈ పనులను ఆపలేదు, ప్రాజెక్టు యొక్క ప్రాముఖ్యతను గురించి చేశాం, వరదరాజులరెడ్డిగార్కి ప్రభుత్వం తరఫున హామీ యిస్తున్నాను, ఎట్టిపరిస్థితుల్లో ముఖ్యమంత్రిగారు మే నెలలో ఈ ప్రాజెక్టును ప్రారంభించాలనే తీసుకోవడం వల్ల విదేశాల నుంచి బిల్డర్స్ వచ్చారు, యిందులో ఏవిధమైన అనుమానాలకు తావు లేదు· ముందుగా ఈపైపు లైను పనిని టేకప్ చేయాలని కోరుతున్నారు, రెండవదశ చేస్తామని చెప్పారు, చేస్తారని నమ్మకం ఉందన్నారు· ఒక నెల, 15 రోజుల్లో అయ్యేది కాదు యిది, పైపు చేయాలంటే సంవత్సరం పడుతుంది, తీయాలంటే సంవత్సరం పడుతుంది, అన్నింటికీ స్పెక్షర్స్ పెట్టాం, కచ్చితంగా ఎటువంటి ప్రమాదం కలుగకుండా కాపాడి, ప్రాజెక్టు రెండవ దశ పైపులైను పూర్తి చేసి ప్రాజెక్టును అప్పజెపుతామని గౌరవసభ్యులందరికీ తెలియజేస్తున్నాను·

డా· డి·ఎల్· రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు రాజకీయ టోక్యం లేదన్నారు, ఒక శాసనసభ్యుడు ఒక చిన్న కాగితంలో ఒక ఎం పి·టి·సి సభ్యునికి గన్‌మెన్ యివ్వండి, ఒక పేపర్‌లో సబ్‌స్టేషన్ పెట్టండి, ఆర్·టి·పి·పి· బెండర్స్‌ను క్యాన్సిల్ చేయండని వ్రాశారు, ఈకాపీలను మీకు పంపిస్తాను, ఈ విషయాన్ని మంత్రిగారి విచక్షణకే వదలిపెడుతున్నాను·

అధ్యక్షా, ముఖ్యంగా రెండు విషయాలకు సంబంధించి స్పెసిఫిక్‌గా మంత్రిగారు సమాధానం చెప్పాలి· హైకోర్టులో హామీ యిచ్చిన మేరకు, ఈ స్యాండ్ ఫిల్లింగ్ వర్క్‌ను ఎపుడు టేకప్ చేస్తారు? పైపులైను ఎక్స్‌టెండ్ చేయండి, మాకు అభ్యంతరం లేదు, ఆర్·టి·పి·పి· సెకండు స్టేజీకు సంబంధించి పైపులైను కూడా వేస్తామని అన్నారు, సెకండు స్టేజ్ పైపులైను వేసిన తర్వాత స్యాండు ఫిల్లింగ్ వేస్తామన్నారు, ఎప్పుడు టేకప్ చేస్తారు? ఇప్పటికే నాలుగు సంవత్సరాల నుంచి మేము ఈ శాసనసభలో అడుగుతూనే ఉన్నాం, మీరు మొబుతెనే ఉన్నారు, మీరు సెకండ్ స్టేజీ మొదలుపెడతారనే నమ్మకం లేదు, సెకండు స్టేజి వచ్చే లోపల ఫస్ట్ స్టేజ్ పోయే ప్రమాదం ఉంది, కావున ఫస్ట్ స్టేజ్‌ను

కాపాడడానికి స్యాండ్ ఫిల్టింగ్‌ను ఎపుడు చేస్తారు? రెండవ స్టేజీతో కలపి చేస్తామంటే మాకు అభ్యంతరం లేదు, కాని ఎపుడు పనులు మొదలు పెడతారో కేటగారికల్‌గా సమాధానం చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరాజు:– అధ్యక్షా, గౌరవసభ్యులు రవీంద్రారెడ్డిగారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ సభ్యులకు పనులు యివ్వనందువల్లే ఈపనులను ఆపుజేశారన్నారు, అటువంటిదేమీలేదు, ఈ ప్రాజెక్టును కాపాడడం కోసం చాలా చర్యలు తీసుకున్నాం, రెండవ దశను పూర్తి చేసి రాయలసీమను లోఫిల్టీ నుంచి కాపాడాలని, రాయలసీమలో పరిశ్రమలు రావాలనే ఉద్దేశ్యంతో, దాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేసి రెండవ దశను తీసుకరావడం జరిగింది. రెండవదశకు సంబంధించిన విషయాలను మే నెలలో ఫైనలైజ్ చేసి జూన్‌లో రెండవ ఫేపులైను కూడా పెట్టి పనులు ప్రారంభించడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఛైర్మన్:– క్లియర్‌గా ప్రాజెక్టు గురించి ప్రభుత్వం హామీ యిచ్చింది, యింకేమీ మాట్లాడతారు? జనార్ధన్‌రెడ్డిగారు దయచేసి కూర్చోండి.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, యాజ్ యిటీజ్‌గా ఈవిషయానికి సంబంధించి డిస్‌కషన్ ఆపుజేయ్యాలని కోరుతున్నాను, యిప్పటికే టైము అయిపోయింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఎం.ఎల్.ఎ. వ్రాసిన లెటర్స్ మీకు పంపిస్తాం, మంత్రిగారు తప్పు జరుగలేదని అంటున్నారు, సంబంధిత ఫైలన్నీ స్పీకర్ ఛేంబర్స్‌లో పెట్టమనండి, ఫ్లోర్ లీడర్స్ చూస్తారు, తర్వాత మీరు నిర్ణయం తీసుకోవచ్చు.

11.40 ఉ. ఛైర్మన్:– జనార్ధన్‌రెడ్డిగారు మనకు ప్రాజెక్టు కావాలా, వేరే వైరుధ్యంలోకి వెళ్ళాలా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ప్రాజెక్టు కావాలి సర్. కాని ఎం.ఎల్.ఏలు పని చేయవద్దు అంటే ఆపేస్తున్నారు. అధికార పార్టీ వారే ఆపుతున్నారు సర్.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– రాజకీయ దురుద్దేశ్యంతో ఆపడం జరిగింది. అందు కొరకు ఫైల్స్ స్పీకర్‌గారి దగ్గర పెట్టమనండి. దానికి మంత్రిగారు సిద్ధమా?

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఆ లెటర్స్ పంపాము. చూడమనండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– రాజకీయంగా డెవలప్‌మెంట్ పనులు ఆపేస్తున్నారు. వచ్చ చొక్కాల వారికి, కంట్రాక్టర్లకే ఇస్తామంటే ఎలా?

శ్రీ కె. రామచంద్ర రాజు:– జనార్ధన్‌రెడ్డిగారు రవీంద్రారెడ్డిగారు ఇది ఎం.ఎల్.ఎ. లెటరు వాస్తే దాని వల్ల పనులు ఆపు చేశారని అంటున్నారు లెటర్ వ్రాస్తే వ్రాసి ఉండవచ్చు. కాని ఒక సుదూరమైన ప్రాంతానికి పవర్ సేషన్ తీసుకురావడంలో తీసుకురాకుండా ఒక ఎమ్.ఎల్.ఏ కాని, ఒక కంట్రాక్టర్‌గాని లెటర్ వ్రాస్తే ఆపేస్తామా?

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఆ లెటర్ మీకు పంపాము. చూడండి. ముఖ్యమంత్రి గారు దాని వెనుక వ్రాశారు

శ్రీ కె. రామచంద్ర రాజు:– రవీంద్రారెడ్డిగారు ఆ లెటరు నేను చదివాను. ఈ ఉత్తరం వల్ల ప్రాజెక్టు ఆపు చేసేది లేదు. ఎట్టి పరిస్థితిలో ఏ విధమైన అనుమానం ఎవరికీ వద్దు. ఇంటరెస్టు తీసుకుని జూన్ నాటికి ఫైనల్ చేసి సెకండ్ స్టేజ్ పని ప్రారంభిస్తాము. సెకండ్ స్టేజ్‌కు కావలసిన రికార్డులు చూపించడానికి ఎలాంటి అభ్యంతరం లేదు ఏ విధంగా పిలిచామో ఇవన్నీ కూడ చూపిస్తాను జనార్ధన్‌రెడ్డిగారు మొన్న కూడా ట్రాన్స్‌ఫార్మర్ వివరాలు అన్ని కావాలన్నారు. అన్ని ఇచ్చాము. జనార్ధన్‌రెడ్డిగారి అనుమానం తీర్చడానికి మాకేమీ అభ్యంతరం లేదు. దీనిలో రహస్యం లేదు. సెకండ్ స్టేజ్ అంతా కూడా నేను ఆయన ముందు పెడతాను.

స్వల్ప వ్యవధి ప్రశ్న

ప్రశ్న నెం. 9041–(జె)–సర్వశ్రీ కె. రామకృష్ణ, సి.హెచ్. విరల్ రెడ్డి, డి. చినమల్లయ్య, బి. పుల్లయ్య, పి. సారయ్య:– గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

(అ) రాష్ట్రంలో డ్రాయింగ్, క్రాఫ్ట్ టీచర్లు, పదవులు వేలాది సంఖ్యలో ఖాళీగా ఉన్నమాట వాస్తవమేనా?

(ఆ) వాటిని ఎప్పటిలోగా భర్తీచేస్తారా?

పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ దేవినేని వెంకటరమణ:– (అ) అవునండి.

(ఆ) ఈ పదవులను భర్తీచేసే విషయాన్ని త్వరలో పరిశీలించడమౌతుంది.

శ్రీ కె. రామకృష్ణ:– అధ్యక్షా, మంత్రిగారు ఖాళీలు ఉన్న మాట వాస్తవం అని ఒప్పుకున్నారు మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా క్రాఫ్ట్, డ్రాయింగ్ టీచర్ల ఖాళీలు ఎన్ని ఉన్నాయి? అదే విధంగా రాష్ట్రంలో ఇటీవల కాలంలో ఎన్ని వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడం జరిగింది. అందులో క్రాఫ్ట్, డ్రాయింగ్ టీచర్ల పోస్టులు ఎన్ని భర్తీ చేశారు? అనంతపురం జిల్లాలో ఇటీవల జరిగిన డి.ఎస్.సి.లో అక్కడున్న డి.ఇ.ఓ. పొరపాటు వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయి. ఆ అవకతవకలను సరి చేసి వారికి న్యాయం చేస్తారా?

శ్రీ డి. వెంకట రమణ:– క్రాఫ్ట్ టీచర్లు, డ్రాయింగ్ టీచర్ల రిక్రూట్‌మెంట్ చేసుకోనే మాట వాస్తవం. 1992 నుంచి కూడా ఈ టీచర్స్ రిక్రూట్‌మెంట్ అన్నది జరగకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉండడం జరిగింది. దీనిపైన డి.ఎస్.సి 96 అని చెప్పి డి.ఎస్.సి. 98 అని రెండు దఫాలుగా నోటిఫైడ్ వేకెన్సీస్ ఐడెంటిఫై చేసి రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఎడ్యుకేషనల్ వాలంటీర్స్ కాని, టీచర్స్ కాని లక్షా ముప్పై ఐదు వేల మందిని రిక్రూట్ చేసుకోవడానికి డి.ఎస్.సి. 98 త్వరలో జరపబోతున్నాము. 1992 నుంచి పెద్ద ఎత్తున ఏర్పడిన ఖాళీలను పూరించడానికి 96, 98 లో ఈ రకంగా పూర్తి చేయడం జరిగింది. దీనిలో ఎస్.టి.టి.లను తరువాత 98 లో పి.ఇ.టి లను తీసుకోవడం జరిగింది. డ్రాయింగ్, క్రాఫ్ట్ టీచర్లను మాత్రం ఖాళీలు పర్తి చేయాలి. ఇది పరిశీలనలో ఉంది. రాష్ట్రంలో కొన్ని ఖాళీలున్న మాట వాస్తవం. సభ్యులు షార్ట్ నోటీస్ క్వశ్చన్ ఇచ్చి సమాధానం అడగడం జరిగింది. దీనిలో డ్రాయింగ్ టీచర్ పోస్టులు, క్రాఫ్ట్ టీచర్ పోస్టులు ఎన్ని ఖాళీలున్నాయని అన్నారు. 97లో 30.9.97 వరకు ఈ రాష్ట్రంలో 1095 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆప్టు డేట్ ఇన్‌ఫర్మేషన్ తెప్పించి సభ్యులకు పంపడం జరుగుతుంది. 10వ తరగతి పరీక్షలు జరిగే విషయంలో పూర్తి ఇన్‌ఫర్మేషన్ జిల్లాల నుంచి తెప్పించలేకపోయాము. ఒక్కో జిల్లా నుంచి పూర్తిగా సమాచారం తెప్పించి తరువాత ఇవ్వడం జరుగుతుంది. అలాగే అనంతపురం డి.ఎస్.సి. గురించి అడిగారు. అనంతపూరంలో మొట్టమొదటి డి.ఎస్.సి. రిక్రూట్‌మెంట్ జరిగినప్పుడు వ్రాత పరీక్షలు జరిగిన మీదట వచ్చిన ఫిర్యాదుల మేరకు మాస్ కాపీయింగ్ జరిగిందని వచ్చిన ఛీయోగంతో మొట్టమొదటి పరీక్షలు రద్దు చేసి రెండవ సారి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అలాగే కటాఫ్ మార్కును కూడ 40 మార్కులు అర్హత కలిగిన అభ్యర్థులను, 50 మార్కులు కలిగిన అభ్యర్థులను మొట్టమొదట ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. తరువాత కటాఫ్ మార్క్ను 45 మార్కులతోనే మేము అభ్యర్థులను తీసుకోవడానికి సన్నాహాలు చేయడం జరిగింది. ఈ మార్పుల మూలాన ఈ ఇచ్చిన ఆదేశాల మేరకు కోర్టుకు కొంత మంది వెళ్ళారు. హైకోర్టు, సుప్రీం కోర్టులో లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. కొంతమందిని 50 మార్కుల మీద రిక్రూట్ చేసుకోవడం జరిగింది. ఏది ఏమయినప్పటికీ నోటిఫై చేసిన సంఖ్య ప్రకారం రిక్రూట్ చేసుకోవడం జరిగింది. రామకృష్ణగారు అడిగేది జిల్లాలో ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ సరయిన సమాచారం ఇవ్వలేదు కాబట్టి నోటిఫైడ్ సంఖ్య తప్పు కాబట్టి ఏ రకంగా న్యాయం చేస్తారని అన్నారు. వాస్తవానికి మాకు ఇన్‌ఫర్మేషన్ పంపించిన మీదట డిపార్ట్‌మెంట్ పరంగా కర్నూలు

ఇన్‌ఫర్మేషన్ అని మాకు రావడం మూలాన ఇంతవరకు నోటిఫై చేసిన మేరకు రిక్రూట్‌మెంట్ చేశాము. నోటిఫైడ్ చేసిన దానికి మించి ఒక్కటి కూడా ఎక్కువ తీసుకోవడానికి వీలు లేదు. ఎందుకంటే కోర్టు లిటిగేషన్స్ ఉన్నాయి. హైకోర్టు కూడా ఈ నోటిఫై చేసిన దానికి ఒక్క సంఖ్య కూడ దాటి తీసుకోవడానికి వీలు లేదని చెప్పడం మూలాన ఎవరినీ తీసుకోలేక పోతున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రంలో డ్రాయింగ్ టీచర్లు, క్రాఫ్ట్ టీచర్లు, పి.ఇ.టి.లు ఉన్నారు. మీరు నోటిఫికేషన్ ఇచ్చారని చెప్పారు. ఆ నోటిఫికేషన్ మీద కొంతమంది హైకోర్టుకు వెళ్లారని చెప్పారు. నేను చెప్పేది నోటిఫికేషన్ ఇవ్వని ప్రకారంగా డ్రాయింగ్, క్రాఫ్ట్ పి.ఇ.టి.లు కూడా ఉన్నారు. మొత్తం భర్తీ చేయవలసిన పరిస్థితి ఉంది. కాబట్టి మీరు వెంటనే ఆదేశాలిచ్చి వీరిని ఇంటర్వ్యూకి పిలిచి వెంటనే అపాయింట్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఏ జిల్లాలో ఎన్ని పోస్టులు నోటిఫై చేశారు? ఆ వివరాలు కూడా సభా సమక్షంలో పెట్టవలసిన అవసరం ఉంది. సభా సమక్షంలో పెట్టిన తరువాతనే నోటిఫికేషన్ ఇస్యూ చేయాలి. సభా కమిటీలో పెట్టిన లిస్ట్ ప్రకారం ప్రతి జిల్లాలో ఎన్ని పోస్టులు ఖాళీలు ఉన్నాయో డ్రాయింగ్, క్రాఫ్ట్ టీచర్ల పి.ఇ.టి.ల వివరాలు సభా సమక్షంలో పెట్టండి. భర్తీ చేయడానికి వెంటనే ఆదేశాలు ఇవ్వండి. మీరు ఎప్పుడు ఆదేశాలు ఇస్తారో ఆ డేట్ కూడ ప్రకటించండి. టైం బౌండ్ ప్రోగ్రామ్ పెట్టండి. కాబట్టి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు గత సంవత్సరం రాష్ట్రంలో వివిధ జిల్లాలో డి.ఎస్.సి ద్వారా రిక్రూట్‌మెంట్ చేపట్టి వ్రాత పరీక్షలు నిర్వహించారు. దానిలో సరిపోయినంత మేరకు లభ్యం కాకపోవడం మూలాన కటాఫ్ మార్క్స్ తగ్గించడం జరిగింది. ఆ కటాఫ్ మార్క్స్ హైకోర్టు తప్పు పట్టి ఎవరికైతే కటాఫ్ మార్క్స్ ఉన్నాయో వారికి ఉద్యోగాలు ఇవ్వవద్దని తీర్పు ఇవ్వడం జరిగిందని చెప్పారు. హైకోర్టు తీర్పు పై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ పిటిషన్ మూవ్ చేసిన సందర్భంగా సుప్రీం కోర్టు, హై కోర్టు తీర్పును సే చేసింది. తదుపరి సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా తెలంగాణ ప్రాంతంలో కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం,నిజామాబాద్ ఇలాంటి కొన్ని జిల్లాలో ప్రకటించబడిన పోస్టులు ఎన్నో ఖాళీలు ఉన్నప్పటికీ కూడ ఈ కటాఫ్ మార్క్స్‌కి అనుగుణంగా ఇంతవరకు నియామకాలు చేపట్టడం జరగలేదు. రాష్ట్రంలోని 11.50 ఉ. దాదాపు 17, 18 జిల్లాలలో కట్ ఆఫ్ మార్కులకు అనుగుణంగా ఉద్యోగాలు యివ్వడం జరిగింది. ఉద్యోగాలు పొందినవారందరూ ఉద్యోగాలు చేస్తున్నారు. గత సంవత్సరం జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా ముఖ్యంగా మిగతా ఐదు జిల్లాలలో ప్రత్యేకించి రిక్రూట్‌మెంట్ డిలే కావడం వల్ల కట్ ఆఫ్ మార్కులకు అనుగుణంగా ఉద్యోగాలు యివ్వలేదు. హైకోర్టు తీర్పు, సుప్రీంకోర్టు సే చేసింది కాబట్టి కరీంనగర్, వరంగల్, నల్గొండ, నిజమాబాదు, ఖమ్మం జిల్లాలలో కూడా కట్ ఆఫ్ మార్క్స్‌కు అనుగుణంగా ఉద్యోగాలు కల్పించండి. ఏప్రిల్ ఫస్ట్‌కు కొత్త రిక్రూట్‌మెంట్ కొరకు

నోటిఫికేషన్ జారీ చేస్తారని అంటున్నారు. మిగిలిన పదిహేను రోజుల్లో రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌ను కంప్లీట్ చేసి వీరికి ఉద్యోగాలను కల్పించినట్లయితే క్వాలిఫైడ్ వారికి అవకాశం యిచ్చినట్లు అవుతుంది. లేనట్లయితే పక్షపాతం అవుతుంది అధ్యక్షా. మిగిలిపోయిన జిల్లాలు తెలంగాణా జిల్లాలే. తెలంగాణాలో మాత్రమే ఉద్యోగాలు ఖాలీగా వున్నాయి. సరిపడినంతమంది అభ్యర్థులు వున్నప్పటికీ ప్రభుత్వం తగు సమయంలో తగు చర్యలు తీసుకోకపోవడం వల్ల ఖాళీగా వుంటున్నాయి తమ ద్వారా గౌరవమంత్రిగారిని కోరుతున్నాను. సభకు విశ్వాసం కల్పించి వెనువెంటనే కట్ ఆఫ్ మార్క్స్‌కు అనుగుణంగా సెలెక్టెడ్ ఉపాధ్యాయులకు నియామకపు ఉత్తర్వులు యిప్పించడానికి తగుచర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:– అధ్యక్షా, క్రాఫ్ట్ అండ్ డ్రాయింగ్ టీచర్స్‌కు సంబంధించి అనేక సంవత్సరాలుగా పోస్టులను భర్తీ చేయని కారణంగా అనేక విద్యాసంస్థలలో ట్రైబ్ మెముల్ ప్రకారం క్రాఫ్ట్‌ని క్లాసు వుంటుంది తప్ప క్రాఫ్ట్ టీచర్స్, డ్రాయింగ్ టీచర్స్ మాత్రం వుండడం లేదు. ఈ కరంగా క్రాఫ్ట్‌ని టీచర్స్, డ్రాయింగ్ టీచర్స్ లేని విద్యాసంస్థలు ఎన్ని వున్నాయి? మునిసిపాలిటీలు, కార్పొరేషన్స్‌కు సంబంధించి ఎన్ని పోస్టులు భర్తీ చేశారు? మునిసిపాలిటీలు, కార్పొరేషన్స్‌కు సంబంధించి గత 5, 6 సంవత్సరాలుగా క్రాఫ్ట్‌ని అండ్ డ్రాయింగ్ టీచర్స్‌ను భర్తీ చేయనే లేదు. భర్తీ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? ఉర్దూ టీచర్స్ పోస్టులకు సంబంధించి దీర్ఘకాలంగా మునిసిపాలిటీలు, కార్పొరేషన్స్‌లో పోస్టులు భర్తీ చేయనేలేదు. ఆ పోస్టుల భర్తీ గురించి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ డి. వెంకటరమణ:– అధ్యక్షా, గౌరవసభ్యులు విరల్‌రెడ్డిగారు పి.ఇ.టి. టీచర్స్‌ను తీసుకున్నారా అని అడిగారు. రాష్ట్ర వ్యాప్తంగా 338 పి.ఇ.టి. టీచర్స్ పోస్టులు ఖాళీగా వున్న మాట వాస్తవం. అందులో 246 పోస్టులను ఫిలప్ చేసుకోవడం జరిగింది. అర్హత కలవారు లేనందున 92 వేకెన్సీలు రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా వున్నాయి. పి.ఇ.టి. టీచర్స్‌కు సంబంధించి 1998 డియస్సీలో అవకాశం యిచ్చి రిక్రూట్ చేసుకున్నామని విరల్‌రెడ్డిగారికి తెలియజేస్తున్నాను. క్రాఫ్ట్‌ని అండ్ డ్రాయింగ్ టీచర్స్ విషయంలో ఇందాక కూడా జవాబు చెప్పాను. త్వరలోనే ఆ ఖాళీలను నోటిఫై చేసి రాబోయే డియస్సీలో యిన్‌క్లూడ్ చేయడం జరుగుతుంది. జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ కరీంనగర్ మిగతా నాలుగు జిల్లాలకు కలిపి కట్ ఆఫ్ మార్క్స్ విషయంలో మాట్లాడారు. ఈ ఐదు జిల్లాలలో అటువంటి అభ్యర్థులు 620 మంది వున్నారు. కట్ ఆఫ్ మార్క్స్ విషయంలో కోర్టు తీర్పుమేరకు హైకోర్టు నుండి సుప్రీంకోర్టుకు వోయి యస్.యల్.పి దాఖలు చేసుకోవడం జరిగింది. ఈమధ్య కాలంలో దాని మీద నిర్ణయం తీసుకొని లీగల్ ప్రాబ్లమ్స్ క్లియర్ చేసుకొని ఐదు జిల్లాలలో కట్ ఆఫ్ మార్క్స్ వున్న అభ్యర్థులను తీసుకోవడానికి వారం రోజుల్లో తగు ఆదేశాలు యిచ్చి తీసుకుంటున్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. కరీంనగర్, వరంగల్, నల్గొండ, నిజామాబాదు, ఖమ్మం జిల్లాలలో

కట్ ఆఫ్ మార్క్స్ వారిని తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను· సుబ్బిరాజుగారు రాష్ట్ర వ్యాప్తంగా వున్న క్రాఫ్ట్స్ అండ్ డ్రాయింగ్ టీచర్స్ ఖాళీలను ఎందుకు పూరించడంలేదని అడిగారు· టైమ్ టేబుల్‌లో మాత్రం చూపుతున్నారని వారన్నారు· అది వాస్తవమే· మేము చదువుకున్న రోజుల్లో స్కూల్స్‌లో క్రాఫ్ట్స్ అండ్ డ్రాయింగ్ టీచర్స్ వున్న మాట వాస్తవం· రానురాను, 1992 నుండి ఈ టీచర్స్ రిక్రూట్‌మెంట్ పూర్తిగా నిలిపివేయడం వల్ల బ్యాక్‌లాగ్ పెద్దఎత్తున పేరుకుంది· మొట్టమొదటగా పాఠ్యాంశాలకు సంబంధించి ఒక ప్లానింగ్ చేసుకొని ఒక లక్షా 35 వేల మందిని, ఎడ్యుకేషన్ వలంటీర్స్‌తో కూడా కలిపి ఇప్పటివరకు రిక్రూట్ చేసుకున్నాము· డ్రాయింగ్, క్రాఫ్ట్స్ క్లాసులు నిర్వహించాలన్నప్పుడు కొంత యిన్‌ఫ్రాస్ట్రక్చర్ వుండవలసిన అవసరం వుంది ఈరోజు చాలా స్కూల్స్‌లో ఫెసిలిటీస్ లేకపోవడం వల్ల వీరు బడిల్‌గా వుండి, క్లాసులకు వెళ్లలేని పరిస్థితి వున్నందున ఆర్థిక శాఖ వారు కొన్ని నిబంధనలు విధించారు· స్కూల్స్‌లో వుండే ఫెసిలిటీస్‌ను యింప్రూవ్ చేసుకోని టియలయం మెటీరియల్ సమకూర్చుకొన్న తరువాత ఖాళీలు నింపితే బాగుంటుందని సలహా ఇచ్చారు· క్రాఫ్ట్స్ అండ్ డ్రాయింగ్ టీచర్స్ పోస్టులు ఫిల్ చేస్తే పాలీనా రెండు కోట్ల రూపాయిలు భరించవలసివుంది· ఈయొక్క రెండు కోట్ల రూపాయలు భరించి టియలయం మెటీరియల్ కొనివ్వడానికి ముందు స్కూల్స్‌లో మెటీరియల్ కొనివ్వడం జేసుకున్న తరువాతనే రిక్రూట్ చేసుకోండని ఆదేశాలు యివ్వడం వల్ల, ఆ ఏర్పాట్లన్నీ చేసుకొని, టియలయం మెటీరియల్ అన్ని స్కూల్సుకు సరఫరా చేయడానికి ఈ సంవత్సరం మండి ప్రయత్నిస్తున్నామనే చెబుతున్నాను రాబోయే కొద్ది రోజుల్లో అప్పకుండా, డియస్సీ 99లో యిదీ యిన్‌క్లూడ్ చేసి, క్రాఫ్ట్స్ అండ్ డ్రాయింగ్ టీచర్స్‌ను తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను· మునిసిపల్ కార్పొరేషన్స్‌లో రిక్రూట్ చేసుకోని మాట వాస్తవం· స్థానిక సంస్థలవారు రిక్రూట్‌మెంట్ అధికారం తమకు యివ్వమని, తామే శిక్షణ రిక్రూట్ చేసుకుంటామని అనడం వల్ల సమస్యలు వచ్చాయి· డియస్సీ ద్వారా నూత్నమే రిక్రూట్ చేసుకొని, మునిసిపల్ కార్పొరేషన్స్‌లో ఎన్ని, మునిసిపాలిటీలలో వున్న ఖాళీలను డియస్సీ 99 ద్వారా పూర్తి చేయడానికి ఆదేశాలిస్తామని తెలియజేస్తున్నాను డియస్సీ 99 ద్వారా పిలిచి, నెల రోజుల్లో రిక్రూట్ చేసుకోవడం జరుగుతుందని సభాముఖంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను·

శ్రీ సి· కేశవ్ (ఉరవకొండ):– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ అనంతపురం డియస్సీని గురించి ప్రస్తావించారు· తమద్వారా మంత్రిగారికి ఒకవిషయం చెప్పాలని అనుకుంటున్నాను· నోటిఫికేషన్ యిచ్చినప్పుడు అందులో చాలా క్లియర్‌గా 30·9·98 వరకు వున్న పోస్టులను అన్నింటినీ భర్తీ చేస్తామని చెప్పారు· క్రింది స్థాయి అధికారులు 30·9·98 నాటికి 1700 మాత్రమే ఖాళీలు వున్నట్లు చూపించారు· వాస్తవంగా 2,300 పోస్టులు ఖాళీగా వున్నట్లుగా తెలుస్తోంది· మీగతా 400 పోస్టులను భర్తీ చేయవలసిందిగా గత నాలుగు నెలలుగా విద్యార్థులు, ప్రజాప్రతినిధులు అడుగుతున్నప్పటికి, ప్రభుత్వం నుండి, అధికార యంత్రాంగం నుండి ఏ విధమైన

స్పందన లేకుండా వుంది. అందువల్ల వారు చట్టాన్ని ఆశ్రయించడం జరిగింది. హైకోర్టు చాలా క్లియర్‌గా డైరెక్షన్ యిచ్చింది. ట్రిబ్యునల్ కూడా డైరెక్షన్ యిచ్చింది. 30-9-98 వరకు వున్న పోస్టులను యివ్వండని చెప్పడం జరిగింది. ఇప్పటికైనా వాస్తవాలను వెలికి తెచ్చి నమ్ముకున్న అభ్యర్థులకు న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాను. చాలా మంది క్యాండిడేట్స్‌కు ఏజ్‌బార్ అవుతున్న పరిస్థితి వుంది. తదుపరి రిక్రూట్‌మెంట్‌కు పోయేముందు, వాస్తవంగా హక్కు వున్న వారికి న్యాయం చేకూర్చవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వం ఏమి స్టాండ్ తీసుకుంటుందో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి యన్.లక్ష్మి పార్వతి:- అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా భర్తీ కానటువంటి యస్‌సి, యస్‌టి బ్యాక్‌లాగ్ టీచర్ పోస్ట్స్, బిఇడి, టిటిసి ట్రైనింగ్ లేకుండా సెలెక్ట్ చేసుకొని తరువాత ట్రైనింగ్ యిచ్చే అవకాశాన్ని పరిశీలిస్తున్నారా? హైకోర్టు కూడా ఆ రకంగా తీర్పు యిచ్చింది. యన్.టి.రామారావు గారి గవర్నమెంట్‌లో ఈ విధానంలో రిక్రూట్‌మెంట్ జరిగింది. ఈ ప్రభుత్వం దగ్గర అటువంటి ప్రతిపాదన ఏదయినా వుందా అని అడుగుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు వారంలో ఆర్డర్స్ యిస్తామని చెప్పారు. మార్చ్ నెలాఖరుకు ల్యాప్స్ అవుతుంది. గత ఆరు నెలలుగా యిది ఇట్లాగే కంటిన్యూ అవుతోంది. ఫస్ట్ ఏప్రిల్‌కు తిరిగి నోటిఫికేషన్ యిస్తారు. ఈ ఉత్తర్వులను ఏవిధంగానైనాసరే వారం రోజుల్లోయిస్తే ఉపయోగపడుతుంది. లేనట్లయితే వారి జీవితాలతో చెలగాటం అడినట్లు అవుతుంది; మంత్రిగారు హోమి క్రింద తీసుకొని వెనువెంటనే కట్ ఆఫ్ మార్క్స్‌కు అనుగుణంగా మిగతా జిల్లాల్లో యిచ్చినట్లుగా కరీంనగర్ మొదలైన ఐదు జిల్లాలో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులకు వెనువెంటనే ఉద్యోగాలు యివ్వాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సుద్దాల దేవయ్య:- అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో పీఇటి పోస్టులు 220 వున్నాయి. 1998 డియస్‌సిలో యివ్వలేదు. ఎప్పటిలోగా నియమిస్తారో చెప్పాలి. అదే విధంగా యస్‌సి. యస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించి గతంలో ట్రైనింగ్ లేకపోయినా తీసుకొని తరువాత ట్రైనింగ్ యిచ్చేవారు మా జిల్లాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులు ఎక్కువ ఎప్పటిలోగా భర్తీచేస్తారు?

మ. 12.00 శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, గత పది సంవత్సరాలుగా పాఠశాలల్లో డ్రాయింగ్ క్వాలిఫైడ్ టీచర్స్ లేరు. వారిని ప్రభుత్వం నియమించడం లేదు. హైదరాబాదు సిటీలో ముప్పది సంవత్సరాల క్రితం అటువంటి టీచర్స్ వుండేవారు. ఇప్పుడు 5 శాతం మంది కూడా లేరు. అది వాస్తవమా, కాదా? వీరిని నియామకం చేయడానికి ఫెసిలిటీస్, మెటీరియల్ కావాలని మంత్రిగారు చెబుతున్నారు. ప్రభుత్వం వారికి కావాలసిన వసతులు మెటీరియల్ యివ్వడం లేదు. మరి అందుకోసం

యిచ్చిన డబ్బు ఏమి చేస్తున్నట్లు? ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రైవేటు స్కూల్స్‌లో కూడా డ్రాయింగ్ అండ్ క్రాఫ్ట్ టీచర్స్‌ను నియామకం చేయడంలేదు. ప్రభుత్వ పాఠశాలతోబాటు ప్రైవేటు పాఠశాలలో కూడా ఖచ్చితంగా ఈ టీచర్స్‌ను నియమించడానికి నిర్ణయం తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- అధ్యక్షా, ఉర్దూ టీచర్స్, ఉర్దూ పండిట్స్ గురించిన సమస్య ఇది. యస్‌జిటి పాస్ అయిన వారికి రోస్టర్ సిస్టం నుండి రిలాక్సేషన్ కల్పిస్తూ 1977 లో ఒక జీవో, 1982 లో మరొక జీవో యిచ్చారు. దాని క్రింద ఉర్దూ, టీచర్స్‌కు రిలాక్సేషన్ యిస్తే బాగుంటుంది. ఉర్దూ టీచర్స్‌కు సంబంధించి యస్‌సి, యస్‌టి వారు వుండరు. రోస్టర్ సిస్టం మూలంగా బ్యాక్‌లాగ్ వేకెన్సీలు ఎక్కువగా వుంటున్నాయి. మూడు రోజుల క్రితం మాట్లాడుతూ - జీరో అవర్‌లో - కడప జిల్లాను ఉదాహరణగా యిచ్చాను. రఫీబున్నీసా అనే యువతికి యింతవరకు అప్పాయింట్‌మెంట్ ఆర్డర్స్ యివ్వలేదు. రిలాక్సేషన్ యిచ్చి అప్పాయింట్ - మెంట్ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యస్. వెంకటవీరయ్య:- అధ్యక్షా, కట్ ఆఫ్ మార్కుకి సంబంధించి ఖమ్మంలో గత పది రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్నాడు. జిల్లా కలెక్టర్ గారు హామీ యిచ్చారు వారం రోజుల్లో సెటిల్ చేస్తామని. మూడు, నాలుగు నెలలు అవుతోంది. పోస్టులు యిచ్చారు గానీ కట్ ఆఫ్‌మార్క్స్ గురించి నిర్ణయం తీసుకోలేదు. వెంటనే నిర్ణయం తీసుకోవలసిందిగా గోరుతున్నాను. ఎంపిక అయిన ఒకే అభ్యర్థులకు పోస్ట్స్ యిచ్చిన తరువాత ప్లాక్టర్లు ఆర్డర్ పేరుతో అన్యాయం చేశారు. ఒకే స్టూడెంట్స్‌కు సంబంధించి కట్ ఆఫ్ మార్క్స్, ఈ రెండు సమస్యలు పరిష్కారం చేయాలి. డ్రాయింగ్, క్రాఫ్ట్స్ టీచర్స్‌కు సంబంధించి గత రెండు నెలలుగా ఇందిరా పార్క్ దగ్గర నిరాహారదీక్షలు చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో తీవ్ర సమస్య వుంది. అసెంబ్లీ సమావేశాల లోపలే కట్ ఆఫ్‌మార్క్స్ విషయంలో అభ్యర్థులకు న్యాయం చేయాలనీ, మంత్రిగారు స్పష్టమైన హామీ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, తమ ద్వారా మంత్రివర్యులకు మనవిచేస్తున్నాను రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో యస్‌సి, యస్‌టి బ్యాక్‌లాగ్ వేకెన్సీలు, కట్‌ఆఫ్ మార్క్స్ కారణంగా, ట్రైనింగ్ పొందిన క్యాండిడేట్స్ లేక వందలాది ఖాళీలు అట్లాగే వున్నాయి. అందువల్ల టీటిసి బిఇడి ట్రైనింగ్ లేకుండానే, ఇంటర్‌మీడియేట్ పాస్ అయిన వారిని ఉద్యోగంలోకి తీసుకొని వాళ్లకు సర్వీస్ పీరియడ్ అని పెట్టి ట్రైనింగ్‌కు పంపిలే తప్ప ఆ పోస్టులు భర్తీ కావు. దీని విషయంలో మంత్రిగారు తగు నిర్ణయం తీసుకొని బ్యాక్‌లాగ్ వేకెన్సీలు భర్తీ చేయడానికి చర్య తీసుకోవాలని కోరుతున్నాను. డ్రాయింగ్, క్రాఫ్ట్స్, విజిటి పోస్టులకు సంబంధించి నామమాత్రపు సంఖ్యలో కూడా యస్‌సి, యస్‌టి క్యాండిడేట్స్ లేరు. అందువల్ల తగు చర్యలు తీసుకొని ఆ ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):– అధ్యక్షా, హౌస్‌లో అందరూ అన్ని రకాల టీచర్స్‌ను గురించి అడుగుతున్నారే తప్ప హిందీ స్కూల్స్‌కు సంబంధించి అడగడం లేదు. నా కాన్‌స్టిట్యుయెన్సీలో హిందీ స్కూల్స్ చాలా వున్నాయి. ఎన్ని టీచర్స్ పోస్టులు ఆ స్కూల్స్‌కు సంబంధించి ఖాళీగా వున్నాయి? ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

శ్రీ డి. వెంకటరమణ:– అధ్యక్షా, గౌరవసభ్యులు కేశవ్‌గారు అనంతపురం డియస్‌సి గురించి అడిగారు. 30-9-98 నాటికి వున్న వేకెన్సీస్ విషయంలో అన్నింటినీ నోటిఫై చేసి తీసుకోవడం జరిగింది. ఆరోజు నోటిఫికేషన్‌లో యిచ్చిన సంఖ్య తప్పుగా యివ్వారు కాబట్టి, తరువాత అధికారులు కరెక్టుగా యిచ్చినందున దానిపైన మీ చర్య ఏమిటి అని సభ్యులు ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. 1700 మందికి సంబంధించి, నోటిఫైడ్ సంఖ్యకు సరిపడ అనంతపురంలో, డియస్‌సి 98లో రిక్రూట్ చేసుకున్నాము. గౌరవ సభ్యులు చెప్పేది ప్రైవేట్ సమాచారం అధ్యక్షా, మాకు ఈరోజు వరకు డిపార్ట్‌మెంట్ తరపున డివియేటెడ్ ఫిగర్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి రాలేదు. మేము డిపార్ట్‌మెంట్‌కు ఖచ్చితమైన ఫిగర్స్ పంపవలసిందిగా ఆదేశాలు యిచ్చాము. నోటిఫైడ్ ఫిగర్ తప్పవి వేరే ఫిగర్ ఏదీ డిపార్ట్‌మెంట్ నుండి అందలేదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. దానిపైన చర్చించాలనుకుంటే అనంతపురం జిల్లా శాసనసభ్యులతో, జిల్లా అధికారులను పిలిపించి రెవ్యూ సమావేశం ఏర్పాటు చేస్తారని గౌరవసభ్యులకు తమద్వారా తెలియజేస్తున్నాను. యస్‌సి, యస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులను గురించి లక్ష్మీపార్వతి గారు అడిగారు. ట్రైనింగ్ లేకుండా పోస్టులను ఫిలప్ చేసుకొని, తదుపరి ట్రైనింగ్ యిచ్చే విధానాన్ని యన్.టి.రామారావు గారి హయాంలో అవలంబించినట్లుగా ఆమె చెప్పారు. తప్పకుండా గౌరవ శాసనసభ్యురాలు చేసిన సూచనను అమలుచేస్తామని తెలియజేస్తున్నాను. యస్‌సి, యస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించి వేరే రకంగా ఆర్డర్స్ యిచ్చి కన్వర్ట్ చేయడం పాలసీ కాదు. 99 డియస్‌సిలో బ్యాక్‌లాగ్ పోస్టులను ఎనౌన్స్ చేసి ఫిలప్ చేస్తామని తెలియజేస్తున్నాను. జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ 5 జిల్లాలో కట్‌ఆఫ్ మార్క్స్ క్రింద తీసుకోవడానికి వారం రోజుల్లో ఆర్డర్స్ యిస్తామన్నామని చెప్పారు. అదీ వాస్తవం కాదు. గతంలో ఎన్నడూ వారం రోజుల్లో తీసుకుంటామని, జీవో యిస్తామని చెప్పలేదు. కోర్టుకు వెళ్లినందున, కోర్టులో ఫైనలైజ్ అయిన తరువాత మాత్రమే యివ్వగలమని చెప్పాము. ఈరోజు చెబుతున్నాము, వారం రోజుల్లో, జీవో తెచ్చి, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు యిచ్చి కట్‌ఆఫ్ మార్క్స్ అభ్యర్థులను కరీంనగర్, వరంగల్ మొదలైన ఐదు జిల్లాలో తీసుకుంటున్నామని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. బాల్‌రెడ్డి గారు మాట్లాడుతూ ఖాళీగా వున్న పోస్టులను ఫిలప్ చేయవలసిందిగా అడిగారు. ఖాళీ పోస్టులను తప్పకుండా ఫిలప్ చేస్తాము. రు.2 కోట్ల ఖర్చు గురించి కూడా వారు అడిగారు. డబ్బు ఆదా చేయడంకోసం ఫిలప్ చేయకుండా వుండడం లేదు. ఫెసిలిటీస్ లేనందున ఐడిల్‌గా వుంటున్నారు కనుక ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారు కొన్ని నిబంధనలు పెట్టారు. సరియగు పరికరాలను ఏర్పాటు చేసి, టీచర్స్‌ను రిక్రూట్ చేస్తే ఒక పద్ధతిలో పని చేయడానికి వీలవుతుంది కాబట్టి, నిబంధనల మేరకు 1999 డియస్‌సిలో ఆదేశాలు యిచ్చి పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

మ· 12·10 అదేవిధంగా అమానుల్లాఖాన్‌గారు అడిగారు టీచర్స్ పోస్టులను భర్తీ చేసే సమయంలో రోస్టర్ సిస్టమ్ కాకుండా, ఎస్·సి·, ఎస్·టి· బ్యాక్‌లాగ్ వేకన్సీల్లో ముస్లింలను తీసుకోవాలని చెప్పారు· అదికూడా పాలసీ మ్యాటర్· కాబట్టి కుదరదు· ఎవరికి నిర్వహించిన పోస్టుల్లో వారిని మాత్రమే తీసుకోవడం జరుగుతుంది· డి·ఎస్·సి· 99లో ఉర్దూ టీచర్స్‌ను రిక్రూట్ చేసుకొంటామని గౌ·సభ్యులకు తెలియచేస్తున్నాను· అట్లాగే రెడ్డెప్ప నాయక్‌గారు ఎస్·సి·, ఎస్·టి· బ్యాక్‌లాగ్ వేకన్సీలు చాలా ఉన్నాయని చెప్పారు· వాస్తవానికి ప్రతి జిల్లాలో బ్యాక్‌లాగ్ వేకన్సీలు పూర్తి చేయడం జరిగింది· ఒకటి, రెండు ఖాళీలుండవచ్చు· రిట్నెర్డ్ టీచర్స్‌ను కూడ రమ్మనమని ఇన్‌వైట్ చేశాం· అయినా సరే ఎక్కువ మొత్తంలో ఖాళీలు ఏర్పడ్డాయి· అందువల్ల ఈ ఖాళీలన్నింటిని అంటే డి·ఎస్·సి· 98 లో భర్తీ కాకుండా ఉన్న ఖాళీలన్నింటిని డి·ఎస్·సి· 99లో, పి·ఇ·టి· కాని, క్వాళిఫైడ్ కాని డ్రాయింగ్ కాని ఉర్దూ టీచర్లు కాని అన్ని ఖాళీలను నింపుతామని మీ ద్వారా గౌ·సభ్యులకు తెలియచేసుకొంటున్నాను· రామస్వామిగారు అడిగిన దానికి కూడ ఇదే సమాధానం·

జీరో అవర్

ఛైర్మన్:– ఈ రోజు నాన్–అఫీషియల్ బిజినెస్ ఉంది· ఇప్పటికే 12 గంటలయింది· దానిని దృష్టిలో పెట్టుకొని జీరో అవర్‌లో కుప్పంగా ముగించవలసిందిగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను· రెడ్యానాయక్‌గారు మాట్లాడండి·

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– అధ్యక్షా, నేను చెప్పబోయే అంశం ముఖ్యమంత్రికి మరియు విద్యుత్ శాఖ మంత్రికి సంబంధించినది· వారిద్దరూ కూడా సభలో లేరు·

అధ్యక్షా, 1997–98 సంవత్సరానికి సంబంధించిన "కాగ్" కమర్షియల్ రిపోర్టును నిన్న ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగింది· అందులో ప్రయివేట్ కంపెనీలతో కుదుర్చుకున్న పవర్ పర్చెజ్ అగ్రిమెంట్‌లో జరిగిన అవకతవకల గురించి ప్రస్తావించడం జరిగింది· ముఖ్యంగా స్వెక్ట్రమ్ పవర్ జనరేషన్ లిమిటెడ్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో అవకతవకలు జరిగినట్లుగా కాగ్ తన రిపోర్టులో క్లియర్‌గా మెన్షన్ చేస్తూ, ప్రభుత్వాన్ని అభిశంసించడం జరిగింది· ఈ ప్రభుత్వాన్ని తప్పు పట్టింది· ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకోమని చెప్పడం జరిగింది· అందులోని నిబంధనలను మార్చుకోమని చెప్పడం జరిగింది· ఇంత ముఖ్యమైన విషయం మీద చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత మంత్రిగాని, ముఖ్యమంత్రిగాని సభలో ఉండాలి· అందుచేత మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి ఒకటి తీసుకొని వస్తున్నాను· సదరు కంపెనీ ప్రభుత్వంతో లాలూచిపడి ఒప్పందం చేసుకున్నట్లుగా కాగ్ క్లియర్‌గా రిపోర్టు ఇవ్వడం జరిగింది·

స్వెక్ట్రమ్ జనరేషన్ లిమిటెడ్ యొక్క ప్రాజెక్టు సామర్థ్య వినియోగం 51.3 శాతం ఉండాలని చెప్పి అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. అయితే అదే ప్రభుత్వం ఇతర ప్రాజెక్టులతో ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు 68.5 శాతం సామర్థ్య వినియోగం ఉండాలని నిర్దేశించడం జరిగింది. ఈ విధంగా దాల తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని రిపోర్టులో చెప్పడం జరిగింది. జేగురుపాడు ప్రాజెక్టు విషయంలో 68.29 శాతం సామర్థ్య వినియోగం ఉండాలని చెప్పి ఈ ప్రభుత్వమే నిబంధన పెట్టింది. దీని మూలంగా ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంవత్సరానికి 9.50 కోట్ల రూ.ల నష్టం వస్తుందని కాగ్ రిపోర్టులో ఉంది. అదే విధంగా అగ్రిమెంట్ కుదుర్చుకొనేటప్పుడు యూనిట్ కాస్ట్ రూ. 2.22 చూపించగా, ఆ తరువాత రూ. 2.46 ఖర్చు అవుతుందని అంచనా వేయడం జరిగింది. దీని మూలంగా కూడ 18.51 కోట్లరూ.లు బోర్డుకి నష్టం వస్తుందని చెప్పడం జరిగింది. అదే విధంగా కంబైన్డ్ సైకిల్ కమర్షియల్ ఆపరేషన్ డేట్‌ను 183 రోజులు ఆలస్యం చేయడం వల్ల కూడా బోర్డుకి 17.05 కోట్ల రూ.లు నష్టం వచ్చిందని చెప్పడం జరిగింది. 90 శాతం వినియోగ సామర్థ్యంతో ఒకవైపు వీ.టీ.పీ.ఎస్. వంటి దర్శన్ సేషన్స్ జాతీయ స్థాయిలో బహుమతులు అందుకుంటూ ఉండగా, ఈ స్వెక్ట్రమ్ కంపెనీ పీ.ఎల్.ఎఫ్. 51.37 శాతంగా నిర్ణయిస్తూ ప్రభుత్వం ఎట్లా ఒప్పందం కుదుర్చుకున్నది. కోట్లాది రూపాయాలను ఈ ప్రభుత్వం స్వెక్ట్రమ్ కంపెనీ దగ్గర నుండి తీసుకున్నది. అని దీని ద్వారా మనకు అర్థం అవుతున్నది....

(అంతరాయం, మైక్ కట్ చేయబడింది)

సార్, మైక్ ఇవ్వండి. సార్, ఈ సంస్థ పెనాల్టీ వేసుకోవమ్మనని కూడ ముందుకు వచ్చినప్పటికీ, స్వెక్ట్రమ్ కంపెనీ యొక్క ఓ అండ్ ఎం. కంట్రాక్టర్ను పెనాల్టీకి ఒప్పుకొన్నప్పటికీ, ఆ విధంగా చేయలేదు. ఈ ప్రాజెక్టును ఆ కంపెనీకి ధారదత్తం చేయడంలో కోట్లాది రూపాయాలు చేతులు మారాయని ఆ రోజే మా సి.ఎల్.పి. నాయకుడు జనార్థన్‌రెడ్డిగారు అనేకసార్లు ఈ సభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. వారు చెప్పిన విషయాలన్నీ వాస్తవాలు అని ఇప్పుడు ఈ రోజు కాగ్ రిపోర్టు ద్వారా తెలిసింది....

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'షేమ్' 'షేమ్' అని నినాదాలిచ్చారు)

ఛైర్మన్:- జీరో అవర్‌ను తొందరగా ముగించాలి. ఈ రోజు నాన్-అఫీషియల్ బిజినెస్ ఉంది. మీరు మెన్షన్ చేయడం వరకే.

శ్రీ వి. జనార్థన్‌రెడ్డి:- సార్, మేము చెపుతున్నది కాదు కాగ్ రిపోర్టులో ఉంది.

ఛైర్మన్:- పవర్ డిమాండ్ వచ్చినపుడు చర్చించవచ్చు. లోపాలుంటే విమర్శించవచ్చు. తప్పు లేదు. రెడ్యానాయక్‌గారు తమరు దయచేసి క్లోజ్ చేయండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- సార్ ఇది అభూత కల్పన కాదు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలందరూ తెలుసుకోవాలి. ఈ విధమైన అగ్రిమెంట్‌ను కుదుర్చుకోవడం వల్ల రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారుల మీద అదనపు భారం పడుతుంది. ఒకవైపు జనరేషన్ ఛార్జీలు పెరిగాయని విద్యుత్ ఛార్జీలు పెంచి అటు సామాన్య వినియోగదారుల మీద, ఇటు రైతుల మీద ప్రభుత్వం అదనపు భారాన్ని మోపింది. మరో వైపు ఇటువంటి తప్పుడు అగ్రిమెంట్లు కుదుర్చుకొని బోర్డుకి నష్టాన్ని కల్గిస్తున్నది. ఈ విధమైన పి.పి.ఎ కుదుర్చుకోవడం చాల అన్యాయం....

ఛైర్మన్:- ఈ రోజే పవర్ డిమాండ్ చర్చకు వస్తున్నది. దాంట్లో డిస్కస్ చేయండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

12 20 కాగ్ రిపోర్టు పెట్టారు. ఈవేళ పవర్ డిమాండు ఉంది. చర్చించండి. జీరో అవర్ మ పూర్తి చేసుకుని నాన్‌ఆఫీషియల్ బిజినెస్‌కు పోవాలి.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- వన్ అవర్ చర్చ పెట్టమనండి.

ఛైర్మన్:- అయాం సారీ. డిమాండులో చర్చించండి. సమయం వృధా చేస్తే ఎట్లా?

(కాంగ్రెస్ పక్షానికి చెందిన గౌ. సభ్యులందరూ లేచి గట్టిగా మాట్లాడటానికి ప్రయత్నించారు.)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పిరికి చిత్తశుద్ధి ఉంటే విషయాన్ని జీరో అవర్లో లేవనెత్తరు. పోపర్ మోషను ద్వారా నోటీసు యిచ్చి సమగ్రమైన చర్చకు వస్తారు. చర్చ జరగడం వారికిష్టం లేదు. వీరే వాళ్లతో లాలూచీ పడింది. వారికి చర్చించే ఉద్దేశం లేదు.

ఛైర్మన్:- ఈరోజు పవర్ డిమాండు ఉంది.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- మంత్రిగారు చర్చకు ఒప్పుకున్నారండీ. ఇవ్వండి.

శ్రీ కె. విద్యాధర రావు:- మీరు మోషనులో రండి. పాపర్ నోటీసు యివ్వండి. మేము దేనికైనా సిద్ధమే. సమాధానం చెబుతాము. జీరో అవర్లో పెడితే చర్చించే ఉద్దేశం లేదని, ఏదో బురద జల్లి పారిపోదామని. నోటీసు యివ్వండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే, కాగ్ నివేదికలో స్పష్టంగా నష్టపరిచారని వచ్చింది. ఒకవైపు ఎలక్ట్రిసిటీ బోర్డు దీవాళా తీస్తూవుండగా మన చర్యలు వల్ల నష్టంపోవడం అనే పద్ధతులలో వచ్చిన చర్చకు అవకాశం యిస్తే మంచిది. అది ప్రభుత్వం నైతిక బాధ్యత మీద వుంటుంది. అవసరమైతే చర్చకు పెట్టండి. జీరో అవర్లోనే అని అనడం లేదు. చర్చకు అవకాశం యివ్వండి. అర్ధ గంటో లేక షార్ట్ డిస్కషనో అవసరం.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, యిప్పటికే ఎలక్ట్రిసిటీ బోర్డుకి రోజుకి ఐదారు కోట్ల నష్టం వస్తోంది. దీని విషయంలో ఆడిట్ జనరల్‌గారు రిపోర్టులో చెప్పారు.

ఛైర్మన్:- బాల్‌రెడ్డిగారు ఈరోజు 12 గంటల నుండి నాన్‌అఫీషియల్ బిజినెస్ జరగాలి. గతవారం కూడా హోస్టుపోన్ అయింది. ఈవారం జరగాల్సిన అవసరం ఉంది. పవర్ డిమాండు ఉంది. లేదా వేరే ప్రత్యేకమైన చర్చకు రండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సమాధానం చెప్పమనండం లేదండి; ప్రతి డిమాండు మీద మాట్లాడే అవకాశం రానడం లేదు. షార్ట్ డిస్కషనుకు అవకాశం యివ్వండి; అర్ధగంట చర్చకు యివ్వండి.

ఛైర్మన్:- జీరో అవర్లో ఎందుకు? చర్చకు ఎలాగూ వస్తుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- షార్ట్ డిస్కషనుకు యిస్తే మరి కాంగ్రెసు వారు కూడా కూర్చుంటారనుకుంటాను సార్.

ఛైర్మన్:- జీరో అవర్లో కొంత లిమిటేషను ఉంది. వారు ప్రస్తావించారు. ఇదే రోజు డిమాండు ఉంది. ప్రభుత్వ లోపాలను విమర్శించే హక్కు సభ్యులకు ఉంది. లోపాలను ఎత్తి చూపిస్తే సరిచేసుకోవచ్చును. 12 గంటలకు నాన్ అఫీషియల్ బిజినెస్ ఉంది. జీరో అవర్లో గంటలు తరబడి సాగితే, మరి 2 గంటలకు మనం ముగించుకు పోతాం. సభ్యుల హక్కులను పరించినట్లవుతుంది.

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మాకు సమయం వృధా చేయాలన్న ఉద్దేశ్యం లేదు. కాగ్ రిపోర్టు విషయాలు రెడ్డాన్యాయక్‌గారు మాట్లాడుతూ గతంలో జేగురునాడు, జే.వి.కె. ఇండస్ట్రీస్, వీటి వల్ల ఎలక్ట్రిసిటీ బోర్డుకు వందల కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని చెప్పారు. స్పెక్ట్రం వల్ల వందల కోట్లు నష్టం వచ్చింది. దీనిలో పెద్ద ఎత్తున ముడుపులు ముట్టాయని అనుమానాలు వ్యక్తులకు వచ్చాయి. అనుమానాలు కాదు, కోట్ల రూపాయలు అందాయి; రెండు రూపాయలకు ఒక థ్రూపీస్ తయారవుతోంది; 500 శాతం లాభంతో. ఈ యిండస్ట్రీలు నడవాలన్నా వుంటే :...

ఛైర్మన్:– జీరో అవర్లో ఒక విషయం ప్రస్తావించడం వరకే. డిబేట్‌కు తీసుకువెడితే ఎట్లా? పోలీసింగ్‌ను అడ్డుకోకండి.

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, మన హౌసు బిజినెస్ రూల్సు స్పష్టంగా ఉన్నాయి. జీరో అవర్లో ఎలాంటి విషయాలు ప్రస్తావించాలో స్పష్టంగా ఉంది. జీరో అవరును ఏ విధంగా మిస్‌యూజ్ చేస్తున్నారో చాలా రోజుల నుంచి గమనిస్తున్నాము. ఈరోజు కూడా ముఖ్యమైన విషయాలు చర్చించకుండా వేరే మోషనులో పడ్డి చర్చించడానికి అవకాశం ఉన్నప్పటికీ జీరో అవర్లో రైజ్ చేయడానికి యిది సర్టైన సబ్జెక్టు కాదని తెలిసి కూడా రైజ్ చేస్తున్నారు. తమరు డైరెక్షను యివ్వండి. జీరో అవర్లో రెయిజ్ చేయాల్సిన విషయమా యిది?

ఛైర్మన్:– రిడ్యానాయక్‌గారూ మీరు జీరో అవరు పరిమితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే ముగించండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఒక నిముషం నన్ను మాట్లాడనివ్వండి. జీరో అవర్ గురించే చెబుతాను. వేరే విషయం కాదు. అధ్యక్షా, ఇది మేము సృష్టించింది కాదు. ఏదయితే చెప్పామో ఆ జి.వి.కె. ఇండస్ట్రీస్, స్పెక్ట్రం – యివి మేము సృష్టించినవి కావు. కాగ్ రిపోర్ట్ టేబుల్ మీద పెట్టడం జరిగింది. వాస్తవాలు చెబుతున్నాం. దీనిని చర్చించాలి. ఇంపార్టెంటు యిష్యూ ఇది

ఛైర్మన్.– పవరు మీద డిస్కషను చెయ్యండి. సా. 4.30 గంటలకుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– కాగ్ రిపోర్టు పెట్టారు సార్. దీనిని ప్రత్యేకంగా చర్చించాలి. కొన్ని రూపాయల ముడుపులు తిని రాష్ట్రప్రభుత్వ సొత్తుకో మచ్చ కోరుతున్నారు.

ఛైర్మన్:– జనార్ధన్‌రెడ్డిగారు అయాం సారీ. ఈవెనింగ్ సిటింగులో డిమాండ్సు మీద చెప్పండి. దానిలో చర్చించండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– పవర్ మినిస్టరుగారిని రిప్లయి యివ్వమనండి.

ఛైర్మన్.– జీరో అవర్లో రిప్లయి ఆశించలేరు

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– కనీసం ఏం నోట్ చేసుకున్నారో చెప్పమనండి.

12-30 మ. ఛైర్మన్:- కోదండ రెడ్డిగారూ, తమరు సీనియర్ సభ్యులు. ప్రొసీడింగ్స్ తెలుసు.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- జీరో అవర్ గురించే స్టేట్‌మెంట్ చెబుతాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఛైర్‌కు మర్యాద ఇస్తున్నారా వాళ్లు. ఇదేనా పద్ధతి. ముందు ఛైర్‌కు మర్యాద ఇవ్వమనండి సార్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- స్పీకర్ సర్, తమరు జీరో అవర్లో ఏవిధంగా గౌరవసభ్యులు నడుచుకోవాలనే దానిమీద చాలా స్పష్టంగా రూలింగ్ ఇచ్చారు. ప్రతిసారీ, ప్రతిరోజు రిమైండ్ చేస్తున్నాము. ఈరోజు రెడ్యానాయక్‌గారు ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించిన అంశం లేవనెత్తారు. మాకు అభ్యంతరం లేదు. కాకపోతే చాలా పరిక్యులర్‌గా వాళ్లు ఒక విధమయిన సమాచారం ఆయన ద్వారా సభకు స్పష్టంగా తెలిపే ప్రయత్నం చేశారు. జీరో అవర్లో కన్సరన్ మినిస్టరుగారు ఇన్వర్మేషన్‌తో ఉండి చెప్పడానికి అవకాశం ఉండదు. వారు నార్మల్ పద్ధతిలో వస్తే మాకు అభ్యంతరం లేదు. ముడుపులు, ఎగ్రిమెంట్లు ఎలా చేసుకొన్నారు అనేది చెబుతున్నారు. దీనిని ఒక డిబేట్‌లాగా తీసుకొని పోతున్నారు. మేము దానికే అబ్జక్షన్ చెబుతున్నాము. కావాలంటే 304 నోటీసు ఇస్తారా లేక షార్ట్ నోటీసు ఇస్తారా ఇవ్వమనండి. ఎవరి పీరియడ్లో ఎవరు ఉన్నారు, ముడుపులు ఎవరు తిన్నారు ఎవరు ఉన్నప్పుడు ఎగ్రిమెంట్ చేశారు ఇవన్నీ చర్చకు పెట్టడానికి మాకు అభ్యంతరం లేదు. ఒకరి తరువాత ఒకరు మాట్లాడుతూ ప్రభుత్వం మీద ఎలిగేషన్స్ చేయడం మంచిది కాదని మీద్వారా వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సార్, ఎం.ఎల్.ఏ. డిమాండ్ ఉంది కనుక ఇప్పటివరకు లేవనెత్తిన దానికి సమాధానం చెప్పకపోతే ఎలర్ట్ చేయవచ్చు. అందువలన నేను రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే జీరో అవర్లో సమయం వృధా చేయవద్దు. నాన్ అఫీషియల్ బిజినెస్ ఉంది కనుక కొనసాగించే మార్గం చూడండి.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- జీరో అవర్ గురించే నేను ప్రస్తావించుతున్నాను. చంద్రశేఖర రెడ్డిగారు అడ్డుపడుతున్నారు. దేవేందర్ గౌడ్‌గారు ఏదయితే విజ్ఞప్తి చేశారో దానిగురించే మాట్లాడుతున్నాను.

ఛైర్మన్:- మనకు క్లియరేగా వుంది. No allegation of defamatory or incriminatory nature should be made during Zero Hour either with or without notice.

Sri Kanna Lakshminarayana:- It is not an qllegation on anybody.

శ్రీ వంకా సత్యనారాయణ:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

శ్రీ ఎం. కోదండ రెడ్డి: దేవేందర్ గౌడ్‌గారు చాలా స్పష్టంగా చెప్పారు. జీరో అవర్లో ప్రస్తావించడం సముచితం కాదని అన్నారు. ఇక్కడ నేను ఎందుకు సమర్థిస్తున్నానంటే, సిన్న చాలా ముఖ్యమయిన సి.ఐ.డి. డాక్యుమెంటు శాసనసభ ముందు పట్టిన తరువాత అది హౌస్ ప్రాపర్టీ అయింది కాబట్టి ప్రతిపక్షంగా మా బాధ్యతగా జీరో అవర్లో ప్రస్తావించాము. ప్రభుత్వం దీనికి స్పందించి ఏ రూపంగా చర్చ చేస్తారో చెప్పండి. కానీ జీరో అవర్లో మాట్లాడవద్దు, ఫలానా మాట్లాడవద్దు అంటే జీరో అవర్లో ప్రస్తావన చేయాలో ఎప్పుడు చేయాలో మాకు తెలుసు ఇది హౌస్ ప్రాపర్టీ ఇది ప్రజలకు తెలియాలనే ఉద్దేశ్యంతో ప్రస్తావించాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- క్లుప్తం చెప్పండి సార్.

ఛైర్మన్:- ఇదేరోజు ఈవినింగ్ సిట్టింగ్‌లో పవర్ మేద డిస్కషన్ ఉంది. అప్పుడు డిస్కస్ చేయండి. మీకున్న అభిప్రాయాలనూ, విమర్శలను చెప్పండి. జీరో అవర్లో ఎక్కువ మాట్లాడుతారు. కోదండరెడ్డిగారూ, మీరు సీనియర్, విజ్ఞులు. అర్థం చేసుకోండి.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- మేము అభియోగం చేయడం లేదు. మా వాక్కు చెబుతున్నాము.

ఛైర్మన్:- మీకు వాక్కు ఉంది కానీ మిగిలిన వారి వాక్కులను పరిగణ్లనుటీ.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- హౌస్‌లో డాక్యుమెంట్లు పెట్టిన తరువాత చర్చ చేయాల్సిన అవసరం ఉంటుంది కాబట్టి, అది ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది కాబట్టి మా విధ్యుక్తధర్మం చేశాము. ప్రభుత్వం ఎప్పుడు స్పందించి ఏవిధంగా చెబుతారో చెప్పండి. చెడ్యానాయక్‌గారు డిమాండ్ చేస్తూ ఇదే సార్....

శ్రీ జి. చంద్రశేఖరరెడ్డి:- సిన్న స్పీకర్‌గారు బిఏసికి పిలిచారు. ఈ రాబోయే రోజులలో ఏ అంశం తీసుకోవాలనేదానిపై నిర్ణయం అయింది. దానిపై నిర్దిష్టమయిన నిర్ణయానికి రావడం జరిగింది. జీరో అవర్లో మొదటి కృష్ణుడు, రెండవ కృష్ణుడు, మూడవ కృష్ణుడు మాదిరిగా ఈవిధంగా ఎంతమంది లేస్తారు సార్, డ్రామ జరుగుతోంది. దీనికి మేము సిరసన్ తెలుపుతున్నాము జీరో అవర్లో ఎంతమందికి అవకాశం ఇస్తారు

సార్. ఎంతమంది మాట్లాడుతారు? I am seriously protesting. What is this procedure? జీరో అవర్లో ఒక సభ్యుడు ఒక విషయమే ప్రస్తావించాలి. ఎంతమంది ప్రస్తావించుతారు సార్?

Chairman:- Only three minutes will be allowed for each Member.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- నిన్న అశోక గజపతి కించపరిచే విధంగా మాట్లాడారు. ఈరోజు మళ్లీ ఇదేమిటి? మొదటి కృష్ణుడు రెండవ కృష్ణుడు మూడవ కృష్ణుడు అన్నారు. అయితే మీరు దుర్యోధనుడు, దుశ్శాసనుడునా? చెప్పండి.

ఛైర్మన్:- ఇప్పటికి మొదలుపెట్టి అరగంట అయింది. ఇప్పటికి జీరో అవర్ ఐపోవాలి. మీరు వెంటనే ముగించాలి. ఎక్కువ సమయం తీసుకోకండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, దేవేందర్ గౌడ్‌గారు మేము ఎలిగేషన్ చేస్తున్నామని అన్నారు. అది పొరబాటు. మేము ఎలిగేషన్ చేయడంలేదు. స్వరాజ్యం వచ్చినప్పటి నుండీ ఏ ప్రభుత్వం మీదనయినా కమర్షియల్ రిపోర్టులో ఈ విధంగా దివాళ్లు పెట్టిందా? ప్రభుత్వం సబ్మిట్ చేసిన రిపోర్టులోనే ఇది వుంది. అందుకే సభదృష్టికి తెస్తున్నాను. తద్వారా ప్రజల దృష్టికి తెస్తున్నాము. ఒప్పందంలో ఏముంది అంటే ఎగ్రిమెంట్ అయినరోజు రెండు రూపాయల 22 పైసలు యూనిట్‌కు ఖర్చు అవుతుందని ఉంది. ఇక్కడ వాస్తవంగా రు. 2.40 పైసలు ఉంది. దీనివలన బోర్డుకు పదిహేనిమిది కోట్లన్నర నష్టం వస్తున్నది. ఎగ్రిమెంట్‌లో ఓఎండి కంట్రాక్టరు రోల్స్‌రాయిస్....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వాస్తవాలు చెప్పనివ్వండి సార్.

ఛైర్మన్:- ఎంత రిక్వెస్ట్ చేసినా మీరు వినకపోతే ఎట్లా? ఈవెనింగ్ సిట్టింగ్‌లో రెడ్యానాయక్‌గారి అభిప్రాయాలు చెప్పమనండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము ఎలిగేషన్స్ చేయడంలేదు. ఇందులో వున్న వాస్తవాలు చెబుతున్నాము.

శ్రీ వి. నారాయణరావు:- అధ్యక్షా, నల్గొండ జిల్లాలో కరంటు, విద్యుత్ శాఖ మంత్రిగారు....

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

12.40 మ. శ్రీ వంకా సత్యనారాయణ:– సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్. మేరు జీరో అవర్ ఇచారు. నా పాయింట్ ఏమిటంటే, అనధికార తీర్మానానికి టైమ్ అయిపోయింది. అయినా సరే, రిక్వస్ట్ చేస్తే జీరో అవర్‌కు ఒప్పుకున్నాం. దానిని గంటలకొద్దీ సాగతీస్తే ఎలా చెయ్యాలి?

(కాంగ్రెస్ సభ్యుల నుండి తీరిగి అంతరాయం)

ఛైర్మన్:– మీకు సఫిషియంట్ టైమ్ ఇచ్చాము. మీరు ఏదైనా వుంటే డిమాండ్స్‌లో రండి. వేరే ఫార్మ్‌లో రండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– అధ్యక్షా, ఇది చాలా ప్రాధాన్యత కలిగిన అంశం. అందుచేత ఇది జీరో అవర్‌లో కాదు. ఒక రోజంతా చర్చిస్తే తప్ప టైమ్ సరిపోదు. కనీసం 2 గంటలైనా డిస్కస్ చేయాలి. ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. కనీసం 2 గంటలైనా చర్చించి విషయం యొక్క పూర్వాపరాలను తెలుసుకొని కాగ్ రిపోర్ట్‌లో జరిగిన అవకతవకలను సవరించవలసిన అవసరంవుంది. సివిల్ రిపోర్ట్ కూడా ఆఖరి రోజున ప్రవేశపెట్టకుండా ముందరే ప్రవేశపెట్టాలని, 2 గంటల చర్చకు అనుమతించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరాజు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. మీరు జీరో అవర్‌లో ప్రతిదీ కూడా అవకాశం తీసుకుని ముదుపులు ముట్టాయి, ప్రభుత్వం ఇన్ని వందల కోట్ల రూపాయలు తినేసిందని అంటున్నారు. ఆ పద్ధతి ఏమిటనలు? వారు ఏ ఫార్మ్‌లో వచ్చినా, రెయిజ్ చేసిన అన్ని పాయింట్స్‌కు సమాధానం చెబుతాను. ఈ సాయంత్రం డిమాండ్ వుంది.

శ్రీ వి. నారాయణ రావు (మునుగోడు):– విద్యుత్ శాఖ మంత్రిగారు నోట్ చేసుకోవాలి. నల్గొండ జిల్లాలో విద్యుత్ లో–ఓల్టేజీవల్ల చాలా ప్రాంతాలన్నీ సప్లయి సరిగా లేక, వరి పంటలు ఎండిపోతున్నాయి. ఈనాడు నా నియోజకవర్గమైన మునుగోడు ప్రాంతంలోని సబ్‌స్టేషన్‌లో ఓవర్‌లోడ్ అయి మొత్తం ట్రిప్ అవుతున్నాయి, ఏమీ పనిచేయడంలేదు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్స్ తీసుకొచ్చి మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చెయ్యాలి.

ముఖ్యంగా సబ్‌స్టేషన్లలో 5 1/2 సామర్థ్యం వున్నచోట 8 పెట్టి, 3 1/2 సామర్థ్యం వున్న చోట 5 పెట్టమని చెప్పాను. అది ఇంతవరకు మార్పు కాలేదు. ట్రాన్స్‌ఫార్మర్లు అన్ని గ్రామాలలోనూ ఓవర్‌లోడ్ అయి వున్నాయి, అవి పనిచేయడంలేదు. పొలాలు ఎండిపోతున్నాయి, మోటార్లు కాలిపోతున్నాయి, ఫీడర్లు కాలిపోతున్నాయి. చాలాసార్లు మంత్రిగారికి, అధికారులకూ చెప్పాను. ఈ లో ఓల్టేజ్ పోవాలంటే,

ట్రాన్స్‌ఫార్మర్ డిస్ట్రిబ్యూషన్‌లో 1, 2 కనీసం అదనంగా ఇవ్వనట్లయితే రైతుల పొలాలు ఎండిపోతున్నాయని చెప్పాను. ఇంతవరకూ అలాంటి మార్పులు రాలేదు. మంత్రిగారు విన్నారు, మార్పులు చేస్తానని అన్నారు. పాపం ఆయన మంచివారే కాని అమలు జరగడంలేదు. మాకు 3 సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయి. ఆర్.ఇ.వారు మంజూరు చేసారు. విజయ ఎలక్ట్రికల్స్ వారు దానిని కాంట్రాక్ట్ తీసుకున్నారట. ఇంతవరకూ దానిని మొదలు పెట్టలేదు. మొదలుపెడితే అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు సప్లయిలో కొంత లాభం జరిగేది. మీరు వెంటనే విజయ ఎలక్ట్రికల్స్ వారిని మార్చన్నైనా మార్చండి లేకపోతే ప్రభుత్వమే డిపార్ట్‌మెంట్ స్థాయిలో మొదలుపెట్టి పని పూర్తి చేయండి.

మేళవాయి, సర్వేలు, డి.బి.పల్లి అని 3 సబ్‌స్టేషన్లు మంజూరై 1 సంవత్సరం అయింది. చింతపల్లి సబ్‌స్టేషన్‌లో, దేవరకొండకు అనుకుని వున్న గ్రామాలలో, గిరిజనులు వున్న గ్రామాలలో చివర వున్నది వెంకటపేట గ్రామం. అక్కడ సబ్‌స్టేషన్ కావాలని వారం రోజులుగా ఎస్.ఇ. ఆఫీసు ఎదుట సత్యాగ్రహం చేస్తున్నారు రైతులందరూ. డాటా తెప్పించుకున్నారు. దానిని కంప్యూటర్‌నుంచి తీసి, ఆర్.ఇ.ఆఫీసుకు పంపిస్తారా? అక్కడ ఒక ట్రాన్స్‌ఫార్మర్ అయినా పెట్టి ఆగ్రామాలకు లో ఓల్టేజ్ లేకుండా చేస్తారా? ఏదైనా ఒక నిర్ణయం తీసుకుని చేయాలని మనవి చేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు శాసనసభలోనే వాగ్దానం చేసారు. ఒక్క ఎకరం భూమిని కూడా ఎండిపోనీయనని. కాని ఈనాడు ఎండిపోతున్నాయి. నిన్న ఉదయం నుంచి సాయంత్రం వరకు చాలా గ్రామాలు తిరిగి వచ్చాను. 2, 3 ఎకరాలున్న రైతుకు అర ఎకరం, 1 ఎకరం వరకు ఎండిపోతున్నాయి. సప్లయి సరిగా లేదు. మినిమమ్ 12 గంటల సరఫరా ఇవ్వాలి. కనీసం 9 గంటల్నైనా ఇవ్వాలని కాని అది కూడా లేదు. అందుచేత మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

వెంకటపేటలో సబ్‌స్టేషన్ నిర్మాణం చేయండి. అదే విధంగా సాగర్‌నుంచి సప్లయి అయ్యే 132 కె.వి. సబ్‌స్టేషన్ నుండి, మల్లేపల్లిలో వుండే సబ్‌స్టేషన్ నుంచి 100 మెగావాట్ల విద్యుత్‌ను ఇస్తున్నారు. ఇబ్రాహింపట్నంలో కొంత ఇవ్వడంవల్ల మల్లేపల్లిలో లోడ్ ఎక్కువ అయి ట్రిప్ అవుతున్నది. దయచేసి ఇబ్రాహింపట్నానికి తాత్కాలికంగా మల్లేపల్లినుంచి ఆపి, అంటే నాగార్జునసాగర్ నుంచి ఆపి, దానిని హైదరాబాదులోని చాంద్రాయణ గుట్టనుంచి సప్లయి చేయాలని కోరుతున్నాను. ఇది 15 రోజులలోగా చేయకపోతే రైతులు చాలా కష్టపడుతున్నారని మనవిచేస్తున్నాను.

*

శ్రీ కె. రామచంద్రారాజు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు నారాయణ రావుగారు ఆ ప్రాంతంలో వుండే పరిస్థితి అంతా చెప్పారు, నేను నోట్ చేసుకున్నాను. ఇమ్మీడియట్‌గా చర్య తీసుకుంటాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– 9 సబ్‌స్టేషన్లను విజయ కంపెనీకి ఇచ్చారు. వారు మొదలు పెట్టడంలేదు, రైతుల పొలాలు ఎండిపోతున్నాయి. ముఖ్యమంత్రిగారూ, మంత్రిగారు ఇచ్చిన హామీ వుంది. ఆ విజయ కంపెనీ కాంట్రాక్ట్ తీసివేసి రైతులకు ఇస్తే వారే చేసుకుంటారు, లేకపోతే మంత్రిగారే విజయ కంపెనీ సరిగా పని పూర్తి చేసేలా చూడండి.

శ్రీ కె. రామచంద్రరాజు:– గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను, అధికారులను పిలిపించి వర్క్ స్టార్ట్ అయ్యేలా చర్యలు తీసుకుంటాను.

శ్రీ సివోచ్. రాజిరెడ్డి:– సర్, ఇది పంచాయతీరాజ్ శాఖామంత్రిగారికి సంబంధించిన సమస్య. జనగామ నియోజక వర్గంలో రోడ్ల పరిస్థితి పూర్తిగా అధ్వాన్నంగా తయారై ఏ గ్రామానికి కూడా బస్సు నడిచే పరిస్థితి లేదు. దీనికి సంబంధించి 4 సంవత్సరాలుగా ఒక్క రోడ్డు కూడా రిపేర్ చేయలేదు. కొత్తగా రోడ్లను వేయలేదు. ఆర్ అండ్ బీ రోడ్లు అంతకంటే లేవు. రోడ్లు బాగా లేని దృష్ట్యా ఆర్.టి.సి. వారు బస్సులు నడుపలేమని చెప్పారు. నల్లగొండ నుండి పాల కుర్తికి వెళ్లే పెద్ద రోడ్డు 20 గ్రామాలను తాకుతూ వెళుతుంది. ఈ రోడ్డు రిపేర్స్ విషయమై మంత్రిగారి దృష్టికి తీసుకు వచ్చారు; ఇంత వరకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. ఈ రోడ్డుని బాగు చేయాలని కోరుతున్నాను. నియోజకవర్గం ప్రజలందరూ నిరసన వ్యక్తం చేసే పరిస్థితి ఏర్పడింది. లింకు రోడ్లు గ్రామ గ్రామానికి మంజూరు చేయమన్నా చేయడం లేదు. నేను అనేక ఎస్టిమేట్లు అధికారుల ద్వారా చేయించి ఇంజనీరింగ్ అధికార్లకు పంపినా వారు చిన్న చూపు చూస్తున్నారు. నెల్లగట్ల – పాలకుర్తి రోడ్డు, సింగరాజుపల్లి – బీడికల్లు రోడ్డు, లింగాలఘనాపూర్ – బీడికల్లు రోడ్డు, పసరమట్ల నుండి బమ్మన పేట వెళ్లే రోడ్డు బాగుచేయాలి. ఇవి మంబల కేంద్రానికి లింకు రోడ్లని తెలియజేస్తున్నాను. కోలుకొండ, పెదతండ, కడవెండికి సంబంధించిన దేవుని పురం మండలానికి వెళ్లే రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. ఈ రోడ్ల నిమిత్తం రాజకీయాలకు సంబంధం లేకుండా ఎం.పి.టి.సి. సర్పంచులు అందరూ కలసి అనేక విజ్ఞప్తులు చేశారు. మంత్రిగారు దయచేసి ఒక పర్యాయం వచ్చి చూసి ప్రజల ఇబ్బందులు గ్రహించి స్పెషల్ ఫండ్స్ ఇవ్వాల్సినదిగా కోరుతున్నాను. ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత వస్తున్నది. వరల్డ్ బ్యాంకు నిధులు ఇచ్చారు. వేరే రోడ్లకి వాటిని పెట్టారు. చిన్న రోడ్లపై బస్సులు నడుస్తున్న రోడ్లపై వాటిని ఖర్చు చేస్తున్నారు. ఇది వేరే సమస్య. వరల్డ్ బ్యాంకు నిధులు నానియోజక వర్గానికి పనికి రాకుండా ఉన్నాయి. మీరు పెద్ద రోడ్ల టోలికి పోలేదు. 100 కోట్ల రూపాయలు స్పెషల్ ఫండ్ క్రింద రిలీజ్ చేసి నానియోజకవర్గానికి ఖర్చు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వరల్డ్ బ్యాంకు క్రింద ఒక్క 5 కి.మీ. రోడ్డుకి మాత్రమే ఇచ్చారు. అదీ అగిపోయింది. బస్సులు కూడా తిరగని పరిస్థితి ఉంది. కాబట్టి ప్రజలు అనేక కష్టనష్టాలకు గురౌతున్న దృష్ట్యా ఈ రోడ్ల పనులను వెంటనే చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రాజిరెడ్డిగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. తరువాత పరిశీలించి తగిన చర్యలు తీసుకొంటాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు నోట్ చేసుకొన్నానని అన్నారు. నేను సంతృప్తి చెందుతున్నాను. ఇదే సమావేశాలలో నేను 15 రోజుల క్రితం రెండు జీరో అవర్స్‌లో ప్రసంగించాను. ఇంత వరకు ఆయన నుండి సమాధానం రాలేదు. మీ అదేశాన సారం వారం రోజుల్లో రిప్లయి సభ్యులకు రావాల్సి ఉంది. ఏమి చర్యలు తీసుకొన్నార్ ఆయన తెలియజేయాలి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, నేను చెప్పబోయే అంశం రెవిన్యూ మరియు హోం శాఖమంత్రులకు సంబంధించింది. ఖమ్మం జిల్లా ఇల్లందు పట్టణంలో సర్వే నెం. 609/1లో 8 ఎకరాల 11 గుంటల విలువైన సింగరేణికి చెందిన ప్రభుత్వ భూమి ఉంది. ప్రభుత్వం యొక్క రికార్డులను పరిశీలించకుండా రెవిన్యూ అధికారులు అభిమన్యు అనే ఆయనకి, ఆయన సోదరులకి పట్టా చేసి ఇవ్వడం జరిగింది. 1993–94వ సంవత్సరం నుండి నేటి వరకు సోషల్ వర్కర్లు ప్రజలు ప్రభుత్వానికి ఈ విషయమై పదే పదే తెలియజేస్తున్నారు. ఆయన ఆ స్థలంలో ధర్మ శాల కట్టించడం జరుగుతుందని చెప్పి ల్యాండ్ తీసుకొని నేడు సినిమాహాలు కట్టడానికి ప్రయత్నం చేశారు. సినిమా హాలు కడుతున్నప్పటికీ కలెక్టరు, కమీషనర్ మునిసిపల్ వారు ఏమీ చర్యలు తీసుకోలేదు. డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ పర్మిషన్ ఆయనకు ఇవ్వలేదు. ఆయనకు గ్రామ పంచాయితీ నుండి, మునిసిపాలిటీ నుండి పర్మిషన్ లభించలేదు. సినిమాటోగ్రాఫీ నిబంధనలకి వ్యతిరేకంగా ఆయన సినిమా హాలు నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రాఫీ నిబంధనల ప్రకారంగా పాఠశాలలకీ, ప్రార్థనా స్థలాలకు, ఫ్లైర్ స్టేషన్‌కి 182 మీటర్ల దూరంలో సినిమా హాలు ఉండాలి. కానీ ఇక్కడ డిగ్రీ కాలేజీ, ప్రార్థనా స్థలం ఉన్నా ఆయన సినిమా హాలు కడుతున్నారు. దీనిని క్యాన్సిల్ చేయాలని కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇల్లందు ఎం.ఎల్.ఎ. 10.2.99న రెవిన్యూ మంత్రిగార్కి, స్పీకర్ గార్కి, హోం మంత్రిగార్కి రిప్రజంట్ చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి సహాయక మంత్రి శ్రీ బండారు దత్తాత్రేయగారు కూడా సినిమా హాలు నిర్మాణం ఆపించాలని రెవిన్యూ మంత్రికి లేఖ వ్రాయడం జరిగింది. అయినప్పటికీ అక్కడ నిర్మాణం జరుగుతోంది. పెద్ద వ్యాపారస్థులకు ల్యాండ్ అస్సైన్ చేయడం రూల్స్‌కి విరుద్ధం. ప్రభుత్వం వెంటనే చర్యలు గైకొని ఆ అస్సైన్ చేసిన ల్యాండ్‌ని క్యాన్సిల్ చేయాలి. సినిమా హాలు నిర్మాణం నిలిపి ప్రభుత్వ స్థలాన్ని కాపాడి, ప్రభుత్వ ఉపయోగకరంగా ఆ స్థలాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాను. స్థానిక ప్రజలు ఇచ్చిన రిప్రజరిజెంటేషన్స్‌ని మీ ద్వారా రెవిన్యూమంత్రికి పంపిస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:– నాన్ అఫీషియల్ రిజొల్యూషన్‌పై మాట్లాడడానికి అవకాసం ఇవ్వండి.

(అంతరాయం)

1·00 | శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- స్పీకరుగారూ, ఇది హోం మినిస్టరుగారికి
మ· | సంబంధించిన విషయం·

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- ఈ ఆర్డర్ ఆఫ్ ది డే మీద మాట్లాడుతూ ఈ సభ దృష్టికి ఒక విషయాన్ని తీసుకొని రావాలనుకుంటున్నాను. ఈ రోజు ఆర్డర్ ఆఫ్ ది డే లో పోలీస్ కానిస్టేబుల్ అండ్ హెడ్ కానిస్టేబుల్ అని ఉంది. పోలీస్ కానిస్టేబుల్ అండ్ హెడ్ కానిస్టేబుల్ కు రిఫ్రెషర్ ట్రెయినింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఇందులో ఆ వర్గాలకు చెందిన వాళ్ళు ఉంటారు. ముస్లింలు కూడా ఉంటారు. అక్కడ ట్రెయినింగ్ లో రోజూ యోగా క్లాసులు నడుపుతారు. అందులో అందరూ ఓం ఓం ఓం అని అనాలని అంటున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నేను నోట్ చేసుకున్నాను. అవసరమైతే మినహాయింపు ఇస్తాం.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- ఇది ఒక మతానికి సంబంధించిన విషయం. ఇది ఒక మతానికి సంబంధించిన విషయం. ఇది ఒక మతానికి సంబంధించిన విషయం.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- ఎవరు చేసుకున్నా నాకు అభ్యంతరం లేదు. ఎవరి మతం వారికి మంచిది. అయితే పోలీసు ట్రెయినింగులో యోగా అంటూ బ్లో హోర్న్ ఓం ఓం అని అనిపిస్తున్నారు. అందులో ముస్లింమ్స్, ఇంకా ఇతర మతాల వారు కూడా వుంటారు. అలా ఎందుకు చెపుతున్నారు?

శ్రీ ఎ. మాధవ రెడ్డి:- దీని మీద నేను ఎంక్వయిరీ చేయిస్తాను. ఎవరి మతాన్ని వారు గౌరవించుకుంటారు. అలాంటిది వుండదు. తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాను. జబర్దస్తీగా, బలవంతంగా ఎవరిచేతా అలా చేయించకూడదు.

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- యోగా అభ్యసించడం తప్పా? అది చేయకూడదా?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఓం ఓం అనమని ఎందుకు చెప్పాలి?

శ్రీ ఎ. మాధవ రెడ్డి:- యోగా చేయడం తప్పుకాదు. ముస్లింలను కూడా చేయమనడం, వారిచేత చేయించడం తప్పు. హిందువులు, ముస్లింలు, సిక్కులు అన్ని మతాల వారు ఉంటారు. అందువల్ల వారంటున్నారు. అమానుల్లా ఖాన్‌గారూ, తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ ముంతాజ్ అహమద్ ఖాన్:- దోనూర్ షహర్‌లో బిజిలీ సప్లై కా మసలా బనా హువా హై. బహుత్ వక్త్ సే లోడ్‌షెడ్డింగ్ హోనే కీ వజహ్ సే కయీ ఘరోం కే ఫ్రిజ్, ట్యూబ్ లైట్స్ ఔర్ టీ.వీ. జల్ గయే హైం. బచ్చోం కే ఇమ్తిహానాత్ భీ ఖరీబ్ ఆ గయే హైం. దిన్ మేం ఔర్ రాతోం మేం కయీ మర్తబా లైట్స్ బంద్ హో జాతీ హై ఔర్ కయీ ముకామాత్ పర్ ఎలక్ట్రిక్ లైట్స్ నహీం హైం. వహాం పర్ కోయీ ఎమర్జెన్సీ లైట్స్ నహీం హై. కోయీ జనరేటర్స్ నహీం హై. మైం వజీర్ బర్కీ సే మతాలిబా కర్తా హూం కి ఎమర్జెన్సీ కే లియే తమామ్ చీజేం ఫరాహం కరేం. గర్మీ కీ వజహ్ సే తమామ్ ఇలాకోం మేం ట్రాన్స్‌ఫార్మర్స్ బర్స్ట్ హో జా రహే హైం.

శ్రీ కె. రామచంద్ర రాజు:- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారు చెప్పింది మా సహచరమంత్రులు ట్రాన్స్‌లేట్ చేసి చెప్పారు; నోట్ చేసుకున్నాను.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మి పార్వతి:- ... ఎక్కడ మాట్లాడటానికన్నా, ప్రజా సమస్యల గురించి బయట మాట్లాడటం మంచిది. నాలుగుగంటల కాలం కంటిన్యూస్‌గా కూర్చుంటే, ఇప్పటికి అవకాశం వచ్చింది. దయచేసి కంటిన్యూస్‌గా కూర్చుంటే, ఇప్పటికి అవకాశం వచ్చింది. దయచేసి హౌస్‌ను ఆర్డరులో వుంచండి. మిగిలిన కార్యక్రమాలను అయినా సక్రమంగా జరిపించండి.

అధ్యక్షా, ఇది ఇండస్ట్రీస్ మినిస్టరుగారికి సంబంధించింది. ఇది ఇండస్ట్రీస్‌కు సంబంధించిన సమస్య. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేని విధంగా అనేక పరిశ్రమలకు హామీలు యిస్తున్నాది. దేశ, విదేశాలలో ఐ.టి. ప్లాటిక్ స్కూల్ ద్వారా చాలా ప్రయోజనాలు ఇస్తున్నట్టు, అవార్డులు, రివార్డులు పొందుతున్నారు. కాని వాస్తవంలో ఈ పరిశ్రమలను తగ్గించాలన్న ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం సింగిల్ విండో పద్ధతి తీసుకు వచ్చింది. ఆ ఉద్దేశ్యం మొత్తాన్నిహరించిన విధంగా ఎవరికి ఎవరికి సాధిక శ్రమ లేకుండా ఈ పద్ధతి ద్వారా రావలసినవి యివ్వడానికిగాను, ముఖ్యమంత్రి అధ్యక్షతన పెట్టుబడులు సెక్రటరీ కోర్టును ఏర్పాటు చేశారు. దానిలో ఈ పరిశ్రమలన్నింటికీ ప్రభుత్వం సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో వుంది. ఉద్దేశ్యం మంచిదే. కానీ ప్రాక్టికల్‌గా ఎంతవరకు నడుస్తుందన్నది కూడా ప్రభుత్వం గుర్తించాలి. చిన్న పరిశ్రమల కోసం, వాటికి తగు విధమైన ప్రయోజనాలను కల్పించడం కోసం ఈ ప్రభుత్వం ఏవిధమైన కార్యక్రమాలను చేపట్టడం లేదని నేను తమ ద్వారా నిర్ధిష్టం చేస్తున్నాను.

ఉదాహరణకు జవహర్ ఆటో నగరకు సంబంధించిన విషయం నేను చెపుతాను. విజయవాడలో ఈ ఆటోనగర్‌లో దేశీయ, విదేశీయ కార్లు, తడితర వెహికల్స్ అన్నీ రిపేర్ చేయబడతాయి. అక్కడ బాడీ బిల్డింగ్ కూడా చేస్తారు. దాదాపు 1000 మంది మెకానిక్స్ యిక్కడ పని చేస్తున్నారు. దానిని విస్తరించాలన్న ఉద్దేశ్యంతో ఆటోమోబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ వారు ఎ.పి.ఐ.డి.సి ద్వారా అప్లికేషన్స్ పెట్టుకోవాలని డిమాండు పెట్టుకున్నారు. అందుకుగాను అప్లికేషన్స్ సార్కే ఒకరికి 1000 రూపాయల వసూలు చేశారు. 1335 అప్లికేషన్స్ వచ్చాయి. 13 లక్షల రూపాయలను ఈ అప్లికేషన్ ఫార్మ్స్ ద్వారా వసూలు చేశారు. అప్పుడు జెయింట్ కలక్టరు ల్యాండ్సు సర్వే జరిపించారు. ఆటోమొబైల్ అసోసియేషన్ వాళ్ళు రైతులతో మాట్లాడి 133 ఎకరాలు పొందడం జరిగింది. 15 లక్షల రూపాయలు డబ్బు కట్టించుకొన్నారు. ల్యాండు తీసుకొన్న తరువాత

1.10 | విస్తరించడానికి ప్రభుత్వం మాత్రం తగిన శ్రద్ధ చూపించలేకపోయింది. శ్రీ మ. | ఇ.డి. శంకర్‌గోపాల్ కొన్ని అభ్యంతరాలు చేయడం జరిగింది. మున్సిపల్ పర్మిషన్ లేదని డెవలప్‌మెంటు చార్జీలు కట్టలేదని ఇలాంటి అభ్యంతరాలు చెప్పారు. దాదాపు 48 లక్షల రూపాయలు డెవలప్‌మెంటు ఆధారిటీ కట్టవలసిన అవసరం ఉన్నది. ఆడి కార్పొరేషన్ ద్వారా ఇవ్వవలసిన అవసరం ఉన్నది 1996 నుంచి డబ్బు రగ్గర పెట్టుకొని అటు షెడ్డూ నిర్మాణం కోసం, స్థలాలు ప్లాట్లు చేయడం కోసం ప్రభుత్వం చొరవ చూపించలేక పోయింది. తయన మాత్రం గుంటూరు జిల్లా కలక్టరు అయినారు. షెడ్డు నిర్మాణం ఆగిపోయింది. జవహర్ ఆటోనగర్‌కు సంబంధించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని కార్పొరేషన్ ద్వారా 48 లక్షల రూపాయలు చెల్లించి ఎ.పి.ఐ.టి.సి. ద్వారా అన్నీ క్లియరెన్సు ఇవ్వడానికి ప్రభుత్వం చొరవ తీసుకోవలసిన అవసరం ఉన్నది.

చైర్మన్. ఎం-డి-గా సాంకేత్ ఇన్‌ఫరమేషన్ టెక్నాలజీ కార్యదర్శిగా శ్రీ చంద్రశేఖర్‌గారు ఉన్నారు. ఐ-టి-రంగాన్ని ఈ ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడానికి జరుగుతున్న ప్రయత్నాలలో ఒక విన్న కార్పొరేషన్ గుర్తించకపోవడం దురదృష్టకరమైన విషయం. మంత్రిగారు ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకొని వెంటనే ఆటోనగర్ షెడ్స్, ప్లాట్స్ వచ్చేవిధంగా చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్:– అధ్యక్షా, సభ్యులు చెప్పించి నోటు చేసుకొన్నాను. సంబంధిత అధికారులతో మాట్లాడి దాంట్లో ఏవిధంగా వీలౌతుందో ఆ విధంగా సహాయం చేస్తాము.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:– అధ్యక్షా, మోట్రో వాటర్ వర్క్సుకు సంబంధించినటు వంటి విషయం. మంచినీరు ఇవ్వవలసిన అవసరం ఉన్నప్పుడు అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక సంవత్సరం నుండి 3-5 కోట్ల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేసుకొని 36 కాలనీవాసులను ఇబ్బంది పెడుతున్నటువంటి విషయం. This pertains to the amounts deposited to Hyderabad Metor Water Supply and Sewerage Board by the L.B.Nagar Municipality. Municipality Fund under Mega City is Rs. 30 lakhs; Municipality Fund for other developments is Rs.2,03,92,000 and NSDP funds upto the tune of Rs.4,22,730/- కాలనీవాసులు ఇచ్చిన కంట్రిబ్యూషన్ 84 లక్షల రూపాయలు; మొత్తం 3,54,14,730/ రూపాయలు. 23-6-1998 రోజున మెట్రో వాటర్ సివరేజి బోర్డు దగ్గర డిపాజిట్ చేస్తే 36 కాలనీలలో ఉండే అవస్థను ఒక్కరోజు కూడా పట్టించుకోకపోవడం చాలాపిచాకరమైన విషయం. ప్రభుత్వం తరుపున బోర్డుకు డబ్బులు ఇవ్వడం, ఎల్-బి-నగర్ మున్సిపాలిటి తరపున బోర్డుకు డబ్బులు ఇవ్వడం ప్రజలనుంచి వసూలు చేసిన డబ్బు మొత్తం 3-6కోట్ల రూపాయలు సంవత్సరం నుంచి బ్యాంకు ఖాతాలో పెట్టి ప్రజలకు అన్యాయం చేస్తున్నటువంటి విషయం ఇది. మంత్రిగారు దీని మీద చర్య తీసుకొని ఎప్పటిలోపల చేయిస్తారని మీ ద్వారా మున్సిపల్‌శాఖ మాత్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పింది రాసుకొన్నాను త్వరలోనే మెట్రోవాటర్ చర్యను అధికారులను పిలిపించి సత్వర చర్యలు తీసుకొని త్వరలోనే పని ప్రారంభించడానికి కృషిచేస్తానని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ సి-బాగన్న (జహీరాబాద్):– అధ్యక్షా, మా జహీరాబాదు నియోజకవర్గంలో ఏ జిల్లాలో కూడా నడవనటువంటి విధంగా పిచ్చల పిడిగా మాట్లాడుదం నడుస్తున్నది. నాలుగు నెలల క్రితం హోం మంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్లగా డి-ఎస్-పి-ని ట్రాన్స్‌ఫర్ చేసినా కాని అక్కడ కంట్రోల్ కాలేదు. మొన్న మంగళవారం నాడు హత్య, యాక్సిడెంట్లో అర్ధం కాక ప్రజలందరూ విడ్డూరంగా మాస్తున్నారు. నేషనల్ హైవేమీద చేయి ఒక ప్రక్క కాలు ఒక ప్రక్క శరీరం అంతా ముక్కలు ముక్కలుగా కుక్కలు తింటున్నా రెండు రోజులు పంచినామా కూడా జరగలేదు, రెండు నెలల క్రితం డి;ఐ;జి;కి ఎస్;పి;కి ప్రజలు బాధ చెప్పుకొన్నారు. కంట్రోల్ చేయమని చెప్పి స్పెషల్ పోలీసును పంపించారు. పోలీసు వారు కొట్టగా ఒక హత్య జరిపోయింది. ఒక కాలుఇరిగిపోయింది. ఒక చేయి విరిగిపోయింది. అక్కడ సి-ఐ-ఎస్-ఐ. ఉన్న స్పెషల్ పోలీసు వచ్చినా మట్కా జూదం కంట్రోలు కాలేదు.

శ్రీ ఎ-మాధవరెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు గతంలో నా దృష్టికి తీసుకొచ్చారు సంబంధిత అధికారులు మీద చర్య కంట్రోల్ అయినది. మళ్లీ ఈ రోజు నా దృష్టికి తీసుకొచ్చారు. తప్పకుండా ఎస్-పి గారితో మాట్లాడి తగు చర్య తీసుకొంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ప్రకటన

Chairman:- I am to announce to the House that the Cultural Programme for the Members of Legislative Assembly will be held at 6.00 p.m. on Tuesday, the 23rd March, 1999 at Ravindra Bharathi, Hyderabad. In this connection, Committee Hall No. 4 in the Assembly Buildings is reserved for rehearsal, etc. by the Hon'ble Members from 13.3.1999 onwards. All the Hon'ble Members who are interested to participate in the cultural events may forward their names to the Special Secretary and take part in the rehearsal.

The Valedictory Function will be held at 7.00 p.m. on Saturday, the 27th March, 1999 at Ravindra Bharathi followed by distribution of prizes by the Hon'ble Chief Minister.

Chairman:- The item under Rule 304 and Rule 74 are post-poned.

1999-2000 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థన - ఎనిమిదవ రోజు

అభ్యర్థన నెం. xx - వైద్య, ఆరోగ్య సేవలు

Dr. N. Janardhan Reddy:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1231,23,91,000/- under Demand No. XX - Medical and Health Services."

Chairman:- Demand moved. Cut-Motions are deemed to have been moved.

DEMAND No. XX - MEDICAL AND HEALTH SERVICES

Sri P. Ramayya:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

సరోజిని దేవి కంటి ఆసుపత్రి, హైదరాబాదులోని out date అయిన Laster organ/Krypton Laser unit ని మార్చి, నూతన Laser organ / Krypton Laser Unit ని ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

సరోజిని దేవి కంటి ఆసుపత్రి, హైదరాబాదులోని ఓట్ డేట్ అయిన Fundus Flourescine Angeography Unit ని మార్చి, నూతన Fundus Flourescine Angeography ని ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

సరోజిని దేవి కంటి ఆసుపత్రి, హైదరాబాదుల్ out date అయిన Ultra Sound Machine (A & B Scan) ను మార్చి కొత్త Ultra Sound Machine (A & B Scan) ను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ఎ.పి. వైద్య విధాన పరిషత్తులో 1987 సంవత్సరం నుండి పని చేస్తున్న 10,000 మంది ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

కృష్ణా జిల్లా, చల్లపల్లిలోని కస్తూరి బాయి ప్రభుత్వ ఆసుపత్రి భవనాలు కూలిపోయే దుస్థితిలో వున్నప్పటికినీ, వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

MNT Institute of Oncology మరియు Regional Cancer Centre, హైదరాబాదులో మూతపడిన న్యూక్లియర్ మెడిసిన్ విభాగాన్ని తెరిపించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

గాంధీ వేవర్ క్యూర్ ప్రభుత్వ కళాశాల, హైదరాబాదులో అవసరమైన ఉపాధ్యాయులను మరియు కావలసిన సదుపాయాలను సమకూర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ఉస్మానియా ఆసుపత్రి, హైదరాబాదునందు CT Scan మరియు MIR యంత్రాలను ఇంకా స్థాపించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ఆచంట మండలము వల్లూరు గ్రామములో డిస్పన్సరీ లేక పి.హెచ్.సి. మంజూరు చేయమని వివిధ పర్యాయములు కోరినను యింతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ఆచంట మండలము వల్లూరు గ్రామములో ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో డాక్టరు చాలా సంవత్సరములనుండి లేనందున ఆయుర్వేదిక్ డాక్టరును వేయమని కోరినను ఇంత వరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

కృష్ణా జిల్లా, వల్లపల్లిలోని కస్తూరి బాయి ప్రభుత్వ ఆసుపత్రిని 26 పడకల నుండి 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయనందుకు నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్లగొండ పట్టణంలో అర్బన్ హెల్త్ సెంటర్స్ 2 మంజూరు అయినవి వాటికి భూమిని కూడా సమకూర్చినాము. అయినా శాశ్వత భనములు నిర్మించడంలో ఆలస్యం జరుగుచున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్లగొండ వైద్యవిధాన పరిషత్ హాస్పిటల్‌కు భనములు మంజూరి అయి మార్చి 1999 వరకు పూర్తి కావలసి వున్నది. అది పూర్తి చేయడంలో ఆలస్యం జరుగుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ జిల్లా, చిట్యాల మండల కేంద్రంలో పి.హెచ్.సి. భవనము నిర్మాణంలో ఆలస్యం జరుగుచున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ మండలంలోని రాములబండ గ్రామంలో పి·హెచ్·సి· కెంద్రం మంజూరి కొరకు దరఖాస్తు పెట్టినా నేటికి మంజూరి చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ ఎ·పి· షెడ్యు విధాన పరిషత్ హాస్పిటల్‌లో ఖాళీగా వున్న డాక్టరు పోస్టులను నియమించక రోగులకు ఇబ్బంది జరుగుచున్న దానికి నిరసనగా·

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ జిల్లా కవగల్లు పి·హెచ్·సి·లో స్టాఫ్ నర్సు పోస్టు ఖాళీగా వున్న దానిని నేటికి నియామకము చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ జిల్లాలో డి·ఎం·హెచ్·ఓ· ఆధ్వర్యంలో చెడిపోయి, నిరుపయోగంగా వున్న వాహనములు తప్పు పట్టుచున్న ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వున్నదానికి నిరసనగా·

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో సరిపడు నిధులు లేక మందుల కొరత ఉండి రోగులు ఇబ్బంది పడుతున్న దానికి నిరసనగా·

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ జిల్లా, అక్కనె పల్లి పి·హెచ్·సి·కి, శాశ్వత భవనములు మంజూరి అయినా నేటికి నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా·

Sri J. Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ జిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గము పరిధిలోగల వొన్నుగోడు, జేతవోలు గ్రామాలలో పి·హెచ్·సి·లు ఏర్పాటు చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ జిల్లా, హుజూర్‌నగర్‌లో క్రొత్తగా నిర్మించిన ప్రభుత్వ యూనాని పడకల హాస్పిటల్‌కు సరిపడ డాక్టర్స్‌ను, ఇతర సిబ్బందిని నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ జిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గము పరిధిలోగల వేములపల్లి, నేరేడ గర్ల, గరిడేపల్లి, మఠంపల్లి మండల కేంద్రాలలో గల పి.హెచ్.సి. బిల్డింగులు నిర్మాణము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ జిల్లా, నిడ్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ చేయించుకున్న వారికి బాకీ సంరక్షణా పథకం ఇవ్వనందుకు నిరసనగా.

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

విజయవాడ నగరాన్ని మలేరియా నిర్మూలన జాతీయ పథకంలో చేర్చనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

విజయవాడలోని ప్రభుత్వ దంత వైద్య కళాశాలకు డి.సి.ఐ. గుర్తింపు పొందుటకు అవసరమగు చర్యలు చేపట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

విజయవాడ ఆయుర్వేద కళాశాల విద్యార్థుల హాస్టల్ భవన నిర్మాణాన్ని చేపట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

విజయవాడలోని విశ్వవిద్యాలయ వైద్యకళాశాలను యూనివర్శిటీనుండి వేరుచేసి, ప్రభుత్వ హాస్పటల్‌గా మార్చనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రాష్ట్రంలోని ఆల్పాదాయ వర్గాలకు గుండె కవితర శస్త్ర చికిత్సల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి సహాయం కేటాయించకుండా ద్రోహం చేస్తున్నందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

విజయవాడ యు.కి. హాస్పిటల్‌లో పడకలను 1000 కి పెంచనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

విజయవాడలో విజయవాడ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నిర్మాణం పూర్తి చేయ నందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యశాలల్లో తెల్ల కార్డులదారులకు కూడ ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

విజయవాడ నగర పాలక సంస్థ మెటర్నిటీ సెంటర్‌కు డాక్టర్లను నియమించనందు లకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రాష్ట్రములో ప్రభుత్వ ఆసుపత్రులలో ఎ.ఎన్.ఎం. ల కొరత తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రాష్ట్రములో ప్రభుత్వ సివిల్ ఆసుపత్రులలో స్టాఫ్ నర్సుల కొరత తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా పి.హెచ్.సి. అనుపత్రికలో డాక్టర్లను భర్తీచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రాష్ట్రములో ప్రభుత్వ పి.హెచ్.సి. లలో డాక్టర్ల కొరత తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా, మంచాల మండలము, ఆరుట్ల గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా, రండుమ్లారం గ్రామంలో ప్రభుత్వాస్పత్రిలో మందులు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా, మంచాల మండలము కేంద్రములో ప్రభుత్వ ఆసుపత్రికు మందులు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా, కందుకూర్ మండల కేంద్రములో ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా, మహేశ్వర మండల కేంద్రములో ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా, ఇబ్రాహింపటన్ మండల కేంద్రములో ఆసుపత్రిలో మందులు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా, యాచారం మండల కేంద్రములో ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుల కొరత తీర్చునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా, యాచారమండల కేంద్రములో పి.హెచ్.సి.లో డాక్టర్ల కొరత తీర్చునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా, యాచారమండల కేంద్రములో ఆసుపత్రి భవనములో నీటి సరఫరా లేనందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్‌నందు ఆర్థోపెడిక్స్ డాక్టర్‌ను నియమించుతామని హామీ ఇచ్చి నెరవేర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ఖమ్మం జిల్లా, కూసుమంచి, నేలకుండ పల్లి, ముదిగొండ, తిర్మలాయపాలెం మండలాల్లోని గ్రామాల్లో ఫ్లేరియా వ్యాదినివారణ రక్తకృతలు రాత్రివేళల్లో తీయడానికి ప్రత్యేక కేంద్రము మంజూరు చేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ఖమ్మం జిల్లా, నేలకుండ పల్లి హాస్పటల్‌కు మహిళా డాక్టరును వేస్తామని హామీ ఇచ్చికూడ ఇంతవరకు నెరవేర్చనందుకు నిరసనగా.

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health by Rs. 100/-.

ఇందుర్తి నియోజకవర్గములోని బొమ్మనపల్లి గ్రామంలోగత 10 సంవత్సరాలుగా శాసనసభ్యుడుగా నేను అనేక సందర్భాలలో కోరినా కనీసం డిస్పెన్సరీ కూడా మంజూరీ చేయ బడనందుకు నిరసనగా:

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ఇందుర్తి నియోజకవర్గములోని హుస్నాబాద్ 30 పడకల హాస్పటల్‌లో శవాల పోష్టు మార్టం చేయు అనుమతి ఇవ్వబడనందుకు నిరసనగా.

Sri K. Venkata Narasaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ఖమ్మం జిల్లా, మదిర నియోజవకర్గం, మదిర, బనిగెండ్లపాడు హాస్పటల్స్‌లో మహిళా డాక్టర్స్ లేరు, డెంటల్ డాక్టర్స్ అసిస్టెంట్, డిప్యూటీ సర్జన్స్ అందరిని నింపుతా మని హామీ ఇచ్చి నెరవేర్చనందుకు నిరసనగా.

Smt. P. Bharathi:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

సత్తెనపల్లి మండలం పణీదం ప్రైమరీ హెల్తు సెంటర్‌లో ప్రాథమిక అవసరాలు కరెంటు సౌకర్యం, కాంపౌండ్ డాక్టర్ సెంటర్స్‌లో లేక పోవడం, టాయిలెట్ సౌకర్యం లేక పోవటం మొదలగు సమస్యలు పరిష్కరించనందుకు నిరసనగా:

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

సత్తెనపల్లి, అర్బన్‌లో వీవర్స్ ఏరియాలో ప్రసూతీ సెంటర్‌కి బిల్డింగు అన్నిరకాల ఎకామడేషన్ ఉన్నది. ఎన్.ఎం.ఆర్. ను నియమించనందుకు నిరసనగా.

Sri N. Rama Mohan Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

మంగళగిరిలో వున్న యూనివర్సిటీ హాస్పటల్‌కు ఫీవిధమైన గ్రాంటు లేనందువల్ల, దాదాపు 280 పడకలు గల రెండు హాస్పటల్స్ నిర్వీర్యంగా వున్నందుకు మరియు ఆ రెండు హాస్పటల్స్‌కు వైద్య విధాన పరిషత్తుకు మార్చమని ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా చేయ నందుకు నిరసనగా:

Sri M. Narayana Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

గ్రామీణ ప్రాంతాలలో సరియైన వైద్య సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

బడ్జెట్‌లో వైద్యశాఖకు తగినంత నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ప్రభుత్వ ఆస్పత్రులలో సరియైన మందులు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ప్రాథమిక వైద్య కేంద్రాలకు ప్రభుత్వ భవనాలు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ఉస్మానియా ఆస్పత్రిలో అధునాతనమైన పరికరాలను నిరుపయోగంగా ఉంచినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ఆదిలాబాద్ జిల్లాలో అతిసార వ్యాధికి గుర్నైన వేలాది మంది కుటుంబాలు సహాయం అందించడంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

మందుల కొనుగోళ్ళలో అవకతవకలు జరిగినా ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1231,23,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

కల్తీ మందుల వల్ల ప్రజలు నష్టపోతున్న ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

Chairman:- Cut Motions moved.

1.20 p.m. ఛైర్మన్:- నాన్ అఫిషియల్ రిజల్యూషన్, వంకా సత్యనారాయణగారూ మాట్లాడండి.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్ష,....

(అంతరాయం)

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి):- మా ఇండిపెండెంట్లకు అవకాశం ఇవ్వలేదు సార్.

ఛైర్మన్:- రేపు మీకు అవకాశం వస్తుంది, ఇంకొంత మందికి కూడా అవకాశం వస్తుంది, మాట్లాడవచ్చు.

శ్రీ వై. కిష్టారెడ్డి:- ఎట్లా సర్? మాకు అవకాశం రాకపోతే ఎట్లా సర్. ఇండిపెండెంట్లకు మాకు అవకాశం రాకపోతే ఎట్లా?

ఛైర్మన్:- రూలింగ్ స్టేడ్ వారిని కూడా కట్ చేశాము, రేపు మీకు అవకాశం వస్తుంది. 1.10 కి నాన్ అఫిషియల్ బిజినెస్ తీసుకుంటామని చెప్పాము, అల్రెడి 1.20 అయినది. ఇంకా 5, 6 గురు మాట్లాడవలసిన వారు ఉన్నారు. కిష్టారెడ్డిగారూ, దయచేసి కూర్చోండి.

శ్రీ వై. కిష్టారెడ్డి:- ఎట్లా సర్ ఇది, ఈ రోజు మాకు అవకాశం ఇవ్వాలి సార్. రెండు నిమిషాల్లో పూర్తిచేస్తాను, అవకాశం ఇవ్వండి సర్.

ఛైర్మన్:- దయచేసి అర్థంచేసుకోండి, నాన్ అఫిషియల్ బిజినెస్ ఉంది.

శ్రీ వై. కిష్టారెడ్డి:- ఇండిపెండెంట్లకు ఇచ్చేది మన సాంప్రదాయం సర్. ఇండిపెండెంట్లకు మాకు ఆ హక్కు ఉన్నది సర్.

ఛైర్మన్:- మనం 12 గంటలకు మొదలుపెట్టాలి. ఒకవైపు నాన్అఫిషియల్ రిజల్యూషన్ మూవ్ చేసినవారు ఇంతవరకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వలేదు, వాకౌట్ చేస్తామని అంటున్నారు. దయచేసి కోఆపరేట్ చేయండి, రేపు మీకు తప్పకుండా అవకాశం ఉంటుంది.

శ్రీ వై. కిష్టారెడ్డి:- ఇండిపెండెంట్లకు మాకు ఆ హక్కు ఉన్నది సార్.

ఛైర్మన్:- మీరు మీ హక్కును రేపు ఉపయోగించుకోండి, తప్పకుండా ఇస్తాము, దయచేసి సహకరించండి.

శ్రీ డి· రాజశేఖర్ (కంకిపాడు):– ఒక్క నిమిషం ఇస్తే అయిపోయేది కదా సర్·

ఛైర్మన్:– వారానికి ఒక్క రోజు ఇది ఇచ్చేది· నాన్ అఫిషియల్ బిజినెస్ ఈరోజు టేకప్ చేయకపోతే వారు వాకౌట్ చేస్తామంటున్నారు·

శ్రీ వై· కిష్టారెడ్డి:– అన్నింటిలో మాకు అన్యాయం జరిగితే ఎట్లా సర్? ఏమి పద్ధతి సర్ ఇది?

ఛైర్మన్:– పరిస్థితినిబట్టి అర్థం చేసుకోవాలి, రేపు తప్పకుండా అవకాశం వస్తుందని చెప్పాను కదా, కూర్చోండి·

శ్రీ వంకా సత్యనారాయణ:– సర్, స్టాట్యూట్ ప్రకారం ఈరోజు నాన్ అఫిషియల్ డే· 12 గంటలనుండి న్యాయంగా దీనిపై డిస్కషన్ ఇవ్వవలసి ఉంది· నాన్ అఫిషియల్ డే ను ఈ రకంగా అపుచేయటం న్యాయం కాదని ఎం·ఎల్·ఎ· సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– పిటిషన్ సర్, ఒక్కసారి అవకాశం ఇవ్వండి· మెన్షన్ చేసి ఇస్తాను·

ఛైర్మన్:– పిటిషన్ పంపించండి, మెన్షన్ వద్దు, ఎందుకంటే ఈరోజు నాన్ అఫిషియల్ బిజినెస్ కంటిన్యూ కావాలి·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– ఒక్కసారి అవకాశం ఇవ్వండి సార్·

శ్రీ వంకా సత్యనారాయణ:– పిటిషన్ ఇవ్వటానికి ఈనాడు గౌరవ సభ్యులు ముందుకువస్తున్నారు· నాన్ అఫిషియల్ డేను అందరూ గుర్తించండి· కాంగ్రెస్ సోదరులకు నా విజ్ఞప్తి ఏమంటే ఇది మన ఎం·ఎల్·ఏ·లు అందరు సాధించుకున్న హక్కు· దీనిని ఈ రకంగా అపటం సరికాదని సభ్యులందరకూ విజ్ఞప్తిచేస్తున్నాను·

ఛైర్మన్:– పిటిషన్ పంపించండి·

(శ్రీ టి· జీవన్‌రెడ్డి పిటిషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

అనధికార తీర్మానము

భూ సంస్కరణల చట్టానికి సవరణ గురించి

శ్రీ వంకా సత్యనారాయణ:– ముఖ్యంగా రెవిన్యూ మినిస్టర్‌గారికి నా విజ్ఞప్తి ఏమంటే 25 సంవత్సరాలకు పూర్వం ఈ సీలింగ్ యాక్ట్ వచ్చింది· 25 ఏళ్ల తరువాత

ఈ శాసనసభలో నాన్‌అఫీషియల్ డే రోజున ల్యాండ్ రిఫార్మ్స్ మీద మేము తీర్మానం మూవ్ చేయటం, మీరు సమాధానం ఇవ్వటం జరిగిపోతున్నది. ఇకన్నైనా దీనికి ఫుల్‌స్టాప్ పెట్టడం న్యాయమని నేను అనుకుంటున్నాను. పుణ్యపాలుగా ఇది జావ్యమ్మైనప్పటికీ ఇందులో ఉన్నటువంటి లోటుపాట్లను పరిదిద్దుకొనికి ఇప్పటికైనా ప్రభుత్వం వారు ముందుకురావటం అవసరం. కాంగ్రెస్ వారు ఈ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టినప్పుడు అనాడు నేను కూడా సభలో ఉన్నాను. ఇందులో చాలా లూప్‌హోల్స్ ఉన్నాయని దీనిపై అనాడు స్పష్టంగా చెప్పాము. అయా లూప్‌హోల్స్ ప్లగ్ చేయకపోతే భూములను భూస్వాములే దక్కించుకోవటం కోసం కుట్రలు పన్నుతారని చెప్పటం జరిగింది. ఈనాడు కాంగ్రెస్ వారు భూసంస్కరణలు అమలుచేయాలని డిమాండ్ చేస్తున్నారు; ఆ రోజున ఇందులో లోటుపాట్లు ఫలానా ఉన్నాయని చెప్పినప్పటికి వినిపించుకోలేదు. ఒక ఫ్యామిలీ అంటే అర్థం ఒక యూనిట్ అని. ఆ టీత్ పాస్ అవుతుందని తెలియగానే అనాడు వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరిలలో ఉన్న పెద్దపెద్ద భూస్వాములు ఏమి చేశారంటే తమ భార్యలకు విడాకులు ఇచ్చినట్లు నూపించారు. తమ భార్యల పేరున కూడా యూనిట్ సంపాదించుకోవటం కోసం అనాడు ఆ విధంగా చేశారు. యూనిట్ల కోసం విడాకులు ఇచ్చినట్లు నూపించడం అనాడు జరిగింది; తరువాత రెట్రాస్పెక్టివ్ ఇఫెక్ట్ దీనికి చెల్లదని చట్టాలు వచ్చినప్పటికే ఈనాటికే విడాకులు ఇచ్చిన భార్యల పేరున, తమ పేరున రెండు యూనిట్స్ నడిపిస్తున్నారు. చట్టం వస్తుంటే కనిపెట్టి మంచి భూములన్నీ కూడా చెరువుల క్రింద తవ్వించి చేపలు, రొయ్యల చెరువులు ఏర్పాటుచేసుకున్నారు. చట్టంలో ఉన్నటువంటి లూప్‌హోల్స్ ఆధారంగా తప్పుకోవటానికి చాలా మంది భూస్వాములు తమ భూములను అన్యాక్రాంతం చేయకూడదని నిశ్చయించుకుని కొబ్బరి తోటలు, మామిడి తోటలు ఉన్నాయని, చేపల చెరువుల ఉన్నాయని వెప్పి ఎగ్జంప్షన్స్ తెచ్చుకున్నారు. డబ్బు ఖర్చుపెట్టి, లంచాలు ఇచ్చి, చట్టాన్ని తూట్లు పొడిచి భూమి కూడా దక్కకుండా చేశారని మనవిచేస్తున్నాను. మా జిల్లాలో రామచంద్రారాజుగారు అనే మహానుభావుడు, జడ్జిగారు ఒక తీర్పు ఇచ్చారు. తెల్ల కాగితంమీద అగ్రిమెంట్ వ్రాసుకుంటే వెల్లుతుందని ఆ తీర్పులో చెప్పారు. ఆనాడు కాంగ్రెస్ వారు అధికారంలో ఉన్నారు. ఈ జడ్జిమెంట్ ప్రకారం ఫాల్ అవ్వమని వారు ట్రిబ్యునల్‌కు సర్క్యులర్ ఇస్యూ చేశారు. ఆ డైరెక్షన్ ప్రకారం ఆ రోజున అనేకమంది భూస్వాములు ట్రిబ్యునల్‌కు వెళ్లి తెల్ల కాగితాల మీద తమ భూములను అమ్మేసినట్లు, తగలబడ్డట్లు అనేక రకాలుగా వ్రాసి, మార్పులు చేసి ట్రిబ్యునల్ ముందు పెట్టారు.

1.30 ము. కాని అనేక రకాల ట్రిబ్యునల్స్, అప్లికేషన్ ట్రిబ్యునల్స్ అన్నీ కూడా తెల్ల కాగితాల మీద రాసుకున్న అగ్రిమెంట్స్ జరిగితే అలా చేశారు. దానివల్ల దాదాపు ఐదు లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపకానికి రావలసిన భూమిని భూస్వాములు ఈ జడ్జిమెంట్ ఆధారంగా దక్కించుకున్నారు. అయితే 15 సంవత్సరాల తరువాత సుప్రీం కోర్టు ఇది తప్పు, తెల్లకాగితాల మీద రాసిన అగ్రిమెంట్లు చెల్లవని ఆ జడ్జిమెంట్‌ను కొట్టి వేసింది. తీర్పు చెప్పిన తరువాత తెలుగుదేశం గవర్నమెంటు రెండుసార్లు అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఈ జడ్జిమెంట్ ఆధారంగా చట్టాన్ని సవరణ చేయ

లేదు. మీరు కూడా కాంగ్రెస్ వారి అడుగుజాడల్లో నడుస్తున్నారు. పేద ప్రజలను మ్రెకి తీసుకురావటానికి అనేక ప్రోగ్రాములు చెపట్టామని మీరు చెబుతున్నారు. ఈ జన్మభూమి కాని లేకపోతే ఇతర కార్యక్రమాలు కానివ్వండి పేద ప్రజల యొక్క ఉద్ధరణ కోసం చేసే కార్యక్రమాలంటున్నారు, అది వాస్తవం కాదు. ఆ పేద ప్రజలను ఉద్ధరించడానికి వారికి ఒక ఎకరమో, అర ఎకరమో భూమి ఇస్తే అప్పుడు ఈ దేశంలో దారిద్ర్యాన్ని పారద్రోల డానికి వీలవుతుందని మనవిచేస్తున్నాను. కాని మీ ఈ అమెండ్‌మెంట్ ఈరోజు వరకు చేపట్టారా? కనీసం ఇప్పుడయినా పేద ప్రజోద్ధరణకానికి మేలు చేయడానికి మొదటి ఎత్తుగా ఈ అమెండ్‌మెంట్‌ను చేయవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. చట్టంలో వున్న లూప్ హోల్స్‌ను అలా ఉంచండి. ఇప్పుడు కొన్ని కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉండవచ్చు. ఆ పెండింగ్‌లో ఉన్న కేసులను మినహాయించి మిగిలిన భూములపై దృష్టి సారించండి. ముఖ్యంగా దేవస్థానం భూములున్నాయి. దాదాపు నాలుగు లక్షల హెక్టార్ల దేవస్థానం భూమి ఉంది. ఈ దేవస్థానం భూములన్నింటిలోనూ దేవస్థానానికి సక్రమంగా డబ్బు రావడం లేదు. ఆ దేవస్థానానికి సరిపోయే ఆదాయం కూడా రావడం లేదు. అధికారులే దీనిని చిగమింగుతున్నారు. అనేకసార్లు ఈ శాసనసభలో ఈ అంశం చర్చకు వచ్చింది. వాస్తవ కౌలుదార్లు ఎవరయితే ఉన్నారో వారిని పరిశీలించి రికార్డులు తయారుచేసి వాస్తవ కౌలుదారులందరికీ ఆ భూములు దక్కేట్లు చేయాలి. ఆ భూములకు కొంత రేటు ఫిక్స్ చేసి కొన్ని వాయిదాలిచ్చి వారికి దక్కేట్లు చేస్తే దేవస్థానానికి బాగా డబ్బు వచ్చి దేవస్థానం పేరు మీద జమ అవుతుందని, అటు భూమి హక్కులు కౌలు దార్లకు వస్తాయి. అప్పుడు కౌలుదార్లకు ఈ భూమి నాది అనే గ్యారంటీ ఏర్పడుతుంది. ఆ విధంగా ఆ సమస్యను పరిష్కారం చేయాలని మనవిచేస్తున్నాను. ఇక జాగీర్ మరియు ఈనాం భూములున్నాయి. ఎప్పుడో వచ్చిన ఆ చట్టంలో వున్న లూప్‌హోల్స్‌ను వాడుకొని తెలంగాణా ప్రాంతంలో జమీందార్లు, భూస్వాముల వేలుల్లో వేలకొలది ఎకరాలు భూములున్నాయి. ఈ దేవస్థానం భూముల విషయంలో గాని, ఈ జాగీరు, ఈనాం భూముల విషయంలో కాని కౌలుదార్లకు వాస్తవంగా ఎటువంటి రికార్డులు లేవు. కాబట్టి దీనివి ఎఫెక్టివ్‌గా అమలుపరచాలంటే కౌలు రికార్డులను సృష్టించాలి. కౌలుదారులను సృష్టించాలి. సీలింగ్ యాక్ట్ ప్రకారం యజమాని చనిపోతే ఆ భూమి పేదవాడికి రావాలి. కాబట్టి అటువంటి భూముల విషయంలో వాస్తవ కౌలుదార్లను సృష్టించాలి. మనం ఎన్నో ప్రాజెక్టులు కట్టాం. ఈ ప్రాజెక్టుల వల్ల భూమి విలువ బాగా పెరిగింది. ఇప్పుడు పంటలు కూడా బాగా పెరిగాయి. ఇవన్నీ పోగా మిగిలిన భూమి పంపకానికి రావాలి. దానికి ఏమీ ప్రయత్నం లేదు. సీలింగ్ యాక్ట్ ద్వారా రావలసిన భూమి, అలాగే దేవస్థానం భూములను వాస్తవ కౌలుదార్లకు దక్కించడం, జాగీరు, ఈనాం భూములను వారినుండి లాక్కోవడం ద్వారా పేదలకు పంచాలి. ఈ నాలుగు విషయాలను సక్రమంగా జరగాలంటే దీనికి ఒక ల్యాండ్ కమీషనర్‌ను ఏర్పాటు చేయాలి. అన్ని పార్టీలు, ముఖ్యంగా రిక్విజిషనిస్ట్ పార్టీల ప్రతినిధులతో ఒక ల్యాండ్ కమీషన్‌ను ఏర్పాటు చేయండి. దానికి ప్రాముఖ్యత ఇవ్వండి. మీ పార్టీ వారే అధ్యక్షునిగా ఉంటారు. మూడు మాసాలో, ఆరు మాసాలో రిపోర్టు ఇవ్వండి. మండల హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లమనండి. ప్రజలను పిలిపించి మాట్లాడితే వాస్తవ కౌలుదారులెవరో ముందుకొస్తారు. అవన్నీ

పరిశీలించి అప్పటికప్పుడు జడ్జిమెంటీ ఇవ్వండి· ఆ కమీషన్‌కు అధికారాలు ఇవ్వండి· స్వాట్యుటరీ పవర్స్ ఇవ్వండి· ఇవన్నీ చేస్తే రాష్ట్రంలో ఒక వాతావరణమేర్పడుతుంది· కానీ, కూడా భూమి దక్కుతుందన్న నమ్మకం కౌలుదార్లకు ఏర్పడుతుంది· ఈ విధంగా చేస్తే రాష్ట్రవ్యాప్తంగా భూసమస్య పరిష్కారమవుతుందని మనవిచేస్తున్నాను· ఈ భూసమస్య పరిష్కారం కాకుండా మీరు ఎన్ని పెద్దపెద్ద కబుర్లు చెప్పి ఎన్ని పోగ్రామ్స్ పెట్టినా అసలు సమస్య పరిష్కారం కాదు· ప్రతీ గ్రామంలో ఒక వీళ్ళు రెండు కావీ, వ్యవసాయ కార్మికుడు కానీ తనకు కానీ, కూడా భూమి దక్కితే అతని ఆర్థిక పరిస్థితి బాగుపడుతుంది· అప్పుడు మూడున్నర రూపాయలకు కిలో జీయ్యం ఉండదు· మీ పంట దిగుబడి బాగా వస్తుంది· వాస్తవంగా దున్నేవాడికి భూమినీ మనం చేకూర్చిన నాడు ఆంధ్ర రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది· ఇన్నుభూమి కానీ ఇంకొకటీ కానీ నిజంగా అమలుజరపాలన్నా గ్రామీణ ప్రజలకే ఏదోరకమైన ఆస్తి మీద హక్కును కల్పించాలి· అప్పుడే అతని పరిస్థితి బాగుపడుతుంది· తద్వారా మన రాష్ట్రం ముందుకు పోతుందని మనవిచేస్తున్నాను· కానీ వాస్తవంగా పేద ప్రజావీకం మీద మీకు గౌరవం లేదు· మర్యాద లేదు· ప్రేమ లేదు· ఉండిఉంటే ఈనాడు రాష్ట్రంలోని ప్రధానమైన భూసమస్య పరిష్కారమై ఉండేదని మనవిచేస్తున్నాను· ఇప్పుడు ఈ సమస్య పరిష్కారం చేయడానికి మీ పార్టీలో నూటికి ఇద్దరో, ముగ్గురో భూస్వాములుండవచ్చు· అంతమాత్రాన వారికి తొంగిపోవలసిన అవసరం లేదు· ఈ విధంగా చేస్తే మీకు ఎక్కువ క్రెడిట్ వస్తుంది· తద్వారా రాష్ట్రానికి ముందుకు తీసుకుపోవడానికి క్రెడిట్ మీకు దక్కుతుందని మనవిచేస్తున్నాను· కాబట్టి ఈ ల్యాండ్ కమీషన్ అనేది చాలా ముఖ్యమైన విషయం· ఈ ల్యాండ్ కమీషన్‌ను ఏర్పాటుచేసి దానికి స్వాట్యుటరీ పవర్స్ ఇచ్చి ల్యాండ్ ఇస్యూను సాల్వ్ చేయడానికి చిత్తశుద్ధితో కృషి చేయడం కోసం ముందుకు రమ్మని ఈ తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది· ఇంకొకసారి ఈ అసెంబ్లీలో ల్యాండ్ ఇస్యూ అనేది మేము మళ్ళీ చర్చకు ప్రవేశపెట్టకుండా గౌ· రెవిన్యూ శాఖామంత్రిగారు ఈ ప్రాబ్లమ్‌ను సాల్వ్ చేసి ఆ గౌరవాన్ని దక్కించుకొమ్మని మనవిచేస్తున్నాను· మీరు ఎన్ని రిపోర్ట్స్ తీసుకువచ్చినా భూముల రిపోర్ట్స్ వస్తేనే సమస్య పరిష్కారమవుతుంది· కాబట్టి దేవస్థానం భూములు, కౌలు భూములు, జాగీర్, ఈనాం భూముల విషయంలో ఒక కమీషన్‌ను ఏర్పాటుచేసి దానికి స్యాట్యుటరీ పవర్స్ ఇచ్చి దున్నేవాడికే భూమి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, నేను ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను· ఈ రాష్ట్ర అభివృద్ధికి 'భూసంస్కరణలు చాలా కీలకమైనవని నేను చెప్పవలసిన అవసరం లేదు· కాంగ్రెస్ కాలంలోనే భూసంస్కరణల చట్టం చేయడం జరిగింది· పంచపాండవులు ఎంత మంది అంటే మంచంకోళ్ళ లాగా ముప్పైగా ఇద్దరు అవి ఒక పేలు మాపించేటట్లు దానిని అవిధంగా వారే నీరుగార్చారు· అందులో ఎటువంటి సందేహం లేదు· కానీ మీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన నాటినుండి ఈ తీర్మానం పదిపార్లు ఇదే అసెంబ్లీలో

1.40 మ. పెట్టడం జరిగింది ఇప్పటికీ శారు పెబుతున్నదెమంటే, మీకు చాధష్యం, భూసంస్కరణలను పట్టుకొని కూర్చున్నారు, అది అయ్యేది కాదు పోయేది కాదు, అది సమస్య అవుతుందా అని అంటున్నారు, భూమి ఎక్కడ ఉన్నదో తోవక ఆ విధంగా మాట్లాడుతున్నారని అంటున్నారు, మీరు లెక్కలు తీస్తే తెలుస్తుంది భూమి ఎక్కడుందో, వంకా సత్యనారాయణగారు కూడా చెప్పారు ఈ విషయం. నేను చెప్పదలచుకున్నదేమంటే ఇప్పటికే బినామీ పేర్లమీద దాచుకున్న భూములు చాలా ఉన్నాయి, రెండవ విషయం ఏమంటే, సీలింగును నూర్చండని మేము కోరడం లేదు, ఉన్న సీలింగ్ యాక్టును చిత్తశుద్ధితో అమలుపరచండి చాలు. కొత్తగా ప్యాకెక్టుల క్రింద నాగార్జునసాగర్ కాని, శ్రీరాంసాగర్ గాని వాటి క్రింద యింతవరకు డ్రై క్రింద 60 వేల ఎకరాలను గుర్తించారు వెట్ క్రింది గుర్తిస్తే కొన్ని లక్షల ఎకరాలు వస్తుంది.

ఇరవోతే కౌలుదారీ సమస్య ఒకటి ఉన్నది. సాగుచేస్తున్న వాడే నిజమైన యాజమాని, అయితే 'ఆబ్సెంటీ ల్యాండ్‌లార్డ్' అనే పద్ధతి ఉంది, అంటే భూమిసాగు చేసే వారు వేరు, యజమానులు వేరు. వెంగాలు గురించి మాట్లాడుతుంటారు, వెంగాలు ఏమి చేసిందని అంటారు, అక్కడ చిత్తశుద్ధితో కౌలుదారీ చట్టాన్ని (బర్గావారి చట్టం) అమలు చేశారు. భూమి దున్నే వారు కౌలిచ్చే మొదట వారి పేర్లన్నీ నమోదుచేసి పంటలో పావుల భాగం భూమి యజమానికి, ముక్కాలు భాగం కౌలుదారునకు ఇవ్వాలి. యజమాని సేద్యం చేసుకుంటే చేసుకోవచ్చు, కౌలుకు ఇస్తే మాత్రం అదే కౌలుదారునికి ఇవ్వాలి. దానివల్ల అక్కడ 14 లక్షల కుటుంబాల వారికి ప్రయోజనం కలిగింది. కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, భూసంస్కరణలను చిత్తశుద్ధితో అమలుచేయడం వల్ల 70 లక్షల ఉన్నుల పంట పండించారు, కరువు వచ్చినా, కష్టాలు వచ్చినా నికరంగా 140 లక్షల ఉన్నుల పండించారు, ఇంతకుముందు మనం 110 లక్షల దగ్గర ఉన్నాం, యిపుడు 120 నుంచి 130 లక్షల ఉన్నుల వద్ద క్రిందకు పైకి కొట్టుమిట్టాడుతున్నాం. ఈ సంవత్సరం పంటలు బాగా పండాయని మంత్రిగారు చాలా గర్వంగా చెప్పుకున్నారు, సర్వేన వర్షాలు కురిసినందువల్ల కాదు, తాను మంత్రి అయిన తరువాత, తాము తీసుకున్న చర్యల మూలంగా అధిక పంటలు పండాయని చెబుతున్నారు, పోయిన సంవత్సరం ఎందుకు తక్కువ ఉత్పత్తి వచ్చింది, లెక్కలను నిరుటి వాటితో పోల్చి చెబుతున్నారు, 'అందరికీ సున్నామార్కులు వేస్తే నాకు మూడు మార్కులు వచ్చాయి' అన్నట్లుంది మీరు చెప్పేది. గత నాలుగైదు సంవత్సరాలతో పోల్చి చెప్పండి, నిజమేమిటో తెలుస్తుంది.

చైనా గురించి మీరు పొగడ్డం లేవినప్పటినుంచి చెబుతుంటారు, చైనాకు భారత దేశంకంటే 10 లక్షల ఎకరాల తక్కువ సాగుభూమి ఉంది, అయినా 49 కోట్ల ఉన్నులు పండించారు, భూసంస్కరణలు సక్రమంగా అమలుచేసినందువల్ల, దున్నేవాడికే భూమి ఇవ్వడంవల్ల, వాళ్ళు ఆ విధంగా పండించగలిగారు. మనం 19 కోట్ల ఉన్నులు పండించడానికి క్రింద మీద పడుతున్నాం, రెండు వేల సంవత్సరానికి 24 కోట్ల ఉన్నులు పండిస్తామని పరిపోడమి శాస్త్రవేత్తలు అంచనాలు వేసి చెబుతున్నారు, కాని 24 కోట్లకు పెరిగే అవకాశం కనిపించడం లేదు, చైనాలో ఆ విధంగా పెరగడానికి ప్రధాన కారణం

భూసంస్కరణలు, కమ్యూనిస్ట్ దేశాలు సంస్కరణలు చేపట్టినందువల్ల అని బాగా అభివృద్ధి చెందాయి. మీరు చెప్పే జపాన్, కొరియా దేశాలలో భూసంస్కరణలు జరిగాయో లేదో తెలుసుకోండి. మాకేదో భయం పట్టుకుందని మీరు చెబుతుంటారు, మీరు చెబుతున్నది మాస్తే, మాకు ఆశ్చర్యం వేసోంది. అభివృద్ధి జరగడానికి మూలం సమగ్రమైన భూసంస్కరణలు. మీరు చేస్తున్నటువంటి సంస్కరణలలో మార్పులు రావాలి. పరిశ్రమలు పెట్టడానికి, వాటికి కావలసిన ముడిసరుకులు వచ్చేది వ్యవసాయంనుంచే, పరిశ్రమల్లో తయారైన వస్తువులను కొనేది, చేయవలసింది సామాన్యజనం. నూటికి డెబ్భై మంది ఆధారపడిన రంగం వ్యవసాయం, అది చేసే వారి చేతిలో డబ్బులు లేక, మీరు పెట్టిన పరిశ్రమల్లో తయారైన వస్తువులను కొనే దిక్కులేక పరిశ్రమలన్నీ మూలన పడ్డాయి.

ఇకపోతే మీరు ఎక్స్‌పోర్ట్ గురించి చెబుతున్నారు, అది మీ అమాయకత్వం తప్ప వేరే కాదు. 1991 నుంచి యిప్పటివరకు ఎంత ఎగుమతి చేశారో లెక్కలు చెప్పండి, భారత దేశంలోనే ఎక్కువగా ఆంధ్ర రాష్ట్రంనుంచి ఎగుమతులు అవుతున్నాయని అంటున్నారు, అర్థం అవుతూనే ఉంది మీరు ఏమి చేస్తున్నారో, ఎక్స్‌పోర్ట్ చేయడం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని అంటున్నారు, ఎక్స్‌పోర్ట్ చేసే దేశాలన్నీ ఆర్థిక మాంద్యానికి గురయ్యాయి, యిపుడు ఆ మాంద్యాన్ని వారు మీనెత్తిన రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎగుమతుల ద్వారా సర్వం సంపాదిస్తున్నామని చెప్పడం సమంజసం కాదు. ఎగుమతుల మీద ఆధారపడిన పరిశ్రమలన్నీ మూలనపడ్డాయి. ఉదాహరణకు నల్గొండ జిల్లాలో, హోంమినిస్టర్‌గారి నియోజకవర్గంలో ఒకటి పెట్టారు, అది మూలనపడింది, ఉదాహరణలతో సహా చెప్పమంటే చెబుతాను, ఎక్కడ ఎన్ని ఉన్నాయో చెబుతాను. మొట్టమొదట ప్రజల చేతుల్లో డబ్బు ఆడటానికి కావలసిన ఏర్పాట్లు చేయండి, గ్రామీణ ప్రజలకు ఉపాధికల్పించకుండా బెంగాల్ ఏమి చేసింది, కేరళ ఏమి చేసిందనడం లేదు. సింగపూర్ చూశారా, అది ఏ విధంగా అభివృద్ధి చెందిందో చూడండని అంటున్నారు, అది పెద్ద సమస్యేమీ కాదు, అది మన వెంకటరాజు పట్టణమంత దేశం, కేవలం టూరిజం మీద, యాత్రికుల మీద ఆధారపడి బ్రతుకుతున్న దేశం. ఇది ఎలా ఉందంటే' అక్క ఐశ్వర్యం చూసి చెల్లెలు చేయి విరగబడినట్లు' ఉంది మీదంతా.

జపాన్‌లో ఖచ్చితంగా భూసంస్కరణలు అమలు జరిపిన తర్వాతే అభివృద్ధి వచ్చింది. ఎగుమతి విధానం జపాన్‌లో చాలా సులభతరంగా ఉంది. జపాన్ ఒక సంపన్న దేశంగా మారింది, ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించి ఎప్పుడైతే అమెరికాకు, బ్రిటన్‌కు, యూరోప్ దేశాలకు ఎగుమతి చేయడం మొదలుపెట్టారో ఆరోజే పరిస్థితి మారిపోయింది, వర్కింగ్ కేపిటల్ ఇబ్బంది వచ్చింది, బ్యాంకులు దివాళా తీశాయి. మీరు చేస్తున్నటువంటి పనులన్నీ 'కుక్క తోక పట్టుకొని గోదావరి ఈదినట్లు' ఉన్నాయి. ముందుకు పోయే పరిస్థితి లేదు. దీనికి పరిష్కారమార్గం ఏమిటి? మీరు ఖర్చు తగ్గించుకోండి, ఉద్యోగులకు ఊడపెరుకుతాం, పరిశ్రమలను మూలనపడేస్తాం, ప్రైవేటు వాళ్లకు ఇస్తాం, నిన్న ఒకటి మూసేశారు, రేపు ఒకటి మూస్తారు, అసలు మనం ఎటువోతున్నాం? ఉపాధి లేకుండా చేయడం వల్ల రెండు షర్టులు కొనేవాడు ఒక షర్టే కొంటున్నాడు, సబ్బులు వాడేవారు వాటిని వాడే పరిస్థితి

లేదు, రోజుకో పరిశ్రమ మూతపడుతోంది, కొన్ని లక్షల మంది ఉపాధినీ కోల్పోతున్నారు, ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది, అభివృద్ధి జరుగదు· సామాన్యుని చేతిలో డబ్బులు ఆడే విధంగా, పని కల్పించే విధంగా కార్యక్రమాలుండాలి· చదువుకున్న వాడికి ఉపాధికల్పించే విధంగా ఉండాలి, ఉపాధి లేకుండా, ఆదాయం లేకుండా, తిండి లేకుండా ఆకలి చావులు వచ్చే పరిస్థితి ఏర్పడింది·

మీరు కోళ్ల పరిశ్రమలను పెడుతున్నారు, డ్వాక్రా ద్వారా ఏదో అభివృద్ధి చేస్తున్నామన్నారు· కోళ్ల ఫారాలు పెట్టి బ్రాయిలర్ కోళ్లను తయారుచేస్తున్న వారి పరిస్థితి ప్రశ్నార్థకంగా రైతుల పరిస్థితి మాదిరిగా ఉంది· వాళ్లు నాకు ప్రతిరోజు ఉదయం ఫోను చేస్తున్నారు, అయ్యా, రూ· 20 లకు కేజీ కూడా కొనేవారు లేరు, మధ్యదళారీలు మాత్రం రూ· 50 లకు కేజీ ప్రకారం మాంసం అమ్ముకుంటున్నారు, ఈ సర్కారు సంగతి కాస్త అడగవయ్యా అని అంటున్నారు· షీటిని అప్పులు తెచ్చి పెట్టాం, ఈ పరిస్థితి పల్ల ఉరేసుకోనడమో లేక పురుగుమందు త్రాగడమో తప్ప మాకు మరొక మార్గం లేదని వారు ఆవేదన చెందుతున్నారు మీర్చి రైతుల పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది· అబ్నార్మల్‌గా పంటలు పెట్టుకుంటే, 1:50 కొంచెం పెరిగింది· సిన్న మంత్రిగారు చెప్పిన లెక్క ప్రకారం మాంధ్యం ఉంది·రైతులు మ· మార్కెట్‌కుతెచ్చి తగ్గులపెట్టుకుంటున్నారు· అట్లాగె పత్తి, మీర్చి మాంద్యములో వున్నది పత్తి ఎగుమతి అట్లాగే వుంది· పత్తి, వొగాకు మీరు చెప్పింది అంలా పెట్టారు· అది కూడా కొనే దిక్కులేని పరిస్థితి వున్నది· ధాన్యం పరిస్థితి కూడా అదే· ధాన్యాన్ని తీసుకుపోతే, షావుకారు ధర తగ్గించి కూర్చుంటాడు· వారి ఏమీ చేయగలిగిన స్థితి లేదు· మార్కెట్‌లో ధర కలీగిస్తున్నామా, పేద రైతు బజారు పెట్టామంటే, మార్కెట్‌లో మీరు కాకుండా బయటి వారువుంటున్నారు· మీరే కదా వారిని నామినేట్ చేసింది· ఏమి ఉద్ధరించారు వ్యాపారస్థుల దగ్గర డబ్బులు తీసుకుని రైతుల మీద చేయి పెట్టడం తప్ప మార్కెట్‌లో రైతులకు చక్కగా రొక్కం ఇప్పించారా చెప్పమనండి? మధ్యదళారీలు లేకుండా చేశారా చెప్పండి? మార్కెట్‌ను చట్ట ప్రకారం రెగ్యులేట్ చేయాలి· యీ రైతు బజారులో కొత్తగా పెట్టడం వల్ల పేదవారికి కొన్ని కూరగాయలు దొరికాయని అనుకోవచ్చు· ఇవి రెండు నెలల రచ్చలా చూడండి? సర్కారు డబ్బులు షీటికి ఖర్చు చేశారు· ఎన్నికలు వస్తున్నాయి; ఎన్నికల్లోంచి బయట పడడానికి పనికి వస్తుందని చేశారు· ఇది పర్మనెంటు సోర్సు కాదు· పట్టుదల వుందా? మధ్య దళారీలను దూరంచేయాలని పట్టుదల వుందా? వుంటే చేయండి చేసినట్లయితే మార్పు వస్తుంది· మీరు, వున్న మార్కెట్‌ను రెగ్యులేట్ చేస్తే ప్రతి రైతు బజారును కంట్రోలు చేస్తారని నమ్ముతాను· భూసంస్కరణలు చేయడానికి చిత్తశుద్ధి లేదు· షెలనాలు ఇప్పించడానికి బ్యాంకులు పనిచేస్తున్నాయా? ఆడవారికి, మగవారికి రోజుకు 100 రూపాయలు వచ్చే పని చేస్తున్నారా? అందరికి పని దొరకడం లేదు· చేతిలో డబ్బు వున్నది· దానివల్ల పరిశ్రమల మీద కేంద్రీకరించి పరిశ్రమల వెపు పోతున్నారా? కొనడానికి మా జనానికి సత్తా వున్నది అనే సేరు మీద కొనుగోలు శక్తి పడిపోతున్నది· లెక్కలు చూడండి? తెలుస్తుంది· దానివల్ల యీ పరిశ్రమల మందగించే పరిస్థితి వస్తుంది· అందుకని భూసంస్కరణలు వాటికి కీలకమని గుర్తించాలి· భూసంస్కరణలు తప్పకుండా అమలు చేయాలి· కనీసం మీరు చెప్పే డి·ఆర్·డి·ఎ· – గ్రామీణ అభివృద్ధి కూడా ఎంతవరకు

ఆధారపడుతుంది అంటే, అసలు గ్రామీణాభివృద్ధి భూమి పంపిణీపై ఆధారపడి ఉంటుంది· సామాన్య రైతుకు మీరు మంజూరు చేసినా దక్కుతుందా అంటే, దక్కడం లేదు· ఎక్కడికి పోతున్నది? మధ్య దళారీలు కాజేస్తున్నారు· దీనిమీద మూడు, నాలుగు సార్లు సమాధానం చెప్పి, సంతోషపడుతున్నారు· పైన వున్నవాడు పళ్లు దులుపుతున్నాడు· కింద వున్నవాడు దులుపుతున్నాడు అనుకుంటున్నాడు కాని మధ్యనే వున్నవాడు బట్ట పట్టుకుని తీసుకు పోతున్నాడు· మధ్య వానికి దక్కింది· కింది వాకిని పోలేదు· మీకు రెండు, మూడు సార్లు చెప్పినాగాని, మీరు మారడానికి సిద్ధంగా లేరు· అవినీతికి అంతమొందించడానికి కనీసం ప్రయత్నం కూడా చేయడానికి సిద్ధంగా లేరు· కేవలం, యీ మాటలు చెప్పి అది ఏది పై మెరుగులు దిద్ది అభివృద్ధి చేస్తామంటే కుదరదు· యీ పై మెరుగుల వల్ల ఉపయోగ పడుతుందని బాగు పడుతుందని, చెప్పి ప్రజలను నమ్మించడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప వాస్తవంగా అభివృద్ధి లేదు· వ్యవసాయాభివృద్ధి ఒక్కటే మార్గం – భూసంస్కరణలను అమలుజరపాలి· రెండవది – కౌలుదారులు వాస్తవంగా సాగుదారులు కాదు· నమోదు చేసి, వారికి రక్షణకొరకు కట్టాలు చేయాలి· భూమిని బీడుగా వుంచకూడదు· మూడవది – నదీ జలాలు వృథాగా పోకుండా వాటిని ఉపయోగంలోకి తెగలిగినప్పుడు, ఆంధ్రదేశం అభివృద్ధి అప్పుడు అవుతుంది· ఇంకో విధంగా కాదు· ఇవాళ కనీసం వ్యవసాయానికి ఒక కరెంటు కనెక్షన్ ఇవ్వలేదంటే – ఇవ్వలేని పరిస్థితిలో వుండి 'బ్రహ్మాండం' అని చెప్పితే అర్థం కావడం లేదు· రైతు అడుగుతున్నాడు· ఏమయ్యా ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టం వస్తుంది అంటున్నారు – ఇదివరకు అన్ని గ్రామాలకు ఇచ్చారు కదా కరెంటు, కొత్తగా తయారుచేసి అన్ని గ్రామాలకు ఇచ్చేవారు కదా? అప్పుడు రాని నష్టం ఇప్పుడు ఎందుకు వస్తున్నది? వీరు వచ్చినంక 50 రూపాయలు మోటారుకు వుండగా దానిని 200 చేశారు; 26 రూపాయలు వుంటే, 110 కడుతున్నాము అయినా కనెక్షన్ ఇవ్వరు· ఇదివరకు 12 గంటలు ఇచ్చేది ఇప్పుడు 9 గంటలు అయింది· ట్రాన్స్ఫారమ్ కొనుక్కోమన్నారు; ఇవన్ని చేసిన తరువాత నష్టం వస్తుందని ఎందుకని, సామాన్యులు అడుగుతున్నారు· మేము జవాబు చెప్పలేని స్థితిలో వున్నాము· మేము చేసింది గొప్పగా లేదా అంటే, ఎట్లా గొప్పగా వుందో చెప్పాలి? మీ రెవిన్యూ మినిస్టరుగారు చెపుతున్నాడు ఇప్పటికే· మీ దొంగలెక్కలు బయట పెట్టండి? శ్రీ దామోదరరెడ్డిగారు, ఇదివరకు శాసనసభలో మంత్రిగా వున్నారు· వుంటే, ఆయనగారు, ఆయన పేరు మీద ఒక కమతం; భార్యపేరు మీద ఒక కమతం; అత్తపేరు మీద ఒక కమతం, అట్లాగే, వదినె పేరు మీద ఒక కమతం· ఇంకా మిగిలినది, బంధువు, వరంగల్లు జిల్లాలో వుంటే ఆయన పేరు ఆర్·వి· రెడ్డి పేరు మీద ఇంకో కమతం వున్నది· 36 ఎకరాలు మిగిలితే రెండున్నర ఎకరాలు పనికి రానిది అని ఇళ్ల స్థలాలకు అమ్ముకున్నారు· 36 ఎకరాలు పంచేది వుందని, కోర్టుకు పోయి స్టే తెచ్చారు· ఈయన దగ్గరి బంధువు – ఎర్రావాడ దొరవారుకి 700 ఎకరాల మామిడితోట చెక్కుచెదరకుండా వుంది· ఎక్కడ మాయం అయింది? కాగితంలో వున్నది· యిది మీరు చూడాలి· అదేవిధంగా ఉదాహరణలు ఎన్నో వున్నాయి – మీర్యాలగూడెం, వెంపడి వెంకన్న గూడెంలో వున్న భూమి అంతా ఆయన ఎట్లా కమ్మాడు? మీ లెక్కలు ఎలా వున్నాయి? అది నాగార్జునసాగర్ కింద వున్న వెట్ భూమి· లెక్కలు చెప్పడానికి సిద్ధంగా వున్నాము· డెండాలు నాటించాము· యీ భూమి మిగులు

భూమి అనే చెప్పితే పట్టించుకునే పరిస్థితి లేదు. పేదవాడికి అప్పగించిన భూమిలో కూడా వారు ప్లాట్లు చెసుకుని అమ్ముకుంటున్నారు. యీ సర్కారు దానిని కండ్లు అప్పగించి చూస్తున్నది తప్ప ఏమీ చేయలేకపోతున్నది. హౌసు కమిటీని వేసి, విచారించి, ఫలానా చర్య తీసుకోమంటే, తీసుకునే పరిస్థితిలు లేవు. బి.జె.పి. వారు అమలుజరుపుతామని మొన్న యు.ఎల్.సి.ని. కాస్త ఎత్తి వేశారు. వున్న భూములు ఏడ్నైనా పేద వారికి ఇస్తామంటే, మీరు చట్టం చేస్తే ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో వచ్చిన పని మీకు వస్తుంది. చాలా ప్రమాదకరమైంది. ఒక విషయం గుర్తించుకోవాలని మాత్రం చెప్పదలచుకున్నాను. ధరలు పెంచే, కోటీశ్వరులకు సౌకర్యాలు కలిగించి, పేదవారికి నష్టం చేసారు. యీ బి.జె.పి. చేసిన దానిపల్ల మీరు మునుగుతారు....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– 50 సంవత్సరాలనుంచి చేయలేని ప్రభుత్వం, మేము చేస్తున్నాము. బి.జె.పి. కోటీశ్వరుల ప్రభుత్వం కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– పొరపాటు, గ్రహపాటు అనుకున్నారు. మీరు సాధించింది, వుందో లేదో తెలియదు. ఢిల్లీవారికి, రాజస్థాన్ వారికి ఎరుక. ఎందుకంటే, అందరూ చదువుకున్నవారు. మధ్యప్రదేశ్ వారికి ఎరుక. కోటీశ్వరులను పాలించేది, పేదలను పాలించేది జనానికి బాగా తెలుసు. అందుకని ఏమీ సందేహించవలసిన అవసరం లేదు. ఇప్పుడు, పెద్దవారికి, పేదవారికి చేశారని మీ 11 నెలల పరిపాలన భారతదేశ ప్రజలందరికి కండ్లకు కట్టినట్లు కనిపిస్తున్నది. ఫీమీ బాగాలేదు; కాకపోతే, మీరు మునుగుతారనే బాధ తప్ప ఇంకొకటి కాదు. అందుకని మీరు ఇప్పటికైనా పేదవారిని ఉద్ధరించే మాట చెప్పండి? పేదవాడు మా దైవుడు అంటారు. దేవుడినే చూసినట్లు చూస్తున్నాము అంటే, యీ దేవుడు ప్రమాదమైన దేవుడు. ఒక ఊరిలో ఒకాయన తండ్రికి తిండి పెట్టకపోతే పెద్ద మనుషులు పిలిచి అన్నం ఎందుకు పెట్టడం లేదు అంటే, అయ్యా, రామరామ దేవున్ని చూసినట్లే చూస్తున్నాను అని అన్నాడంట. ఆ ఊరిలో పెద్ద మనుషులు వచ్చి దేముడి మాదిరిగా చూస్తుంటే ఎందుకు బాధ, నీకేమయింది అని అడిగితే, అయన అన్నాడట. అక్కడే ఉంది పంచాయతీ, బువ్వ ముందు పెట్టి, తీసుకుపోతున్నాడు కానీ నాకు మాత్రం పెట్టడం లేదు అని ఆవేదన చెందాడు. ఆ రకంగా ఉంది. భూసంస్కరణలు ఖచ్చితంగా అమలుజరపడానికి పూనుకోవాలని, అందులోనే మీకు క్షేమం ఉందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

2.00 మ.

ఛైర్మన్:– సభ సాయంత్రం గం. 4.30 వరకూ వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి సాయంత్రం గం. 4.30 లకు సమావేశం అగుటకు గాను మధ్యాహ్నం 2.01 మీమిషానికి వాయిదా పడింది).

సభా కార్యక్రమము

(సభ తిరిగి, సాయంత్రం 4;30 గంటలకు సమావేశమైనది)

(శ్రీ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

సభా కార్యక్రమము

శ్రీ డి; రాజగోపాల్:– సర్, సిన్న వ్యవసాయ డిమాండ్ పూర్తి కాలేదు; ఇప్పుడు టెకప్ చేయండి;

శ్రీ కె· సుబ్బరాజు:– టీరో అవర్ తీసుకోండి సర్·

(అంతరాయము)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పుడు ఇరిగేషన్ డిమాండ్ ఉంది· దానిపై మాట్లాడితే మాట్లాడండి· లేకపోతే అడ్జర్న్ చేయమంటే చెప్తాను· మీ ఇష్టం· టీరో అవర్ లేదు· ఇక ఇదే పనా?

శ్రీ కె· సుబ్బరాజు:– మా అభిప్రాయము చెప్పనివ్వండి సార్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో, నో· ఇది ఈవెనింగ్ సెషన్· మార్నింగ్ సెషన్ కాదు· రోజు ఇలా అయితే మీతో కాదండి· రోజా ఇబ్బంది పడనుంటే కాదు ''బుర్రాజాగారు నిన్నటి లాగ ఏ విధి పాస్ అవ్వదీ డిమాండ్స్· నాగేశ్వరరావుగారు చెప్పండి· డిమాండ్స్ పాస్ చేస్కారా· రోజు పొద్దుటినుంచి సాయంత్రం వరకు టీరో అవరెలా?

శ్రీ కె· సుబ్బరాజు:– మా అభిప్రాయం చెప్పనివ్వండి సార్· నిన్న వ్యవసాయ డిమాండ్ పాస్ కాలేదు·

(అంతరాయము)

శ్రీ డి· రాజగోపాల్:– టెక్నికల్‌గా నిన్న వ్యవసాయ డిమాండ్ పాస్ కాలేదు సర్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏ అభిప్రాయమైనా రికార్డులలోకి పోవు· మీరు ఇరిగేషన్ పైన మాట్లాడతారా, లేదా మినిస్టర్‌గారికి ఇవ్వమంటారా? రోజు ఇదే అలవాటై పోయింది· ఇంకేమీ లేదు· నాగేశ్వరరావుగారు డిమాండ్స్ పాస్ చేయమంటే చేస్తాము· ఈ రకంగా అయితే ఇబ్బంది అవుతోంది మాకు కూడ· మీకు వెంకటరెడ్డిగారు మీరు మాట్లాడండి·

శ్రీ సిపాషీ· రాదిరెడ్డి:– డిమాండ్స్ పాస్ కాలేదండి· మా అభిప్రాయం వినండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను ఎవరికీ అవకాశం ఇవ్వము· ఎంతమంది ఉంటే అంత మంది అభిప్రాయాలు చెప్పాలంటే ఎక్కడవుతుంది? నేము డిమాండ్స్ వదిలాము· యు గో త్రూ రికార్డ్స్, మీరు కొత్తగా వచ్చారు· మీకు తెలియకపోతే వెంకటరెడ్డిగారిని అడగండి· ఇవ్వాళ కొత్త కాదు· 4 సంవత్సరాలనుంచి ఉన్నారు· మీకు తెలియకపోతే తెలుసుకోండి· నిన్నటి విషయం మీరు నో డిస్కషన్· మీరు మాట్లాడితే మాట్లాడండి· లేకపోతే లేదు· ఈ డిమాండ్స్ కూడ పాస్ చేస్తాము·

(అంతరాయం)

శ్రీ డి· రాజగోపాల్:– డిమాండ్స్ మూవ్ చేయలేదు సర్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– డిమాండ్స్ వేరు. బిల్స్ వేరు. ఇవి బిల్సా? మూవ్ చేయడానికి.

శ్రీ డి. రాజగోపాల్:– కట్ మోషన్స్ అడగాలి కదా సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కట్ మోషన్స్ మూవ్ చేశారు. 1 టు 125 మూవ్ చేశారు. పాస్ అయ్యాయని చెప్పాను.

శ్రీ సిపెవ్. రాజిరెడ్డి:– రూల్స్ కాపాడండి సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు మరీ ఎక్కువయ్యారు ఈ మధ్య. మీరు మాకు రూల్స్ చెప్పనవసరం లేదు. నాకు తెలుసు.

శ్రీ కె. సుబ్బరాజు:– ఒక్క మంత్రిగారు కూడా మా పద్దులు అనుమతించమని అడగలేదు సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– యు గో త్రూ రికార్డ్స్ అని చెప్పాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:– మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోతే ఎలా సర్?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు తెలియకుంటే వెంకటరెడ్డిగారిని, వితల్‌రెడ్డిగారిని అడిగి తెలుసుకోండి. సీనియర్స్ ఉన్నారు. బిల్స్ కాదు మూవ్ చేయడానికి ఒకసారి బిజినెస్ అయిపోయిన దాని గురించి మళ్లీ దానిపైన అభిప్రాయాలు లేవు. సిన్నటి డిమాండ్స్ అల్‌రెడీ పాస్ అయ్యాయి. వెంకటరెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– వన్ సెకండ్ సర్. పాయింటాఫ్ సబ్మిషన్. ఐ యామ్ నాట్ డిస్‌ప్యూటింగ్, వాట్ యు ఆర్ సేయింగ్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో. స్పాష్ ది మ్యాక్. కానివ్వండి మిసిస్టర్‌గారు.

(అంతరాయం)

వెను చూడకుండా చెబుతున్నాను. సిన్న 1 టు 125 కట్‌మోషన్స్ వారు విత్‌డ్రా చేసుకోమన్నారు. మిసిస్టర్‌గారు అడిగారు. రికార్డులు చూడండి.

శ్రీ కె. సుబ్బరాజు:– మమ్మల్ని అడగకుండా ఎలా పాస్ చేసుకుంటారు?

శ్రీ సిపెవ్. రాజిరెడ్డి:– వోవే ఇప్పుడు అడగమనండి. మాకు అభ్యంతరం లేదు, పాస్ చేయడానికి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అల్‌రెడీ డిమాండ్స్ పాస్ అయ్యాయి· నిన్నటి టికెనెస్ ఈరోజు ఉండదు· ఇదెక్కడి అలవాటు? నాగేశ్వరరావుగారు మీ డిమాండ్స్ పాస్ చేద్దామా? ఇంకేమి చేస్తాము? యు గో త్రూ రికార్డ్స్ అంటున్నాను కదా? నేను ఆల్ డిమాండ్స్ పెరివాను· చూసుకోండి· తెలియకుండా ఎలా మాట్లాడతారు? కట్‌మోషన్స్ కూడా అగ్రికల్చర్ మినిస్టర్‌గారు మూవ్ చేశారు· వెంకటరెడ్డిగారు మాట్లాడండి·

1999-2000 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం· XLV – విజ్ఞానశాస్త్రం, సాంకేతిక రంగాలు, పర్యావరణం
అభ్యర్థన నెం· XXXVII – నీటిపారుదల
అభ్యర్థన నెం· XXXVIII – దీన్నుతరహా నీటి పారుదల
అభ్యర్థన నెం· XXXIX – విద్యుచ్ఛక్తి అభివృద్ధి

*శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, ప్రధానమైన పథకాల మీద ఈరోజు చర్చ జరుపుతున్నాము· మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ అండ్ పవర్· రాష్ట్రానికి సంబంధించినంతవరకు ప్రధానమైన భూమికలు నిర్వహించేది రాష్ట్రాభివృద్ధి కాని, సంపద కాని పెరగాలంటే ఈ రెండు సెక్టార్స్‌లో సక్రమమైన పద్ధతిలో అభివృద్ధి జరగికపోతే ఈ రాష్ట్రం అభివృద్ధి కాలేదన్న విషయం నిర్వివాదాంశం· మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్ ఈనాడు రూ· 2520 కోట్ల 87 లక్షల, 79 వేలు డిమాండ్ నెం· 37 క్రింద మనం అడుగుతున్నాము· మీకు అందరికీ తెలుసు· ఈ రాష్ట్రంలో టోటల్ కల్టివేటెడ్ ల్యాండ్ 430 లక్షల హెక్టార్లు ఉంది· 290 లక్షల ఎకరాలను మనం కల్టివేట్ చేస్తున్నాము· దానిలో ఒక లక్షా ఇరవై రెండు ఎకరాలను ఇరిగేషన్ గురించి మనం కల్టివేట్ చేస్తున్నాము· 4·40 సా· కల్టివేట్ చేస్తున్నాము· బ్యాలెన్స్ ల్యాండ్‌ను మనం రెయిన్ ఫెడ్ క్రింద కల్టివేట్ చేస్తున్నాము, 1999-2000 సంవత్సరానికి మనం ఇరిగేషన్ డిమాండ్ మీద చర్చిస్తున్నాము· 1995, 1996, 1997 సంవత్సరాలలో కూడా సేమ్ ఫిగర్స్ వున్నాయి· కావాలంటే ఫిగర్స్ రిఫర్ చేయండి· టోటల్ 290 లక్షల ఎకరాల్లో 1·1 లక్ష ఎకరాల అయకట్టు పాగులో వున్నట్టు 1996-97 ఇరిగేషన్ డిమాండ్‌లో వెప్పడం జరిగిందని విషయం తమ దృష్టికి తేసుకువస్తున్నాము· ఇది రాయడంలో తప్పో, రికార్డు తప్పుగా వుందో వెరిఫై చేయవలసిందిగా కోరుతున్నాను· ఈ రాష్ట్రంలో ఇరిగేషన్ పొటెన్షియల్‌కు సంబంధించి 217 లక్షల ఎకరాలుసాగుచేయడానికి అనకూలం చేయడానికి మనమేమేస్తున్నాము· ఇప్పటివరకు రాష్ట్రంలో క్రియేట్ చేయబడిన ఇరిగేషన్ పొటెన్షియల్ 1 కోటి 26 లక్షల 41 వేల 490 ఎకరాలు· డిసెండబుల్ షేర్ ఆఫ్ రివర్ వాటర్ విషయం మనవిచేస్తాము· చుట్టూ గోదావరి, కృష్ణా, పెన్నా, ఈ మూడు ముఖ్యమైన రివర్స్ వున్నాయి· బచావత్ అవార్డు ప్రకారం రాష్ట్రం షేర్ గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది· గోదావరి జిల్లాలో

*An asterisk mark indicates confirmation of speech by the Hon'ble Member.

మనకు 1480 టి.ఎం.సి వాటర్ వాడుకునే అవకాశం ఉంది. కృష్ణా రివర్ ద్వారా 811 టి.ఎం.సి. వాటర్ వాడుకునే అవకాశం ఉంది. పెన్నా రివర్‌కు సంబంధించి 98 టి.ఎం.సి. వాటర్ వాడుకునే అవకాశం వుండటే విషయం తమద్వారా మనవిచేస్తున్నాను. కృష్ణా డెల్టా విషయం మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. మనం ఈనాడు వాడుకుంటున్నటువంటి వాటర్‌కు సంబంధించి గోదావరి క్రింద లెక్క చూసినట్లయితే 799 టి.ఎం.సి. మాత్రమే పాత తగకట్టు ద్వారా -- కాటన్ దొర కట్టిన ఆనకట్ట – వాడుకుంటున్నామనే విషయం జ్ఞాపకం చేస్తున్నాను. ఇంకా గోదావరి నదిలో 741 టి.ఎం.సి. ఎవైలబిలిటీ వుంటుంది. దీన్ని ఏవిధంగా యుటిలైజ్ చేయగలం అనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన రాష్ట్రం వాటాకి పరిగా ఉపయోగించలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి స్టేజ్ – వన్ వరకు ఉపయోగించుకోగలిగాము. శ్రీరాంసాగర్ స్టేజ్ – టు, ఫ్లడ్ ఫ్లో కెనాల్ క్రింద ఎంత వాటర్ ఎలాట్ అయిందో, ఆ నీటిని సక్రమంగా ఉపయోగించుకున్నామో గతంలో ఆ వివరాలకు కూడా వస్తాను. తెలంగాణా ప్రాంతంలో గోదావరి వాటర్స్ సక్రమంగా ఉపయోగపడడం లేదనీ, దుర్భిక్ష ప్రాంతమైన తెలంగాణాకు ఉపయోగపడవలసిన భూమి తెలంగాణా ప్రజల్లో ఉంది. గోదావరి వాటర్స్‌ను తెలంగాణాలో ఏ విధంగా యుటిలైజ్ చేయబోతున్నారు? దీనికి సంబంధించి బి.జె.పి. వారు, కాంగ్రెస్ వారు, తెలుగుదేశం వారు. తెలంగాణా ప్రాంత ప్రజానీకం యాజిటేట్ చేస్తున్నారు. గోదావరి నదీ జలాలను సక్రమంగా వినియోగించుకొని, దుర్భిక్ష ప్రాంతమైన తెలంగాణాను సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో, ఒక సమగ్ర ప్రణాళికను తయారుచేసి, ఆంధ్ర రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతోందనే అపోహను తొలగించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద వుందనేది నిర్వివాదాంశం. గోదావరికి సంబంధించి మరొక విషయం చూపవిచేస్తాను. పోలవరం ప్రాజెక్టు ఉంది. గోదావరి నదికి ఏడు ఉపనదులున్నట్లు చిన్నప్పుడు చదువుకున్నాను. ప్రాణహిత, పెన్‌గంగ, వరద, ఇంద్రావతి, శబరి, మంజీరా మొదలైన ఏడు ఉపనదులు వున్నాయి. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించినంతవరకు 340 టి.ఎం.సి. వాటర్ వాడుకునే అవకాశం ఉంది. ఇచ్చంపల్లి ప్రాజెక్టు ద్వారా 145 టి.ఎం.సి. వాడుకునే అవకాశం ఉంది. ఎల్లంపల్లి బ్యారేజ్ ద్వారా 26.6 టి.ఎం.సి., పెనుగంగ ద్వారా 11.5 టి.ఎం.సి. ప్రాణహిత ద్వారా 12 టి.ఎం.సి., లోయర్ సీలేరు ద్వారా 10 టి.ఎం.సి., మీడియం ఇరిగేషన్ స్కీమ్సుకు మొత్తం 55 టి.ఎం.సి. కావాలంటున్నారు. ఈయొక్క గోదావరి వాటర్స్‌ను ఏవిధంగా ఉపయోగించబోతున్నారో, శాసన సభా సమావేశాల లోపల ఒక మీటింగ్‌ను ఏర్పాటు చేసి నిర్ణయిస్తే బాగుంటుంది. దీనికి సంబంధించి 11 మంది సభ్యులతో కేబినెట్ సబ్ కమిటీ కూడా ఉంది. వివిధ రాజకీయ పక్షాల వారిని కూడా పిలుస్తున్నారు. ఒక సమగ్ర ప్రణాళికను తయారుచేసి గోదావరి నదీ జలాలను తెలంగాణా ప్రాంతానికి ఎట్లా యుటిలైజ్ చేయాలో చెబుతూ శాసనసభ ముందు సమగ్ర వివేదికను పెట్టవలసిన అవసరం ఉంది. గోదావరి నదీ జలాల వినియోగం మన రాష్ట్ర శ్రేయస్సుకు ఎంతో ముఖ్యమనే విషయం మనవిచేస్తున్నాను. గోదావరి వాటర్స్‌ను డైవర్ట్ చేసి కృష్ణానదికి పంపాలనే ఆలోచన కూడా మరొకటి ఉంది. ఆ విధంగా డైవర్ట్ చేస్తే రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులు కానివ్వండి, మిగతా పెండింగ్ ప్రాజెక్టులు కానివ్వండి సక్రమంగా చేసుకోగలం అనే ఆలోచన ఉంది. గోదావరి నదీ జలాలను సక్రమంగా

ఉపయోగించుకోవలసిన అవసరం ఎంతయినా ఉందని మనవిచేస్తున్నాను. కృష్ణానదీ జలాలకు సంబంధించి మేజర్ ప్రాజెక్టు మనకు ఎప్పుడో కాటన్ దొర కట్టిన ప్రాజక్టే ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టుకున్నాము. కుడి కాలువ ద్వారా 11 లక్షల ఎకరాలు, ఎడమ కాలువ ద్వారా దాదాపు 11 లక్షల ఎకరాల ఆయకట్టు సాగుచేసుకుంటున్నాము. మన ప్రాజెక్టులకు సంబంధించి రూ. 895 కోట్లు ఖర్చయినా, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఒక మేజర్ డిఫెక్ట్ వుంది. కాల్వలు త్రవ్వారు, డ్యామ్ కట్టారు, పవర్ జెనరేట్ అవుతోంది. కానీ డ్రైనేజ్ ప్రాబ్లం వుంది. డ్రైనేజ్ ప్రాబ్లంను సాల్వ్ చేయడానికి మనం ప్రణాళిక వేయాలి. సమగ్ర ప్రణాళిక వేసి డ్రైనేజ్ సమస్యను నివారించకపోతే, చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడి ఆయకట్టు దెబ్బ తింటుందని మనవిచేస్తున్నాను. లోకలైజేషన్ ఆఫ్ ఆయకట్ చాలా తక్కువ జరిగిందనే విషయం మనవిచేస్తున్నాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి మొట్టమొదట ఐ.డి. ఇచ్చి, తరువాత వెట్‌కు ఇచ్చే వారు నీరు. కానీ సీపేజీ వల్ల ఐ.డి. పొలాలు పండే పరిస్థితి లేనప్పుడు, వారు కూడా ఆ పొలాలను వెట్ క్రిందకు తప్పనిసరిగా మార్చవలసిన పరిస్థితి వచ్చేది. అందువల్ల టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు అందని పరిస్థితి ఉంది. డ్రైనేజ్ ప్రాబ్లం కూడా సాల్వ్ కావలసి ఉంది. ఇప్పటివరకు రూ. 1080 కోట్లు అయిందని అంటున్నారు. టెమ్ బౌండ్ ప్రోగ్రామ్‌ను పెట్టి నాగార్జునసాగర్ సమస్యలను మీరు సరి చేయవలసిన అవసరం ఉంది. గుంటూరు, ప్రకాశం జిల్లాలలో టెయిల్ ఎండ్ ప్రాంతాలు ఎక్కువగా వున్నాయి. అయిుక్క టెయిల్ ఎండ్ ప్రాంతాలకు డ్రెవర్షన్ స్కీమ్ను, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ను పెట్టారు. అందులో కొన్ని కంప్లీట్ కాగా, మరికొన్ని కంప్లీట్ కాలేదు. వివిధ స్టేజెస్‌లో వున్నాయి. కనుక సమగ్ర ప్రణాళికను తయారుచేసి, టెమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టి నాగార్జునసాగర్ ఆయకట్టును డెవలప్ చేయడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను.

అల్‌మట్టి డ్యాంకు సంబంధించి శాసనసభలో కూడా మనం అనేక సందర్భములలో చర్చించుకున్నాము. అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఏకగ్రీవంగా తీర్మానాలు కూడా పాస్ చేశాయి. మనం సాధించింది ఏమిటండీ? వాళ్లు పాపం డ్యాం కట్టుకున్నారు. క్రస్ట్ గేట్స్ కూడా కట్టుకున్నారు. ఇదే శాసనసభలో 1996 లో తీర్మానం చర్చకు వచ్చినప్పుడు నేను మాట్లాడాను. దీనికి ఒకటే మార్గం. మనం సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తీసుకురాకపోతే ఈ అల్‌మట్టి డ్యాం కడతారు. ఆంధ్రప్రదేశ్ లోయర్ ప్రాంతాలలోని ప్రజల యింటరెస్ట్స్ను దెబ్బ తింటాయి' అని ఆనాడు చెబితే, మీరు కొంచెం ఆలస్యం చేశారు. నేను వేరే ఉద్దేశ్యంతో చెప్పడం లేదు. మనం అప్పుడే గనుక సుప్రీంకోర్టుకు పోయివుంటే బాగుండేది. కొంచెం ఆలస్యం అయింది. డ్యాం అపమని ఇచ్చారు సుప్రీంకోర్టు వారు. దీనికి సంబంధించి ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించలేదనే విషయం మనవిచేస్తున్నాను. దూరదృష్టితో ఆలోచించి వుంటే ఈనష్టం జరిగి వుండేది కాదు. ఇప్పటికైనా సరే మనం నెగోషియేట్ చేయాలి. కేంద్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోవాలి. కొంతమంది శాసనసభలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్యాయం జరిగింది అంటూ మాట్లాడతారు.

ఆ ప్రభుత్వంలో జరిగిందా, ఈ ప్రభుత్వంలో జరిగిందా అనే క్వంట్రిబ్యూషన్స్‌కి నేను పోదలచుకోలేదు· క్రిస్ప్ గేట్స్ నిర్మాణానికి సంబంధించినంతవరకు 1996 జూలై, 4వ తేదీనాడు, గౌడగారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు క్రిస్ప్ గేట్స్ నిర్మాణానికి క్లియరెన్సు ఇచ్చారు· ఆ విషయం మనం మర్చిపోకూడదు అని మనవిచేస్తున్నాను· అందువల్లనే మనకు తీరని అన్యాయం జరిగిందనే విషయం కూడా మనవిచేస్తున్నాను· ఆల్‌మట్టి నిర్మాణం జరుగుతూ వుంటే, క్రిస్ప్ గేట్స్ నిర్మించుకుంటూ వుంటే మన ఆఫీసర్స్ నిద్రపోయారనే విషయం మనవి చేస్తున్నాను· 1996 డిసెంబర్ 5 నాడు 304 నిబంధన క్రింద శాసనసభలో డిస్కస్ చేశాము· ఆఫీసర్స్ వ్రాసి ఇచ్చిందే మంత్రులు చదువుతారు· నేను వారిని తప్పుపట్టడం లేదు· అప్పటివరకు ప్రభుత్వం నిద్రపోయింది· ఆఫీసర్స్ నిద్రపోయారు· అందువల్లనే నష్టపోయామని చెప్పకతప్పదు· నేను క్విబ్లిస్నెస్ చేయడం లేదు· వాస్తవాలు మనవిచేస్తున్నాను· ఈ వాస్తవాలను గమనించకుండా మనం కొంతవరకు దెబ్బతిన్నామనే విషయం గుర్తుపెట్టుకోవాలి· అది కోర్టులో పెండింగ్‌లో వుంది· వారు వాటర్ వాడుకుంటున్నారు· తుంగభద్రకు, కృష్ణకు వచ్చే వాటర్ విషయంలో మనం అవస్థలు పడుతున్నామనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను· ఆల్‌మట్టి డ్యాం విషయంలో యిప్పటికైనా మన ప్రభుత్వ విధానం ఏమిటి? దీనికి సంబంధించి ఏమి చేయబోతున్నారనేది స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది·

4·50 సా·

ఇరిగేషన్‌కు సంబంధించినంతవరకు ఫిగర్స్ కోట్ చేయవలసిన అవసరం ఉంది· ఇరిగేషన్‌కు ఈ ప్రభుత్వం ఏవిధంగా చిన్నచూపు చూస్తోందో మరొకసారి ఎనలైజ్ చేసి చెబుతాను· వేరే విధంగా అర్థం చేసుకోరని అనుకుంటాను· ఆ ప్రభుత్వం ఏమి చేసింది, ఈ ప్రభుత్వం ఏమి చేసిందనే కంపేరిజన్ చాలా సందర్భాలలో వస్తూ ఉంది· అందువల్ల ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను, క్విబ్లిసిజం కాదు· తెలుగుదేశం ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అని కాకుండా సంవత్సరాల వారీగా చెబుతాను· 1983–84 లో బడ్జెట్ ప్రొవిజన్ రూ· 237 కోట్లు కాగా రూ· 172 కోట్లు ఖర్చుచేశారు· 1984–85 సంవత్సరంలో రూ· 280 కోట్ల 83 లక్షలు బడ్జెట్ ప్రొవిజన్ కాగా రూ· 235 కోట్లు ఖర్చుచేశారు· 1985 మొదలు 1990 వరకు ఏడు సంవత్సరాలు వున్న ప్రభుత్వం టోటల్‌గా రూ· 1434 కోట్ల 69 లక్షల 40 వేల రూపాయలు – 1985 నుండి 1990 వరకు – ఖర్చుచేసిందనే విషయం మనవిచేస్తున్నాను· టోటల్‌గా ఏడు సంవత్సరాల్లో ఖర్చు పెట్టింది మనవిచేస్తున్నాను· ఏవరేజ్ చూస్తే 263 కోట్ల 12 లక్షల 75 వేలు మాత్రమే పర్ యియర్ ఖర్చుచేసిన విషయం తమ దృష్టికి తెస్తున్నాను· అధ్యక్షా, 1990–91 సంవత్సరంలో మేము బడ్జెట్‌లో కేటాయించింది రూ· 314 కోట్ల 35 లక్షల 23 వేలు కాగా ఖర్చు చేసింది రూ· 361 కోట్ల 75 లక్షల 91 వేలు· 1991–92 సంవత్సరంలో రూ· 385 కోట్ల 81 లక్షల 8 వేలు బడ్జెట్ కేటాయింపు కాగా రూ· 383 కోట్ల 99 లక్షల 41 వేలు చేశాము· 1992–93 లో రూ· 453 కోట్ల 20 లక్షల 43 వేల్లు బడ్జెట్ కేటాయింపు కాగా రూ· 539 కోట్ల 72 లక్షలు ఖర్చుచేశాము· 1993–94 బడ్జెట్‌లో రూ· 537 కోట్ల 2 లక్షల 7 వేలు బడ్జెట్ కేటాయింపు కాగా రూ· 827 కోట్ల 5 లక్షల 95 వేలు ఖర్చుచేశాము· 1994–95 లో లాస్ట్‌లో మీరు వచ్చారు· రూ· 535 కోట్ల 33 లక్షల 66 వేలు బడ్జెట్ కేటాయింపు కాగా

రూ. 762 కోట్ల 28 లక్షల 48 రూపాయలు ఖర్చుచేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఫిగర్స్ చెప్పినందున రీబటేట్ చేయడంకోసం నేను కూడా ఫిగర్స్ అన్నీ కలెక్ట్ చేశాను. అధ్యక్షా, నేను మనవిచేస్తున్నాను. 5 సంవత్సరాల కాలంలో రూ. 2874 కోట్ల 86 లక్షల 39 వేలు ఐదు సంవత్సరాల కాలంలో అంటే 1990-95 సంవత్సరాల మధ్య ఖర్చు పెట్టిన విషయం మనవిచేస్తున్నాను. యావరేజ్‌న పర్ యియర్ రూ. 574 కోట్ల 97 లక్షల 24 వేలు ఇరిగేషన్ పద్దు క్రింద ఖర్చు చేశామనే విషయం తమ దృష్టికి తేసుకువస్తున్నాము. ఏడు సంవత్సరాల యావరేజ్ చెప్పాను, ఐదు సంవత్సరాల యావరేజ్ చెప్పాను. 1995-96 ఫిగర్స్ కూడా చెబుతాను. 1995-96 బడ్జెట్‌లో రూ. 1240 కోట్ల పెట్టడం జరిగింది. 1995-96 ప్లాన్ ఔట్ లే రూ. 1240 కోట్ల 6 లక్షలు. బడ్జెట్ ప్రొవిజన్ రూ. 1196 కోట్లు. ఖర్చుచేసింది మాత్రం రూ. 652 కోట్ల 49 లక్షల 54 వేలు. 1996-97 లో రూ. 742 కోట్ల 6 లక్షలు ప్లాన్ ఓట్ లే చూపించారు. బడ్జెట్‌లో రూ. 809 కోట్ల 64 లక్షలు చూపించారు. ఖర్చు చేసింది రూ. 689 కోట్ల 51 లక్షలు మాత్రమేనని మనవి చేస్తున్నాను. 1997-98 లో రూ. 855 కోట్లు ప్లాన్ ఔట్‌లే చూపించారు. బడ్జెట్‌లో రూ. 810 కోట్లు చూపించి రూ. 796 కోట్ల 25 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు 1998-99 లో ఎక్స్‌పెండిచర్ చూపించలేదు. కాని ఒకటి మాత్రం మనవిచేస్తున్నాను. 1998-99 లో బడ్జెట్‌లో రూ. 1013 కోట్లు చూపించగా యింకా ఖర్చుకు సంబంధించి పెర్‌ఫార్మెన్స్ ఫిగర్స్ రాలేదు ఈ సంవత్సరం రూ. 1300 కోట్లు బడ్జెట్‌లో చూపించిన విషయం మనవిచేస్తున్నాను. గవర్నమెంట్ ఈజ్ ది కంటిన్యూయస్ ప్రాసెస్ కంపేరిజన్ వచ్చింది కనుక ఏ ప్రభుత్వం ఎలా చేసిందనేది ఫిగర్స్ చెప్పాను. రాష్ట్రాభివృద్ధికి చాలా ముఖ్యమైన ఇరిగేషన్ అండ్ పవర్ విషయంలో ఈ ప్రభుత్వం ఏవిధంగా నెగ్లెక్ట్ చేసిందో, ఏ విధంగా యింటరెస్ట్ చూపలేదో చెప్పడానికి మాత్రమే ఈ విషయాలన్నీ చెప్పవలసి వచ్చింది. 1983 నుండి 1989 వరకు తెలుగుదేశం అధికారంలో వున్నప్పుడు పవర్ సెక్టార్, ఇరిగేషన్ సెక్టార్లలో కంపేరిటివ్‌గా చూస్తే పర్సెంటేజ్ టు ప్లాన్ ఔట్ లే చాలా తక్కువగా వుంది. చాలా నెగ్లెక్ట్ చేశారు పవర్ విషయంలో, ఇరిగేషన్ విషయంలో చాలా వెనుకబడి పోయామనే విషయం మనవిచేస్తున్నాను ఇంకొక విషయం కూడా మనవిచేయవలసి వుంది.

పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో క్లియరెన్సుకు సంబంధించి మనం ఒక తీర్మానం పాస్ చేశాము. అనాడు ప్రధానమంత్రిగా గౌరవనీయులు పి వి. నరసింహారావుగారు వున్నారు. ఇరిగేషన్ మంత్రిగా రంగయ్య నాయుడుగారు, సెక్రటరీగా ఎం.ఎస్.ఎన్. రెడ్డి వున్నారనే విషయం శాసనసభలో ముఖ్యమంత్రి చెబితే విన్నాము. అరోజు కూడా డిస్కషన్ నడిచింది. కృష్ణా డెల్టా మోడ్రనైజేషన్ కానీయండి, పులిచింతల ప్రాజెక్టు కానీయండి, భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కానీయండి, ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్-టు కానీయండి, ఫ్లడ్ ఫ్లో కెనాల్ కానీయండి, వీటన్నింటి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుండి సహకరించడం లేదని అనాడు వారన్నారు. శాంక్షన్ చేయడం జరిగిందని మేమంటే, 'ఎవరు నమ్ముతారు మీరు చెప్పేవి' అని అనాడు ముఖ్యమంత్రి అన్నారు. డిస్కషన్ జరిగింది కాబట్టి చెబుతున్నాను. 3.4.96 తేదీన ఈ ఐదు ప్రాజెక్టులను క్లియరెన్స్ యిచ్చారనే విషయం తమ ద్వారా జ్ఞాపకం చేస్తున్నాను. క్లియరెన్సు వచ్చిన తరువాత ఈ ప్రాజెక్టులకు సంబంధించి

ఎంత ఖర్చు చేశారని అడుగుతున్నాను· కృష్ణా డెల్టా మోడర్నైజేషన్ క్రింద, వెస్టర్న్ డెల్టా మోడర్నైజేషన్ స్కీమ్ క్రింద, రూ· 25 లక్షలు 1998–99 బడ్జెట్‌లో పెట్టారు· 1999–2000 బడ్జెట్‌లో రూ· 30 లక్షలు పెట్టారు· ఎంత ఖర్చుచేశారో తెలియదు· అధికారంలో కాంగ్రెస్ వాళ్ళే వున్నారు కనుక – కేంద్రంలో పెండింగ్ ప్రాజెక్టులకు క్లియరెన్సు యివ్వలేదని చెప్పిన ఈ ప్రభుత్వం క్లియరెన్స్ వచ్చాక ఎంత ఎలకేట్ చేసిందనేది కూడా చెబుతాను· 1998–99 సంవత్సరంలో రూ· 25 లక్షలు, 1999–2000 సంవత్సరంలో రూ· 30 లక్షలు మాత్రమే ఎలకేట్ చేసిన విషయం మనవిచేస్తున్నాను· స్టెబిలైజేషన్ ఆఫ్ కృష్ణా డెల్టా ఆయకట్టు, పులిచింతల ప్రాజెక్టు విషయంలో క్లియరెన్సు వచ్చిన తరువాత

5·00 | 1998 లో రూ· 4 కోట్లు పెట్టారు· ఖర్చు పెట్టింది అనే విషయానికి వస్తే ఏమీ సా· | ఖర్చుకాలేదు ఈ సంవత్సరానికి 4·50 కోట్ల రూపాయలు ఇదీ పులిచింతల ప్రాజెక్టుకు సంబంధించిన సమాచారం· కృష్ణా డెల్టా క్రింద 10 లక్షల 50 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని ఎన్నో సంవత్సరాల క్రింద ఫిర్యాదుచేస్తే, మీరు ఎలాట్‌మెంట్ ఎంత ఇచ్చారు అని మనవిచేస్తున్నాను·

తరువాత భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఉంది· దీనికి 1998–99 సంవత్సరానికి 8 కోట్ల రూపాయలు ఇచ్చారు· ఎంత ఖర్చు పెట్టారో తెలియదు· పర్‌ఫార్మెన్స్‌కు సంబంధించి ఇంకా రాలేదు· ఎస్·ఆర్·ఎస్·పి· – సెకండ్ స్టేజ్‌కు సంబంధించి, 284 కి·మీ· మొదలుకొని, 347 కి·మీ· వరకు అప్ టు మూసీ రివర్ వరకు, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో మొత్తం 1·78 లక్షల హెక్టార్లను ఇరిగేట్ చేయాలని ఆలోచనగా పెట్టుకోవడం జరిగింది· 1996 పార్లమెంట్ ఎన్నికల ముందు దీనికి శంఖుస్థాపన చేశారు· ఏమి సాధించారు అని అడుగుతున్నాను· 1999–2000 సంవత్సరంలో 20 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టారు· పోయిన సంవత్సరం అసలు బడ్జెట్ అలోకేషన్ లేదు· అందువల్ల నేను మనవిచేస్తున్నాను – తెలంగాణా ప్రాంతానికి ఇరిగేన్ సౌకర్యం కల్పించాలనుకొన్నప్పటికీ, అలోకేషన్ విషయం ఆలోచిస్తే చాలా తక్కువగా ఉంది· 17·7·1996 న అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు· మొత్తం ప్రాజెక్టు కాస్ట్ 697 కోట్ల 70 లక్షల రూపాయలు· అధ్యక్షా, రెండవ ఫేజ్‌లో ఎక్స్‌టెన్షన్ ఆఫ్ సరస్వతీ కెనాల్ ఉంది· ఫస్ట్ రీచ్ 77 కి·మీ· మొదలుకొని 144 కి·మీ· వరకు 0·3 లక్షల హెక్టార్స్‌ను ఇరిగేట్ చేయడానికి అవకాశం ఉంది· అదే విధంగా ఆదిలాబాద్ జిల్లాలో కడెం కెనాల్ ఆయకట్టు 0·27 లక్షల హెక్టార్స్ ఉంది· అందుకనీ మనవిచేస్తున్నాను – తెలంగాణా ప్రాంత ప్రజలకు అన్యాయం జరగకుండా చూడవలసిన బాధ్యత ఉంది· ఈ ఎస్·ఆర్·ఎస్·పి· స్టేజ్–II కి ఫౌండేషన్ వేయడం జరిగింది· దీనిని త్వరగా పూర్తిచేయడానికి సర్చార్జి ఫండ్స్ అలాట్ చేయాలని తమ దృష్టికి తీసుకొని వస్తున్నాను· ఏ క్లియరెన్స్ రాలేదని చెప్పి మనం అసెంబ్లీలో ఉపన్యాసాలు చేసి, తీర్మానాలు పాస్ చేశామో, దానికి తగిన విధంగా, తగిన పద్ధతుల్లో న్యాయం జరగ లేదనే మాట ఒకసారి మీకు మనవిచేస్తున్నాను·

తరువాత అధ్యక్షా, వెలిగొండ ప్రాజెక్టు విషయానికి వస్తే, 1994 లో బాగా ఇన్వెస్టిగేట్ చేసి, 975 కోట్ల 96 లక్షల రూపాయలతో ప్రాజెక్టు రిపోర్టు తయారుచేశారు·

అయితే కందుకూరు, కనిగిరి వరకు కాలువలను ఎక్స్‌టెండ్ చేయాలనే ఉద్దేశ్యంతో మళ్లీ దానిని రివైజ్ చేశారు. దీనికి 1400 కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసి ఉందనే మాట మనవిచేస్తున్నాను. ఇది సర్‌ప్లస్ వాటర్, అస్యూర్డ్ వాటర్ కాదు. 1996 పార్లమెంట్ ఎన్నికల ముందు దీనికి ఫౌండేషన్ వేసినారు. 1995-96 బడ్జెట్‌లో దీనికి 25 కోట్ల రూపాయలు అన్నారు. 1996-97 లో 25 కోట్ల రూపాయలు, 1997-98 లో 10 కోట్ల రూపాయలు అన్నారు. 1998-99 లో 10 కోట్ల రూపాయలు అన్నారు. ఏమీటయ్యా మిగిలింది అనుకొంటే, నేను అంటున్నారు, గౌరవ ముఖ్యమంత్రిగారు 48 లక్షల రూపాయల ఖర్చుతో ఆవిష్కరించిన శిలాఫలకం మాత్రమే మిగిలింది. 1998 పార్లమెంట్ ఎన్నికల ముందు అడిగాం – అయ్యా నువ్వు ఫౌండేషన్ వేశావు, మా పరిస్థితి ఏమిటి, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలి అని అడిగినప్పుడు, గొట్టిపడియ, సుంకేశుల పేరుతో 137 కోట్ల రూపాయలకు పెరుగునే ఫీజిబిలిటీ అధ్యయనకు సెంక్షన్ ఇచ్చారు. ఫారెస్ట్ క్లియరెన్స్ లేదు, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ లేదు. వారు భవిష్యత్తుగా చెప్పారు. అక్కడ ఫ్లడ్ ఫ్లో ప్రాజెక్ట్ ఉంది ఇవ్వడానికి వీల్లేదని. అసలు ప్రధాన భూమికి ఇవ్వవలసిన నీటికి క్లియరెన్స్ లేకుండా, మధ్యలో రిజర్వాయర్లు కట్టి దానికి 137 కోట్ల రూపాయలు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి, ఈ బడ్జెట్‌లో 10 కోట్ల రూపాయలు ఇస్తే ఏమనుకోవాలి అధ్యక్షా: నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండి, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు నిజంగా నీళ్లు ఇవ్వాలనే సదుద్దేశ్యంతోనే చేశారా ఇదీ లేకపోతే ఆ ప్రాంత ప్రజానీకం కళ్ల నీళ్లు తుడవడానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారా?

గాలేరు-నగరికి సంబంధించి నేను మనవిచేస్తున్నాను – ఎంత ఖర్చు అవుతుందో నేను మీకు చెప్పవలసిన అవసరమే లేదు. మీకు తెలిసిన విషయమే. 1992-93 ఎస్టిమేట్స్ ప్రకారం-నగరి ప్రాజెక్టు కాస్ట్ 1425 కోట్ల 55 లక్షల రూపాయలు. అయితే 1997-98 ఎస్.ఎస్.ఆర్. రేట్స్ ప్రకారం అది 2650 కోట్ల రూపాయలు అవుతుంది. ఈ ప్రాజెక్టులో భాగమైన గండికోట రిజర్వాయర్‌కు 1996 పార్లమెంట్ ఎన్నికల ముందు ఫౌండేషన్ వేశారు. కాని మీ అలాట్‌మెంట్ విషయానికి వచ్చేసరికి, 1995-96 లో 25 కోట్ల రూపాయలు – ప్రతి బడ్జెట్ ఎందుకు చెపుతున్నాను అంటే ప్రతి సంవత్సరం అలాట్‌మెంట్స్ తగ్గిపోతూ వస్తున్నాయనే మాట తమరు గమనించాలి. గాలేరు-నగరి, హంద్రీ-నీవా, వెలుగొండ ప్రాజెక్టు, పులిచింతల ప్రాజెక్టు కానివ్వండి, ఎస్.ఎల్.బి.సి. కానివ్వండి, ఎస్.ఆర్.బి.సి., ఎస్.ఆర్.ఎస్.వి. – సెకండ్ నెల్లూరు, ఫ్లడ్ ఫ్లో కెనాల్ – వీటి అన్నింటికి 1995-96 మొదలుకొని ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో మీరు చెపుతూనే ఉన్నారు, డబ్బు అలాట్‌మెంట్ ఇస్తూనే ఉన్నారు, కాని ఖర్చు విషయానికి వచ్చేసరికి, మీరు ఏదయితే చేయదలచుకొన్నారో, ఏదయితే ఖర్చు పెట్టాలనుకొన్నారో అది చేయడం లేదు. మీరు ఏదయితే ఇచ్చారో అది ఖర్చు చేయండి. అప్పుడే ప్రజానీకం మీమ్మల్ని నమ్ముతారు. ఖర్చు పెట్టే దానికి, బడ్జెట్‌లో చూపించే దానికి సంబంధం లేకపోతే, మీరు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా, ఎన్ని మాటలు చెప్పినా, టి.వి.ల ద్వారా, పత్రికల ద్వారా, రేడియాల ద్వారా చెప్పించినా, ప్రజానీకం నమ్మే స్థితిలో లేరనే విషయాన్ని గమనించండి. అంతకంటే ఎక్కువ నేను మాట్లాడదలచుకోలేదు.

హంద్రీ-నీవా సుజల స్రవంతికి సంబంధించినంతవరకు, ఇది కూడా ఫ్లడ్ ఫ్లాటరే· 40 టి·ఎం·సి·ల నీటిని వాడుకోవలసిన అవసరం ఉంది· దీని క్రింద 6 లక్షల 23 వేల ఎకరాలను కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో ఇరిగేట్ చేసే దానికి 1994 లో రిపోర్టు సబ్మిట్ చేశారు· దీనికి గాను 1478 కోట్ల 74 లక్షల రూపాయలు అవుతుం దంటున్నారు· అయితే 1995-96 లో 23 కోట్ల రూపాయలు, 1996-97 లో 20 కోట్ల రూపాయలు, 1997-98 8 కోట్ల రూపాయలు, 1999-2000 సంవత్సరంలో 20 కోట్ల రూపాయలు, ఈ విధంగా బడ్జెట్‌లో అంకెలు మాత్రం కనపడుతున్నాయి· యాక్సువల్ పర్ ఫార్మెన్స్ వచ్చేసరికి హూర్ పర్‌ఫార్మెన్స్ అనే మాట మనవిచేస్తున్నాను·

తెలుగు గంగ ప్రాజెక్టు అన్నారు· ఈ ప్రాజెక్టు క్రింద కర్నూలు జిల్లాలో 43,700 హెక్టార్లు, చిత్తూరు జిల్లాలో 21,043 హెక్టార్లు, నెల్లూరు జిల్లాలో దాదాపు 1,00,003 హెక్టార్లు – ఈ విధంగా మొత్తం 2,32,689 హెక్టార్లకు వాటర్ ఇవ్వాలనే అభిప్రాయంలో తెలుగు గంగ ప్రాజక్టును రూపొందించడం జరిగింది· దీంట్లో 15 టి·ఎం·సి·లు అస్యూర్డ్ సప్లయ్· 29 టి·ఎం·సి·లు సర్‌ప్లస్ వాటర్, 30 టి·ఎం·సి·లు ఫ్లడ్ వాటర్ అనే మాట మనవిచేస్తున్నాను· దీని ఎస్టిమేట్ 2347 కోట్ల రూపాయలు, 1997-98 ఎస్·ఎస్·ఆర్· ప్రకారం· కాని డిసెంబర్ 12 వరకు ఖర్చు పెట్టింది 1233·86 కోట్ల రూపాయలు మాత్రమే· డింక్రింగ్ వాటర్‌ను 4·9·98న రీలిజ్ చేశామంటున్నారు· నేను మనవిచేస్తున్నాను – అసలు 24వ కిలోమీటర్ కాలువ ఏదయితే క్రీర్తిశేషులు ఎం·జి· రామచంద్రన్ శంకుస్థాపన చేశారో, దానిని పూర్తి చేయలేదు· ఏదో పెన్నా నదిలో వర్షాలు పడ్డాయి కాబట్టి సిప్పు వాగు ద్వారా నీళ్లను పెన్నా నదిలోకి వదిలి, అక్కడినుండి చివరకు మద్యాస్‌కు పోయింది· ఈ విధంగా ఎన్నాళ్లు తెలుగు గంగ ప్రాజెక్టును ఎన్ని సంవత్సరాలకు పూర్తిచేస్తారు అనే మాట ఆలోచించుకొన్నట్లయితే, ఇంకా మూడు, నాలుగు సంవత్సరాలు ప్రభుత్వం నత్తనడకన నడిస్తే, ఇది నడవదు, ఇది జరగదు అనే మాట మనవి చేస్తున్నాను·

5·10 సా· అధ్యక్షా, నేను మొన్నకూడా చెప్పాను, ఎప్పుడూ చెబుతూనే ఉన్నాను· దూరదృష్టి పెట్టుకుని ఆనాడు నెహ్రూగారు శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ఇచ్చారు· ఎందుకిచ్చారు? పవర్ ప్రాజెక్ట్‌గా శాంక్షన్ చేశారు· ఇరిగేషన్ ప్రాజెక్టుగా శాంక్షన్ చేయ లేదు· ఆనాడే పవర్ ప్రాజెక్టు కట్టకపోతే ఎస్·ఆర్·బీ్సి· లేదు· వెలిగొండ లేదు· గాలేరు, నగరి లేదు· తెలుగుగంగ లేదు· కాబట్టి ఈ 50 సంవత్సరాలలో మీరేమీ చేశారని మీరంటే ప్రయోజనం లేదు· ప్రజలందరూ అర్థం చేసుకున్నారు· కట్టింది ఒప్పుకోవాలి· ఆనాడు ఆ ప్రాజెక్టు కట్టకపోతే రాయలసీమకు ప్రాజెక్టులు లేవు, తెలంగాణా ప్రాంతానికి ప్రాజెక్టులు లేవు· అందువల్ల నేను మనవిచేసేది, ఈ ప్రాజెక్టు దూరదృష్టితో కాంగ్రెస్ పెద్దలు ఆనాడు ఆలోచించి కట్టకపోతే ఏమీ లేదు·

ఇక ఎస్·ఆర్·బి·సి·కి సంబంధించినంతవరకు ఎ·పి· 2 క్రింద, ఎస్·ఆర్·బి·సి· 1, శ్రీరాంసాగర్ స్టేజ్ 1 ఇవి వరల్డ్‌బ్యాంకు సహాయం క్రింద తీసుకోవడం జరిగింది·

ఎ.పి. 3 క్రింద సుమారు రూ. 930 కోట్ల పిలువెన పనులు మిగిలిపోయాయి. ఎ.పి. 3 క్రింద దీనిని అమలుచేయాలని నిర్ణయం తీసుకున్నారు. 38 పేకేజెస్ ఉన్నాయి ఇందులో. 2003 నాటికి పూర్తి చేయాలనుకుంటే ఎన్ని ప్యాకేజెస్ ఫైనలైజ్ చేశారు? 13 ప్యాకేజెస్‌కు టెండర్సు పిల్చారు. కాని ఫైనలైజు చేయడం లేదు. 3 ప్యాకేజెస్ పిలుస్తామని అంటున్నారు. ఇంకా 38 వున్నాయి. మరి వెలుగోడుకు ముఖ్యమంత్రిగారు నీళ్ళు వదిలారు. అయిపోయింది. ఎంత ఇరిగేట్ అయ్యింది? అందుకని నేను మనవిచేస్తున్నాను, గోరకల్ రిజర్వాయరు వుంది. దీనికి పి.వి. నరసింహారావుగారు ఫౌండేషన్ చేసి పోయారు. ఎన్ని సంవత్సరాలు సాయిల్ టెస్టింగ్ చేస్తారు? టెక్నిసెస్ కొడతారు? నేను మనవిచేసేది, ఎస్.ఆర్.బి.సి. ఎ.పి. 2తో స్టార్టు చేశాము. ఇంతవరకూ గోరకల్లు రిజర్వాయరులో ఇంకా టెక్నిసెస్ తప్పుతున్నామంటే ఏమనుకోవాలి?

తర్వాత కె.సి. కెనాల్ మోడర్నయిజేషన్ ఉంది. 1992 లో జపాను ప్రభుత్వం అప్పు యిస్తామని ఒప్పుకుంటే, అగ్రిమెంటు ఎంటరయితే, క్లియరెన్సు ఇస్తే.... పాపం నాగేశ్వర రావుగారు ప్రతి సంవత్సరం చెబుతూ వుంటారు జనవరిలో ప్రారంభం చేస్తామని. టెండర్స్ అంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వారు, కాంగ్రెసు వారు లాబీ పడ్డారని, టెండర్స్ పాడుకున్నారని అంటున్నారు. మనం స్టేట్‌మెంట్స్‌తో సరిపుచ్చుకోవడమేనా? టెండర్స్ పిలవడం, అబ్జెక్షన్స్ ఏవో పెట్టి కేన్సిల్ చేసుకోవడమేనా? రెండు మూడు సంవత్సరాలనుంచి ఇదే పని. మరి కె.సి. కెనాల్ విషయంలో ఏం చేశారు? నిర్దిష్టమైన టెండరు విధానం ఉండాలి. తప్పులు జరుగుతాయి. ఫ్యాక్షనిస్టులు పట్టుకుపోతున్నారు. ఎక్కువ టెండర్స్ వేస్తున్నారు. తింటున్నారు. ఈ విధంగా ఎన్ని సంవత్సరాలు కాలయాపన చేస్తారు? ఒక ఫర్మ్ పాలసీ ఉండాలి. Whatever it may be, the Government should take a firm decision. ప్రభుత్వం తీసుకోవాలి. టెండర్స్ కేన్సిల్ అనే పేరుతో ఎన్ని సంవత్సరాలు చేస్తారు? ఈలోగా అ గడువు అయిపోతే ఇంక్రిమెంట్ అప్పు పెరిగిపోతాయని మనవిచేస్తున్నాను. మరి ఏ విధంగా దీనిని పరిష్కారం చేయబోతున్నారు? చెప్పాల్సిన బాధ్యత మీ మీద ఉంది. కె.సి. కెనాల్ అంటున్నారు. స్టేట్‌మెంట్స్ జ్ఞాపకం చేస్తున్నాను. Cumulative expenditure upto December, 1998 comes to Rs. 113 crores. మీరు ఇచ్చిన బడ్జెటులోనే ఉంది. ఎక్కడ ఖర్చు చేశారు? ఎట్లా ఖర్చు చేశారు? ఈ సంవత్సరం మార్చి లోపల రూ. 5 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. అందుచేత నేను మనవిచేసేది, కె.సి. కెనాల్ మోడర్నయిజేషనులో నిర్దిష్టమైన టెండరు విధానం ఉన్నదా? You must adopt a rational outlook; a tough outlook and you must cut those fellows interfering in the tender system. ఈ విషయంలో ప్రభుత్వానికి సహకరిస్తాము. టెండర్స్ కేన్సిల్ చేసి గొప్పవాళ్ళం అనుకుంటున్నారు. ఇలా చేస్తూ పోతే ఈ ప్రాజెక్టును సాధించుకోలేము. వరల్డ్ బ్యాంకు నుంచి అప్పు తీసుకోలేము. కాని ఒక విషయం, we have to say that this is a boon to the State Government. ఇక ఆర్.ఐ.డి.ఎఫ్. రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్. దీనిని 1993-94 లో పి.వి. నరసింహారావుగారు బడ్జెటులో ప్రవేశ పెట్టారు. ఋణాలు నాబార్డు ద్వారా యివ్వాలన్నే ఆలోచనపెట్టారు. అన్‌గోయింగ్ ప్రాజెక్టులకు గాని, చిన్నచిన్న మైనర్ ప్రాజెక్టులకు గాని. I do not want to go into the

details. It is a boon to the State Government. Really, I congratulate the State Government in this respect. They should take advantage of it and get good number of funds from NABARD. It may be a loan. But one thing has to be kept in mind, i.e. about the percentage of interest. ఇంట్రస్ట్ 13 శాతం నుంచి 14 శాతానికి పెంచారని అంటున్నారు· దీని విషయం ఉదయం మేము అడిగితే సరైన సమాధానం రాలేదు· నేను అంటున్నాను· మాకు ఇచ్చిన సమాచారంలో చూశాను· I have seen in the note circulated by your ministry. You please find out. నేను మనవిచేస్తున్నాను, ఈ వరల్డ్ బ్యాంకు ఎయిడ్‌కు సంబంధించి సమయం వచ్చినప్పుడు మాట్లాడతాను· రూ· 1298 కోట్ల 56 లక్షలు 2003 సంవత్సరం నాటి ఇరిగేషన్ సెక్టారులో పెట్టాలనే ఆలోచన ఉంది· ఇందులో వరల్డ్ బ్యాంకు ఇచ్చేది సగం, మన రాష్ట్ర ప్రభుత్వం భరించేది సగం అనే పద్ధతి ఉంది· మనం వాటర్ యూజర్స్ అసోసియేషన్ పెట్టుకున్నారు· నాకు అర్థం కానిది ఒకటుంది· ఈ సంవత్సరం రూ· 164 కోట్లు ఈ అసోసియేషన్స్‌కు బడ్జట్‌లో పెట్టడం జరిగింది· పోయిన సంవత్సరం రూ· 120 కోట్లు ఖర్చు చేశామంటున్నారు· ఈ డబ్బు వరల్డ్ బ్యాంకు ఇచ్చేది· Subject to correction, I am telling you. ఆ డబ్బు మళ్లీ రైతులనుంచి వసూలు చేసి వరల్డ్ బ్యాంకుకు కట్టవలసిన పద్ధతి ఏమైనా ఉందా? అటువంటి నిబంధన, కండిషను వుందా? రెండవది, దీనిలో 80 శాతం ప్రభుత్వం యిస్తుంది, 20 శాతం పబ్లిక్ కంట్రిబ్యూషనుగా, ప్రజలు భరించాలని ఉన్నదా అనీ నా ప్రశ్న· ప్రజల పార్టిసిపేషన్ పేరుతో ఉన్నదా? తక్కిన విషయాలున్నాయి, వాటర్ యూజర్స్ అసోసియేషన్, స్కూల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్స్ ఇవన్నీ, వివరాలలోకి పోవడం లేదు·

అధ్యక్షా, నేను మనవిచేసేది, ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఖర్చు పెట్టే డబ్బుకు ఏమైతే రెండు కండిషన్స్ ఉన్నాయో నాకు తెలిసినంత వరకూ ఎగ్రిమెంటు విషయంలో మేము పట్టుపడుతున్నాము· వరల్డ్ బ్యాంకు గురించి దీని విషయంలో అశోక్ గజపతిరాజుగారు కాగితాలు టేబుల్ మీద పెట్టాడు· ఈ డబ్బు అంతా 2003వ సంవత్సరానికి రైతాంగానికి ఖర్చు చేయాలను కండిషన్, that is the condition stipulated by the World Bank. అది నీజమా అబద్ధమా క్లారిఫై చేయాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· పీపుల్స్ పార్టిసిపేషన్ పేరుతో, మా జనార్ధన్ రెడ్డిగారూ ఎప్పుడూ అంటూ వుంటారు ప్రజల మీద మీరు చాలా ట్యాక్సులు వేస్తున్నారు అని అంటూ వుంటారు· ఇది కూడా ఒక రకమయిన పన్ను కదా అనే మాట చెప్పాలి· 1999 లో రూ· 190 కోట్ల 93 లక్షలు ప్రొవైడ్ చేశామని అంటున్నారు· ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్‌నుండి మనకు కావలసిన డబ్బు ఖర్చుపెట్టింది ఏమిటి అంటే వరల్డ్ బ్యాంక్ ఇచ్చిన డబ్బు మనకు వస్తుంది· ఆర్·ఐ·డి·ఎఫ్· నుండి వస్తున్నది· ఎ·ఐ·బి·పి· నుండి వస్తున్నది· మన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వరల్డ్ బ్యాంకు నుండి తెచ్చుకోవాలి· నాబార్డునుండి తేవాలి· ఎ·ఐ·బి·ఇ· స్కీము క్రింద గౌడగారు ప్రధానమంత్రిగా యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఉండగా యాక్సిలరేటరీ ఇరిగేషన్ ప్రాజెక్టు అని ఒక ప్రాజెక్టు పెట్టారు·

5·20 సా

దానికి 4 మేజర్ ఇరిగేషన్, 2 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్లులకు ఎ.పి.ఐ.బి. ద్వారా నోమశిల ప్రాజెక్ట్కు రూ. 193 కోట్లు, నాగార్జునసాగర్కు రూ. 50 కోట్లు, మద్దివలస ప్రాజెక్ట్ క్రింద రూ. 55 కోట్లు, చెయ్యేరు ప్రాజెక్ట్కు రూ. 19 కోట్లు, బంగారువతి ప్రాజెక్ట్కు సంబంధించి కార్యక్రమాలు తీసుకొన్నారు. ఇరిగేషన్ బాండ్లు కూడా తీసుకొన్నారు. వరల్డ్ బ్యాంకునుండి డబ్బు, నాబార్డు నుండి అప్పు, ఎ.ఐ.బి.పి. నుండి గ్రాంటు, ఇరిగేషన్ బాండ్స్, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఒక్క నయాపైసా కూడా లేకుండా బయటనుండి రూ. 4107 ప్రణాళికలో చూపించారు. ఇందులో వరల్డ్ బ్యాంకు ఎకనమిక్ రికన్స్ట్రక్షన్ ఫండ్ నుండి రూ. 1990 కోట్లు, ఆర్.ఐ.డి.ఎఫ్. నుండి రూ. 556 కోట్లు, ఆక్సిలరీ ఇరిగేషన్ బెనిఫిట్ స్కీంగ్రాం క్రింద రూ. 693, ఎ.పి. వాటర్ యూజర్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్నుండి 562 ఇతరంగానూ మొత్తం రూ. 4107 కోట్లు బయటనుండి అప్పుల కార్యక్రమం తప్ప మనకు రెండోది లేదు. ఇది ఇరిగేషన్ అయినందున అప్పులు అయినా బాధ లేదు. అనుకొన్న ప్రకారం ఇరిగేషన్ ప్రాజెక్ట్ల స్కీగ్రస్ సరిగా లేదనే మాట చెప్పాలి. అందుకనే మనకు పబ్లిసిటీ ఎక్కువ. పర్ఫార్మెన్స్ తక్కువ. అడ్వర్టైజ్మెంట్ ఎక్కువ చేస్తున్నారు. ఎచీవ్మెంట్ తక్కువ చేస్తున్నారు అని తమద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. రాష్ట్రానికి మంచి చేయాలని అనుకొన్నారు. ప్రాజెక్ట్లు కట్టాలని అనుకొన్నప్పుడు మీవద్ద ఎంత డబ్బు ఉందో దాని ప్రకారం పనిచేయండి కట్టండి కానీ ఆ ప్రాజెక్ట్లు చూపించి మేము ఇరిగేషన్ బడ్జెట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 1996-97 లో 48 శాతం పెంచామని ఈ విధంగా ఇంతవరకు చేసిన ప్రభుత్వం లేనే లేదని ప్రచారం చేసుకోవద్దని కోరుతున్నాను. 1996-97లో మీ బడ్జెట్ ఒకటి వుంటే మీరు ఖర్చు పెట్టింది ఒకటి ఉంటుంది. ఇది ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారి పెర్ఫార్మెన్స్. ఇరిగేషన్ బడ్జెట్ చాలా చెన్న పరిస్థితిలో ఉంది. మీరు చెప్పే మాటలు ప్రజానీకం చూస్తున్నారు. ఇక ఎస్.ఎల్.బి.సి. గురించి పోయినసారి కూడా చెప్పాను. ఎస్.ఆర్.బి.సి.కి 1996-97 లో రూ. 108 కోట్లు, నిజాంసాగర్కు రూ. 177 కోట్లు, ఎస్.ఎల్.బి.సి.కి రూ. 100 కోట్లు అన్నారు. ఎంత ఖర్చుపెట్టారని రాఘవ రెడ్డిగారిని అడిగితే కేవలం 13 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారని వారు చెబుతున్నారు. If you take into consideration, the history of this Government from 1995 onwards, as far as irrigation is concerned, the performance of this Government is very very poor. ప్రజలు చూస్తున్నారు. గోదావరి నదీ జలాలు సక్రమంగా వినియోగించుకోలేదు. కృష్ణానదీ విషయం వచ్చినప్పుడు బచావత్ అవార్డు గురించి చెప్పవలసి ఉంటుంది. సర్ఫేస్ వాటర్ విషయంలో ప్రాజెక్ట్లు ఎస్టిమేట్ తయారుచేశాము గానీ బడ్జెట్ ప్రొవిజన్ చూపించి ఖర్చు చేయడం లేదనే మాట ఉంది. అది మన వాక్కు. సర్ఫేస్ వాటర్ ఉపయోగించుకోవాలి అనేమాట నీటి మూటగా మిగిలిపోతుందనే మాట తమ దృష్టికి తెస్తున్నాను. ఇక బెండర్ సిస్టం వచ్చినప్పుడు – మెనెన్స్ ఇరిగేషన్ డ్రయినేజ్ సిస్టం నాగార్జున సాగర్కు ప్రొవైడ్ చేయవల్సిన అవసరం ఉంది. డ్రైనేజీ పనులకొరకు మరియు ఇంటిపనులకు వరల్డ్ బ్యాంక్ నిధులతో 1990 సంవత్సరంలో చేసిన పనులు ఇన్కంప్లీట్గా వున్నాయి. వాటిని పూర్తి చేయవలసి ఉంది. This Government did not spend a single pie for

completing those incomplete project which was taken up in the year 1990 under the World Bank aid; అనే విషయం చెప్పాల్సి ఉందని మనవి చేస్తున్నాను· The Hon'ble Minister is well versed in the subject. He knows all these details. అనే మాట తమరికి మనవిచేస్తున్నాను· డ్రింకింగ్ వాటర్ సెక్టార్ సిస్టంపై సమగ్రంగా అలోచించడానికి మీటింగ్స్ పెట్టారు, ఉపన్యాసాలు చెప్పడానికి కాగితాలు రాసుకొని పబ్లిక్ మీటింగ్స్‌లో చెప్పినంత మాత్రాన పరిష్కారం కాదు· Full achievement should be there. Then only, you will get credit. I do not like to go into the details of my Constituency. డీటెయిల్స్ కావాలంటే కాగితం రాసి ఇస్తాను· I am telling you about the over all picture. డ్రింకింగ్ సిస్టం ముఖ్యంగా గుంటూరు, ప్రకాశం సముద్రతీర ప్రాంతాలలో సరిగా లేనందున ప్రజలు చాలా నష్టపోతున్నారు· ఈ డ్రింకింగ్ సిస్టంను దెబ్బ తీయలేకపోతే ఉన్న ఆయకట్టు దెబ్బ తింటుంది· పంటలు దెబ్బతింటాయి· You must come to our rescue. అందువలన మేజర్, మీడియం, మైనర్ డ్రింకింగ్లకు సంబంధించి సమగ్ర ప్రణాళిక తయారుచేసి ఒక నిర్దిష్ట కాల పరిమితిలో ఫేజ్డ్ మ్యానర్‌లో బాగు చేయవలసి ఉంది· ఏ ప్రభుత్వమయినా ఒకేసారి ఖర్చు పెట్టి చేయడం సాధ్యపడదు· మైనర్, మీడియంలలో ఆర్·ఐ·డి·ఎఫ్· ద్వారా కొన్ని డ్రింకింగ్స్ చేశారు· టెండరు సిస్టంలో 15 శాతం కంటే ఎక్కువ వున్న టెండర్లని క్యాన్సిల్ చేస్తామని అంటున్నారు· లెస్ పర్సంటేజీ వుంటే యాక్సెప్ట్ చేస్తామని అంటున్నారు· That is a different system. మేము అడిగేది మీరు నాబార్డు ప్రాజెక్టులకు తీసుకొన్న టెండర్లలో ఎంత ఎక్సెస్ అంగీకరించారు? సమగ్రంగా చెప్పవలసి ఉంటుంది· రాళ్లపాడు ప్రాజెక్టు, మోపాడు రిజర్వాయరు గత మూడు సంవత్సరాలనుండీ వరుసగా తెగిపోతున్నాయి· ఇప్పటికి రూ· 6 కోట్లు ఖర్చు పెట్టాము ఇంకా రూ· 6 కోట్లు ఖర్చుపెట్టాలి మొత్తం రూ· 16 కోట్లు అవుతుందని ప్రణాళిక వేశాము· ఇక మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు వున్నాయి· అవి తెగినచోటే తెగుతున్నాయి· ప్రతి సంవత్సరం కూడా ఈ విధంగానే ఉంది· దీని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది· పెద్దలు వీరారెడ్డిగారికి మా జిల్లా పరిస్థితి తెలుసు· పోయిన సంవత్సరం 16వ కిలోమీటరు దగ్గర తెగింది· ఈ విధంగా ఉన్నవాటిని నివారించడానికి పిటిషన్స్ ఉండవలసిన అవసరం ఎంతయినా ఉంది· తెగినచోటే తెగుతుంది అంటే వీధి నిర్వహణలో బాధ్యత వహించిన వారిపై చర్య తీసుకోవలసి ఉంటుంది· ఇకపోతే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు టేకప్ చెయ్యాల్సిన అవసరం ఉంది· అదే విధంగా గుండ్లకమ్మ వాగు అక్కడ పెరినియల్ రివర్‌గా తయారయింది· ఇంకా చాలా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టవలసిన అవసరం ఉంది· దీనిపై శ్రద్ధవహించి చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· Now, I will come to the power situation in the State.

5·30 సా· | ఈ పవర్ సెక్టార్‌కు రూ· 666,27,27,000 డిమాండ్ క్రింద కోరుతున్నారు· అధ్యక్షా, ఎందుకో కాని మనం 1983 వరకూ సర్‌ప్లస్‌లోనే వున్నాము· నేను ఎందుకు చెబుతున్నానంటే, మీకు అవగాహన కావాలని ఈ ఫిగర్స్, పర్సంటేజెస్ నేను కాలిక్యులేట్ చేసాను· కొంచం ఓపిగ్గా వింటే బాగుంటుంది, అర్థమవుతుంది, నేను ఎంతోకష్టపడి తయారుచేసిన డాక్యుమెంట్స్ ఇవి·

1983-84 లో ఎక్స్‌పెండిచర్ ప్లాన్ అవుట్‌లే లో రూ. 146.00 కోట్లు పెట్టారు. 143.24 కోట్లు ఖర్చు పెట్టారు, అంటే 18.86 శాతం. 1984-85 లో 171.00 కోట్లు ఖర్చుపెట్టారు, ప్లాన్ అవుట్‌లేలో రూ. 200.00 కోట్లు కేటాయించి. ప్లాన్ అవుట్‌లేలో, 1985-86 లో 170.15 కోట్లకుగాను రూ. 145.00 కోట్లు ఖర్చు పెట్టారు, అంటే 21.05 శాతం. 1986-87 లో రూ. 187.67 కోట్లు ఖర్చుపెట్టారు ప్లాన్ అవుట్‌లేలో అంటే 18.02 శాతం. 1987-89 లో అది ఇంకా దిగజారి పోయింది. 17.17 శాతం మాత్రమే ఖర్చుపెట్టారు. 1988-89 లో 17.2 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. From 1983 to 1989 you have neglected power sector and Irrigation Sector when compared with previous years. ఈ పర్సంటేజ్ కనుక ఆలోచించినట్లయితే మనకు అర్థమవుతుంది, పిత్ ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ కూడా నేను చెప్ప వలసిన అవసరం వచ్చింది. అట్లానే 1989-90 లో 18.4 శాతం వుండగా, Let us come to our performance of 1991. ఇమ్మీడియట్‌గా 28.09 శాతానికి పెరిగాము. అంటే 18 శాతం నుంచి 1990-91 లో 28.09 శాతం పెరిగాము 1991-92 లో 29.53 శాతానికి పెరిగాము. 1992-93 లో 31.81 శాతానికి పెరిగాము. 1993-94 29.73 శాతానికి పెరిగాము. 1994-95 లో 29.47 శాతం ఖర్చు పెట్టాము. అందువల్ల, పవర్ సెక్టార్‌లో, ప్లాన్ అవుట్‌లేలో 1997-98 లో Plan out-lay for 1997-98 is Rs. 980 crores. 1998-99 బడ్జెట్ ఎక్స్‌పెండిచర్‌లో 24.1 శాతం మాపించారు. రివైజ్డ్ ఎక్స్‌పెండిచర్ రూ. 918.78 కోట్లు ఎక్స్‌పెండిచర్ మాపించారు. ఎక్స్‌పెండిచర్ ఎంత పూర్ పెర్‌ఫార్మెన్స్ అంటే రూ. 585.00 కోట్లు. So, out of the budget provision of Rs. 980 crores in 1997-98 you have spent only Rs. 585 crores. ఖర్చుపెట్టారని మనవిచేస్తున్నాను. 1998-99 లో ఇంకా తగ్గి పోయింది. మీరు ప్లాన్ అవుట్‌లేలో ప్రొవిజన్ రూ. 921.00 కోట్లు పెట్టారు. ఎక్స్ పెండిచర్ 19.69 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. ఇంకా దురదృష్టం ఏమిటంటే, 1999-2000 సంవత్సరం బడ్జెట్‌లో చాలా దారుణమైన విషయం 15.85 శాతం ప్లాన్ అవుట్‌లేలో వున్నది. అందువల్ల ఏ విధంగా అధికారంలో నుండి పవర్ సెక్టార్‌కు ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌నుంచి ఖర్చు పెట్టారో చెప్పాను. ఇంకొక విషయం కూడా చెప్పాలి మీకు. మేము అధికారంనుంచి దిగిపోయే రోజుకు, 1994-95 లో 6110 మెగావాట్ల విద్యుత్తుక్ష్మి నుంది. అది ఇప్పటికి 7,200 చిల్లరకు వచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత షార్ప్ జెస్టేషన్ ప్రాజెక్టుల పేరుతో 8 ప్రాజెక్టులను శాంక్షన్ చేశారు. మీనే పవర్ ప్రాక్టుల పేరుతో 30 ప్రాజక్టులను శాంక్షన్ చేశారు. దీంట్లో వుండే లోపాలకు సంబంధించి, తక్కిన విషయాలకు సంబంధించి తరువాత వద్దాము.

ఒక్కొక్క ప్రాజెక్టుకు ఒక్కొక్క రేటు ఫిక్స్ చేసారు. ఒక ప్రాజక్టు అయితే రూ. 2.75 కోట్లు వుంటే, ఇంకొక ప్రాజెక్టు రూ. 2.30 కోట్లు, మరొకటి రూ. 3.00 కోట్లు, ఇంకొక ప్రాజెక్టు రూ. 4.00 కోట్లు ఫిక్స్ చేసారు. పవర్ ప్రాజెక్టుల అగ్రిమెంట్స్‌ను మేము అడిగితే ఇది సీక్రెట్ డాక్యుమెంట్స్ అన్నారు, కాన్‌ఫిడెన్షియల్ డాక్యుమెంట్స్ అని అన్నారు. ఒక ప్రక్క ట్రాన్స్‌పరెన్సీ అంటారు, ఇంకొక ప్రక్క

కాన్‌ఫిడెన్షియల్ డాక్యుమెంట్స్ అంటారు. దీంట్లో అంతర్యం ఏమిటో ప్రజలు అర్థం చేసుకుంటారు, మేము చెప్పవలసిన అవసరం లేదు. ప్రొద్దున మా వారు జీరో అవర్‌లో మెన్షన్ చేశారు. స్పెక్ట్రమ్ ప్రాజెక్ట్‌కు సంబంధించినంతవరకు ఎన్.ఆర్.ఐ.లకు సిద్ధయం చేసారు. రూ. 780.00 కోట్లకు 400 మెగావాట్ల విద్యుచ్ఛక్తికి అగ్రిమెంట్ ఎంటర్ అయి, తరువాత 208 మెగావాట్లు 748.00 కోట్లు అన్నారు.

ఫారిన్ ఎక్స్‌ఛేంజ్‌లో డిఫరెన్స్ ఉంది, పవర్ పర్చేజింగ్‌లో డిఫరెన్స్ లేదు, ఇదేమని అనుకోవాలి? ఇంత గ్లేరింగ్‌గా, 200 మె.వా. విద్యుచ్ఛక్తికి సంబంధించినంతవరకు కాస్త మారకుండా ఈ ప్రాజెక్ట్‌ను ఆమోదించారు; అంటే, దీంట్లో వుండే లోపం ఏమిటో, దీంట్లో వుండే అంతర్యం ఏమిటో, దీంట్లో వుండే గుప్తం ఏమిటో ప్రజలు అర్థం చేసుకుంటారు.

పార్ట్ జెనేషన్ ప్లాంట్స్ గురించి చెప్పారు. ఒక్క యూనిట్ ప్రొడక్షన్‌కూడా ఇప్పటిదాకా ఈ 4 సంవత్సరాలలోపల? మీసి పవర్ ప్లాంట్స్ గురించి చెప్పారు ఒక్క యూనిట్ పవర్ ప్రొడ్యూస్ చేసిందా? మొత్తం భారతదేశంలో ఈ జనరేషన్ అంతా ప్రైవేటు సెక్టారుకు ఇవ్వాలని ఎన్నో ప్రాజెక్ట్‌లను భారతదేశంలో శాంక్షన్ చేస్తే దీంట్లో 3 ప్రాజెక్ట్‌లు మన రాష్ట్రానికి రావడం జరిగింది, కోట్ల విజయ భాస్కరరెడ్డిగారి టైమ్‌లో, ఆ ప్రాజెక్ట్‌లే ప్రొడక్షన్‌లోకి వచ్చాయి ఈనాడు. కొత్తగూడెంకు సంబంధించినంతవరకు, 2 యూనిట్స్ 500 మె.వా.తో శాంక్షన్ చేసిన ప్రాజెక్ట్‌లు మీ ప్రభుత్వం టైమ్‌లో కొత్త ప్రాజెక్ట్‌లు ఒక్క మెగావాట్ విద్యుత్‌ను ప్రొడ్యూస్ చేయలేదు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అది శాంక్షన్ చేసారు. ఏ ప్రాజెక్ట్‌లైతే మేము కమీషన్ చేసామో, ఆ ప్రాజక్ట్‌లే నడుస్తున్నాయి. మీరు పెట్టిన ప్రాజక్ట్‌లవల్ల ప్రొడక్షన్ రాలేదు

బి.పి.ఎల్. ప్రాజక్ట్ వుంది. 31.10.94 నాడు రూ. 1603.00 కోట్లకు అగ్రిమెంట్ ఎంటర్ అయితే, దానిని రూ. 2,300 కోట్లకు పెంచారు. ఏవో పాలిసీ ఎక్సిగెన్సీ అన్నారు, అరన్నారు, ఇదన్నారు, 4 సంవత్సరాలకాలం గడిచి పోయింది. పొందూరు ప్రాజెక్ట్ అన్నారు. దానికి సంబంధించినంతవరకు ఈ డిటెయిల్స్ వదిలి చెప్పడం లేదు. రూ. 4.00 కోట్లు పెట్టి మెగావాట్ కొనుక్కోవలసిన పరిస్థితి వుంటే, అది ఇంకా రాలేదంటే, దీంట్లో ఆంతర్యమేమిటని అడుగుతున్నాను. 'కాగ్' రిపోర్ట్ మొత్తిపోయింది, ఇన్ని పవర్ ప్రాజెక్ట్‌ల అగ్రిమెంట్ల వల్ల ఇన్ని వందల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం దండగ పెట్టిందని చెబితే దానిని పరిగణనలోకి తీసుకోకుండా మీ ఇష్టం వచ్చినట్లు ఈ రాజ్యాన్ని నడుపుతాము, ప్రపంచ బ్యాంకునుంచి రూ. 3,600 కోట్లు తీసుకువచ్చాము, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌మిషన్ లైన్ పెట్టాము, ప్రైవటైజేషన్ చేసాము అనే విధంగా ఏద్దాలే మీ ఆలోచనా విధానం వుందో, అది చాలా తప్పు ఆలోచన అని మనవిచేస్తున్నాను.

వీరివల్ల నష్టాలలోకి రావడం అనే ఆలోచన కాదు. నష్టాలలోకి రావడానికి కారణం ఏమిటి, ఏమి చేయాలి అనే ఆలోచన లేకుండా, అయితే ప్రైవేటు తొరికొ ఇచ్చేస్తాము, లేకపోతే

ప్రపంచ బ్యాంకు నుంచి నిధులను తీసుకువచ్చాము, మనం సెటిల్మెంట్ చెల్లించాము, ఎలక్షన్లు అయిపోయాక పెద్ద పెద్ద వ్యాపారస్థులకు ఇచ్చేద్దాము, ట్రాన్స్‌మిషన్ లైసెన్స్ కూడా ప్రైవేటు పార్టీకి ఇచ్చేద్దాము అనే విధంగా ఆలోచన చేయడం అనేది చాలా అన్యాయం. ఇది రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా మంచిది కాదని తమకు చెప్పవలసిన అవసరం ఉంది. ఈ మధ్య

5.40 సా. | కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ దెబ్బతిని పోయింది. ఇది ప్రభుత్వ మరియు అధికారుల యొక్క ఫెయిల్యూరని తెలియచేస్తున్నాను. ఈ శాఖకి దిక్కుమొక్కు లేదు. దీనికి సంబంధించిన ఇంజనీర్లు కానీ, ఛైర్మన్ గానీ సరైన ఇన్‌పుట్స్ తీసుకోవడం లేదని తెలియచేస్తున్నాను శ్రీశైలం వాళ్ళకంటే దెబ్బతిన్న [illegible] మూడు రాంతాల్లో బాగు చేసి ప్రొడక్షన్‌కి తీసుకురావడం జరిగింది. [illegible] 13, 1998వ తేదీ సునిగిపోయి [illegible] 1/2 లేదంటే 885 లెవల్ మెయింటైన్ చేయడం [illegible] చేసిమెంట్ల నుండి వస్తున్న సీపేజ్, బయటకుపోయే వాటర్, [illegible] కురుస్తున్న భారీ వర్షాలను అంచనా వెయ్యకుండా అదే మెయింటైన్ చేస్తామని పద్ధతిలో అధికారులు వెళ్ళారు. It is failure of the Government and the officers. They did not take proper interest. It is the negligence of the officers. శ్రీశైలం థర్మల్ స్టేషన్ దెబ్బతినడానికి కారణమని తెలియచేస్తున్నాను. మీరు అధికారులపై ఏమేమి చర్యలు తీసుకొన్నారు దయచేసి చెప్పాలని కోరుతున్నాను. ఈ విధంగా పవర్ ఫెయిల్యూర్ జరిగింది. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్ని పంపుసెట్లను ఎసెరైజ్ చేశారు? 16 లక్షలు [illegible] ఒక్క పంపుసెట్‌కి కనెక్షన్ ఇవ్వలేదు. రెగ్యులరైజేషన్ పేరుతో లక్ష 78 వేలు ఇచ్చామని అన్నారు. వారికి ఇంతవరకు కనెక్షన్ ఇవ్వలేదు. మీరు ఇవ్వాలని నేను మనవిచేస్తున్నాను. క్రొత్త కనెక్షన్స్ ఇవ్వాలని తెలియచేస్తున్నాను. ప్రతి సంవత్సరం ప్రతి శాసనసభ్యునికి హరిజన వాడల్లో రెండు హరిజన వాడలు ఎలక్ట్రిఫికేషన్ చేసే పద్ధతి ఉండేది. దానిని ఈ ప్రభుత్వం రద్దు చేసింది. బలహీనవర్గాల పార్టీకి ప్రతి నియోజకవర్గంలో ఎలక్ట్రిఫికేషన్ చేసే పద్ధతి ఉండేది. దీనిని కూడా రద్దుచేశారు. డొమెస్టిక్ టారిఫ్, అగ్రికల్చర్ టారిఫ్ ఇష్టం వచ్చినట్లు పెంచారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బలహీన వర్గాలకు సంబంధించిన వ్యవసాయరంగంలో ఇచ్చే కనెక్షన్స్ని అన్ని తీసివేశారు; హ్యాంలెట్స్‌కి సంబంధించినంతవరకు బడ్జెట్‌లో మాపించిన దానికి అక్కుపై పెర్మామెన్స్ కంటే చాలా తక్కువగా ఇచ్చారు. ఏ కార్యక్రమాలైతే ప్రభుత్వం చేపట్టిందో వాటిని నిర్వర్తించలేకపోతుంది. ప్రయివేట్మైజేషన్ పేరుతో డిస్ట్రిబ్యూషన్ అనీ, జనరేషన్ అని ఈ కంపెనీలను పెట్టడం మానుకోమని చెపుతున్నాను. మా షేక్ ఇస్మాయిల్ వారు ఒప్పుకున్నారని ఇప్పుడు మీరు చెప్పుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కానీ, తెలుగుదేశం పార్టీ కానీ, లేక ఏ ఇతర పార్టీలైన రాష్ట్ర శ్రేయస్సునే కాంక్షించాలి. కార్మికులు, ఉద్యోగస్థుల ప్రగతిని జనరేషన్‌ని దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు సౌకర్యాలు చేయాలి. ఆ పార్టీల వారు ఈ పార్టీల వారు ఒప్పుకొన్నారని చెప్పడం మంచిది కాదు. ప్రయివేట్మైజేషన్‌ని మేము అపోజ్ చేస్తున్నాము. ప్రయివేటు పార్టీలకు డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌మిషన్‌ని అప్పచెప్పడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. రూరల్ ఎలక్ట్రిఫికేషన్ విషయంలో 500 హ్యాంలెట్స్ ఎలక్ట్రిఫికేషన్ చేస్తామని అన్నారు. 51 కి మాత్రమే చేశారు. 600 దళితవాడలకు ఎలక్ట్రిఫికేషన్

చెస్తామని అన్నారు. 51కి మాత్రమే చేశారు. 600 దళితవాడలకు ఎలక్ట్రిఫికేషన్ చేస్తామని అన్నారు. 134 కే ఇచ్చారు. 800 వేకర్ సెక్షన్ కాలనీలకు ఎలక్ట్రిఫికేషన్ చేస్తామని అన్నారు. 147 కే చేశారు. 50 వేల 300 ల అప్గ్రేడ్ అగ్రికల్చరల్ పంపుసెట్లకు ఇచ్చామని అన్నారు. 8 వేలు ఎస్.సి. లకు అన్నారు. 5 వేలు బి.సి.లకు అన్నారు. జనరల్ కన్జ్యూమర్స్‌కి ఇస్తామని అన్నారు. క్రొత్తగా మీరు ఏమీ కనెక్షన్స్ ఇవ్వలేదని తెలియనేస్తున్నాను. రాష్ట్రంలో బ్రిహ్మాండముగా చేస్తున్నామనీ చెపుతూనే అన్ని సౌకర్యాలు తీసేశారు. ఛార్జీలు పెంచారు. ప్రయివేటుపరం చేయాలనీ అంటున్నారు. ఎలక్ట్రిసిటీకి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈనాడు ఈ పరిస్థితులు రావడానికి కారణం ఈ ప్రభుత్వమే అని చెపుతున్నాను. ఇంతకుముందు నేను స్వెక్ట్రం విషయం చెప్పాను. థర్మల్ పవర్ విషయం చెప్పాను. వీటిలో ఉన్న నష్టాల గురించి చెప్పాను. ఇప్పుడు ఫ్రెనాన్షియల్ పొజిషన్ గురించి చెప్పాల్సి ఉంది. 1997-98వ సంవత్సరానికి రెవిన్యూ డెఫిసిట్ రూ. 1134 కోట్లు అన్నారు. దానికి రూ. 1256 కోట్లు సబ్సిడీ కావాలని అన్నారు. 1998-99కి 1696 కోట్ల రూపాయలని మనవిచేస్తున్నాను. అందుకు కారణం ఏమిటి? దీంట్లో ఎక్కడ లోపం ఉంది? 1994 లో 200 కోట్లో, 150 కోట్లో మైనస్‌లో ఉన్న ఎలక్ట్రిసిటీ బోర్డు ఈ రోజు రెండు వేల కోట్ల రూపాయల నష్టం రావడానికి కారణం ఏమిటి? దీనిపైన సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉంది. న్నెవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ వారు 700 కోట్ల రూపాయలు బకాయి కట్టాలని అన్నారు. కట్టకపోతే పవర్ తీసేస్తామని అన్నారు. మీరు పెద్ద పెద్ద పరిశ్రమలకు కన్‌సెషన్స్ ఇచ్చారు. సబ్సిడీలు ఇచ్చారు. కానీ వారివద్ద నుండి కలక్షన్స్ చేయడం లేదని తెలియచేస్తున్నాను. కలెక్షన్స్ చేయకపోతే నష్టం ఎందుకు రాదని ప్రశ్నిస్తున్నాను. మీ ఇష్టం వచ్చిన వారికి కన్‌సెషన్స్ ఇస్తారు. పెద్ద పెద్ద వారినుండి డబ్బు వసూలు చేయడం లేదు. ఇటువంటి లోపభూయిష్టమైన విధానాలు ఉన్నాయి. ఎలక్ట్రిసిటీ బోర్డుకి నష్టాలు రావడానికి కారణం ఈనాడు ఉన్న పాలకవర్గం అని తెలియచేస్తున్నాను. ఫ్రెరన్ రెస్పాన్సిబుల్ అనే విషయం ఇప్పుడు ఎప్పుడూ చెపుతున్నాము. దీని విషయమై సమగ్ర విచారణ జరిపించండి. జడ్జితో కమీషన్ వేయించండి. బోర్డు నష్టాల ఊబిలోకి ఎందుకు వెళ్ళిందో అప్పుడు తేలుతుంది. ఎవరికి ఎన్ని కన్‌సిడరేషన్స్ ఇచ్చింది, సబ్సిడీలు ఇచ్చింది అన్ని బయటకు వస్తాయి. షార్ప్ జెనేషన్ ప్లాంట్, మినీ పవర్ ప్లాంట్స్, హిందూజా ప్లాంట్స్, బి.పి.ఎల్. కృష్ణపట్టణంలను చూస్తే ఎంతో వేరియేషన్స్ వచ్చాయి. నాలుగు సంవత్సరాలలో, మూడు సంవత్సరాలలో వేరియేషన్ వచ్చింది. దీనికి కారణం ఏమిటి? రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత నష్టము వచ్చింది. అగ్రిమెంట్స్‌లో వచ్చిన లోపభూయిష్టంవల్ల ప్రతివాడు అనుమానించాల్సిన పరిస్థితి వచ్చింది. దీంట్లో ఎన్నో కన్‌సెషన్స్, కిక్‌బ్యాక్స్ గురించి అంటున్నారు. ఎందుకు పెరగాల్సి వచ్చింది. దీనిపైన సమగ్ర విచారణ జరిపించాలి. లేకపోతే ప్రాజెక్టులు మన రాష్ట్రానికి శ్రేయోదాయకం కాదు. హిందూజా పవర్ ప్రాజెక్టులకు సంబంధించినవి మనవిచేస్తాను. కృష్ణ పట్టణం, జి.వి.కె. ఇండస్ట్రీస్ వారికి మేము అధికారంలో ఉండగా ఇచ్చాము. కే.శే. ఎన్.టి. రామారావుగారు ఎలక్షన్స్ టైంలో చెప్పారు. రద్దు చేస్తాను. రద్దు చేస్తానని అసెంబ్లీలో నాలుగుసార్లు అనేవారు. సీనియర్ స్థాయిలోనే అనేవారు. అందువల్ల రద్దు చేశారు. రద్దు చేసిన తరువాత కోర్టుకి వెళ్ళి స్టే తెచ్చుకొన్నారు. అందరూ వినాలి. మంత్రులు మీరంతా వినండి.

రాజేశ్వరరావుగారు మీరు వినండి. డి.వి.కె. ఇండస్ట్రీస్ కృష్ణపట్టణం పవర్ స్టేషన్ గురించి చెపుతున్నాను. అల్ పార్టీ లీడర్స్ కాన్ఫరెన్స్‌లో మమ్మల్ని ముఖ్యమంత్రిగారు పిలిచారు. నేను, జనార్ధన్‌రెడ్డిగారు ఆ కాన్ఫరెన్స్‌కి అటెండ్ అయినాము. జనార్ధన్‌రెడ్డిగారు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ చూపించమని అన్నారు. అప్పుడు అది కాన్ఫిడెన్షియల్ డాక్యుమెంట్ అన్నారు. కృష్ణపట్టణం విషయంలో అడిగాము. ఏముంది బ్రదర్ టూరు కోర్టుకి వెళ్ళి సేల్ తెచ్చుకున్నారని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఇవన్నీ రికార్డులోనే ఉన్నాయి.

5.50 సా. సుబ్బారావుగారు టెక్నికల్ డైరెక్టరుగా ఆ మీటింగ్‌లో వున్నారు. ఇప్పుడూ వర్క్ చేస్తున్నారు. ఎ.పి.ఎస్.ఇ.బి.లో డైరెక్టరుగా వర్క్ చేస్తున్నాడు. ఆయన సార్ మనం కూడా ఆర్డర్ వేశాము అన్నారు. నేను వెంబడే ఫుల్‌స్టాను ఎలా వేశారని అడిగాను. 6.10.1995 లో ఆర్డరు వేశారన్న విషయం రికార్డులో లేకుండా. రికార్డులలో వుంది. ఆనాడు ముఖ్యమంత్రిగారు చంద్రబాబునాయుడుగారే వున్నారు. ఆయనే పవర్ మంత్రిగాను, డ్రింకింగ్ వాటర్ మినిస్టర్ చేసే ముఖ్యమంత్రిగా ఉన్నారు. అప్పుడు నేను అడిగాను. వారు ఎస్.వి. ప్రసాదును పిలిచి అడిగారు, ఏమయ్యా ఎలా వేశారని అన్నారు? అంటే పరిస్థితి బాగుండి, మంచి పనులు జరిగితే అంతా ప్రభుత్వానికి, మంత్రులకు క్రెడిట్, లేకపోతే చెడు జరిగితే, తప్పు జరిగితే ఆఫీసర్లకు డిస్ క్రెడిట్ ఈ విధమైన విధానం మంచిది కాదు. ప్రజలను మభ్య పెట్టి, వాస్తవాలకు విరుద్ధంగా ఆర్డర్లు వేసి, మేము ఆర్డర్లు వేయలేదు, అధికారులు చెపితే వేశామనడంలో, ఆఫీసర్లను తిట్టే పరిస్థితి, సంప్రదాయం మంచిది కాదు. డెమొక్రటిక్ కంట్రీలో ఇలాంటి పరిస్థితి వుండటం చాలా విచారకరమని మనవిచేస్తున్నాను. ఇంకో విషయం మొన్న కృష్ణపట్నం థర్మల్ స్టేషన్‌లో కూడా ఏదో చూపించారు అంటున్నారు. ఎందుకంటున్నానంటే, అన్నీ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ కూడా మీరు బాగా క్షుణ్ణంగా ఆలోచించి, మీరు జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేస్తే, మీ బండారం బయటపడుతుంది. దీంట్లో లోపాలు వున్నాయి. దీనిలో ఫేవరిటిజం చూపించారు. ఇది కాటాలని చేశారన్న మీ బండారం బయటపడుతుంది. ఇవేమీ మేము అభాండాలు వేయడం కాదు, అందువల్ల మనవిచేస్తున్నాను. అందువల్ల షార్ట్ డిస్టెన్స్ ప్లాంట్స్, మినీ పవర్ ప్లాంట్స్, ప్రయివేట్ సెక్టార్‌లో హిందుజా ప్రాజెక్ట్, బి.పి.ఎల్., జె.వి.కె. ఇండస్ట్రీస్, కృష్ణపట్టణం కానీ, దయచేసి పర్చేజీలకు సంబంధించిన రికార్డులు చూపించండి. దానిలో మీ బండారం బయటపడుతుందని మనవిచేస్తున్నాను. అలాగే లో ఓల్టేజీ ప్రాబ్లం. ఎం.ఎల్.ఏ. కార్వర్డర్స్‌లో కూడా రోజూ సుమారుగా లో ఓల్టేజీ వుంటోంది, కరెంటే వుండటం లేదు కూడా, బి.పి.లు రావడం లేదు. ఈ విషయమ్మీ మంత్రిగారికి చెప్పాను. నేను పంజగుట్ట కాలనీలో వుంటాను. అక్కడ రాత్రిళ్ళు లైట్లు ఆరిపోతున్నాయి. టి.వి.లు ఆగిపోతున్నాయి. ఇంతకుముందు అసెంబ్లీలోకూడా లో ఓల్టేజ్, హై ఓల్టేజ్ ప్రాబ్లం వచ్చింది. దీనిని మీరు సరిచేయండి. నేను మనవిచేసేదేమంటే వీటన్నిటిప్పైనా ఒక సమగ్రమైన విచారణ జరిపించి, లోపాలను సరిదిద్దుకోండి. రాష్ట్ర అభివృద్ధికోసం మంచి సూచనలు చేసినప్పుడు, మంచిని మంచిగా తీసుకుని రాష్ట్ర అభివృద్ధికి కృషిచేయవలసిందిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సిపెచ్· వీరభద్రెడ్డి:– అధ్యక్షా, మన రాష్ట్రంలో 4,130 లక్షల ఎకరాల భూమి సాగుదాయకమైనది వుంది· దీనికి అంతటికీ నీటి సౌకర్యం కలిగించలేని పరిస్థితి ఉంది· ఇందులో 1991 వరకు 122 లక్షల ఎకరాలకు మాత్రమే నీటి వసతి కల్పించగలిగాము· ఒక్క సంవత్సరంలో మనం 41,413 ఎకరాల భూమికి మాత్రమే జూన్, 1998లో నీరు ఇచ్చాము· అంటే అది కూడా అన్ని ప్రాజెక్టులకూ కలిపి ఇచ్చాము· అంటే మధ్యరకం, మేజర్ ప్రాజెక్టులన్నిటికీ కలిపి 41,413 ఎకరాలకు మాత్రమే నీరు ఇవ్వడం జరిగింది· నేను ప్రత్యేకంగా మనవిచేసేది ఏమంటే, దీనివల్లనే మన రాష్ట్రంలో పాడిపరిశ్రమగానీ, మధ్యరకం పరిశ్రమలు గానీ, సంపూర్ణంగా నిర్మాణం చేసినట్లయితే మన రాష్ట్రాన్ని సస్య శ్యామలంగా చేయగలగుతాము· రాష్ట్రం మొత్తానికి నీరు ఇచ్చినట్లయితే, మన ఆర్థిక స్థోమత కూడా పెరుగుతుంది· మన రైతులు కూడా బ్రహ్మాండంగా అభివృద్ధి చెందడానికి వీలు వుంటుంది·

అదేగాక ఆంధ్రప్రదేశ్‌లో జీవనదులు వున్నాయి· ప్రధానంగా కృష్ణా, గోదావరి, వంశధార, పెన్నావంటి చాలా ముఖ్యమైన నదులు వున్నాయి· మనం గోదావరి నదీ జలాలను, ఎత్తిపోతల పథకాల ద్వారా పూర్తిగా ఉపయోగించుకున్నట్లయితే తెలంగాణా ప్రాంతంలోని వెనుకబడిన ప్రాంతాలలో 50 వేల ఎకరాలకు మనం నీటిని ఇవ్వగలుగుతాము· గోదావరి జలాలు వృథాగా సముద్రంలోకి పోతున్నాయి· దీనిని మనం గమనించాల్సి వుంది· గోదావరి జలాలు మన రాష్ట్రంలో 11,408 టి·ఎం·సి·లు ప్రవహిస్తున్నాయి· దానిని మనం ఉపయోగించుకోవడం లేదు· ఈ విషయమై ఆలోచించవలసిన అవశ్యకత ఎంతైనా వుంది·

రెండవ విషయం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మొదటి దశ· ఇది వెనుకబడిన తెలంగాణా జిల్లాలు కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, నల్గొండ, ఖమ్మం ప్రాంతాలకు వున్నటువంటి ఏకైక ప్రాజెక్టు· నేను అసెంబ్లీకి వచ్చినప్పటినుంచి, దాదాపు 20, 25 సంవత్సరాలుగా దీని నిర్మాణం జరుగుతూనే ఉంది· ఇప్పటికీ దీనికి విముక్తిరాలేదు· ఈ ప్రాజెక్టు పూర్తికావడం లేదని మనవిచేస్తున్నాను· ఈ ప్రాజెక్టు నిమిత్తం ప్రపంచ బ్యాంకు నుండి లోను తెచ్చుకుంటే, ఇది పూర్తి అయింది కాదు· ఆ బ్యాంకు నిధులు మురిగిపోయి, డబ్బులు వెనుకకు పంపడం జరిగిన విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి· ఎందుకంటే కాంగ్రెసు ప్రభుత్వం వున్నప్పుడు కూడా ప్రపంచ బ్యాంకునుంచి లోను తేసుకువచ్చినప్పటికీ, దానిని సక్రమంగా వినియోగించుకోకపోవడం ద్వారా ఆ డబ్బులు కూడా వృథా అవుతున్నాయి· అలా వృథా అయిన వాటికోసం తిరిగి వారి వద్దకు వెళ్లి బ్రతిమాలి తెచ్చుకోవలసిన గతి మన రాష్ట్రానికి ఏర్పడింది· అందువల్ల ప్రత్యేకంగా ఈ శ్రీరాంసాగర్ మొదటి దశ 950 కోట్ల రూపాయలతో పూర్తి అయ్యేది, ఇప్పుడు ప్రపంచ బ్యాంకునుంచి 320 మిలియన్ డాలర్స్‌ను తేసుకోవలసిన పరిస్థితి వచ్చింది· అయినా ఆ ప్రాజెక్టు పూర్తికాలేదు· అందువల్ల ప్రత్యేకంగా మనవిచేసేదేమంటే, వరంగల్ జిల్లాలో 80 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని, 1999–2000 సంవత్సరానికి బడ్జెటులో చెప్పారు· లక్ష్మి, సరస్వతి కాల్వలకు ఎస్టిమేషను 496 కోట్ల రూపాయలు వేశారు· దానిని ఎ·డి·బి·ఐ·కి అప్పగించారు· ఈ సంవత్సర కాలంలో మొత్తం డబ్బులను ఖర్చు చేయగలుగుతారాని నేను ప్రశ్నిస్తున్నాను· అయితే 1999–2000

సంవత్సరానికి ఈ మీ బడ్జెటులో 120 కొట్ల రూపాయలు మాత్రమే ఇచ్చారు. ఈ శ్రీరాం సాగర్ ప్రాజెక్టు క్రింద ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలలో ఎత్తిపోతల పథకాలకు 488 కోట్ల రూపాయలను శాంక్షను చేశారు. కానీ మనం చూస్తే ఆదిలాబాద్ వంటి జిల్లాలకు 480 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇస్తున్నాం అంటున్నాము. మరి దాని ఎస్టిమేటు

6.00 సా. | 598 లక్షల రూపాయలు, 6 ఎత్తిపోతపథకాలు ప్రారంభించారు. నిజామాబాదు జిల్లాలో 5,200 ఎకరాలకు నీరు ఇస్తామంటున్నారు. ఇక్కడ 3 ఎత్తిపోతల పథకాలకు బడ్జెటు కేటాయించింది 5 కోట్ల రూపాయలు. క్షునం ఈ బడ్జెటు వివరాలు చూసినట్లయితే చాలా ఆశ్చర్యకరంగా ఉన్నది. నిజామాబాదులో 3 ఎత్తిపోతల పథకాలు సుమారు 5, 6 సంవత్సరాలనుంచి ప్రారంభిస్తూనే ఉన్నారు. కాని ఇప్పటికి పూర్తి కాలేదు. ఇది మీరు గమనించవలసిన బాధ్యత ఉన్నది. శ్రీరామ్‌సాగర్ రెండవ దశ, కాకతీయ కాలువ, క్రింద వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో లక్షా 88 వేల ఎకరాలకు నీరు ఇస్తామంటున్నారు. ఇది సాధ్యమవుతుందా? ఇది గమనించవలసిన అవసరం ఉన్నది. సరస్వతి కాలువ క్రింద రెండు వేల సంవత్సరం నాటికి 32 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని అంటున్నారు. అదిలాబాదు జిల్లాలో కడెం కాలువ క్రింద 27 వేల హెక్టార్ల భూమికి నీరు ఇస్తామని అంటున్నారు. కాని దాని ఎస్టిమేటు 697.7 కోట్ల రూపాయలు మీరు రిలీజ్ చేసింది 20 కోట్ల రూపాయలు మాత్రమే. ఏవిధంగా నీరు ఇవ్వగలుగుతారో మంత్రిగారు మాకు సమాధానం చెప్పవలసి వుంటుంది. ఆదిలాబాదు జిల్లాలో కడెం కాలువ సరస్వతి కాలువల విషయం చూసినట్లయితే ఎస్టిమేటు 697.7 లక్షల రూపాయలు రిలీజ్ చేసింది 20 కోట్ల రూపాయలు దీనిని ఏవిధంగా పూర్తిచేస్తారు? శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు వరద కాలువ ఇది శ్రీ పి.వి. నరసింహారావు, ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేసారు. దాని ఎస్టిమేటు 1331.3 కోట్ల రూపాయలు. దీనివల్ల నల్గొండ, ఖమ్మం, వరంగల్, కరీం నగర్ జిల్లాలో చెరువులు నింపే వరద కాలువ. పరిపాలనాపరమైన శాంక్షన్ కూడా అయినది. కేంద్ర జల సంఘం అనుమతి కూడా ఇవ్వడం జరిగింది. 1999-2000 బడ్జెటులో 20 కోట్లు, మాత్రమే కేటాయించారు. దీనిని ఏవిధంగా చేయగలుగుతారు, దీనికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉన్నది. శ్రీశైలం కుడి కాలువ రాయలసీమ ప్రాంతంలో నీరు ఇచ్చే కాలువ దాని యొక్క ఎస్టిమేటు 939 కోట్ల రూపాయలు. మీరు ఇప్పటివరకు వ్యయం చేసింది 64 కోట్ల రూపాయలు 1999-2000 సంవత్సరానికి 67 కోట్లు రూపాయలు మాత్రమే రిలీజ్ చేస్తున్నారు. ఇది 2003 సంవత్సరం నాటికి పూర్తి కావాలి. బాధ్యత తీసుకున్నారు కాని 67 కోట్లు రూపాయలు మాత్రమే రిలీజ్ చేస్తున్నారు. శ్రీశైలం ఎడమ కాలువ క్రింద లక్షా 9 వేల 250 ఎకరాలకు నీరు ఇస్తామని అంటున్నారు. నల్గొండ జిల్లా అనావృష్టికి గురి అయ్యే ప్రాంతం. ఎడమ కాలువ క్రింద 212 గ్రామాలకు నీరు ఇవ్వవలసియున్నది. ఈ ప్రాజెక్టు వ్యయం 1230 కోట్ల రూపాయలు. బడ్జెటు కేటాయించింది 80 కోట్ల రూపాయలు మాత్రమే. దీనిని పూర్తి చేయడానికి ఎన్ని దశాబ్దాలు కావాలి దీనిని ఏవిధంగా పూర్తి చేయగలుగుతారు? శ్రీ ఎన్.టి. రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ తెలుగుగంగ ప్రాజెక్టు ప్రారంభించారు. తెలుగుగంగ ప్రాజెక్టు క్రింద కర్నూలు జిల్లాలో 43,750 హెక్టార్లు, కడప జిల్లాలో 67,581 హెక్టార్లు, చిత్తూరు

జిల్లాలో 21,043 హెక్టార్లు నెల్లూరు జిల్లాలో లక్ష, 360 ఎకరాలకు నీరు ఇచ్చే ప్రాజెక్టు· దానికి మొత్తం ఎస్టిమేటు 2,347 కోట్లు ఇప్పటివరకు ఖర్చు పెట్టినది 1233·86 కోట్లు· ఈ సంవత్సరం బడ్జెటులో కేటాయించింది 80 కోట్లు మాత్రమే· ఏ విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తారు· ఎన్నో దశాబ్దాలకు ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది· ఇంకా మద్దాసుకు 10 టి·ఎం·సి·ల నీరు ఇవ్వవలసి యున్నది· సోమశిల ప్రాజెక్టు టి·ఎం·సి· నీరు, డామ్ నిర్మాణం, రిజర్వాయర్ ఇవి అన్నీ లెక్కవేస్తే మీరు కేటాయించింది 24 కోట్ల రూపాయలు మాత్రమే, దీని క్రింద నీరు ఇవ్వవలసింది 1,00,115 హెక్టార్లు, ఇంతవరకు నీరు ఇచ్చింది 6,541 హెక్టార్లకు మాత్రమే ఇచ్చారు· మిగతావి ఏవిధంగా పూర్తి చేయగలుగుతారు? మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన ప్రాంతం, దుర్భిక్ష ప్రాంతం లక్షలాది మంది వ్యవసాయ కార్మికులు ఇతర ప్రాంతాలకు బ్రతుకుతెరువు కోసం వలస పోతున్నారు· జూరాల ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లాలో చాలా ప్రధానమైన ప్రాజెక్టు· 6·10 సా· 17·84 టి·ఎం·సి·ల నీరు నిల్వచేసే ప్రాజెక్ట్ అది· ఖరీఫ్ కాలంలో 1,040 హెక్టార్లకు, రబీ కలాంలో 6,400 హెక్టార్లకు నీరిచ్చే ప్రాజెక్ట్ అది· అక్కడ కాల్వలు చూస్తే మనం ఇప్పుడు ఏ పరిస్థితిలో ఉన్నామో అర్థమవుతుంది· కాల్వలు లేవు, త్రవ్వకం లేదు, డబ్బులు సక్రమంగా ఇవ్వటం లేదు· ఈ సంవత్సరం అదనంగా 24,700 హెక్టార్లకు నీరిస్తామని అంటున్నారు, 3,900 హెక్టార్లకు ఇంతవరకు నీరిచ్చామని అంటున్నారు· దీనియొక్క ఎస్టిమేట్స్ చూస్తే రూ· 219·64 కోట్లు అవుతుందని అంచనా వేశారు· ఈ కార్యక్రమం ఎ·ఐ·డి·పి· క్రింద ఇవ్వటం జరిగింది· మీరు బడ్జెట్‌లో పెట్టింది రూ· 43 కోట్లు మాత్రమే· ఏవిధంగా మీరు కాలువలు త్రవ్వుతారు? ఏ విధంగా అన్ని సౌకర్యాలు ఇవ్వగలుగుతారు? 24,700 హెక్టార్లకు ఏవిధంగా నీరు సప్లై చేయ గలుగుతారు? మంత్రిగారు స్పష్టంగా ఈ విషయం చెప్పవలసిన బాధ్యత ఉన్నది· భీమ ఎత్తిపోతల పథకం ఏమైనది· మహబూబ్‌నగర్ జిల్లాలో కీలకమైనటువంటి ఎత్తిపోతల పథకం ఈ భూమీ ఎత్తిపోతల పథకం· దీని యొక్క వ్యయ అంచనా రూ· 132 కోట్లు· మీరు దీనికి ఇప్పుడు బడ్జెట్‌లో పెట్టింది ఎంతంటే రూ· 10 కోట్లు మాత్రమే· ఏవిధంగా మీరు చేస్తారు? ఎత్తిపోతల పథకం ఎప్పుడు పూర్తవుతుంది? మీరు చెప్పవలసిన అవసరం ఉన్నది· ఇది ఇంకా ఎస్టిమేట్స్ స్థాయిలోనే ఉన్నది, పరిశీలనలోనే ఉన్నది· ఇది పరిశీలనా కార్యక్రమం మాత్రమే, దీనికి శంఖుస్థాపన మాత్రమే చేశారు· దీనికి రూ· 10 కోట్లు మాత్రమే మనం ఇచ్చాము· అదేవిధంగా పులివెందుల బ్రాంచ్ కెనాల్· అనంతపురం, కడప జిల్లాలో సుమారు 24,187 హెక్టార్లకు నీరిచ్చి, 10 టి·ఎం·ఇ·ల నీరు నిల్వ చేసే సామర్థ్యం కలది ఇది· పిత్రాపతి బ్యాలన్సింగ్ రిజర్వాయర్ విషయానికి వస్తే దీనియొక్క మిస్కోర్పం 16,850 ఎకర్లాలు· కాని మీరు దీనికి ఎన్ని కోట్ల రూపాయలు పెట్టారంటే రెండు వేల సంవత్సరానికి ఇన్వెస్ట్ చేసింది రూ· 3 కోట్లు మాత్రమే· ఇది ముఖ్యమైన కార్యక్రమం· నిజాంసాగర్ ప్రాజెక్ట్ పరిస్థితి మీరు చూస్తున్నారు, దీని పరిస్థితి కూడా అదే· మొత్తం మడ్డి పట్టుకుపో ఉంది· రూ· 114·54 లక్షలు దానిపై వ్యయం చేస్తే ఇంకా కాలువల తవ్వకాలు కూడా జరగలేదు· దానికి రూ· 290 లక్షలు మాత్రమే మీరు రిలీజ్ చేశారు· ఈ విషయంలో మీరు ఆలోచించవలసిన బాధ్యత ఉంది· రాళ్లబండ అంతర్రాష్ట్ర ప్రాజెక్ట్ ఉంది· అది కూడా అవిధంగానే ఉన్నది· దానికి రూ· 60 లక్షలు పెట్టారు·

ఈవిధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. రెండవది తుంగభద్ర ప్రాజెక్ట్, ఇది ప్రధానమైన ప్రాజెక్ట్, ముఖ్యమైన ప్రాజెక్ట్, దాని కాలువలు ఆధునీకరణ చేసేందుకు రూ.44 లక్షల 26 వేలు మాత్రమే పెట్టారు, పరిపాలనా ఆమోదం వచ్చింది. దీనియొక్క బడ్జెట్ లెక్కలు చూస్తే ఈ సారి రీవేక్ చేసింది రూ.2 కోట్లు మాత్రమే. ఈ తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ గురించి కూడా మీరు ఆలోచించాలి. అనంతపూర్ హైలెవెల్ కెనాల్ మనం త్రవ్వినట్లయితే మొత్తం చెరువులను మనం నింప గలుగుతాము, అక్కడి దుర్భిక్ష పరిస్థితులను పారద్రోలగలుగుతాము, అనావృష్టిని పారద్రోలగలుగుతాము. రాయలసీమ, ముఖ్యంగా అనంతపూర్ సస్యశ్యామలం అయ్యే అవకాశాలు ఉన్నాయి. పెద్దపెద్ద చెరువులు అక్కడ ఉన్నాయి. హైలెవెల్ కెనాల్ బాగా త్వవ్వి వీటిలో నీరు నింపగలిగితే అనంతపురం సస్యశ్యామలం అవుతుంది. దీనికి ఖర్చు చూస్తే సుమారు నూరు కోట్ల రూపాయలు అవుతుంది. కాబట్టి ఈ తుంగభద్ర గురించి మీరు గట్టిగా ఆలోచించాలి. అయితే మీరు కాల్వలు ఆధునీకరణకు మాత్రమే కేవలం రూ.2 కోట్లు పెట్టారు. ఈ హైలెవెల్ కెనాల్ విషయం మరచిపోయారు. దాని గురించి ఆలోచించటంలేదు. ఇందులో విపరీతంగా నీరు ప్రవహిస్తూ ఉంటుంది. కృష్ణకు నీరు పోతుంటుంది. కాబట్టి హైలెవెల్ కెనాల్ త్రవ్వితే అనంతపురం దుర్భిక్ష పరిస్థితుల నుండి విముక్తి అవుతుంది. రాఘవేంద్ర నీటి మళ్లింపు పథకం చాలా ప్రధానమైన, చాలా ముఖ్యమైనది. ఈ పథకాన్ని చూస్తే దానియొక్క ఎస్టిమేట్ రూ.133.36 కోట్లు, దీని క్రింద 10,000 ఎకరాలు సేద్యం అవుతుంది. 1999-2000 సంవత్సరానికి గాను దీని క్రింద రూ.10 కోట్లు మాత్రమే విడుదలచేశారు. దీనితో ఇన్వెస్టిగేషన్ ఎప్పుడు పూర్తవుతుంది? ఏ దశాబ్దంలో పూర్తవుతుంది? ఈ విషయాలు మీరు అర్థం చేసుకోవాలి. చాగలనాడు ఎత్తిపోతల పథకం ఉన్నది. 35 ఎకరాలకు నీరు ఇస్తున్నది. ఈ పథకం అమలుచేయటం కోసం అక్కడ సేద్యం చేసుకునే రైతులు ఎకరానికి రూ.3000 ఇస్తేనే ఈ ప్రాజెక్ట్ ప్రారంభిస్తామని ఒక కండిషన్ పెట్టారు. రైతులు ఇవ్వగలుగుతారా? ఎవరైనా ఇచ్చేందుకు ముందుకు వచ్చారా? కాబట్టి ఈ ప్రాజెక్ట్ అయ్యే అవకాశమే లేదు. శ్రీకాకుళం జిల్లాలోని వంశధార ప్రాజెక్ట్ ఉంది. చాలా కాలం నుండి మాస్తున్నాము, దీనిని పూర్తిచేయవలసిన అవసరం ఉన్నది. క్రొత్తగా ఈ సంవత్సరం మాసినట్లయితే 20,166 హెక్టార్లకు నీరిస్తామని అంటున్నారు. అయితే ఈ వంశధార ప్రాజెక్ట్ ఫేజ్ 1కు రూ.8కోట్లు మాత్రమే 1999-2000 సంవత్సరానికి ఇచ్చారు. నాకు తిరుపతి మంగళవాని కార్యక్రమం గుర్తుకువస్తున్నది. 50 మందిని మంగళవాడు ఒకేసారి జమచేసి వీడికి కొంచెం, వాడికి కొంచెం గొరుగుతాడు. ఈయొక్క తిరుపతి కార్యక్రమం లాగా ఆ రూ.8 కోట్లు పెట్టారు. ఈ పథకం అటువంటిదే. వంశధార రెండవ దశ పరిస్థితి చూస్తే ఒరిస్సా ప్రభుత్వ నుండి ఇప్పటివరకు పరిష్కారం రాలేదు. ఆ ప్రాజెక్ట్ పూర్తయ్యే అవకాశమే లేదు. ఒకవేళ పూర్తయ్యిట్లయితే 43,411 హెక్టార్లకు నీరందించే సేద్యంలోకి తెచ్చే అవకాశం ఉంది. అదీ చాలా వెనుకబడ్డ ప్రాంతం, మెట్ట ప్రాంతం. అటువంటి ప్రాంతం అభివృద్ధయ్యే అవకాశం ఉంది. దానికి కేటాయించింది రూ.750 కోట్లు మాత్రమే. ప్రభుత్వం దీనిని ఇంతవరకు పరిశీలించలేదు. ఒరిస్సా వారిని అడిగేది లేదు. ఏమీ చేయటంలేదు. ఇక్కడి పరిస్థితి ఈ విధంగా ఉంది. తెలుగొండ ప్రాజెక్ట్ విషయానికి వస్తే దీనిని మొన్ననే మన ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేశారు. 1999కి దాని యొక్క

బడ్జెట్ చూస్తే రూ·135·34 కోట్ల రూపాయలకుగాను మీరు ఎలాట్ చేసింది రూ·10 కోట్లు మాత్రమే· శంఖుస్థాపన చేసి వదిలేయటమేనా? కడప జిల్లాలోని గండికోట రిజర్వాయర్ 70,000 హెక్టార్లకు నీరిస్తుంది· దీని ఎస్టిమేట్ రూ·130 కోట్లు· దానికి కూడా రూ·10 కోట్లు మాత్రమే ఇచ్చారు· ఎప్పుడు పూర్తవుతుంది? ఏ దశాబ్దానికి పూర్తవుతుంది? ఏవిధంగా పూర్తవుతుంది? చెప్పవలసిన బాధ్యత మంత్రిగారిపై ఉందని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను·

6·20 సా· కడప జిల్లాలో 70 వేల ఎకరాలకు నీరందిస్తామని మీరు శంఖుస్థాపన చేశారు· కాని దానికి పది కోట్ల రూపాయలు మాత్రమే రిలీజ్ చేయడం జరిగింది· కర్నూలు కడప కెనాల్ ఆధునీకరణలో భాగంగా కెనాల్ తవ్వడానికి, కడప జిల్లాలోని వివిధ భూములకు 69 వేల ఎకరాలకు నీరు ఇస్తామంటున్నారు· జపాన్ ఓవర్‌సీస్ ఎకనామిక్ కోఆర్డినేషన్ ఫండ్ ద్వారా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నారు· దీనికోసం మొత్తం రు·550 కోట్ల రుణం క్లేమ్ చేయడం జరిగింది· కాని ఈ రుణాన్ని కూడా పూర్తిగా ఉపయోగించడం లేదు· మీరు ఈ 1999-2000 సంవత్సరానికి కేవలం రు· 70 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో పెట్టారు· రు· 550 కోట్లు జపాన్ ప్రభుత్వం ఇస్తుంటే మీరేమో రు· 70 కోట్లు మాత్రమే పెట్టారు· దీనిని గమనించవలసిన అవసరముంది· అనావృష్టి పీడిత జిల్లాలైన కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలోని గ్రామ చెరువులను నింపడం ద్వారా భూగర్భ జలవనరులను పెంపొందించి తద్వారా ఆ ప్రాంతాల మంచినీటి అవసరాలు తీర్చడం కోసం ఉద్దేశించిన హంద్రీనీవా పథకానికి పరిపాలనా మంజూరు కూడ ఇచ్చింది· దీనికి రు·63·44 కోట్లు అన్నారు· దీనికి బడ్జెట్ పెట్టింది చాల తక్కువ అని గమనించాలని కోరుతున్నాను· ఈ విధంగా కేటాయిస్తే అవి ఎప్పుడు పూర్తి అవుతాయో ఆలోచించాలని మనవిచేస్తున్నాను· పులివెందల బ్రాంచ్‌కెనాల్ అన్నారు· దానికి ఎంత కేటాయించారో గమనించాలని కోరుతున్నాను· పోలవరం ప్రాజెక్టువిషయానికి వస్తే ఇది విద్యుత్ ప్రాజెక్టు· దానికి కేవలం రు·5 కోట్లు మాత్రమే పెట్టారు· కేవలం ఇన్‌వెస్టిగేషన్ కోసం ఆడబ్బు కేటాయించారా అని అడుగుతున్నాను· రాయలసీమ ప్రాంతంలో దుర్భిక్ష పరిస్థితులను పారద్రోలే ప్రాజెక్టు అయిన హంద్రీనీవా సుజల స్రవంతి చాల ప్రధానమైన ప్రాజెక్టు· ఈ ప్రాజెక్టు క్రింద కర్నూలు జిల్లాలో 80 వేల ఎకరాలకు, అనంతపురం జిల్లాలో 3·45 లక్షల ఎకరాలకు, కడప జిల్లాలో 35,500 ఎకరాలకు, చిత్తూరు జిల్లాలో 1·40 లక్షల ఎకరాలకు మరియు ఎత్తిపోతల పథకం ద్వారా దాదాపు లక్ష ఎకరాలు సేద్యమయ్యే ఈ పథకానికి మీరు బడ్జెట్‌లో పెట్టింది కేవలం రు·20 కోట్లు మాత్రమే· ఎందుకు పెట్టారు? ఇన్‌వెస్టిగేషన్ కోసమా? ఇక గాలేరు-నగరి సుజల స్రవంతి· ఇది ప్రధానమైన ప్రాజెక్టు దీని ఎస్టిమేట్ రు·1296·37 కోట్లు· జలసంఘం అనుమతి కూడా పొందారు· దీనికి మీరు పెట్టింది చాల కొద్ది మొత్తం అంటే కేవలం రు·25 కోట్లు మాత్రమే· పులిచింతల ప్రాజెక్టు అదే పరిస్థితి· కేవలం రు· 4 కోట్లు మాత్రమే పెట్టారు· కల్వకుర్తి ఎత్తిపోతల పథకం మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రధానమైనది· దీనికి రు·15 కోట్లు మాత్రమే కేటాయించారు· నెల్లంపాడు, ఇది కూడా మహబూబ్ నగర్ జిల్లాకు

చెందింది· దీనికి కేటాయించిన మొత్తం ఎంత ఉందో మీరే అర్థం చేసుకోవలసివుంది· సోమశిల పరిస్థితి అంతే ఉంది· ఇచ్చంపల్లి, కొవ్వాడ కాలువ, భూపతిపాలెం, పెద్దగడ్డ రిజర్వాయర్, మోదుకుంట వాగు, ఎర్రవాగు ఇవన్నీ చూస్తే దయ్యాల్లో ఉన్నాయి· ఆంధ్ర, మహారాష్ట్ర ప్రభుత్వాలు జాయింట్ సర్వే చేసిన పెనిగొండ ప్రాజెక్టు విషయంలో ఒక్క పైసా కూడా పెట్టలేదు· మీరు ఆలోచించవలసిన అవసరముంది·

ఇక మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల్ని విషయానికి వస్తే ఆంధ్ర, బుగ్గవంక, యోగివేమన రిజర్వాయర్ వీటికి నబార్డు నుండి తీసుకుంటున్నారు· ఇంకా కలసప్రాజెక్టు, తాండవ రిజర్వాయర్ ఇవన్నీ మధ్యతరహా ప్రాజెక్టులు, మీరు వీటిని ఎప్పుడు పూర్తి చేస్తారు? ఈ మధ్య తరహా ప్రాజెక్టులు గత 10, 20 సంవత్సరాల నుండి నడుస్తున్నాయి· ఇప్పటికే కొన్ని పూర్తి కాలేదు· వీటన్ని ఇకనైనా పూర్తి చేయవలసిన బాధ్యత మీ మీద ఉంది· కొన్ని వేల, లక్షల ఎకరాలు వీటి క్రింద సేద్యమవుతాయి· మీరు కేటాయించిన నిధులతో ఈ ప్రాజెక్టులను 2000 సంవత్సరం నాటికి పూర్తిచేయగలరా లేదా స్పష్టంగా చెప్పవలసిన బాధ్యత మీమీద ఉంది· ఇరిగేషన్ ప్రాజెక్టుల నిమిత్తం మీరు ప్రపంచబ్యాంకు నుండి రు·19,900 కోట్లు తీసుకుంటున్నారు· ఈ ప్రాజెక్టులను ఓవర్‌సీస్ ఎకానామిక్ కోఆర్డినేషన్ ఫండ్, జపాన్ నుండి రు·550 కోట్లు, గ్రామీణ మౌలిక సదుపాయాల కార్యక్రమం క్రింద నబార్డు నుండి రు·693 కోట్లు, ఉమ్మడి సాగునీటి ప్రాజెక్టుల కార్యక్రమం క్రింద రు·562 కోట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటివనరుల అభివృద్ధి సంస్థ బాండ్ల ద్వారా రైతుల నుండి తీసుకున్నది రు· 307 కోట్లు తీసుకున్నారు· ఈ భారీ ప్రాజెక్టులు, మధ్య తరహా ప్రాజెక్టులు, ఇన్‌వెస్టిగేషన్ ప్రాజెక్టులు ఇవన్నీ మీరు ఈ పిధంగా ఖర్చు చేస్తే అవి పూర్తి కావడానికి దశాబ్దాలు కావలసివుంటుంది· మే హయాంలో పూర్తి కావు· మళ్లీ మీరు వచ్చినా అప్పుడు కూడా మే హయాంలో కావు· వారి హయాంలో కూడా పూర్తి కాలేదు· మళ్లీ మే హయాంలో కూడా పూర్తి అయ్యేట్లు కనపడడం లేదు· అవన్నీ పూర్తి కావాలంటే రు· 20 వేల కోట్లు కావాలి· అప్పుడే సాధ్యమవుతుంది· అప్పుడే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సస్యశ్యామలమవుతుంది· దీనికి చాల వనరులు సమీకరించవలసిన అవసరముంది· ఈ ప్రాజెక్టులను పూర్తి చేయవలసిన బాధ్యత మీమీద ఉంది· దీనిని ఆలోచించమని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను·

శ్రీ విద్యుచ్ఛక్తి చాలా ప్రధానమైన విషయం, యింములో జనరేషన్, ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ సంస్థలున్నాయి, జనరేషన్‌ను ప్రైవేటైజ్ చేసేశారు, ట్రాన్స్‌మిషన్‌ను కొంత మీచేతిలో పెట్టుకున్నారు· డిస్ట్రిబ్యూషన్‌ను కూడా ప్రైవేటైజ్ చేస్తున్నారు, యిదీ మీరు గమనించవలసిన బాధ్యత ఉంది· ఈనాడు మనకు 15 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంది, దీన్ని మీరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది· శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రం నుంచి, విజయవాడ ధర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి, యితర విద్యుత్ కేంద్రాల నుంచి మీరు ఆరు లేక ఏడు వేల మెగావాట్లను ఉత్పత్తి చేస్తున్నారు, యింకా ఆరువేల మెగావాట్ల ఉత్పత్తి కావాలి, అప్పుడే మనరాష్ట్రం అభివృద్ధి చెందుతుంది, మన వ్యవసాయరంగం అభివృద్ధి చెందుతుంది, పరిశ్రమలుకూడా అభివృద్ధి చెందుతాయి.

అంతేగాకుండా గ్రామీణప్రాంతాల్లో లోఓల్టేజీ సమస్య కూడా తీరుతుంది, అంతేగాని ప్రస్తుతం ఉన్నటువంటి ఆరు లేక ఏడు వేల మెగావాట్లతో సమస్యను పరిష్కరించడం సాధ్యంకాదు. ఈ విషయాన్ని మీరు ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. కాని మీరు తెలియజేయడం లేదు. పంటలు ఎండిపోయి రైతులు యిబ్బందులు పడుతున్నారు, 9 గంటలు యిస్తాం, 12 గంటలపాటు కరెంట్ యిస్తాం అని మీరు తప్పుడు వాగ్దానాలు చేస్తున్నారు, అన్నమాట మీద మీరు నిలబడడం లేదు. సబ్‌స్టేషన్‌లను ఎప్పటికప్పుడు తిరుగుతూ యిన్‌స్పెక్షన్ చేయాలి. 132 కె.వి. 202 కి.వి. 220 కె.వి. సబ్‌స్టేషన్లను పెట్టవలసిన అవసరం ఉంది. ఇన్ని సబ్‌స్టేషన్లను పెట్టి 12 వేల మెగావాట్ల ఉత్పత్తి చేసినపుడే మనం సంపూర్ణంగా విద్యుచ్ఛక్తిని ప్రజలకు యివ్వగలం. ఈనాడు మీరు ప్రపంచబ్యాంకు నుంచి అప్పు తెచ్చుకుంటున్నారు. తెచ్చిన అప్పును సక్రమంగా వినియోగించి ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి ప్రయత్నం చేయాలి, కాని మీరు అన్నింటినీ ప్రైవేట్‌పైజ్ చేయడానికి చేస్తున్నారు, డిస్ట్రిబ్యూషన్‌ను ప్రైవేట్‌పైజ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. బాధ్యతలు వదులుకొని, చేతులు దులుపుకొని, వాళ్లకు యిచ్చేశాము, వారితో చూసుకోండని ప్రజలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పుతున్నారు. యిది చాలా విపరీతమైన విషయం.

ఈనాడు యిండ్లలో నివశించే వారికి ఫ్యాన్లు కావాలి, వంట చేయడానికి కరెంట్ కావాలి, గ్యాస్ కావాలి, విద్యుచ్ఛక్తి లేనిదే ప్రజా జీవితం లేదు, మానవ జీవితం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. విద్యుచ్ఛక్తి చాలా ప్రధానమైనది, దీనికోసం కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు, కోట్ల రూపాయలు ఖర్చు చేసిన విద్యుచ్ఛక్తి సంస్థ దివాలా తీసింది. ఈనాడు రెండువేల కోట్ల రూపాయల రుణంతో బాధపడుతున్నారు. ఈ విషయాలను గమనించి తక్షణమే ఏమి చర్యలు తీసుకుంటారో తీసుకోవలసిందిగా విద్యుచ్ఛకిత మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, నేను ఎక్కువగా సమయం తీసుకోకుండా ముగిస్తాను, మన ఆంధ్ర రాష్ట్రంలో ఈనాడు రైతులు పంటలు పండిస్తున్నారు, లోఓల్టేజీ సమస్య వల్ల రైతులు నానా యిబ్బందులు పడుతున్నారు. పంటలు ఎండిపోయి నష్టాలకు గురవుతున్నారు, కావున మీరు ట్రాన్స్‌ఫార్మర్స్ యివ్వండి, సక్రమంగా విద్యుత్‌ను సరఫరాచేయాలని కోరుతూ నాకు ఈ అవకాశాన్ని యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి:– అధ్యక్షా, ఈ రోజు యిరిగేషన్‌కు సంబంధించి మైనర్ యిరిగేషన్, పవర్, అదేవిధంగా సైన్స్‌అండ్ టెక్నాలజీ మరియు ఎన్విరాన్‌మెంట్‌కు సంబంధించిన డిమాండ్స్‌పై మాట్లాడడానికి అవకాశం కల్పించారు.

ఇరిగేషన్‌కు సంబంధించి ఈ రాష్ట్రంలో 413 లక్షల ఎకరాల భూమి సాగుకు అవకాశం కలిగేదిగా ఉంది. దాంట్లో సాగు అయ్యే భూమి 292 లక్షల ఎకరాలు మాత్రమే.

ఈసాగు అయ్యే ప్రాంతంలో 122 లక్షల ఎకరాలు మాత్రమే వివిధ సాగునీటి వనరుల క్రింద సాగు అవుతున్నది, యిది మొత్తం సాగు ఏరియాలో 41 శాతం మాత్రమే. అదే విధంగా ఇరిగేషన్ సౌకర్యం కల్పించడానికి అవకాశం ఉన్న భూమి 217 లక్షల ఎకరాలు, ఇది సాగుకు అవకాశం ఉండే భూమిలో 56 శాతం మాత్రమే. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. 217 లక్షల ఎకరాలకు సాగుచేయడానికి అవకాశం ఉంటే, 122 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందిస్తున్నామంటే, ఇరిగేషన్‌కు ఈ పరిస్థితి ఏర్పడడం చాలా దురదృష్టకరం.

ఇరిగేషన్‌కు ఈ సంవత్సరం చాలా పెద్ద ఎత్తున నిధులు కేటాయించామన్నారు. మొత్తం ప్లాన్ క్రింద నాన్‌ప్లాన్ క్రింద ఇరిగేషన్‌కు రూ. 2520,87,79,000/- లు బడ్జెట్‌లో కేటాయించారు, ఇది మొత్తం రాష్ట్ర బడ్జెట్‌లో 11 శాతం. రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ. 22792 కోట్లు ఉంది, అందులో రూ. 2520 కోట్లు ఇరిగేషన్‌కు ఇచ్చారు. అంటే దాదాపు 11 శాతం ఇచ్చారు. చాలాసెద్ద ఎత్తున కేటాయింపులు ఇచ్చారు, అదే విధంగా ప్లాన్ బడ్జెట్ క్రింద రూ. 1132 కోట్లు యిచ్చారు, అంటే 24 శాతం, ఇచ్చారు. కేటాయింపులు బాగానే ఉన్నాయి, ప్రాజెక్టుల పరిస్థితి చూస్తే, కేటాయించిన మొత్తాలు ఖర్చు కావడం లేదు, అమలుచేసే తీరులో చాలా లోపభూయిష్టమైన విధానాలున్నాయని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఏదైనా ప్రాజెక్టుకు సంబంధించి పనులుచేపడితే ఎస్.ఎస్.ఆర్. కన్నా ఎక్కువ రేట్లను కోట్ చేయడం, టెండర్లను పిలవడంలో లోపభూయిష్టమైన విధానాలను అవలంబించడం, కోటీశ్వరులు టెండర్లలో పాల్గొనడం, అదేవిధంగా మాఫియాలు, రాజకీయ నాయకులు పాల్గొని రౌడీయిజం, దౌర్జన్యాలు చేసే పరిస్థితులు కొనసాగడం, తర్వాత అందరూ కాంప్రొమైజ్ కావడం తదితర అనుచితమైన కార్యకలాపాల వల్ల మొత్తం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు, ఈ విషయాలన్నింటినీ ఈ మధ్యనే చూశాం, ఏవైనా టెండర్లను పిలిస్తే, అందులో ప్రత్యక్షంగా రాజకీయనాయకులు జోక్యం చేసుకోవడం, మంత్రులు జోక్యం చేసుకోవడం, ఎం.ఎల్.ఏలు, అటు కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లు ఇటు తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లు జోక్యం చేసుకుని సర్దుబాటు చేసుకుంటున్నట్లు పేపర్లో వచ్చింది. ఈరకంగా రాజకీయ నాయకులు, అధికార పార్టీ వారు టెండర్లలో పాల్గొని అధిక రేట్లకు కోట్ చేసి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుంటే ప్రాజెక్టులు ఏవిధంగా పూర్తి అవుతాయి? నిధుల కేటాయింపులు బాగానే ఉన్నాయి, కాని పనులు కావడం లేదు, ఇది గమనించవలసిన అవసరం ఉంది. ప్రాజెక్టుల అవసరాలు ఎక్కువగా ఉన్నాయి, కేటాయింపులు ఎక్కువగానే పెట్టారు, అయితే వాటి వినియోగం మాత్రం తక్కువగా ఉంది, బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాలను ఖర్చు పెట్టే తీరు ఆ విధంగా ఉంది.

అవినీతి చాలా పెద్ద ఎత్తున కొనసాగుతోంది. టెండర్లను పిలవడంలో అవినీతి చోటు చేసుకుంటోంది. ఇరిగేషన్‌కు సంబంధించి ఎలాంటి అకౌంటబిలిటీ లేదు, అటు ప్రభుత్వానికి లేదు, ఇటు అధికారుల మీద లేదు, యిది గత అనుభవాలనుబట్టి చూస్తే అర్థం అవుతోంది. మంత్రుల ప్రసంగాలను చూస్తే, శాసనసభలో అనేకసార్లు చేసిన బడ్జెట్ ప్రసంగాలను

చూసినట్లయితే, వారు మాట్లాడిన దానికి, పూర్తి స్థాయిలో అమలుచేయడానికి, ఆచరణలో పెట్టడానికి చాలా తేడాలున్నాయి. ఈ ప్రాజెక్టుల అమలు విషయం సరిగా లేకపోవడంవల్ల ఎటువంటి ప్రయోజనాలు కలుగడం లేదు. ఈ రాష్ట్రంలోని మొత్తం ప్రాజెక్టులను ప్రయారిటైజ్ చేసుకొని, వాటిని పూర్తిచేసి, ఫలితాలను ప్రజలకు అందించాలనే స్పష్టమైన వైఖరి ప్రభుత్వానికి లేదని ఈ బడ్జెట్ ప్రతిపాదన చూస్తే తెలుస్తోంది. ఈ ప్రాజెక్టుల ఫలితాలు పూర్తిస్థాయిలో లేవని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. భూసేకరణ అంతా

6-40 సా. భూటకంగా వున్నది. ఇందులో అనేక స్కాములున్నాయి. ఇందులోకి మధ్య దళారీలు వస్తున్నారు. అనేకమంది చొరబడుతున్నారు. అనేక కుంభకోణాలు పెద్ద ఎత్తున సభముందు, బయటకు వస్తున్నాయి. అనేక విధాలుగా మన ముందు ఉన్నాయి. ఏలేరు, ఎత్తిపోతల ప్రాజెక్టు భూసేకరణ అనేక లోపభూయిష్టంగా వున్నది. కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారు. పట్టించుకునే పరిస్థితి లేకపోవడం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. పాలక వర్గాలు గమనించవలసిన అవసరం వున్నది. ఒక పరిస్థితి గమనించాలి. బెంగాలులో ఇరిగేషన్‌కు వారి బడ్జెట్‌లో చాలా తక్కువ కేటాయించి ఎక్కువ ఫలితాలు సాధిస్తారు. మన రాష్ట్ర కేటాయింపుల్లో 3వ వంతు మాత్రమే ఇరిగేషన్‌కు ఆ రాష్ట్రంలో కేటాయిస్తారు. కేటాయించిన డబ్బును సమర్థవంతంగా ఖర్చు చేయడం ద్వారా 2 వేల సంవత్సరం నాటికి 80 శాతం ఇరిగేషన్ వచ్చే పరిస్థితి ఉంది. మన పరిస్థితి అలా లేదు. ఇవాళ మనం 40 శాతం దగ్గర వున్నాం. అంటే, అటో, ఇటో 43 వుండవచ్చు, తప్ప పెద్ద ఎత్తున పెంచే వైపు మనం లేదని కనిపిస్తున్నది. ప్రాజెక్టుల కోసం ప్రపంచ బ్యాంకు నుంచి అప్పులు తెస్తున్నారు. ఒసిఎఫ్‌నుంచి తెస్తున్నారు. కెనాల్‌కు లైనింగుకు కొన్ని వందల కోట్లు ఖర్చు చేస్తున్నారు. షాబాదు బండలు వేస్తే కొట్టుకుపోయాయి. ఇట్లాంటి వాటికి అప్పులు తెచ్చి లైనింగుకు పెట్టి, తాత్కాలికంగా పని చేస్తే అప్పు మాత్రం ప్రజలు కట్టాలి – లాభం మాత్రం కాంట్రాక్టరుకు పోతుంది. ఏ విధంగా ప్రజలకు ఉపయోపడుతుందని గమనించాలి. కెని కెనాల్ రీమోడలింగు కోసం ప్రపంచ బ్యాంకునుంచి అప్పు చేయబోతున్నారు. ఇప్పటివరకు పూర్తికాలేదు. తుంగభద్ర హైలెవెల్ కెనాల్ వెనుకబడ్డ అనంతపూర్ ప్రాంతానికి సంబంధించింది, బడ్జెట్‌లోపెట్టడం తప్ప ఖర్చు చేసే పరిస్థితి లేదు. పూర్తిచేయాలనే పరిస్థితి లేదు. వరల్డ్ బ్యాంకునుంచి అప్పు తెస్తున్నాము. చాలా కండిషన్స్ ఉన్నాయి. రెండు, మూడు కండిషన్స్ దృష్టిలో పెట్టుకుని టెండర్లు పిలువాలి అంటున్నారు. ప్యాకేజెస్ తయారు చేయమంటున్నారు. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు పాల్గొనే అవకాశం కల్పిస్తున్నారు. దీనివల్ల కోటీశ్వర్లు, వచ్చి పాల్గొనే ఎక్కువ రేటు కోట్ చేసే డబ్బు దుర్వినియోగం చేస్తున్నారు. గౌ. మంత్రిగారు, గౌ. ముఖ్యమంత్రిగారు సభలో చెప్పారు. వరల్డ్ బ్యాంకునుంచి అప్పుతెస్తే 10 శాతం మాత్రమే వడ్డీ వేస్తుందని అన్నారు. అంతకు తక్కువ వచ్చేవారు వుంటే, ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో వుంటే చెప్పండి అన్నారు. ఎగ్రిమెంట్‌లో 10 శాతం వున్నా, తీర్చే పరిస్థితి వచ్చేసరికి డాలర్లలో చెల్లించాలి. రూపాయి కన్‌వర్షన్‌కు పోతే మొత్తం ఓవర్‌హెడ్ ఖర్చులు కలుపుకుంటే నూటికి 24 శాతం దాకా పోతుంది. ఏదీ చెప్పకుండా, ఎగ్రిమెంటులో పది శాతం అని చెప్పి, ప్రపంచ బ్యాంకు ఉపయోగపడుతుందని లెక్కలు చెప్పుతున్నారు.

ఇది సర్వోండి కాదు; మరొక్కసారి పరిశీలన చేసుకోవాలి. వరల్డ్ బ్యాంకు నుండి 990 కోట్లు లెస్తున్నామని, ప్రపంచ బ్యాంకు సహాయం అని వ్రాశారు. ప్రపంచ బ్యాంకు ఏడ్ అంటే, అప్పు అని స్పష్టం చేయాలి. ప్రపంచ బ్యాంకు సహాయం అంటే ఉచితంగా వస్తుందని అర్థమా? గ్రాంటు రూపేణా వస్తుందా? ఏమి అనుకోవాలి? అప్పు అయితే అప్పు అని వ్రాయాలి. తప్ప సహాయం అని వ్రాయడం ఏరకంగా ప్రజలు అర్థం చేసుకోవాలి? వాస్తవంగా, మేజర్ ప్రాజెక్ట్స్ వున్నాయి. పరిస్థితి చూస్తే ఇప్పటికో పూర్తి అయ్యేట్లు కనిపించడం లేదు. కృష్ణానదిపై ప్రాజెక్టులు అసంపూర్తిగా వున్నాయి. ఎన్టీఆర్ తెలుగు గంగ, శ్రీశైలం ఎడమ గట్టుకాలువకు శంకుస్థాపన చేసి 10 ఏళ్ళు అయింది. 10 ఏళ్ళ కాలంలో పూర్తి చేస్తామని చెప్పారు. దాదాపు 1188 కోట్లు ఖర్చు చేశారు. దీని మొత్తం ఖర్చు 72347 కోట్లతో 2 లక్షల 37 వేల హెక్టార్ల భూమి పారుతుంది. 1999 వరకు 1188 కోట్లు ఖర్చు చేస్తే ఇప్పటివరకు 3 వేల ఎకరాలకు మాత్రమే ఇప్పటివరకు నీరు అందింది. దానివల్ల ప్రయోజనం లేకుండా పోయే పరిస్థితి వచ్చింది. గత సంవత్సరం డిసెంబరు నాటికి 45 కోట్లు ఖర్చు చేశారు. యీ సంవత్సరం బడ్జెట్‌లో 80 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం వచ్చే మార్చి నాటికి 99 ఆఖరున మేము సాగుకు అవకాశం కల్పిస్తామని అంటున్నారు. ఇది అందరు నమ్మే దశ కాదని మీద్వారా ప్రభుత్వానికి తెలియ చేస్తున్నాను. అనేక సందర్భాల్లో ప్రకటనలు చేశారు. కాని ఆచరణలోకి వచ్చేసరికి పరిస్థితి యీ విధంగా ఉంది. 240 కోట్లకు 80 కోట్లు పెడితే యీ ప్రాజెక్టు యొక్క ఫలితం ఏరకంగా ప్రజలకు పోతుంది? వెనుకబడిన ప్రాంతం అయిన రాయలసీమకు ప్రాజెక్టు ఫలితాలు ఎంతోకాలం నుంచి, 1983 నుంచి ఇప్పటివరకు అందడం లేదు; ఖర్చు చేస్తున్నప్పటికీ కూడా వారికి నిరాశను మిగిల్చే కేటాయింపు చేశారు తప్ప అవసరమైన కేటాయింపు చేయలేదని మీద్వారా తెలియ చేస్తున్నాను. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ గురించి నల్లగొండ జిల్లా ప్రజలు పోరాటాలుచేశారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువను స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు శంకుస్థాపన చేశారు. వెంటనే ఆ ప్రాంతం కరువు పరిస్థితిని చూసి లిఫ్టు ద్వారా పూర్తి చేయాలన్నారు. తరువాత నీరంగంతో చేయలా అని కాలయాపన చేశారు. 1989-90 వరకు కాంగ్రెసు వారు పైసా ఖర్చు చేయలేదు. ప్రాజెక్టు కాదని కాంగ్రెసు నాయకులు ఆ ప్రాజెక్టును మూతవేశారు. ఈ ప్రభుత్వం వచ్చింది; వచ్చే ముందు ఎన్నికల్లో నల్గొండ జిల్లాకు తెలుగుదేశం నాయకులు వచ్చి మేము అధికారంలోకి వస్తే శ్రీశైలం ప్రాజెక్టును 5 ఏళ్ళలో పూర్తిచేస్తామని, నీరు తెస్తామని కట్టుబడి వున్నామని ప్రకటన చేశారు. వాస్తవంగా ప్రజలు నమ్మి అధికారం ఇచ్చారు. యీ ప్రాజెక్టు పరిస్థితి చూస్తే, మొత్తం 1230 కోట్లు అవసరం ఉంటే, నేటి వరకు ఖర్చు చేసింది 213 కోట్లు మాత్రమే. మార్చివరకు ఇంకా 30 కోట్లు ఖర్చు చేస్తామంటూ మంత్రిగారు శాసనసభలో ప్రకటన చేశారు. దీనికోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో 80 కోట్లు పెట్టారు. 1999 సెప్టెంబరు నాటికి నీరు తేసుకొస్తామని మంత్రిగారు చెప్పుతున్నారు. సభలో హామీ ఇచ్చారు. వాస్తవ పరిస్థితికి, ఇక్కడ చేసిన ప్రకటనకు, ఆచరణకు చూసుకుంటే, 80 కోట్లు కేటాయింపు ఏ మూలకు సరిపోదని స్పష్టంగా లెక్కలు చెప్పుతున్నాయి. అధికారులు స్పష్టంగా చెప్పారు. 310 కోట్లు కేటాయించి, ఖర్చు చేస్తేనే సెప్టెంబరు 99 నాటికి నీరు అందించ గలుగుతామని స్పష్టమైన నివేదికలు, అంచనాలతో

ప్రభుత్వ అధికారులు చెప్పడం జరిగింది· 80 కోట్లు కేటాయించి శ్రీశైలం ఎడమ గట్టు కాలువను పూర్తి చేస్తామంటే ప్రజలు నమ్ముతారా? ఈ పరిస్థితి ఇట్లా వుంటే, చంద్రుడు ఎక్కడ వున్నాడంటే, అద్దంలో చూపి నీదగ్గరే వున్నాడని అన్నట్లుగా మరో విధంగా లేదని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను· ఎస్·ఎల్·బి·సి· తెలంగాణాలో వెనుకబడిన ప్రాంతం నల్గొండ జిల్లాలో సాగునీరు, త్రాగు నీరు సరఫరా చేయడానికి ఉద్దేశించింది· అక్కడ ఇరిగేషన్ సౌకర్యాలు లేక ప్రజలు పట్టణానికి వలస పోయే పరిస్థితి వస్తున్నది· ప్రాజెక్టు పనికి అవసరమైన కేటాయింపులు చేయడం లేదు· చిత్తశుద్ధి లేదు· దీని కోసం 100 కోట్లు ఇస్తానని గత సంవత్సరం ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు· కాని ఇవ్వలేదు· బాండ్లనుంచి దీనికోసం ఎంత ఖర్చుచేశారు? అది చెప్పకుండా 80 కోట్లు మాత్రమే పెట్టి యీ ప్రాజెక్టును పూర్తిచేస్తామంటున్నారు· మీకు చిత్తశుద్ధి లేదు· కృష్ణా నదిపై అనేక ప్రాజెక్టులు వున్నాయి· పులివెంతలకు కేంద్ర ప్రభుత్వ క్లియరెన్సు ఇచ్చింది· కేటాయింపు ఎంత చేశారంటే, నాలుగున్నర కోట్లు కేటాయించిన పరిస్థితి వున్నది· వెలుగోడు, తెలుగు గంగ, ఎస్·ఆర్·ఎస్·పి· ప్రాజెక్టు విషయం కేటాయింపులు సరిగా లేవు· దానివల్ల ఇవి ఇవి కాగితాలకే పరిమితమై పోయాయి· 10 కోట్లకు 20 కోట్లుకు పరిమితమవుతున్నది తప్ప వీటిని పూర్తిచేయడానికి కార్యాచరణ ప్రణాళికను తయారుచేయడం లేదు· పూర్తిచేసుకోవడానికి కేటాయింపులు లేవు· కాబట్టి, యీ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను· శ్రీశైలమే కాదు; కృష్ణానది మీద అవసరమైన ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి· రెండువేల సంవత్సరానికి బచావత్ అవార్డు ద్వారా రావలసిన నీరు గాని, మిగులు జలాలు గాని వాడుకునే హక్కు ఉంది· కృష్ణానది మీద ఇప్పటికే కొన్ని ప్రాజెక్టుల కొరకు కేంద్ర ప్రభుత్వంనుంచి అనుమతి ఇచ్చినవి ఉన్నాయి· మరి కొన్నిటికి కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపవలసి ఉంది· అనుమతికి పంపడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు· అవసరమైన రిపోర్టులు పంపి కృష్ణానది మీద అవసరం అయిన ప్రాజెక్టులకు క్లియరెన్స్ తెచ్చుకోవలసిన అవసరం ఉంది· ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఆధారపడి కేంద్ర ప్రభుత్వం ఉంది· మన రాష్ట్ర ప్రయోజనంకొరకు, రాష్ట్ర ప్రజల ప్రయోజనం కొరకు సహాయం చేస్తున్నామని చెప్పే ప్రభుత్వం ప్రాజెక్టులకు క్లియరెన్స్ తెచ్చుకోవడంలో ఎందుకు శ్రద్ధవహించడం లేదు?

6·50 సా·

అదే విధంగా గోదావరి నది ప్రవహిస్తున్నది· మనం అందులో 1400 టి·ఎం·సి·ల వాటర్ వాడుకోవడానికి అవకాశం ఉంది· ఇప్పటివరకు 700 టి·ఎం·సి·లే వాడుకుంటున్నాము· ఇంకా 700 టి·ఎం·సి·ల పైన వాటర్ వాడుకునే అవకాశం ఉంది· ప్రతి సంవత్సరం గోదావరి ఉప్పొంగి కిందికి ప్రవాహాలు మొత్తం వరదలలో కొట్టుకుపోయే పరిస్థితి ఉంది· ప్రాజెక్టులు కట్టడం ద్వారా ఈ వరదలను అరికట్టవచ్చు మరొక పక్క వెనుకబడిన తెంగాణా ప్రాంతానికి 43 లక్షల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉంది· కాని గోదావరి నది మీద ప్రాజెక్టులు కట్టడానికి చిత్తశుద్ధి ప్రభుత్వం ప్రదర్శించడం లేదు· ఇప్పటికే బేకప్ చేస్తామన్న శ్రీరాంసాగర్ రెండవ దశ కాని అదే విధంగా పోచంపాడు ఎత్తిపోతల ప్రాజెక్టు కాని శిలా ఫలకానికే పరిమితం అయ్యాయి· 1993 లో ఆనాటి ప్రధాన మంత్రి పి·వి· నరసింహా రావుగారు తెలంగాణావాసిగా ఉండి మేము ఎత్తిపోతల పని చేస్తామని మొదలు పెడతామని

హుటాహుటిన వచ్చి శంకుస్థాపన చేశారు. మరి కేంద్ర ప్రభుత్వంనుంచి అనుమతి వచ్చినా ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. ఇప్పుడు 1999 లో ఉన్నాము. 5 సంవత్సరాలలో దానికోసం కేటాయించింది ఏమీ లేకపోవడం అన్యాయమని మనం గమనించవలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వంనుంచి అనుమతి తెచ్చుకోవడం ఒక్కటే కాదు. అనుమతి వచ్చిన తరువాత ప్రాజెక్టులను ప్రారంభించి వాటి ఫలితాలను ప్రజలకు అందించవలసిన అవసరం ఉంది. ప్రాజెక్టులకు క్లియరెన్స్ రాగానే ప్రాజెక్టులు వచ్చినట్లుగా భావిస్తే అది ఏ రకంగాను సబబు కాదు.

శ్రీరాంసాగర్ రెండవ దశ కేవలం కాలువ తవ్వకం 63 కి.మీ. వరకూ తవ్వితే మూడు లక్షల ఎకరాలకు సాగు నీరు ప్రవహిస్తుంది. ఇవన్ని కనుక చేసుకున్నట్లయితే రాష్ట్రంలోనే కాదు, భారతదేశంలోనే ఇది ఇంత తక్కువ ఖర్చుతో మూడు లక్షల ఎకరాలకు సాగు అవకాశం ఉన్న ప్రాజెక్టు ఇంకోటి లేదు. పర్ యాకర్ చూసుకుంటే చాలా తక్కువ ఖర్చు, ఎక్కువ ప్రయోజనం ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశ. ఈ రెండవ దశ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు 1995లో తిరుమలగిరి దగ్గర ప్రగతినగరవద్ద శంఖు స్థాపనచెసి దినికి బడ్జెట్లో కేటాయింపులు చెస్తామని ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి నాన్నపు నుంచి ప్రయత్నం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు, 1996-97లో రూ. 20 కోట్లు కేటాయించింది. పైసా ఖర్చు పెట్టలేదు. 1997-98 లో రూ. 20 కోట్లు పెట్టారు. పైసా ఖర్చు పెట్టలేదు. 1998-99 లో రూ. 20 కోట్లు పెట్టారు. పైసా ఖర్చు పెట్టలేదు. ఈ సంవత్సరం మళ్ళీ రూ. 20 కోట్లు పెట్టారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి దాదాపు రూ. 800 కోట్లు అవసరం ఉంది. మనం రూ. 20 కోట్లు ప్రతి సంవత్సరం బడ్జెటులో పెట్టి ఈ ప్రాజెక్టు మొదలు పెడతామని చెప్పకుంటే ప్రజలను మభ్య పెట్టే విధానం తప్ప ఈ ప్రాజెక్టులు ఇచ్చే ఆలోచన లేదని, ఈ కేటాయింపుల ద్వారా అర్థం అవుతున్నది. ఖర్చు పెట్టకుండా ఉండే తీరునుబట్టి మనకు అర్థం వఅఉతోంది. గోదావరి నీరు గురించి ఈ మధ్యన ప్రభుత్వం చెబుతోంది. మంత్రులతో సబ్ కమిటీ వేశాము, సబ్ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత గోదావరి మీద ఏ ప్రాజెక్టులు చేపట్టాలో చెబుతామని అంటున్నారు. ఇప్పటికే నిపుణులు అనేక మంది టెక్నికల్ కమిటీ వారు కొన్ని రిపోర్టులు ఇచ్చారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా దాదాపు 43 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. కాని ప్రభుత్వం అటువైపు లేదు. గోదావరి నది మీద ప్రాజెక్టులు కట్టాలనే ఆలోచన లేదు. లేకపోవడం వల్ల ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారని ప్రభుత్వ దృష్టికి తేసుకు వస్తున్నాను. ఇప్పుడు టి.డి.పి. సర్కార్ అక్కడ ఉంది. టి.డి.పి. నాయకులు పాద యాత్రలు చేస్తున్నారు. కృష్ణా నదిపైన, గోదావరి నదిపైన ప్రాజెక్టులు కావాలని, శ్రీశైలం కావాలని పాదయాత్రలు చేస్తున్నారు. కేంద్రం ప్రాజెక్టులు ఇవ్వి అవసరం అయిన డబ్బులు కేటాయించి గోదావరి నదిమీద కడితే ఎవరూ వద్దనరు. ప్రత్యేక తెలంగాణా కావాలని అంటున్నారు. ఎందుకయ్యా అంటే వెనుకబడిన ప్రాంతం అంటున్నారు. గోదావరి నది మీద ప్రాజెక్టులు కట్టడానికి కేంద్రంలో ఉన్న టి.డి.పి. సర్కారును ఒప్పించి దీనిలో నిధులు కేటాయించాలి. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించవలసిన అవసరం ఉంది. ఎవర్నైతే పాదయాత్రలు నిర్వహిస్తున్నారో వారు కేంద్రంలో అధికారంలో ఉన్నారు. వారికి

బాధ్యత ఉంది· ఆ బాధ్యత మర్చిపోయి రాజకీయలబ్ధి కోసం పాదయాత్రలకే పరిమితి కావడం న్యాయం కాదు·

అదే విధంగా విజన్ 2020 లో పెట్టారు· కొత్తగా 2020 వరకు కొత్త ప్రాజెక్టులు చేయమన్నారు· పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాము కాని కొత్త ప్రాజెక్టులు చేయ మన్నారు· కొత్త ప్రాజెక్టులు లేవు అన్నప్పుడు గోదావరి నది మీద కూడా ప్రాజక్టులు లేవనీ అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది· గోదావరి నది మీద ప్రాజెక్టులు కట్టకుండా తెలంగాణా ప్రాంతానికి న్యాయం జరగదు· విజన్ 2020 లో చెప్పారు· మేము ఏమయినా ప్రాజెక్టుల నిర్వహణ సరిపోర్టు చేస్తామని, కొత్త ప్రాజెక్టులు ఇవ్వమన్నారు సర్· రాష్ట్రం యొక్క ఆస్తులను కాపాడుకోవాలి, ఈ ఆస్తుల నిర్వహన విషయంలో రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత లేకపోతే రాష్ట్రానికి నష్టం· దానిని మనం గమనించవలసిన అవసరం ఉంది ప్రాజెక్టుల కోసం పెట్టుబడి పెడితే ఎంత రిటర్న్స్ వస్తాయో గమనించవలసిన అవసరం ఉంది· ఒక రూపాయి పెట్టుబడి పెడితే వంద రూపాయలు ఆదాయం వస్తుంది వ్యవసాయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 30 శాతం ఆదాయం వస్తుంది దానిని గురించి పట్టించుకోక పోవడం అన్నగి ఏ రకంగా సబబు? ఒక్క రూపాయి పెట్టుబడి పెడితే వంద రూపాయలు ఆదాయం వస్తుందన్న విషయాన్ని గమనించవలసిన అవసరం ఉంది రూ· 850 కోట్లు పెట్టి నాగార్జునసాగర్ కడితే 20 లక్షల ఎకరాలు సాగవుతోంది· అదే విధంగా సంవత్సరానికి 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసుకుంటున్నాము· రూ· 500 కోట్లు పెట్టి శ్రీశైలం ప్రాజెక్టు కట్టుకుంటే ఇవ్వాళ తెలుగు గంగ కాలువ తీసుకుపోతున్నాము, రైట్ బ్యాంక్ కెనాల్ తీసుకుపోతున్నాము ఎస్·ఎల్·బి·సి· కి టనెల్ ద్వారా నీరు తీసుకువచ్చే అవకాశం ఉంది· దాదాపు 770 మెగా వాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతున్నది· మొత్తం శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా ఇవ్వాళ దాదాపు రూ· 36 వేల కోట్ల విలువ గల విద్యుత్ అక్కడ తయారుచేసుకుంటుంటే మనం ఖర్చు పెట్టింది రూ 500 కోట్లు మనం విద్యుత్ ద్వారా రాబట్టుకుంటున్నది రూ· 36 వేల కోట్లు· ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను· ఈ ప్రాజెక్టులు కడుతూ ఎవరికో వ్యవసాయానికి నీళ్లు ఇస్తాము అంటే తప్పు· కాని ఈ ప్రాజెక్టులు కట్టడం ద్వారా రాష్ట్రానికి ఎంతో ఆదాయం సమకూర్చు కోవచ్చు· ఈ రాష్ట్రంలో 75 శాతం గ్రామీణ ప్రజలు గ్రామీణ ప్రజల వ్యవసాయానికి అందించడానికి ఉపయోగపడుతుంది· అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతుంది· ఇది ఎవరికో పెట్టుబడి కాదు· రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుకోవడానికి పెట్టే పెట్టుబడి అని గమనించాలి

మొత్తం ప్రాజక్టుల పరిస్థితి· ఇవ్వాళ రాష్ట్రంలో ఒన్న ప్రాజెక్టులు కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ కోసం బడ్జెట్‌లో కేటాయించింది 1999-2000 సంవత్సరానికి రూ· 12 కోట్లు· అదే 1998-99 లో రూ· 53 కోట్లు కేటాయించారు దానిని రూ· 11·50 కోట్లకు రివైజ్ చేశారు కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ కోసం కేటాయింపులు సరిగా లేకపోతే అక్కడ రహదారి సౌకర్యాలు ఏర్పడవు· రహదారి సౌకర్యాలు ఏర్పడడం ద్వారా టైలెండ్ ఏరియాలకు నీరు పెరిగే అవకాశం ఉంది· షటర్స్ నిర్వహణ సక్రమంగా చేయడం

ద్వారా ట్రెలెండ్ భూములకు నీరు పెంచుకునే అవకాశం ఉంది. ఇది గమనించవలసిన అవసరం ఉందని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. వరద నివారణ కోసం కేటాయింపులు కేటాయించండి. మేము చాలా ప్రాధాన్యత ఇస్తున్నాము అని ప్రభుత్వం అంటుంది. కాని 1998–99 వరద నివారణ కోసం రూ. 49 కోట్లు పెట్టి రూ. 38 కోట్లకు రివైజ్ చేసింది. 1999–2000 లో రూ. 31 కోట్లు మాత్రమే దీనిని కుదించడం జరిగింది.

7.00 రా. గత సంవత్సరం రూ. 30 కోట్లు పెట్టి ఈ సంవత్సరం రూ. 31 కోట్లు మాత్రమే వరద నివారణ కోసం పెండం అంటే వరద నివారణ కోసం కరకట్ల కోసం ప్రాధాన్యత ఇస్తామంటే ఇది ఏరకంగా సబబో గమనించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇవ్వాళ డ్రెయిన్స్ మీద చాలా శ్రద్ధ చూపాలి. డ్రెయిన్స్ కోసం చాలా తక్కువ కేటాయించారు. కేటాయింపులు గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం తక్కువ ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. మీడియం ప్రాజెక్టులు దాదాపు 66 పెండింగ్‌లో ఉన్నాయి. ఈ మీడియం ప్రాజెక్టుల ద్వారా ఫలితాన్ని రాబట్టుకోవాలి. అదే విధంగా నాబార్డ్ ద్వారా ఇచ్చేది కాని బడ్జెట్‌లో కాని నామమాత్రంగా కేటాయింపులు ఉన్నాయి. వాటి ద్వారా వచ్చే ఫలితాలు రాబట్టుకోవడానికి ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు.

అదే విధంగా మైనర్ ఇరిగేషన్ కోసం కేటాయింపులు చాలా తక్కువ ఉన్నాయి. స్వాతంత్ర్యం కాలంలో నిర్మించిన చెరువుల రిపేర్ చేసుకోలేని పరిస్థితులు ఉన్నాయి. మొన్న వరదలు వస్తే అనేక చెరువులు తెగిపోయాయి. చెరువులు తెగిపోవడం ద్వారా ఒక ప్రక్క పెట్టుబడి నష్టం అవుతోంది. అటు వ్యవసాయం సాగకుండా ఉండే పరిస్థితి. వరద రావడంతో ఇసుక మేట వేసే పరిస్థితి ఉంది. పాత చెరువులను రిపేర్ చేసుకుని వాటిని ఆర్డర్‌లో పెట్టుకుని వాటివల్ల మంచి ఫలితాలు సాధించవలసిన అవసరం ఉంది. వీటిని రిపేర్ చేయడానికి బడ్జెటు కేటాయింపు లేదు. ప్రపంచ బ్యాంక్ ఇవ్వడం లేదని ప్రపంచ బ్యాంక్ వైపు చూస్తున్నాము తప్ప ఆ విధంగా ఆలోచిస్తున్నాము తప్ప మొత్తం మనకున్న వనరులను సమీకరించుకుని వీటిని బాగు చేసుకోవడానికి కావలసిన కృషి చేయడం లేదు.

అదే విధంగా మొత్తం ప్రాజెక్టులు బడ్జెటులో ప్రతిపాదించినవి ఎక్స్‌టర్నల్ ఎయిడ్ ద్వారా 6 ఉన్నాయి. ఈ 6 ప్రాజెక్టులకు రూ. 6495 కోట్లు అవసరం ఉంది. నేటివరకు రూ. 2135 కోట్లు ఖర్చు పెట్టింది. 1998–99 బడ్జెటులో రూ. 253 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం రూ. 463 కోట్లు మాత్రం ప్రతిపాదన చేశారు. అదేవిధంగా అన్ గోయింగ్ ప్రాజెక్టులు మేజర్ ప్రాజెక్టులకు రూ. 8091 కోట్లు అవసరం ఉంది. నేటి వరకు రూ. 3783 కోట్లు మాత్రం ఖర్చు పెట్టారు. 1998–99 బడ్జెటులో ఖర్చు చేసింది రూ. 188 కోట్లు మాత్రమే.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, నరసింహారెడ్డిగారు అవసరాలున్నాయి. కేటాయింపులున్నాయి. చేసింది చేసినట్లుగా, చేయనిది చేయనట్లుగా చెబుతారనుకున్నాను.

అయన పాపం కష్టపడి ప్రాజెక్టుల కోసం పోరాడే మనిషి· చేసిన దానిని కూడా చేయనట్లుగా చెబుతుంటే బాధగా ఉంది· ఆ పార్టీ ప్రయోజనాలు కూడా దెబ్బతీసే విధంగా ఉంది· చేసింది చసినట్లు, చేయనిది చేయనట్లు చెప్పితే మంచిది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– చేసింది చేసినట్లుగానే చెబుతాము కాని మంత్రిగారికి గుర్తు చేసేది ఏమంటే మీరు ఖర్చు పెడుతున్నారు· రూ· 1100 కేటాయించారు కాని రూ· 500 కోట్ల పనే జరుగుతోంది· రూ· 600 కోట్లు వృధా అయిపోతున్నాయి· అని వారు చెబుతున్నారు· దానినీ విత్తశుద్ధిలో అమలుజరిపితే టెండర్స్ భాగోతాలు, మధ్యదళారీల మోసాలు, భూసేకరణ కుంభకోణాలు ఇవన్ని లేకుండా ఇంతకంటే డబుల్ పని చేయవచ్చని చెప్పారు·

శ్రీ ఎన్· నరసింహారెడ్డి:– గౌరవ మంత్రిగారికి వాస్తవాలను అంగీకరించడానికి ఇబ్బందికరంగా ఉంది· మేము వాస్తవాలు చెబుతున్నాము· ఇబ్బందికరంగా ఉండి మధ్యలో టోక్యం చేసుకుని చెబుతున్నారు· అవాస్తవమైన విషయం ఒక్కటీ లేదు· 17 ఆన్ గోయింగ్ మేజర్ ప్రాజెక్టులకు 1999–2000 ఎస్టిమేట్స్ ప్రకారం రూ· 8091 కోట్లు అవసరం ఉంటే రూ· 3783 కోట్లు ఖర్చు చేశారు· 1998–99 లో రూ· 188 కోట్లు కేటాయించి ఖర్చు చేయడం జరిగింది· ఇప్పుడు రూ· 343 కోట్లకు ప్రతిపాదనలు చేశారు· అదే విధంగా కొత్తగా 21 మేజర్ ప్రాజెక్టులు మన రాష్ట్రంలో టేకప్ చేస్తే రూ· 21960 కోట్లు దీనికి అవసరం ఉంది· వాటికోసం ఖర్చు పెట్టింది ఇంతవరకు రూ· 22 కోట్లు మాత్రమే· 1998–99 లో రూ· 5·00 కోట్లు మాత్రమే ఖర్చుచేశారు· ఇప్పుడు రూ· 173 కోట్లకు ప్రతిపాదన చేయడం జరిగింది· రూ· 21,960 కోట్లు అవసరం ఉంటే రూ· 173 కోట్లు ఏ మూలకు సరిపోతాయి?

అదే విధంగా ఏడు మోడరన్మెడ్ స్కీమ్స్ కోసం రూ· 62 కోట్లు అవసరం ఉంటే ఈ సంవత్సరంవరకు ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టలేదు· ఈ సంవత్సరం 15 కోట్లు ఖర్చు పెడుతున్నారు· టోటల్గా మాసుకున్నట్లయితే మొత్తం ప్రాజెక్టులకు రూ· 37309 కోట్లు మనకు అవసరం ఉంటే ఇవ్వాళ్టి వరకు రూ· 5940 కోట్లు ఖర్చు పెట్టారు· గత సంవత్సరం ఖర్చు పెట్టింది మాత్రం రూ· 447 కోట్లు· ఈ సంవత్సరం బడ్జెట్లో పెట్టింది రూ· 996 కోట్లు· మీడియం ప్రాజెక్టులు 66 ఉంటే రూ· 983 కోట్లు అవసరం ఉంది· నాబార్డ్ ద్వారా కాని ఇతర వనరుల ద్వారా కాని రూ· 522 కోట్లు ఇవ్వాళ్టి వరకు ఖర్చు పెట్టారు· గత సంవత్సరం రూ· 41 కోట్లు ఖర్చు చేశారు· ఈ సంవత్సరం రూ· 81 కోట్లు ఖర్చు చేశారు· అదే విధంగా కమాండ్ ఏరియా కోసం రూ· 12 కోట్లు, ఫ్లడ్కోసం రూ· 18 కోట్లు మాత్రం కేటాయించారు· మొత్తం అవసరమైన డబ్బు రూ· 38292 కోట్లు· మనం ఖర్చు పెట్టింది రూ· 6463 కోట్లు· గత సంవత్సరం రూ· 488 కోట్లు ఖర్చు పెట్టారు· ఈ సంవత్సరం రూ· 1132 కోట్లు అంటే ఈ రూ· 1132 కోట్లు ఎందుకు సర్? రూ· 38 వేల కోట్లు అవసరం ఉంటే రూ· 1132 కోట్లు అన్నది నామ మాత్రంగా ఈ రకంగా కనుక ఖర్చు చేస్తే పెరిగిన ధరల ప్రకారం కాగితాల ఖర్చు, అక్కడక్కడ కాలువలు తవ్వడానికి పనికివస్తోంది· దశాబ్దం కాదు కదా, శతాబ్దం అయినా

ఈ ప్రాజెక్టులు పూర్తిచేసుకోలేని విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ఆధారపడి ఉంది. దానిని గమనించి అవసరమైన నిధులు కేటాయించాలి. దీనిలో జరిగే దుర్వినియోగాన్ని అరికట్టినట్లయితే రాష్ట్రంలో ప్రాజెక్టులు వస్తాయి. ప్రాజెక్టులు వస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ఈ రాష్ట్రం యొక్క ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. తద్వారా ప్రజలు జీవించడానికి కనీసం కడుపు నింపుకోవడానికి భోజనం దొరుకుతుంది.

ఐ.డి.సి. ప్రాజెక్టులు ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉన్నాయి. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ కోసం చాలా నామమాత్రంగా కేటాయించాము. ఇవ్వాళ రూ. 20 కోట్లు పెట్టారు. ఐ.డి.సి. సాగర్ ఎడమ కాలువ క్రింద సాగర్ ఆయకట్టులో అంతర్భాగంగా ఐ.డి.సి. స్కీమ్స్ ఉండి గత సంవత్సరమున్నర కాలంగా ఆ స్కీములు రైతుల చేతిలో పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారు అక్కడ వ్యవసాయం చేయడం లేదు. నవ్వి అసెంబ్లీలో ఎం.ఎల్.ఏ.ల చుట్టూ, మొదరాబాదు చుట్టూరు, మీనిస్టర్ల చుట్టూ, ముఖ్యమంత్రి చుట్టూ తిరిగే పరిస్థితి వస్తున్నది. అది ఏ రకంగా సబబు? ఐ.డి.సి. అన్నది సాగర్ ఆయకట్టులో భాగంగా పరిగణనలోకి తీసుకుని అవసరమైన నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఇది పూర్తి సామర్థ్యంగా లేదు. సగం మాత్రం ఇరిగేషన్‌లోకి వస్తున్నది. మిగతా సగం పూర్తి స్థాయిలో ఇరిగేషన్‌లోకి రాక నిర్వహణ ఖర్చులు పెరిగి రైతుల సమస్యలు చాలా ఘోరమైన పరిస్థితిలో ఉన్నాయి. వీటిమీద మంత్రిగారు స్పందించి జి.ఓ. ఇస్యూ చేశారు. జి.ఓ. వచ్చి నుంచి క్రింది వరకు రావడానికి ఆరు నెలలు పట్టింది. ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. ఈ రకమైన జాప్యం ఉంటే ఈ ఫలితాలు ప్రజలకు ఏ రకంగా అందుతాయి? ఈ బడ్జెటులో ఐ.డి.సి.కి రూ. 20 కోట్లు కేటాయించారు. ఏ మాత్రం సరిపోవు. రూ. 60 కోట్లు అవసరం ఉంది. ఈ రూ. 60 కోట్లు రాష్ట్రంలో ఐ.డి.సి. కోసం కేటాయించి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ అన్నిటిని పూర్తి సామర్థ్యం కలిగే సంస్థలుగా తయారుచేసి రాష్ట్రంలో ఉన్న రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా ఎలక్ట్రిసిటీ విషయం. ఈ రాష్ట్రంలో భవిష్యత్తులో కరెంటు రైతులకు కాని, ప్రజలకు కాని దొరకకుండా ఉండడం కోసం ప్రణాళిక రూపొందించబడింది. ప్రపంచ బ్యాంకుకు లోబడి ఇవ్వాళ ఎలక్ట్రిసిటీ బోర్డు నడుస్తున్నది. ప్రపంచ బ్యాంకు మధ్య, ఎలక్ట్రిసిటీ బోర్డు మధ్య ప్రభుత్వం ఒక దళారీగా వ్యవహరిస్తున్నది. దీనివల్ల ఈ రాష్ట్రాన్ని అంధకారం చేసే పరిస్థితి. ఎలక్ట్రిసిటీ బోర్డు స్థాపించిన ఉద్దేశ్యం ఈ రాష్ట్రంలో ప్రజలకు విద్యుత్ సౌకర్యం ఇవ్వాలని అన్ని గ్రామాలకు విద్యుత్ ఇవ్వాలని, గ్రామాలలోని వ్యవసాయానికి, బలహీనవర్గాలకు, ఇతర వర్గాలకు సబ్సిడీ ఇవ్వడం ద్వారా ప్రజలను ఆదుకోవాలని ఈ రాష్ట్రంలో రాష్ట్ర విద్యుత్ బోర్డు పెడితే బోర్డు ఉద్దేశ్యం వెర లేరలేదు. రైతులకు సబ్సిడీ ఇవ్వడంవల్ల బోర్డుకు నష్టం రాలేదు. బోర్డు నష్టపోవడానికి కారణం మనం గమనించవలసిన అవసరం ఉంది. ఈ కారణాలలో మొదటిది పెద్ద ఎత్తున పవర్ చోర్యం జరుగుతున్నది. దాదాపు 20 శాతం ఫీల్ఫరేజ్ ఉంది. అయా సందర్భాలలో అధికారులు లెక్క చెబుతున్నారు. ప్రభుత్వం మీటర్స్ సర్వే చేయించింది. మీటర్లు పెట్టుకుని కూడా 28 శాతం మంది మీటర్లు తిరగకుండా చేస్తున్నారు. ఇది కాకుండా ఎలక్ట్రిసిటీ

బోర్డుకు రూ· 1030 కోట్లు డ్యూస్ బిల్స్ ద్వారా రావలసి ఉంది· ఈ రూ· 1030 కోట్లు రావలసిన దానిలో పెద్ద పెద్ద పరిశ్రమల వారున్నారు· డబ్బు కట్టడం లేదు· వారు డబ్బు కట్టకుండా మంత్రుల మట్టూ, ఎం·ఎల్·ఏ·ల మట్టూ తిరిగి వాయిదా వేసుకుని ఈ ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టం చేయాలని చూస్తున్నారు తప్ప బిల్స్ కట్టడం లేదు· ఈ మూడు కారణాలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని అధిగమిస్తే ఎలక్ట్రిసిటీ బోర్డును

7·10 | లాభాలలోకి తీసుకువచ్చే అవకాశం ఉంది· కానీ ఇవాళ ఆ పరిస్థితి లేదు· ఇదంతా

రా· | రైతులకు సబ్సిడీ ఇవ్వడం ద్వారా నష్టం వచ్చింది కాబట్టి ఈ బోర్డును రెండు ముక్కలు చేద్దాము· రెండు ముక్కలు చేసి భవిష్యత్తులో ప్రయివేటు వాళ్లకు ఇస్తామన్నారు· ఎందుకయ్యా అంటే ప్రపంచ బ్యాంక్ దగ్గరకు అప్పుకు పోతే మేము చెప్పిన పద్ధతిలో నడుపుతే అప్పు ఇస్తామని అంటున్నారు· కాబట్టి ఆ ఒప్పందంలోనే నడుపులామని అనేక షరతులకు తలొగ్గి ఇవాళ ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను, కోటి మంది వినియోగదారుల ప్రయోజనాలను తాకట్టు పెట్టి విద్యుత్ బోర్డు ప్రపంచ బ్యాంక్‌తో ఒప్పందం చేసుకున్నది· ఆ ఒప్పందంలో భాగమే పవర్ ఫిబ్రవరి ఒకటవ తారీఖునుంచి రెండు ముక్కలు అయింది· రెండు ముక్కలు చేయడానికి కారణాలు ఏమిటి? ఈ బోర్డును వున్న పద్ధతిలో నడుపుకుంటే నష్టాలు ఎందుకు వస్తాయి? ఎక్కడయితే సబ్సిడీ వుండదో ఆ సబ్సిడీని ప్రభుత్వం ఇచ్చి నట్లయితే ఈ బోర్డు లాభాల వైపు నడిచే అవకాశం వున్నది· అదే విధంగా ఈ బోర్డుకు కొన్ని ఛాలెంజెస్ వున్నాయి· చాలా ఛాలెంజెస్ పేస్ చేశారు· భారతదేశంలోనే ఒక సమర్థ వంతమైన బోర్డుగా ప్రతి సంవత్సరం ఉత్పాదక అవార్డ్ తీసుకుంటున్నది· అదే విధంగా మంచి నిపుణులు వున్నారు· వాళ్లకు డబ్బులు సమకూర్చినట్లయితే అనేక ప్రాజెక్టులు తయారుచేసి రాష్ట్రానికి అవసరమయిన విద్యుత్‌ను తయారుచేసే సాంకేతిక పరిజ్ఞానం మన దగ్గర వున్నది· ఇలాంటి వాళ్ల చైతన్యాన్ని ప్రక్కకు పెట్టి ప్రయివేట్ వాళ్లకు పవర్ ప్రాజెక్ట్ ఇస్తున్నారు· మనం చూశాము సర్·పవర్ ఎక్కడ షార్వేట్ వున్నా మూసి మినీ పవర్ ప్లాంట్‌ను సంవత్సరంలోపల తెస్తామని 1995వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు చెప్పారు· ప్రతిపక్షాలమంతా ఆ కమిటీకి వెడితే మినీ పవర్ ప్లాంట్‌ను తీసుకువస్తున్నాము· ప్రయివేట్‌రంగంలో చేస్తున్నాము· సంవత్సరం ఆగండి· మొత్తం మీకు అవసరం అయిన కరెంటు ఇస్తామని అన్నారు· సంవత్సరం కాదు సర్ మూడు సంవత్సరాలు అయినా కూడా ఒక్క మినీ పవర్ ప్లాంట్ రాలేదు· అదే విధంగా ప్రయివేట్ కంపెనీలలో ఇచ్చిన ప్రాజెక్ట్ వాళ్లు మొదలు పెట్టకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వం దగ్గర అగ్రిమెంట్ చేస్తుంది· నాలుగు కోట్ల మెగావాట్లు, అయిదు కోట్ల మెగావాట్లు, ఆరు కోట్ల మెగావాట్లు, అని అగ్రిమెంట్ చేస్తున్న పరిస్థితి తప్ప అసలు ప్రాజెక్టులు మొదలు పెట్టడం లేదు· విశాఖ పట్టణం టీ·వీ·కె· ప్రాజెక్టు ఇంతవరకు మొదలు పెట్టలేదు· అక్కడా అప్పు దొరకడం లేదు, ఇక్కడా అప్పు దొరకడం లేదు అని చెప్పారు· వాయిదాలు వేసే పరిస్థితి వస్తున్నది· ఆ రకంగా ఈ పవర్ ప్రాజెక్టులను ప్రయివేట్ వాళ్ల చేతులలో పెట్టే ప్రయత్నం జరుగుతూ ఉంటే ఇది రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తులో నష్టదాయకమైన పరిస్థితి· ప్రపంచ బ్యాంక్ అగ్రిమెంట్ ఏమిటి? ప్రపంచ బ్యాంక్‌నుంచి రూ· 4,200 కోట్లు అప్పు తీసుకువస్తామని చెబుతున్నారు· ఈ రూ· 4 వేల 200 కోట్లు మొత్తాన్ని సంవత్సరాల లోపల ప్రతి సంవత్సరం

రూ. 500 కోట్లు, రూ. 600 కోట్లు, రూ. 700 కోట్లు లోన్ ఇస్తామని వాళ్లు చెబితే వాళ్లు చెప్పిన కండిషన్స్ ప్రభుత్వం అంగీకరించింది. వాళ్ల కండిషన్స్ ప్రకారం నాలుగు సంవత్సరాల లోపల విద్యుత్‌ను ప్రయివేట్ వాళ్లకు అప్పజెప్పాలి. డిస్ట్రిబ్యూషన్ ప్రయివేట్ వాళ్ల చేతులలోకి ఇవ్వాలి. అగ్రిమెంట్ మీద అధికారులు, ప్రభుత్వం సంతకాలు పెట్టింది. ఏ రకంగా ఎన్నికల ముందు విద్యుత్ బోర్డును ప్రయివేట్ వాళ్ల చేతులలో పెడుతున్నాము. మేము ఫలానా షరతుల లోపల అప్పులు తెస్తామని ప్రజలకు చెప్పలేదు. కాని ఇవాళ బోర్డు ఆమోదం లేకుండా తాకట్టు పెట్టే వెనుక దానిని ముక్కలు చేస్తే వేపు ప్రజలకు అందుబాటులో లేకుండా చేసే పద్ధతి చాలా నష్టదాయకం. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ పేర్లలో చూస్తున్నాము. ఇది ఒక స్కాండిల్ సర్. విద్యుత్ ఛార్జీలు పెరిగాయని అగ్రిమెంట్ చేసి ఈ రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర ఖజానాకు నష్టం తెచ్చే పరిస్థితి వున్నది. అదే విధంగా విద్యుత్ కేటాయింపు చూడండి. విద్యుత్‌లో చాలా పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. బడ్జెట్ కేటాయింపులు చూస్తే ఆ రకంగా లేవు. 1998-99 బడ్జెట్‌లో రూ. 921 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం 1999-2000 తగ్గించారు. ఈ కేటాయింపులు ఏ రకంగా చూసినా తక్కువే. ప్రాధాన్యత లేదు. రూ. 533 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించింది. అదే విధంగా మిగతా రూ. 300 కోట్లకు పైన విద్యుత్ బోర్డు వాళ్లే తమ అంతర్గత వనరుల ద్వారా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు పెట్టుకున్నారు. ఆ రకంగా చూసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్‌కు ఏ ప్రాధాన్యత ఇవ్వాలని అనుకుంటున్నదో అది ఇవ్వలేదనేది గమనించవలసిన అవసరం వున్నది. అదే విధంగా ప్రపంచ బ్యాంక్ అగ్రిమెంట్‌లో సబ్సిడీ సగము శాతం కంటే తక్కువ కేటాయించాలి. సబ్సిడీలో సగము అన్నప్పుడు వ్యవసాయానికి రెండు రూపాయలు యూనిట్ అంటే ఒక్క రూపాయకు వ్యవసాయానికి ఇస్తామని అగ్రిమెంట్ చేసినట్లయితే ఈ రాష్ట్రంలో వ్యవసాయం చేసుకునే రైతులకు నష్టదాయకమైన పరిస్థితి ఏర్పడుతుంది. రాష్ట్రంలోని 7 కోట్ల ప్రజానీకానికి ఈ విద్యుత్ అందుబాటులో లేకుండా చేయడం అనేది జరుగుతున్నది. అదే విధంగా ఓ.వై.టీ. ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టారు. ఓ.వై.టీ. క్రింద రాష్ట్రంలోని రైతులు డబ్బులు కడితే అందరికి ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చినా లోడ్ సెంటర్‌గా దానిని మార్చలేదు. అవసరమయిన పోల్స్ ఇవ్వలేదు. అవసరమయిన మెటీరియల్ ఇవ్వక పోతే వున్న ట్రాన్స్‌ఫార్మర్ల ప్రక్కన ఆ ట్రాన్స్‌ఫార్మర్లు వుండి తరచు కాలిపోయే పరిస్థితి వున్నది. హ్యాండిల్స్ లేవు. ఆన్, ఆఫ్ స్విచ్‌లు లేవు. వైర్‌లు లేవు. అదే విధంగా అగ్రికల్చర్ కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయడం కోసం డబ్బులు కడితే కనెక్షన్స్ ఇవ్వడం జరగలేదు. మోటార్లు లేవు. మెటీరియల్ లేదు. పోల్స్ లేవు. ఆరు పోల్స్, ఏడు పోల్స్ మీద మామూలు కేబుల్ వైర్‌తో నడుపుకుంటూ వుంటే తరచుగా మోటార్లు కాలిపోయే పరిస్థితి వున్నది. అదే విధంగా వీధి లైట్ల సమస్య ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ ఒక్క గ్రామానికి అదనంగా కరెంట్ ఇవ్వలేదు. ఎస్.సి. కాలనీకి బి.సి. కాలనీకి కానీ ఏ కాలనీకి వీధి లైట్లు ఇవ్వలేదు. ఈ రకంగా ప్రభుత్వం వుంటే ఈ రాష్ట్ర ప్రజలను ఏ రకంగా దోపిడీ చేస్తున్నారని చెప్పాలి. ప్రస్తుతం రాష్ట్రంలో క్రొత్తగా మూడు లక్షల మందికి వ్యవసాయ కనెక్షన్స్ ఇవ్వమంటే ఇచ్చే పరిస్థితి లేదు. ఎస్.సి., ఎస్.టి.లు అనేక మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. ఓ.ఆర్.సి. క్రింద ఎస్.సి. కార్పొరేషన్ వాళ్లు, ఎస్.టి. కార్పొరేషన్ల వాళ్లు డబ్బులు కడతామని అంటే కూడా వాళ్లకు అవసరమైనమేరకు విద్యుత్

యివ్వలేదు· ఈ నెలాఖరువరకు 50 వేల కనెక్షన్స్ ఇస్తున్నామని లిస్ట్‌తోసహా చెప్పారు· లెక్కలు కాగితాల మీద తయారుచేశారు· ఇప్పటికి సగానికి పైగా విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వ లేదు· విద్యుత్ విషయంతోబాటు పర్యావరణం, పారిశుధ్యం, స్పేస్ అండ్ టెక్నాలజీని కోటి రూపాయలతోటి మొత్తం రాష్ట్రంలోని ఏడు కోట్ల మందికి అందుబాటులోకి తెస్తామంటే ఆ డబ్బు అధికారుల, ఆఫీసర్ల నిర్వహణకు సరిపోతుంది తప్ప రాష్ట్రంలోని ప్రజలకు స్పేస్ అండ్ టెక్నాలజీని అందింపలేదు· జిల్లాల్లో స్పేస్ సెంటర్స్ పెట్టారు· కానీ మొత్తం ఆఫీసులకు జీతాలు వేశారు· ప్రాయివేటు టీచర్స్ లేకపోతే పార్ట్‌టైమ్ టీచర్స్ వుండాలి· ప్రత్యేకంగా స్పేస్ అండ్ టెక్నాలజీని ప్రజలలోకి తీసుకుపోవడం కోసం ప్రణాళికను రూపొందించారు· అదే విధంగా కాలుష్యం గురించి ప్రభుత్వం యొక్క అవగాహన చాలా పొరబాటు· కాలుష్యం పోవాలంటే పచ్చదనం వుండాలి· మొక్కలు కొట్టి వేస్తే కాలుష్యం పోతుందా? కాలుష్యంతో కూడిన పరిశ్రమలను పట్టణ పరిసరాల లోపల, జనవాసాల లోపల పెట్టి ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తున్నారు· ఏ కండిషన్స్ వున్నాయో వాటిని అమలుచేయని పరిస్థితి వున్నది· ఈ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాదు, రంగారెడ్డి, నల్గొండ, మెదక్ జిల్లాల పరిస్థితి మాస్టర్ అక్కడ పరిశ్రమలు వచ్చి ఎంతో మందికి సహాయం జరుగుతుందని, ఉపాధి దొరుకుతుందని సంతోషపడితే ఇవాళ ఆ కాలుష్యంతో ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారు· వారికి తినడానికి తిండి లేదు· హెల్త్ ఖర్చుల విషయం ఎలాగన్నది తమరు ఆలోచించాలి· ఇవాళ వాళ్ళు 'అలో లక్ష్మణా' అనే పరిస్థితి వచ్చింది· మొక్కలు పెంచడం కాదు సర్· కాలుష్య పరిశ్రమలను వేరే జోన్‌లకు తరలించండి· అసలు ఫారెస్ట్ కోసం ప్రపంచ బ్యాంకునుంచి వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చారు· రాష్ట్ర బడ్జెట్‌లో 5, 6 సంవత్సరాలుగా సోషల్ ఫారెస్ట్ కోసం పెట్టిన డబ్బులు సద్వినియోగం చేసి వుంటే ఈ రాష్ట్రంలో కోట్ల విలువైన చెట్లు వుండే అవకాశం వుండేది· కానీ అప్పు కాగితాలకే పరిమితం· చెట్లు పెట్టినట్లు కాగితాల మీద చూపిస్తారు తప్ప అవి పచ్చదనం కోసం కానీ, పారిశుధ్యం కోసం కాని, అదే విధంగా అవసరమైన ఫారెస్ట్‌ను పెంచడం కోసం కానీ చేయడం లేదు అనేది గమనించవలసిన అవసరం వున్నదనే విషయాన్ని తెలియపరుస్తూ ఈ బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు సరిపోవు· అందుచేత అవసరమైన కేటాయింపులు చేసి ఈ రాష్ట్రంలో వున్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం కోసం ఆలోచించాలి· ప్రజల ఆందోళనను గమనించి అవసరమైన ప్రాజెక్టులను టేకప్ చేయాలని నేను తమద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందలకు కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

7·20 రా· | శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, 1999–2000 సంవత్సరానికి పెద్దతరహా, మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులయొక్క డిమాండ్ ఇది· మరి రూ· 2520,87,79, మంజూరు చేయాలనేది మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు ప్రవేశపెట్టడం జరిగింది· మొత్తం మీద రాష్ట్రంలో సాగు కాగల భూమి 413 లక్షల ఎకరాలు వుండగా ప్రస్తుతం 292 లక్షల ఎకరాలు మాత్రమే సాగు అవుతుందని మంత్రివర్యులు ఒప్పుకున్నారు· అదే రకంగా ఈ సాగు అయ్యే ప్రాంతాలలో 122 లక్షల ఎకరాలు మాత్రమే వివిధ సాగునీటి వనరుల

క్రింద సాగు అవుతున్నది. మిగిలిన భూమి వర్షాధారంమీద ఆధారపడి సాగు అవుతుందనే విషయాన్ని వారు ఈనాటికి ఒప్పుకున్నారు. రాష్ట్రంలో 217 లక్షల ఎకరాలు అంతిమంగా సాగు అయ్యే సామర్థ్యం దశల వారీగా అందిస్తామని వారు వాగ్దానం చేస్తున్నారు. అదే రకంగా పెద్ద తరహా, మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి 1998వ సంవత్సరం జూన్ నాటికి రాష్ట్రంలో 122,41,418 ఎకరాల భూమికి సాగునీటి సౌకర్యం కల్పిస్తామని ఇందులో చెప్పడం జరిగింది. అయితే ఇవాళ ప్రభుత్వానికి మేజర్ ప్రాజెక్టుల మీద ఏ రకంగా చిత్తశుద్ధి వున్నదో అర్థం చేసుకోవాలి. ఎందుకంటే మనం ఒక విషయం తెలుసుకోవాలి. ఏ రకంగా అయితే మనకు బచావత్ అవార్డు ప్రకారంగా 1969 వ సంవత్సరం ఏప్రిల్ 10వ తేదీకు సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎస్. బచావత్ అధ్యక్షతన కృష్ణా, గోదావరి జలాలమీద రెండు వేరు, వేరు ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేశారు. అనాడు కృష్ణా ట్రిబ్యునల్ క్రింద 1973వ సంవత్సరం డిసెంబర్ 24వ తేదీన తొలి రిపోర్టు వచ్చింది. 1976 వ సంవత్సరంలో ట్రిబ్యునల్ అవార్డు అమలులోకి వచ్చింది. అనాడు కృష్ణా జలాలలో 2,600 టి.ఎం.సి.ల నీటితో మన ఆంధ్రప్రదేశ్‌కు కేవలం 800 టి.ఎం.సి.లు అని నిర్ధారణ చేయడం జరిగింది. అదే రకంగా గోదావరి జలాల విషయంలో 1979వ సంవత్సరం బచావత్ విచారణ జరిపే నాటికి ధవళేశ్వరం బ్యారేజ్ ఒక్కటే పూర్తి అయింది. శ్రీరాంసాగర్ నిర్మాణం ప్రారంభదశలో వున్నది. అప్పటికి కూడా ఆంధ్రప్రదేశ్‌కు కేవలం 1480 టి.ఎం.సి.ల నీరు మాత్రమే కేటాయించడం జరిగింది. అయితే 1480 టి.ఎం.సి.ల నీరు కేటాయించినప్పటికి కూడా ఈరోజు వరకు 720 టి.ఎం.సి.ల నీరు మాత్రమే మనం ఉపయోగించుకుంటున్నాము. మరి 760 టి.ఎం.సి.లు నీరు మాత్రం మనం ఉపయోగించుకోవడం లేదు. సముద్రంలో కలిసిపోతున్నది. నిజంగా మనకు ఈ పెండింగ్ ప్రాజెక్టుల ద్వారా కానీ లేకపోతే గతంలో మన అవార్డు ప్రకారంగా మనం నిర్ణయం తీసుకోవడంలో ఏ రకంగా ఈనాడు తెలంగాణా ప్రాంతంలో గోదావరి నది పారుతున్నప్పటికి కూడా ఇక్కడున్న భూములన్నీ కూడా బీడువారి పోతున్నా ప్రభుత్వానికి ఏ మాత్రం చలనం లేదు. ఈ రకంగా తెలంగాణా ప్రాంతం బీడుగా, కరువు కాటకాలతో ఈనాటికి కూడా అభివృద్ధిపరచలేక పోయిన ప్రభుత్వాలు గతంలో కాంగ్రెస్ చేయకపోయినా ఈనాడు తెలుగుదేశ ప్రభుత్వం చేస్తున్నది కూడా అంతే అనిపిస్తున్నది. ఎందుకంటే 1870 లో ఆర్థర్ కాటన్ దొరగారు కృష్ణా బ్యారేజ్ అదే రకంగా గోదావరి బ్యారేజ్ నిర్మాణం చేసిన చరిత్ర మనకు వున్నది. అదే రకంగా 1870వ సంవత్సరంలో సర్ ఆర్థర్ కాటన్ దొర ఇచ్చంపల్లి ప్రాజెక్టు విషయంలో కూడా అక్కడ ఆయకట్టు పెట్టినప్పటికి కూడా ఈ రోజు వరకు కూడా ఆ విషయంలో ఏ మాత్రం చలనం లేదు. అయితే ఇప్పుడు కమ్యూనిస్టు సోదరులు అంటున్నారు అధ్యక్షా. బి-జి-పి. కేంద్రంలో అధికారంలో వున్నది, తెలుగుదేశ ప్రభుత్వం సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నది అంటున్నారు. మరి ఇవాళ పాదయాత్రలు ఎందుకు చేయాలి? డైరెక్టుగా అన్ని క్లియరెన్సులు ఇచ్చి అంతర్ రాష్ట్ర వివాదాలన్నీ కూడా తొలగించాలి. ఆంధ్రా రాష్ట్రానికి జాతీయ ప్రాజెక్టుల క్రింద తుమ్మల నాగేశ్వరరావుగారు కోరిన విధంగా వాటిని కూడా సహకారం చేస్తున్నారు. అక్కడేమో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం తెలుగుదేశం మీద ఆధారపడి వున్నది. అది మేము ఒప్పు కుంటున్నాము. కాదని అనడానికి వీలు లేదు. అయినప్పటికి కూడా కేంద్రంనుంచి క్లియరెన్స్ తీసుకురావడానికి మేము ముందు వున్నాము

మేము తప్పకుండా సహాయం ఇస్తాము· ఎట్టి పరిస్థితులలో కేంద్రంలో జాప్యం జరగకుండా మేము చూస్తాము· కానీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను చేపట్టడానికి ముందుకు వస్తారా అని తమద్వారా అడుగుతున్నాను· అంతర్ రాష్ట్ర వివాదాల విషయంలో ఏరకంగా చెబుతున్నారో మరి కావేరీ నదీ జలాల విషయంలో కర్నాటక, తమిళనాడులలో రావణ కాష్ఠంగా వుండిన దానిని మరి వాజ్‌పేయీ ప్రధానమంత్రి అయిన తరువాత ఏ రకంగా సుఖాంతం చేశారో మనం చూశాము· ఈనాడు అంతర్ రాష్ట్ర వివాదాలకు తావు ఇవ్వకుండా కేంద్రంలో ఉన్న వాజ్‌పేయీగారు ప్రభుత్వం సాగునీరు, అలాగే త్రాగు నీరు విషయంలో తప్పకుండా చేయూతనిస్తుంది· కేంద్ర బడ్జెట్‌లో గ్రామీణ ప్రాంతాలకు 60 శాతం కేటాయించడం జరుగుతోంది· అదే రకంగా మన రాష్ట్రంలో కూడా గ్రామీణ ప్రాంతాలకు 60 శాతం బడ్జెట్‌లో కేటాయించాలని కోరుతున్నప్పటికి కూడా మన కేటాయింపులు ఏ రకంగా వున్నాయో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను· ఈనాడు ఇచ్చంపల్లి ప్రాజెక్టు క్రింద 270 టి·ఎం·సి·ల నీటిని మనం నిల్వ చేసుకోవచ్చు, అదేరకంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు క్రింద 30 టి·ఎం·సి·ల నీటిని నిల్వ చేసికొనవచ్చు, దొమ్మగూడెం ప్రాజక్టు క్రింద 50 టి·ఎం·సి·లు, పోలవరం ప్రాజెక్టు క్రింద 250 టి·ఎం·సి·ల నీరు నిల్వ చేసుకోవచ్చు· ఇవాళ మనం 600 టి·ఎం·సి·ల నీటిని ఉపయోగించుకోడానికి, 50 లక్షల ఎకరాలను పండించుకోడానికి బృహత్ పథకాన్ని రూపొందించుకోవడం జరుగుతోంది· రైతులు కూడా కోరుతున్నారు· ప్రభుత్వం కూడా ఆలోచించాలి· ఇవాళ ఇచ్చిన 413 లక్షల ఎకరాలు సాగుబడిలోకి రావాలి· వందలాది ఎకరాలు సాగుబడిలోకి తేసుకురావాలంటే కానీ పని కాబట్టి అందులో కనీసం 50 లక్షల ఎకరాలను అయినా సాగుబడిలోకి తేసుకురావడానికి గోదావరి జలాలను ఈనాడు సద్వినియోగపరచుకుంటే తప్పకుండా మనం ఆ బీడు భూములను శస్య శ్యామలంగా తీర్చవచ్చు· అలా ప్రయత్నం చేస్తాము· ఈనాడు నాకు ఆశ్చర్యం వేస్తున్నది· పోలవరం క్రింద 250 టి·ఎం·సి·ల నీరు వుంటే ఈనాడు ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారంగా 385 టి·ఎం·సి·ల నీరు అక్కడినుంచి తెచ్చారు· ఆ వివరాలు చెప్పాలని నేను అడుగుతున్నాను· అదేరకంగా ఇచ్చంపల్లి ప్రాజెక్టు క్రింద 200 టి·ఎం·సి·ల నీటిని వాడుకోవలసిన పరిస్థితి ఇంజనీర్సయొక్క రిపోర్టులో వుంటే కేవలం 145 టి·ఎం·సి·ల నీటిని వాడుతామని అంటున్నారు· అదే రకంగా ఎల్లంపల్లి బ్యారేజ్ క్రింద 26·66 టి·ఎం·సి·ల నీటిని ఉపయోగించుకుంటామని అంటున్నారు· 30 టి·ఎం·సి·లు వాడుకోవాలనేది మనకు వున్నది· అయితే పోలవరం ప్రాజెక్టు విషయంలో మేము వ్యతిరేకులం కాదు· కానీ పోలవరం ప్రాజెక్టు క్రింద 250 టి·ఎం·సి·ల నీరు వుంటే ఇక్కడ 380 టి·ఎం·సి·లని ఏ రకంగా లెక్కలు తేసుకువచ్చారో మాకు అర్థం కావడం లేదు· మంత్రివర్యులు సవివరంగా దీనికి జవాబు చెప్పాలి· కానీ తెలంగాణా ప్రాంతానికి ఈనాడు అన్యాయం జరుగుతున్నదనే విషయాన్ని నేను ఘంటాపథంగా చెబుతున్నాను· గతంలో జరిగిన అన్యాయాలే గాకుండా ఈ తెలుగుదేశ ప్రభుత్వం కూడా గతంలో మాదిరిగానే వేస్తున్నదనే దానికి ఇది నిదర్శనం· లోయర్ పెనగంగ విషయంలో కాంగ్రెస్ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు అ నాటి రామ వందారెడ్డిగారు మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని ప్రభుత్వం మరచిపోయింది· 80 శాతం వాళ్ళు ఖర్చు పెట్టాలని, 20 శాతం మనం ఖర్చు పెట్టాలని ఒప్పందం కుదుర్చుకున్నప్పటికి కూడా అంతర్ రాష్ట్ర వివాదం వున్నప్పటికి కూడా దానికి ఏ మాత్రం బడ్జెట్ కేటాయించారని అడుగుతున్నాను· ఒక్క పైసా కూడా కేటాయించకుండా

లక్షల ఎకరాల భూమి బీడు కావడానికి కారణం అయింది. ఆదీలాబాద్ జిల్లాలో చాల చెట్లు, పుట్టలు వున్న చివరి ప్రాంతాలలో కూడా ఒక్క ఎకరానికి కూడా నీరు పారనీయకుండా బేగ్వున్నారు. మరి ఈ పెనుగంగ విషయంలో క్లియరెన్స్ వస్తే సరి చేశారనీ అడుగుతున్నాను. కానీ ఈనాటికి ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద నేరం మోపడం అనేది సమంజసం కాదు. ఈనాడయినా ప్రభుత్వం కళ్లు తెరిచి పెనుగంగ విషయం చేపట్టడానికి ముందుకు రావాలి. అదే విధంగా వెలుగొండ విషయంలో 5.3.96న ఎస్సీకలు వస్తున్నాయి కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఆనాడు శంకుస్థాపన చేశారు. తరువాత ఆ ప్రాజెక్టుకు 24 కోట్ల రూపాయలు గత సంవత్సరం శాంక్షన్ అయింది కూడా ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టకుండా ఉండడంతో అక్కడి రైతులు, న్యాయవాదులు ఆమరణ నిరాహారదీక్ష చేశారు. ప్రకాశం జిల్లా మంత్రివర్యులు ఇక్కడ వుండి వారికి ఒక జి.ఓ. తీసుకువచ్చి చూపించారు. రూ. 137 కోట్లు ఖర్చు పెడుతున్నామని జి.ఓ. చూపించి వాళ్లను ఆమరణ నిరాహారదీక్ష నుంచి లేపారు. కాని బడ్జెట్‌లో మాత్రం నట్టయితే రూ. 10 కోట్లు కూడా ఇవ్వలేదు ఈ రకంగా రూ. 137 కోట్లు వెలుగొండ గురించి ఖర్చు పెడుతున్నామని చెప్పిన ఈ ప్రభుత్వం ఇవాళ బడ్జెట్‌లో ఎందుకు చూపించలేదు. అదే రకంగా ఎస్.ఎల్.బి.సి. విషయంలో నల్గొండ ప్రజలు అందోళన చెందుతున్నారు. ఎస్.ఎల్.బి.సి. క్రింద కూడా ఇంతవరకు ఖర్చు పెట్టి సెప్టెంబరులో నీరు ఇస్తామని చెబుతున్నారు. గత సంవత్సరంలో ఇచ్చిన రూ. 50 కోట్లలో రూ. 18 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. మిగిలా రూ. 32 కోట్లు ఖర్చు పెట్టలేదు కానీ విద్యుత్ బోర్డుకు ఇవ్వాలని చెప్పారు. కానీ విద్యుత్ బోర్డులో ఎకౌంట్ చూసినట్లయితే మేజర్ ఇరిగేషన్ డిపార్టుమెంట్ వాళ్లు రూ. 72 కోట్లు ఇచ్చినట్లు విద్యుత్ బోర్డు దగ్గర లేదు. మరి ఆ డబ్బు ఎక్కడకు పోయింది? ఇవాళ ప్రభుత్వం కేటాయించిన రూ. 25 కోట్లలో వెలుగొండ ప్రాజెక్టుకు ఖర్చు పెడతామని చెప్పి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. అదే రకంగా ఎస్ ఎల్.బి సి. క్రింద రూ. 50 కోట్లు ఇస్తే రూ. 18 కోట్లు ఖర్చు పెట్టి మరి రూ. 32 కోట్లు ఎక్కడకు ట్రాన్స్‌ఫర్ చేశారో చెప్పారు. కేవలం నిర్వహణ బోర్డు వాళ్లకు ఇచ్చామని చెబుతారు. అంటే ఈ రకంగా వేతులు దులుపుకున్నారు. ఏ రకంగా ప్రభుత్వం బాధ్యతాయుతంగా మాట్లాడుతున్నదో మనకు అర్థం కావడం లేదు.

7.30 రా. అదే రకంగా, ప్రాణహిత క్రింద 12 టి.ఎం.సి.ల నీరు, దిగువ సీలేరు క్రింద 10 టి.ఎం.సి.ల నీరు, ఆ విధంగా మొత్తం 51.15 టి.ఎం.సి.ల నీటిని వినియోగించుకోవడానికి 31 మధ్యతరహా పథకాలు రూపొందించడం జరిగిందనీ చెప్పుకొంటున్నారు. కాని ఎంత డబ్బు ఖర్చు పెట్టారనే విషయానికి వచ్చేసరికి, చాలా తక్కువగా ఉంది. ప్రపంచ బ్యాంక్ నుండి డబ్బులు తెచ్చి ఇక్కడ ఖర్చు పెడతామని చెపుతున్నా నమ్మకం లేకుండా పోతున్నది. ఎందుకంటే వీళ్లు విదేశీ విజిన్స్‌లనుండి, అంటే ప్రపంచ బ్యాంక్, ఓ.ఇ.సి.ఎఫ్.ల నుంచి తీసుకొన్న డబ్బుతో కొనసాగిస్తున్న ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసేందుకు 4100 కోట్ల రూపాయలు మీంచని వనరులు సమీకరించుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి, అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయడానికి ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని గట్టిగా చెప్పుకొంటున్నప్పటికి, ఏ ఒక్క ప్రాజెక్టును

పూర్తి చేయలేరు- కేవలం ప్రకటనల వరకే పరిమితం అవుతున్నారు- ప్రపంచ బ్యాంక్ నుండి నిధులు వచ్చినా, వేటిపాయల ప్రాజెక్టుల నిర్మాణంలో వివిధ కారణాల వల్ల జాప్యం జరుగుతున్నది- లక్షలాది ఎకరాలకు నీరు అందిస్తామని ప్రభుత్వం చెపుతున్నప్పటికీ, లక్ష్యాలు మాత్రమే ప్రకటనలకే పరిమితం అవుతున్నది- ఎ-పి--3 ప్రాజెక్టు క్రింద ఎస్-ఆర్-ఎస్-పి- మొదటి దశకు 951 కోట్ల రూ-లు శ్రీశైలం ఎడమ గట్టు కాలువకు 939 కోట్ల రూ-లు ఆర్థిక పునర్నిర్మాణ ప్రాజెక్టు క్రింద 1298 కోట్ల రూ-లు నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు క్రింద 36-66 కోట్ల రూ-లు మొత్తం 3341-68 కోట్ల రూ-లను ప్రపంచ బ్యాంక్ నుండి నిధులు తెచ్చుకోవడం జరిగింది- అయితే ఎస్-ఆర్-ఎస్-పి- ఎస్-ఆర్-బి-సి- రెండింటికి కలిపి 30 కోట్ల రూ-లు కూడ వ్యయం చేయలేదంటే, మరి 3 వేల కోట్ల రూ-ల వరకు ఈ రోజు పద్దకాలు రూపొందించుకొన్నా, 30 కోట్ల రూ-లకు మించి కూడ ఖర్చు పెట్టలేదనే విషయాన్ని మీ దృష్టికి తేసుకొని వస్తున్నాను- ఈ రకంగా ఈ ప్రభుత్వం కాని, గత ప్రభుత్వం కాని చెప్పిన పన్నుల్ని ఏ మాత్రం చేయడం లేదని మనకు తెలిసిపోతున్నది- గత సంవత్సరం సర్వీస్ ఫండ్‌ను కూడ ఈ బడ్జెట్‌లో మాపించి ఖర్చు పెడతామని చెపుతున్నారు- కాని వాస్తవానికి బడ్జెట్ కేటాయింపులు పెంచలేదన్న మాట- ఖర్చు చేశామని చెప్పుకుంటున్నారు కాని అది సత్యదూరం- ఎందుకంటే, ఈనేల 1998వ సం- మార్చి వరకు ఎస్ఆర్ఎపిపి రెండవ దశకు 10 కోట్ల రూ-లు ఎస్ఆర్బిసికి 20 కోట్ల రూ-లు మొత్తం 30 కోట్ల రూ-లు కూడా ఖర్చు చేయలేకపోయింది ఈ ప్రభుత్వం- కాబట్టి ప్రజలు మమ్మే పరిస్థితిలో లేరు---

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బాల్‌రెడ్డిగారు కొందరగా ముగించండి- ఎనిమిది గంటలకు మీమిస్టర్‌గారు రిప్లయ్ ఇవ్వాలి-

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఇకపోతే అధ్యక్షా, పెండింగ్ ప్రాజెక్టుల గురించి ఏ రకంగా ప్రభుత్వాలు అశ్రద్ధ చూపుతున్నాయో చెపుతాను- కేంద్రంలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ రాష్ట్రం నుండి ప్రతినిధులు ఢిల్లీకి వెళ్లి మా పార్టీ బి-జె-పి- వాళ్లు అక్కడ ధర్నా చేయడం జరిగింది- అరెస్టు కూడ అయ్యాం- అయినా కూడ ఆ రోజు నుండి ఈ రోజు వరకు పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో ఎటువంటి చర్యలు తేసుకోవడం లేదు- 1989 నుండి ఇప్పటి వరకు దాదాపు 10 సంవత్సరాలుగా చెపుతూనే ఉన్నాం- పూర్తి చేశామని అంటున్నారు- తెలుగుగంగ ప్రాజెక్టుకు, ఎస్-ఆర్-బి-సి-కి ఏ విధంగా అయితే అవ్యాయం జరుగుతున్నదో, అదే విధంగా వెలిగొండ ప్రాజెక్టుకు కూడ ఈ రోజు అవ్యాయం జరుగుతున్నది- తెలుగు గంగ ప్రాజెక్టు వల్ల రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ప్రారంభించినప్పటికీ, ఈ రోజు వరకు ఏమీ సాధించలేకపోయాం కాని మద్రాసుకు మాత్రం నీళ్లు ఇచ్చాం- 1000 కోట్ల రూ-లు ఖర్చు పెట్టాం- కాని హైదరాబాద్ నీటికి ఒక్క టి-ఎం-సి- వాటిరను కూడ తెచ్చుకోలేకపోయాం- బచావత్ అవార్డు ప్రకారం కృష్ణా నదీ జలాల్లోని 16-5 టి-ఎం-సి-ల నుండి కనీసం 5-5 టి-ఎం-సి-ల నీటిని కూడ ఈ రోజు మనం తసుకోలేకపోయాం- గోదావరి నుండి 10 టి-ఎం-సి-లు ఎల్లంపల్లి నుండి హైదరాబాద్‌కు కనీసం ఒక్క టి-ఎం-సి-ని కూడ

లెస్సించుకోలేక పోయాం· హైదరాబాద్ పట్టణ నీటి ఎద్దడిని శాశ్వతంగా నిర్మూలించడానికి ఏ రకంగా అయితే గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వాలు విఫలం అయ్యాయో, అదే విధంగా కరెంట్ విషయంలో కూడ ఈ ప్రభుత్వం విఫలం అవుతున్నది·

తెలంగాణ ప్రాంతంలో కాని, హైదరాబాద్ సిటీలో కాని ఈవేళ 220 కె·వి· సబ్–స్టేషన్స్ అవసరం ఉన్నా వాటిని నిర్మించడం లేదు· నల్గొండ జిల్లాలో 10 సబ్–స్టేషన్స్ నిర్మాణాలను విజయ ఎలక్ట్రికల్స్ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు ఒక్కటి కూడా పూర్తి చేయలేదని పొద్దునే మనం చర్చించుకున్నాం· అక్కడ లో ఓల్టేజ్ సమస్యతో ట్రాన్స్‌ఫార్మర్స్, మోటార్స్ కాలిపోతున్నాయి· ప్రతి రోజు రైతులు సబ్–స్టేషన్స్ మీద దాడులు చేయడం పికెటింగ్‌లు చేయడం, ధర్నాలు చేస్తున్నారు· అవకాశం వచ్చినపుడల్లా మేము మాట్లాడుతున్నా ఈ ఎలక్ట్రిసిటీ పనులు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు· పోల్స్ స్వయంగా మేమే పెట్టుకొంటాం, తెచ్చుకొంటాం, ఎరక్టు చేసుకొంటామని, శ్రమదానం చేస్తామని ముందుకు వచ్చినా, మీరు మాత్రం అవకాశం కల్పించడం లేదు· ఒకవైపు మీరు జన్మభూమి అని చెప్పి శ్రమదానాన్ని ప్రోత్సహిస్తున్నారు, మరొక వైపు రైతులు పోల్స్ వేసుకోసందుకు ముందుకు వస్తున్నా మీరు చేయనీయడం లేదు· ఈ రోజున వాళ్ళు డబ్బులు కట్టి రెండు సంవత్సరాలు అయినా సబ్–స్టేషన్స్ నిర్మాణం కాలేదు· మరి ఏరకంగా ఎలక్ట్రిసిటీ బోర్డు పనిచేస్తున్నదో అర్థం కావడం లేదు· శంకర్‌పల్లి వద్ద 1000 మెగావాట్ల థర్మల్ పవర్ స్టేషన్ నిర్మిస్తామని చెప్పారు· అయితే అక్కడ ల్యాండ్స్ అక్వయిర్ చేసుకొన్న దానికి ఇంతవరకు డబ్బులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు· ముందు 1000 మె·వా· థర్మల్ స్టేషన్ నిర్మిస్తామని చెప్పినా, దానికి ఇప్పుడు 650 మె·వా·కు కుదించారు· దానిని ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియదు· వేలవరం, ఇన్నంపల్లి దమ్మగూడెం, ఎల్లంపల్లి, ప్రాణహితల ఎద్ద జల సంపద ఉంది కాబట్టి అక్కడ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులను నిర్మించాలి· వాటి గురించి మీ యొక్క రిపోర్టులో ఏమీ లేదు· వరంగల్ జిల్లా, భూపాలపల్లి వద్ద రెండు వేల మె·వా· థర్మల్ స్టేషన్ నిర్మాణం చేసుకొనేందుకు వీలుగా అక్కడ జల సంపద, బొగ్గు సంపద ఉంది· దానికి పెంట్రల్ క్లియరెన్స్ ఉంది· సి·డబ్ల్యు·సి· క్లియరెన్స్ ఉంది· అన్నీ ఉన్నా, దానిని నిర్మాణం చేయడం లేదు· దీనిని నిర్మించినట్లయితే 50 లక్షల ఎకరాలు పండించుకోవడానికి, 1000 కోట్ల రూ·లు ఆదాయం వచ్చే దానికి అవకాశం ఉంటుంది·

తెలంగాణా ప్రాంతంలో సహజసిద్ధమైన ఓడ రేవులు లేవు· కాకినాడ నుండి మంచిర్యాల, మంచిర్యాల నుండి కాకినాడకు ఓడలపైన సరుకుల రవాణా చేసేందుకు పర్ ఆర్డర్ కాటన్ అక్కడ ఉన్న కాలువ నిర్మాణం పూర్తి చేసినట్లయితే, 1000 కోట్ల రూ·లు ఆదాయం వచ్చేది· మత్స్యకారులు చేపలు పట్టుకోవడానికి అవకాశం ఉండేది· వారికి జీవనోపాధి కలిగే అవకాశాం ఉంటుంది· దాని వల్ల ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు కూడ తగ్గుతాయి· కాబట్టి తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నప్పటికీ, చేయలేకపోతున్నారు· గౌ· ముఖ్యమంత్రిగారు ఈనాడు ప్రపంచ బ్యాంక్ నుండి అప్పు తేసుకొని రావడంలో చాలా చాకచక్యంగా అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు· అధికంగా

తేసేకొని వస్తినందుకు అభినందిస్తున్నాను. దాంట్లో తప్పు పట్టడం లేదు. ఈనాడు ట్రాన్స్‌మిషన్స్, డిస్ట్రిబ్యూషన్ రంగాల్ని పటిష్టం చేసుకొనేందుకు 100 మిలియన్ డాలర్లు అంటే సుమారు 430 కోట్ల రూ.లు తెచ్చారు. కాని ఎన్ని రకాల అప్పు తెస్తున్నా, ఏ పిధంగా దానిని సద్వినియోగం చేస్తున్నారో, మనం చూస్తూనే ఉన్నాం. ఎలక్ట్రిసిటీ బోర్డు ఏ రకంగా అవకతవకలకు పాల్పడుతున్నారో చూస్తున్నాం. ఆ అపిసేతిని అరికట్టలేక్ష ప్రభుత్వం ఈవేళ తెచ్చే అప్పుల్ని ఏ రకంగా సద్వినియోగం చేస్తుందో మనం అర్థం చేసుకోవాలి.

7:40 కాబట్టి ఎంత డబ్బు తెచ్చినప్పటికీ నీతి, నిజాయితీలతో ఉంటేనే ముందుకు రా- పోగలుగుతామని, ఆ రకంగా శ్రద్ధతో పని చేయాలని మీదృష్టికి తెస్తున్నాను. ప్రాజెక్టు పనులకు టెండర్లు పెయకుండా అడ్డుపడుతున్నారు. కె.సి.కెనాల్ విషయంలో రూ.34 కోట్లు ముడుపులు ముడితే టెండర్లు వేయకుండా అడ్డు వడ్డారు. ఈరోజు వరకూ కూడా ముందుకు రాలేదు. కె.సి.కెనాల్ టెండర్లు రద్దు చేశారు. ఈ ఉదయం చూశాము, ఒక కాంట్రాక్టరు లెటర్ యిస్తే పనులు ఆపివేస్తున్నారు. నిధులు విడుదల చేయవద్దని లంటే చేయరు. బోగస్ టెండర్లుతో అక్కడకు వచ్చి టెండర్లు వేయకుండా అడ్డుపడితే రద్దు చేస్తారు. మరి అభివృద్ధి సాధించడానికి ఏ రకంగా ముందుకు పోతున్నాము? చెబితే చేస్తారనే ఆశ లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉంది. 30 సంవత్సరాల్నాన దాని మొదటి దశ పూర్తి కాలేదు. కాంగ్రెసు ప్రభుత్వంలో ఆనాడు పి.వి. నరసింహారావు, చెట్టు బీడ్డగా వరద కాల్వలకు శంకుస్థాపన చేస్తే ఈ ప్రభుత్వం మరచిపోయింది. అందువల్ల నల్గొండ, ఖమ్మం, వరంగల్లు, నిజామాబాదు, కరీంనగరు జిల్లాలకు నీరు రావడం లేదు. ఏడ్చినా అంటే కమ్యూనిస్టు వాళ్లు తెలంగాణా ప్రాంతీయతత్వం అంటారు. చిన్న రాష్ట్రాలను తప్ప కుండా మా పార్టీ సమర్థిస్తుంది. అది మా ఎన్నికల ప్రణాళిక. మాకు ఆంధ్రప్రదేశ్‌లో అధికారం లేదు. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒక రిజల్యూషను పాస్ చేస్తాము. తెలంగాణా గురించి మాట్లాడతారంటే, అన్యాయం జరిగి పోతూ వుంటే మేము పాదయాత్రలు చేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో 3 వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం జరిగేలా పాదయాత్రలు చేస్తాము. అధికారంలోకి వస్తే 10 సంవత్సరాలుంటాము. మేము అరచేతిలో స్వర్గం చూపించడం లేదు. పోరాటం చేసి సాధిస్తామనే విశ్వాసం మాకుంది. ఒక విషయం మీదృష్టికి తెస్తున్నాను. ఆనాడు గోదావరి బ్యారేజీ కట్టినపుడు ఆర్థర్ కాటన్ దొరగారు ఆయకట్టు ఎకరానికి నీటి సరఫరా చేయడానికి ఒక పౌండు అనగా రూ.60 మాత్రమే ఖర్చు అవుతుందని అన్నారు. మరి ఈనాడు ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు, ప్రభుత్వం చెప్పేది ఎకరానికి రూ.28 వేలు ఖర్చు అవుతుందని అంటున్నారు. మరి రోజు రోజుకు ధరలు లేబరు ఛార్జీలు పెరుగుతున్నాయనే పరిస్థితి వుంది. సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోతే మరి జన్మలో అవి కావు. ప్రభుత్వం విజన్ 2020 అంటూ చెప్పింది. ప్రపంచబ్యాంకు నుంచి నిధులు తెచ్చి స్వర్ణాంధ్రప్రదేశ్ చేస్తామంటున్నారు. మేము దానికి వ్యతిరేకులం కాము. రాష్ట్రంలో దుర్భిక్షం, పేదరికం, నిరుద్యోగం, లీడువారుతున్న భూములు ఇవన్నీ పరిష్కారం అయితేనే స్వర్ణాంధ్రప్రదేశ్

వుంటుంది. అప్పుడే సస్యాంధ్రప్రదేశ్ అవుతుంది. దానికి సంకల్పం దృఢంగా వుండాలి. చిత్తశుద్ధి ఉండాలి. నీతినిజాయితీ, సేవాభావం వుండాలి. అవి లేకపోతే ప్యాకెట్లు కూడా సక్రమంగా పూర్తి కావు. ప్రతి నోటికి తిండి ప్రతి చేతికి పని యివ్వాలి. నిరుద్యోగసమస్య పరిష్కరించాలంటే ఏదైనా పని కల్పించాలి. ఈనాడు అట్టడుగు వర్గాల వారిని ఉన్నత స్థానానికి తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. మూడు పూటలా తిండి కల్పించలేకపోయినా ఒక పూటైనా తిండి లేనడానికి, రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి వుంది. మహబూబ్‌నగర్ జిల్లా కరువు పీడిత ప్రాంతం. విషయం అంతా ముందుకు వచ్చింది. ఇప్పటికైనా మన వద్ద ఉన్న 2 లక్షల 50 వేల ఎకరాలను సాగు చేయడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రపంచబ్యాంకు నుంచి రూ. 30 కోట్లు తెప్పించి, నెరవేర్చడానికి ముందుకు రావాలి. ఎస్ఎల్బీసికి, మరియు చంద్రబాబునాయుడు గారు పైలగాండకు శంకుస్థాపన చేశారు. 1981లో పొలవరానికి అంజయ్య గారు శంకుస్థాపన చేశారు. శ్రీరాం సాగరు రెండవదశ పూర్తి చేస్తేనే గాని వరంగల్లు, నిజామాబాదు, ఖమ్మం, నల్గొండ జిల్లాలకునీరు అందదు. ప్రత్యేక తెలంగాణా కోసం మేము చేస్తున్న దానిని కమ్యూనిస్టు మిత్రులు అర్థం చేసుకోవాలి. మేము అధికారంలోకి వస్తే రిజల్యూషన్ పాస్ చేస్తామనే విశ్వాసం మాకుంది. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, బాల్‌రెడ్డి గారు మా ప్రభుత్వం వస్తే అది చేస్తాం యిది చేస్తాం అంటున్నారు గాని మొదటిదే చేయలేదు. ఈ ప్రభుత్వం మీద ఎంక్వయిరీ వేయించి - అవినీతికి వెలికితీస్తామని చెప్పారు మొదట్లోనే, కాని చేయలేకపాయారు. మీ ప్రభుత్వం ఏమీ చేయలేదని తేలిపోయింది.

అధ్యక్షా, ఇరిగేషను మంత్రి గారికి ఎక్కువ శ్రమ యివ్వదలచుకోలేదు, మొన్ననే వివరంగా మాట్లాడేను. 1.2 విషయాలు తమ దృష్టికి తెస్తున్నాను. ఇరిగేషనుకు సంబంధించి దాదాపు 760 టిఎంసి నీరు వృధాగా సముద్రంలోకి పోతోంది. ఈ విధంగా గోదావరి, కృష్ణా జాలాల ద్వారా 30 – 40 లక్షల ఎకరాలు సాగు చేయగలిగిన పరిస్థితి వున్నప్పటికీ ప్రభుత్వాల అసమర్థత వల్ల నీరు వృధాగా పోతోంది. ఎన్.టి.రామారావు గారి వాయాములో ఇరిగేషను రంగంలో ఎక్కువగా తీసుకురావడం జరిగింది. అపోజిషను గవర్నమెంటు ఉన్నప్పటికే పోరాడి సాధించి చరిత్రలో సుస్థిరస్థానం పొందిన ఘనత ఎన్.టి.రామారావు గారికి దక్కుతుంది. తెలుగుగంగ, శ్రీరాంసాగరు 2వ దశ, శ్రీశైలం ఎడమ కాలువ, 7 సంవత్సరాలలో దాదాపు 10 లక్షల విద్యుత్ కనెక్షన్లు యిచ్చారు. గ్రామీణ క్రాంతి పథం క్రింద సగం రేటు రైతులు వేసుకుంటే సగం ప్రభుత్వం యిచ్చి ఎన్నో కనెక్షన్లు యిచ్చారు. ఈరోజు మార్చిలోపున 50 వేల కనెక్షన్లు యిస్తామని ప్రభుత్వం వారంటున్నారు. కాని దాని అడ్రసు లేదు.

7·50 మొన్న వారితో ప్రస్తావించడం కూడా జరిగింది· రాయలసీమకు సంబంధించి
ప్రా· అందులో కర్నూలు జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో ముఖ్యంగా గోరగల్లు రిజర్వాయరు శ్రేశ్లెలం కుడికాలువ నీటిని ఉపయోగించుకోడానికే ఉద్దేశించబడింది· దీని గురించి మంత్రిగారు వినాలి· మొన్న కూడా వారం రోజులలో చెబుతానని అన్నారు· గోరగల్లు రిజర్వాయరు ప్రాంతంలోని రైతులు చాలా వెనుకబడివ వున్నారు· దీనిపై ఈరోజు స్పష్టమయిన రిపోర్టు ఇస్తారని ఆశిస్తున్నాను· వంశధార ప్రాజెక్టుకు సంబంధించి నారాయణ వలస దగ్గర తారక రామ ఎత్తిపోతల పథకాలు మొత్తం 12 పథకాలకు జీవో కూడా ఇస్యూ చేశారు· లెఫ్ట్‌మెయిన్ కెనాల్ మీద ఫౌండేషన్ వేశారు· నరసన్నపేట దగ్గర 5, హరిశ్చంద్రాపురం దగ్గర 7 నరసన్నపేట దగ్గర భద్రి, తుమికి, తింగాల వలస దగ్గర ప్రారంభం కావలసి ఉంది· కానీ దానిని నరసన్నపేట దగ్గర చేయడంలేదు· మంత్రిగారు దీనిని నోట్ చేసుకొని ఆ వివరాలను చెప్పవలసిందిగా కోరుతున్నాను·

ప్రధానంగా ప్రవర్ మీద మాట్లాడాలని అనుకొన్నాను· ఈ 1999–2000 సంవత్సరానికి రు·666·27 కోట్ల ఆమోదం కోసం ఈరోజు ఇంధన శాఖ మంత్రి సభముందు ఉంచారు· దీని సామర్థ్యం పెంచడానికి ప్రభుత్వానికి అదేవిధంగా సభ్యులకు కూడా భాధ్యత ఉంది· ఎలలక్ట్రిసిటీ లేకుండా ఏదీ కూడా డెవలప్ కాని పరిస్థితి· ఒక్క మనిషికి తలసరి ఎలక్ట్రిసిటీ వాడకం ఏరకంగా పెరుగుతూ వస్తుందో దానిని బట్టి ఉష్ణ అభివృద్ధి ఆధారపడి వుంటుందని గమనించాలి, ఈ ప్రభుత్వం 2020 విజన్‌గాని, ప్లాటెక్ సిటీగాని, బిజినెస్ స్కూలు గాని వ్యవసాయ రంగం, పరిశ్రమలు, వ్యాపారరంగం గృహ అవసరాలు గానీ ఏదయినగానీ విద్యుత్ లేకుండా ఎదీ జరగదు·· ఇటువంటి విద్యుత్ రంగంలో ప్రభుత్వం అధికలాభాలు మూపిస్తున్నారు· మొన్న మాకు ఇచ్చిన రిపోర్టులో శ్రేశ్లెలం పవర్ ప్రాజెక్టు మునిగిన రిపోర్టుల్లో 223 ఎంతో ఎంతయు పెంచగలిగామని అధికారికంగా లెక్కలు ఇచ్చారు ఇటువైపు చూస్తే విద్యుత్‌బోర్డుకు రు· 17 న్నర కోట్ల నష్టం వచ్చింద ని మరొక రిపోర్టు ఇచ్చారు· దీనిపై చెప్పాను· దాదాపు రు·1600 కోట్ల పరిశ్రమల బకాయిలు ఉన్నాయి వసూలు చేయాలనే, అక్రమ విద్యుత్ కనెక్షన్ల క్రింద రు·200 కోట్ల నష్టం వస్తున్నది దీనిని గురించి ప్రభుత్వం గుర్తించవలెని పరిస్థితిలో వుంది· విద్యుత్ ధార్జలు పెంచినందున రు·900 కోట్ల ఆదాయం వస్తుండగా బకాయిలు లేకుండా నడిపించుకోగలిగే పరిస్థితిలో వుండి కూడా ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నది? విద్యుత్తు పెరుగుతోంది· లెక్కలు ఇస్తున్నారు· మరొకవైపు నష్టాలలో నడుస్తున్నదని చెబుతున్నారు· దీనిని బట్టిమాస్తే ఆపరేషన్ సక్సెస్, బట్ పేషంట్ డెడ్ అనే పరిస్థితిగా మన విద్యుత్ సంస్థ తయారయింది· ఇదివరకు ,విద్యుత్‌రంగంలో వున్న లోపాల మీద చాలా స్పష్టంగా రిపోర్టు ఇవ్వడం జరిగింది· ఈ ప్రైవేటు ,విద్యుత్ ప్రాజెక్టులు విద్యుత్ బోర్డు పాలిట గుదిబండలుగా మారుతున్న విషయం కష్‌ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ బయటపెట్టారు గతంలో జివికె జెగురుపాడు విషయంలో జరిగిన లోపాలను వెలెత్తి చూపించారు; సెక్టర్ పవర్ ప్రాజెక్టు మూలంగా విద్యుత్‌బోర్డు అదనపు భారాన్ని మోస్తున్న విషయం ఈ రిపోర్టులో చెప్పారు; కాకినాడలో నెలకొల్పబడిన ఈ సెక్టర్ పవర్ ప్రాజెక్టుకు,

విద్యుత్ బోర్డుకు మధ్య కుదిరిన ఒప్పందం లోని అవకతవకలను ప్రభుత్వం స్పష్టంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆ రిపోర్టులో ఇచ్చారు. ఈ ప్రాజెక్టును కొనుగోలు చేసేటప్పుడు యూనిట్‌కు ఓ పైసే స్కీకిల్ పిరియడ్‌లో రు.2.20 పైసలు చెప్పి దానిని ఇప్పుడు రు.2.46 పైసలకు మార్చడం జరిగిందనే, 1997 ఫిబ్రవరి 1998 ఏప్రిల్ మధ్యకాలంలో రు.18.5 కోట్ల బోర్డుకు అదనపు భారం పడింది. పిపిఏ ప్రకారం స్పెక్ట్రం పవర్ ప్రాజెక్టు 29 సెప్టెంబరు, 98 లో పూర్తిస్థాయిలో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించవలసి ఉంటే ఈ కంబైన్డ్ స్కీకిల్‌కు 183 రోజుల జాప్యం జరగడం వలన కొన్ని కోట్ల రూపాయలు దాదాపు రు.17.5 కోట్ల భారం పడింది. ఓపెన్ స్కీకిల్‌తో పోలిస్తే కంబయిన్డ్ స్కీకిల్ ఆపరేషన్ మొదలయిన తరువాత విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోతుంది. ఈ జాప్యం వలన కలిగిన నష్టాన్ని విద్యుత్‌బోర్డు సుమారు రు.2.21 కోట్ల పరిహారం వసూలు చేయవలసి ఉంటే 98 సెప్టెంబరు వరకు వసూలు చేయలేదు. ఈ ప్రాజెక్టు 68.5 శాతం కంటె ఎక్కువ పిఎల్ఎఫ్ సాధిస్తే పోత్సాహకం చెల్లించడానికి విద్యుత్‌బోర్డు అంగీకరించడం నేరం. దీని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇది కాక 25.6 శాతం పిఎల్ఎఫ్ సాధించేదానిక రోల్స్‌రాయిస్ కంట్రాక్టరుకు హామీ ఇచ్చి సాధించలేకపోతే పెనాల్టీ ఇవ్వడానికి అంగీకరించిన విషయం అందరికీ తెలిసినదే. థర్మల్ పవర్ విద్యుత్ కేంద్రాలు 90 శాతం సాధిస్తున్న ఈ తరుణంలో మరింత టెక్నాలజీ అభివృద్ధి అవుతున్న ఈ పరిస్థితిలో పూయిల్ ప్రాజెక్టు ఈ స్థాయిలో పనిచేయడం కష్టం కాదు. ఇది ప్రభుత్వం గమనించాలి. వాస్తవ పరిస్థితులకు పొంతనలేని విధంగా 68.5 కు మించిన పిఎల్ఎఫ్ మీద ప్రోత్సాహకాలు చెల్లించడానికి అంగీకరించినందున విద్యుత్‌బోర్డుకు రు.19.5 కోట్ల అదనపు భారం పడిందనేది గమనించాలి. 68.49 సాధించిన బేగురుపాడు ప్రాజెక్టును వదిలిపెట్టి కేవలం 51.3 శాతం పిఎల్ఎఫ్ సాధించిన ఈ స్పెక్ట్రం ప్రాజెక్టుకు అవకాశం కలిగించడం వలన అనుచిత ప్రయోజనాలు కలిగించడం వలన రు.9.50 కోట్ల రూపాయలు వచ్చే అవకాశం కోల్పోవడం జరిగింది. దీనిపై బోర్డు ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేక చాలా అసంబద్ధంగా వుందని వారు చెప్పడమే కాకుండా ఈక్విటీ మీద కూడా ఈ ప్రాజెక్టుకు విద్యుత్‌బోర్డు దాదాపు రు. 5.38 చెల్లించవలసి వచ్చింది. ఈ విధంగా బోర్డుకు కలిగిన నష్టం స్పష్టంగా చెప్పడం జరిగింది. లోపం ఇక్కడ పెట్టుకొని నష్టం వస్తుంది కనుక ప్రైవేటు సంస్థలకు అమ్ముకాము లేక ప్రపంచబ్యాంకు ఆదేశాలు ఇచ్చిందనే పద్ధతిలో ప్రభుత్వం నడవడం జరుగుతోంది. ఇది దురదృష్టకరం ప్రపంచబ్యాంకు అప్పులు ఇస్తే ఇచ్చిన అమలు సక్రమంగా సద్వినియోగం అవుతుంది అనేది లేదు. ఆ నమ్మకం కలిగడం లేదు. రేపు వేల కోట్ల రూపాయల పన్నుల భారం ప్రజల మీద వేస్తే ప్రజలు మిమ్ములను జన్మజన్మలకు క్షమించరు. ఇటువంటి పరిస్థితి ఈ విద్యుత్ బోర్డుకు కలిగింది. ప్రధానంగా విద్యుత్‌బోర్డులో అధికారుల లోపాలను గమనించాల్సిన అవసరం ఉంది. కొన్ని బాగానే పనిచేస్తున్నాయి. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ బాగుంది. అక్కడి అధికారులు, సిబ్బంది చాలా చక్కగా పనిచేస్తున్నారు. అటువంటి వాటిని ప్రోత్సహించాలి గానే, శ్రీశైలం పవర్ ప్రాజెక్టు విషయం చూస్తే మన ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ ల్యాప్‌టాప్ చేతిలో పెట్టుకొని తిరుగుతాను జలాశయం వాటర్ పెరుగుదల, తగ్గుదల అనుక్షణం గమనిస్తూనే

విద్యుత్ బోర్డుకు మధ్య కుదిరిన ఒప్పందం లోని అవకతవకలను ప్రభుత్వం స్పష్టంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆ రిపోర్టులో ఇచ్చారు. ఈ ప్రాజెక్టును కొనుగోలు చేసేటప్పుడు యూనిట్‌కు ఓపెన్ స్కెల్ పిరియడ్‌లో రు.2.20 పైసలు చెప్పి దానిని ఇప్పుడు రు.2.46 పైసలకు మార్చడం జరిగిందనీ, 1997 ఫిబ్రవరి 1998 ఏప్రిల్ మధ్యకాలంలో రు.18.5 కోట్లు బోర్డుకు అదనపు భారం పడింది. పిపిఏ ప్రకారం స్కెల్‌ట్రం పవర్ ప్రాజెక్టు 29 సెప్టెంబరు, 98 లో పూర్తిస్థాయిలో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించవలసి ఉంటే ఈ కంబెన్డ్ సైకిల్‌కు 183 రోజుల జాప్యం జరగడం వలన కొన్ని కోట్ల రూపాయలు దాదాపు రు.17.5 కోట్లు భారం పడింది. ఓపెన్ సైకిల్‌తో పోలిస్తే కంబయిన్డ్ సైకిల్ ఆపరేషన్ మొదలయిన తరువాత విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోతుంది. ఈ జాప్యం వలన కలిగిన నష్టాన్ని విద్యుత్‌బోర్డు సుమారు రు.2.21 కోట్లు పరిహారం వసూలు చేయవలసి ఉంటే 98 సెప్టెంబరు వరకు వసూలు చేయలేదు. ఈ ప్రాజెక్టు 68.5 శాతం కంటె ఎక్కువ పిఎల్ఎఫ్ సాధిస్తే పోత్సాహకం చెల్లించడానికి విద్యుత్‌బోర్డు అంగీకరించడం నేరం. దీని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇది కాక 25.6 శాతం పిఎల్ఎఫ్ సాధించేదానిక రోల్స్‌రాయిస్ కంట్రాక్టరుకు మామీ ఇచ్చి సాధించలేకపోతే పెనాల్టీ ఇవ్వడానికి అంగీకరించిన విషయం అందరికీ తెలిసినదే. థర్మల్ పవర్ విద్యుత్ కేంద్రాలు 90 శాతం సాధిస్తున్న ఈ తరుణంలో మరింత టెక్నాలజీ అభివృద్ధి అవుతున్న ఈ పరిస్థితిలో హూయిల్ ప్రాజెక్టు ఈ స్థాయిలో పనిచేయడం కష్టం కాదు. ఇది ప్రభుత్వం గమనించాలి. వాస్తవ పరిస్థితులకు పొంతనలేని విధంగా 68.5 కు మించిన పిఎల్ఎఫ్ మీద ప్రోత్సాహకాలు చెల్లించడానికి అంగీకరించినందున విద్యుత్‌బోర్డుకు రు.19.5 కోట్లు అదనపు భారం పడిందనేది గమనించాలి. 68.49 సాధించిన జేగురుపాడు ప్రాజెక్టును వదిలిపెట్టి కేవలం 51.3 శాతం పిఎల్ఎఫ్ సాధించిన ఈ స్కెల్‌ట్రం ప్రాజెక్టుకు అవకాశం కలిగించడం వలన అనుచిత ప్రయోజనాలు కలిగించడం వలన రు.9.50 కోట్ల రూపాయలు వచ్చే అవకాశం కోల్పోవడం జరిగింది. దీనిపై బోర్డు ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేక చాలా అసంబద్ధంగా వుందని వారు చెప్పడమే కాకుండా ఈక్విటీ మీద కూడా ఈ ప్రాజెక్టుకు విద్యుత్‌బోర్డు దాదాపు రు. 5.38 చెల్లించవలసి వచ్చింది. ఈ విధంగా బోర్డుకు కలిగిన నష్టం స్పష్టంగా చెప్పడం జరిగింది. లోపం ఇక్కడ పెట్టుకొని నష్టం వస్తుంది కనుక పైవేటు సంస్థలకు అమ్ముతాము లేక ప్రపంచబ్యాంకు ఆదేశాలు ఇచ్చిందనే పద్ధతిలో ప్రభుత్వం నడవడం జరుగుతోంది. ఇది దురదృష్టకరం ప్రపంచబ్యాంకు అప్పులు ఇస్తే ఇచ్చిన అమలు సక్రమంగా సద్వినియోగం అవుతుంది అనేది లేదు. ఆ నమ్మకం కలిగడం లేదు. రేపు వేల కోట్ల రూపాయల పన్నుల భారం ప్రజల మీద వేస్తే ప్రజలు మిమ్ములను జన్మజన్మలకు క్షమించరు. ఇటువంటి పరిస్థితి ఈ విద్యుత్ బోర్డుకు కలిగింది. ప్రధానంగా విద్యుత్‌బోర్డులో అధికారుల లోపాలను గమనించాల్సిన అవసరం ఉంది. కొన్ని బాగానే పనిచేస్తున్నాయి. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ బాగుంది. అక్కడి అధికారులు, సిబ్బంది చాలా చక్కగా పనిచేస్తున్నారు. అటువంటి వాటిని ప్రోత్సహించాలి గానీ, శ్రీశైలం పవర్ ప్రాజెక్టు విషయం చూస్తే మన ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ ల్యాప్‌టాప్ చేతిలో పెట్టుకొని తిరుగుతాను జలాశయం వాటర్ పెరుగుదల, తగ్గుదల అనుక్షణం గమనిస్తూనే

వున్నానని చెప్పిన ముఖ్యమంత్రిగారు వివరిల్లో శ్రీశైలం పవర్ ప్రాజెక్టు మునిగిపోతే ఆ కంప్యూటర్ ఏమయిందో అర్థం కాని పరిస్థితి వుంది· కెటివిసి కాలిపోయింది· విజ్ఞేశ్వరం దెబ్బతింది· మీరు భవిష్యత్తులో ఒక ప్రాజెక్టుగా 2020 విజన్ తయారుచేసిన మీరు ప్రధానరంగమయిన విద్యుత్, ఇరిగేషన్, పరిశ్రమలు అదేవిధంగా ప్రధానమయిన ఇతువంటి విద్యుత్ కేంద్రాలు నిర్లక్ష్యం చేసే వాతావరణం ఎందుకు వచ్చిందనేది గమనించాలి· ప్రధానంగా విద్యుత్‌బోర్డులో నిర్లక్ష్యమెక్కిరి, ప్రభుత్వం యొక్క అలసత్వం ఇక్కడ ప్రధానంగా పనిచేస్తున్నాయనే విషయం ఇక్కడ మీరు గమనించాలి· ఈ 2 ప్రాజెక్టుల వల్ల విద్యుత్‌బోర్డు దాదాపు రు·700 కోట్లు నష్టపోవలసిన పరిస్థితి వచ్చింది· విద్యుత్‌బోర్డు ఏరకంగా అవనీతి, అశ్రిత పక్షపాతంగా పనిచేస్తుంది అనే విషయం స్పష్టంగా ప్రభుత్వానికి చూపిస్తున్నాను·

8·00 రా· ఈ సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను విజయ్ ఎలక్ట్రికల్ సంస్థ నుంచి ఈ ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగింది· దాదాపుగా 20,000 సింగిల్ ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్లనే కొంటే, తెలంగానా ప్రాంతాలలో అయితే పరవాలేదు కాని, ఉత్తర ఆంధ్రలో వాటిని ఉపయోగించడానికి కొన్ని కండిషన్స్ వున్నాయి· 3 ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను ఉపయోగించుకోవలసిన పరిస్థితులో సింగిల్ ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్లను ఉపయోగించాలంటే ఎంత వుంటుంది? ఎందుకంటే దానికి ప్రత్యేకంగా సబ్‌స్టేషన్స్‌ను ఏర్పాటు చేసి ఒక కనెక్షన్ ఇస్తానని తీసుకుంటేనే సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు వినియోగానికి వస్తాయి· అందువల్ల, దాదాపుగా శ్రీ కాకుళం జిల్లాలో 1000 సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేయడం జరిగింది· శ్రీకాకుళం, విజయనగరాలను దృష్టిలో పెట్టుకొని పంపిన ట్రాన్స్‌ఫార్మర్లు ఈనాడు ఎక్కడున్నాయో చూడండి· విజయనగరంలోని నెల్లిమర్ల గొడౌన్‌లో దిక్కూ మొక్కూ లేకుండా పడి వున్నాయి· వ్యాదరాబాదులోని ఎర్రగడ్డ ఏరియాలో గడ్డి, గాదం పెరిగిపోయినవోట అని ఎందుకూ పనికి రాకుండా వున్నాయి·

మిమ్మల్ని అశ్రయించిన వారికి, మీకు అనుకూలమైన వారికి మేలు చేయాలని సంకల్పంతో మీరు శ్రీ కాకుళం జిల్లాకు పంపిన ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో రు·3·00 కోట్ల నష్టం వచ్చింది· ఇవేమో 17 కె·వి· సామర్థ్యం కలిగినవి 3 ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు 100 కె·వి· సామర్థ్యం కలిగినవి· ఒక 3 ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఉపయోగించవలసిన చోట 3 సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను ఉపయోగిస్తున్నాము· 17 కి·వి· సామర్థ్యం కలిగిన సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్ 3 కలిపి రు·79,000· అదే విధంగా 3 ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఖరీదు రు·71·600 అంటే, ఒక్కొక్క దానికి దాదాపు రు·8,000 తేడా వస్తోంది 3ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం 100 కె·వి· అయితే, సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం ఒక్కొక్కటి 17 కె·వి· చొప్పున్న మూటింటికి 51 కె·వి· సామర్థ్యం మాత్రమే కలిగి వుంటుంది· ఈ విధంగా నష్టం ఎంత వస్తుందో ఆలోచించండి· వినియోగానికి పనికిరాని ఏరియాలో, ఆ లైన్ సిస్టమ్ లేని ఏరియాలో ఈ సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఉపయోగించి ఎవరికి నష్టం కలిగించాలని నిర్ణయం తీసుకున్నారు?

3 రోజుల క్రితం వరల్డ్ బ్యాంకు నిధులతో రు. 70.00 కోట్ల వీలువైన 5,000 3 ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను, 10,000 సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను విజయ్ ఎలక్ట్రికల్స్ సంస్థ నుంచి కొనడం జరిగింది. అవి కొనాలి అంటే వార్షిక టర్నోవర్ రు.10.00 కోట్లు వున్నటు వంటి షాపులలోనే కొనాలని రూల్ వుంది. అందువేత వారికి అనుకూలమైన విజయ్ ఎలక్ట్రికల్స్ సంస్థ రమేష్ గారికి మేలు చేయాలని, వారిని కోటీశ్వరులను చేయడం కోసం రైతులకు నష్టం కలిగించే విధంగా ప్రభుత్వం కొనడం జరిగింది. కాగ్ నివేదిక వచ్చిన తరువాత అధికారులు పరుగెడుతున్నారు. ప్రభుత్వం వెంటనే ట్రాన్స్ ఫార్మర్లను గోడౌన్‌లనుంచి తరలించమని వెబితే అవి ఎక్కడకు పంపించాలో అర్థం కాక విద్యుత్ కేంద్రాలకు తరలిస్తున్నారు. వాటిని రైతుల మీద బలవంతంగా రుద్దడానికి ప్రయత్నిస్తున్నారు. రైతు మరోసారి నష్టపోయే పరిస్థితి వచ్చింది.

విద్యుత్ రంగం ఎంతో అభివృద్ధిని సాధించాలని, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కావాలని, విజన్ 2020 కావాలని, వ్యవసాయ రంగం చల్లగా వుంటే రైతులు పచ్చగా వుంటారని భావించవలసిన తరుణంలో వరల్డ్ బ్యాంకు ఆదేశాల మేరకు విద్యుత్‌రంగంలో సంస్కరణలను ప్రభుత్వం తీసుకురావడం జరుగుతుంది. వరల్డ్ బ్యాంకు ఆదేశాలు ఏమిటంటే, రైతులకు సబ్సిడీలు ఇవ్వకూడదు, వారు నిర్ణయించిన మేరకు యూనిట్ రేటు పెంచాలి. రైతుల మీద భారం వేయాలి. మధ్యతరగతి వర్గాల మీద భారం పడాలి. పరిశ్రమలకు రాయితీలు కల్పించాలని, ఇటువంటి అసహజమైన కండిషన్స్‌తో వరల్డ్ బ్యాంకునుంచి కొట్లాది రూపాయలను విద్యుత్‌బోర్డు సంస్కరణల కోసం, అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకురావడం జరుగుతుంది. ఆ నిధులు విద్యుత్ బోర్డుకు ఉపయోగపడకపోగా విజయ్ ఎలక్ట్రికల్ సంస్థల్లాంటి సంస్థలు ఉపయోగించుకుంటుండగా ఆ అప్పుల భారమంతా రైతుల మీద, ప్రజల మీద వేసి, వారు తట్టుకోలేని పరిస్థితులలో కరెంట్ వారికి మేలుగా కాక షాక్‌గా మీగులుతుంది. అదే షాక్ మీకు కూడా తగులుతుందని మనవిచేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.కేశవ్:- అధ్యక్షా, కృషితో నాస్తి దుర్భిక్షం అనే నానుడిని దృష్టిలో వుంచుకుని, వ్యవసాయాన్ని ప్రధాన జీవనాధారంగా రాష్ట్రంలోని అత్యధిక ప్రజానీకం చేసుకుని బ్రతుకున్న విషయం పునమందరనూ గుర్తించిన విషయమే. అపారమైన సహజ వనరులు, జల వనరులు వున్న మన రాష్ట్రంలో సిరి సంపదలతో తులతూగాల్సిన రైతు దయనీయమైన పరిస్థితులలో వున్న పరిస్థితికి కారణం ఏమిటి అనేది ఆలోచించవలసిన అవసరం వుంది. ఎంతో మంది పాలకులు చెప్పినట్టుగా ప్రకృతి కోపమో లేక శాపమో మాత్రం కాదు, గత పాలకుల దృష్టి లోపం. దానితోపాటు వారి నిర్లక్ష్యం వైఖరి, అలసత్వం, పరిపాలనా వైఫల్యం కూడా ప్రధానంగా మనం గుర్తించవలసిన అవసరం వుంది. ఈనాడు రాష్ట్రంలో సాగు కాగల భూమి విస్తీర్ణం గురించి దాదాపు 413 ఎకరాలని తెలియజేయడం జరిగింది. దాంట్లో సాగులో వున్న భూమి విస్తీర్ణం దాదాపు 292 లక్షల ఎకరాలని గుర్తించడం జరిగింది. ఈ 292 లక్షల ఎకరాలలో కేవలం 122 లక్షల ఎకరాలలో మాత్రమే సాగునీటి జల వనరుల ద్వారా సాగులో వున్న విషయం మనం గుర్తించాలి.

సాగునీటికి అవకాశం వున్న భూమిని 217 లక్షల ఎకరాలుగా గుర్తించడం జరిగింది· దీనికి కారణం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేక పోవడంలో ప్రభుత్వ వైఫల్యాలు ఏమిటి అని ఆలోచించవలసిన అవసరం ఉంది· స్వాతంత్ర్యానంతరం దాదాపు 5 దశాబ్దాల పరిపాలన తరువాత ఈ రోజు రైతాంగమే ప్రధానమని చెబుతూ వున్న అన్ని పార్టీల వారు కూడా ఆత్మావలోకనం చేసుకుంటే, అత్యధిక శాతం ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రధాన ప్రతిపక్షంగా వున్న కాంగ్రెస్ పార్టీ వారు మరీ మరీ ఆలోచించుకోవలసిన అవసరం ఉంది· స్వాతంత్ర్యానంతరం వ్యవసాయరంగంలో అయితే మనం సాధించిన ప్రగతిని చూసుక్కూస్తే మొదట 2, 3 దశాబ్దాలలో అవకాశం వున్నా ఆనాటి పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్ల మనం సాధించిన ప్రగతి ఆనాటి పరిస్థితులలో చూస్తే అది నామమాత్రంగానే వుందనే విషయం ఇక్కడ ప్రస్తుతం·

ఈనాటికి శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యామ్ ఆ రోజులలో తీసుకువచ్చామని చెప్పుకుంటున్నామే తప్ప మనం వాటిని పూర్తి చేసుకోడానికి ఎన్ని ప్రణాళికా సంవత్సరాలు పట్టాయో ఆలోచించాలి· దాదాపు 10వ ప్రణాళికను ఏర్పాటుచేసుకుంటున్నాము· ఈనాటికీ కూడా చిట్టచివరి కాల్వలకు నీరు అందించలేని పరిస్థితులలో ఈవాళ చిత్తశుద్ధితో ప్రభుత్వం పనిచేస్తున్నది·

ఆనాడు నెలకొన్న పరిస్థితులలో స్వాతంత్ర్యానికి పూర్వం పరాయి పాలకుడైన సర్ ఆర్థర్ కాటన్‌గారు చేపట్టిన ప్రాజెక్టులను – ముఖ్యంగా గోదావరి డెల్టా ప్రాంతంలో వారు చేపట్టిన ప్రాజెక్టులు చూసినట్లయితే అతి తక్కువ కాలంలోనే వాటిని పూర్తి చేసి అతి ఎక్కువ బెనిఫిట్‌ను రైతాంగానికి ఇచ్చిన పరిస్థితులలో శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యామ్‌ల గురించి సమీక్షించుకోవలసిన అవసరం ఉంది· ఆనాటినుంచి ఈనాటి వరకు ఆలోచించినట్లయితే కేవలం ఆ రెండు ప్రాజెక్టులు రావడం తప్ప డీల్టా వ్యాప్తంగా లేక ప్రాంతాల వ్యాప్తంగా కనీస ప్రణాళికలు లేక, ఇన్‌వేస్టిగేషన్లు లేక పేసుకోలేని పరిస్థితి ఉంది· కేవలం గత 10 సంవత్సరాలుగా మనం ఇరిగేషన్ గురించి డిటెయిల్డ్ ఇన్‌వెస్టిగేషన్లు కాని, రకరకాల ప్రాజెక్టుల గురించి కాని మాట్లాడుకోవడం జరిగింది· అంతకుముందు ఉన్న ప్రభుత్వాలు రైతాంగం గురించి మాట్లాడుతూనే వున్నా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత

8·10 రా· | వ్యవసాయరంగానికి పెద్దపీట వేశాము· దాదాపు 35 శాతం నుండి 45 శాతం వరకు వ్యవసాయానికి, ఇరిగేషన్ శాఖకి ప్రాధాన్యత ఇచ్చామని చెప్పుకొన్నా దీని ద్వారా ఈనాడు సాధించుకొంది ఏమిటన్నది ఆలోచించాల్సి ఉంది· మూడు దశాబ్దాలపాటు వారు మాయ మాటలతో అధికారంలో కొనసాగడం చేశారు· ప్రజానీకం కోసం చిత్తశుద్ధితో వారు పనిచేసిన దాఖలాలు లేవు· ఆనాటి ప్రభుత్వానికి దూరదృష్టి, చిత్తశుద్ధి ఉండి పనిచేసి ఉన్నట్లయితే ఈనాడు మనం ప్రతి నీటి చుక్కా వినియోగించుకొనే పరిస్థితికి చేరుకొనే వారమని మనవిచేస్తున్నాను· సోదరులు ఇంతకుముందు మాట్లాడిన వారు ఇప్పుడు సభలో లేకుండా వెళ్ళారు· 'ప్రతి చేతికీ పని – ప్రతి చేనుకు నీరు' అని చెప్పడం జరిగింది· వచ్చిన సంవత్సర కాలంలో వారు దేశవ్యాప్తముగా సాధించిన పరిస్థితిని ఒక్కసారి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది· అటువంటి వారు ఈ రాష్ట్రములో సాధించిన ప్రగతిని సమీక్షించుకోవాల్సిన

అవసరం ఉంది. ఈనాడు ప్రతి చేతికి పని – ప్రతి చేనుకు నీరు అని ఒక పార్టీ వస్తే మా లాలలు నేతులు త్యాగారనీ, చెపుతూ అరచేతిలో వైకుంఠం చూపిస్తూ కేవలం ఓట్లు దండుకొని రాజకీయ పార్టీలు మభ్యపెడుతూ ముందుకు పోతూ ఉంటే వాస్తవాలను ప్రజలకు చెపుతూ, శ్వేతపత్రాలద్వారా ఆర్థిక పరిస్థితిని ప్రజలకి ఎప్పటికప్పుడు వివరిస్తూ గత ప్రభుత్వాలు చూపిన రంగుల కలలనుండి బయటకొ ఈ ప్రభుత్వం తీసుకువస్తోంది. ఈ ప్రభుత్వం వాస్తవాలను చూపిస్తూ, బాధ్యతలను గుర్తుచేస్తూ వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ హక్కులను కల్పిస్తూ ప్రజలను భాగస్వాములను చేస్తూ ప్రజాస్వామ్య చరిత్రలోనే ప్రజా స్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచే విధంగా ప్రభుత్వం పనిచేస్తోంది. రెండు సంఘాలను, పోటీతరున సంఘాలను ఏర్పాటు చసుకోవడం జరిగింది. ఇది భారతదేశ ప్రజాస్వామ్య చరిత్ర లోనే విప్లవాత్మకం. చారిత్రాత్మకం. ఈ నీడి కీడువ సంఘాల పనితీరుని ఇతర రాష్ట్రాల ప్రజాప్రతినిధులు, అధికారులు సమీక్షించడానికి మన రాష్ట్రం వచ్చి ఈ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని సమీక్షించి వెళుతూ వెళుతూ మీరు చేసినటువంటి పనులు అసమాన్యమనీ, అంటున్నారు. ఇటువంటి పరిస్థితిని చూసి ఓర్వలేక గోడు గోడున నాయకుల నడ్డ విలపిస్తున్న పరిస్థితిని నేడు గమనిస్తున్నాము. మంచిని మంచిగా గుర్తించి ప్రధాన ప్రతిపక్ష పార్టీ తన పాత్రని నిర్వహించాలని కోరుతున్నాను. ఈరోజు డోలాయమాన పరిస్థితుల్లో కమ్యూనిస్టు సోదరులు ఉన్నారు.

(అంతరాయం)

శ్రీ ఎం.ఎ. గఫూర్:– అధ్యక్షా, ఇరిగేషన్ ప్రాజక్టుల గురించి....

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్:– కమ్యూనిస్టులనగానే వారు బాధపడుతున్నారు. దయచేసి పూర్తిగా వినండి. ఈ ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టి ప్రజాస్వామ్య పంథాలో పనిచేస్తుంటే అప్రజా స్వామిక పరిస్థితుల్లో మిత్రులు ఉన్నారని చెపుతున్నాను. ఏదైతే ఓవర్‌సీస్ అనిసెన్స్

(అంతరాయం)

దయచేసి నన్ను చెప్పనీయండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్:– అధ్యక్షా, కేశవ్‌గారు మంచి మిత్రులు. అయన ఏదో అవకాశం దొరికింది కదా అని మాట్లాడడం బాగాలేదు. ప్రాజక్టులపై అయన మాట్లాడు తున్నారు. మాట్లాడమనండి. బెంగాలు గురించి అయన విమర్శించదలచుకొంటే స్టాటిస్టిక్స్ చెపుతూ విమర్శించమనండి. నాకభ్యతంరం లేదు. ఊరికే ఏదో జనరల్‌గా చెప్పనీయకుండా చూడండి.

శ్రీ పి. కేశవ్:– అధ్యక్షా, ప్రాజక్టుల గురించి సభ్యులు చెప్పమంటున్నారు. దేశ కాలమాన పరిస్థితులను చూడాల్సిన అవసరం ఉంది. ప్రధానముగా ప్రపంచ బ్యాంకు నుంచి అప్పులు తెచ్చారనీ, ప్రజలపై అప్పుల భారం మోపుతున్నారనీ ప్రచారం చేస్తున్న ఈ పార్టీలు నేను చెప్పే మాటలు తప్పక వినాలి ఉంది. మూడు వేల కోట్ల రూపాయలు తీసుకువస్తే

అందు వెయ్యి కోట్ల రూపాయలు గ్యాంటుగా సాధించిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉంది- వెయ్యి కోట్ల రూపాయలతో ప్రధానమైన సిటీ రంగాన్ని చేపట్టే అవకాశం ఉన్న విషయం మీరు గుర్తించుకోవడం లేదు ఓ-ఇ-సి-ఎఫ్- వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం కూడా ప్రాజక్టు లకు ఇతర విషయాలకు వాడుకొంది- అక్కడ మాత్రం తప్పులేదు- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఓ-ఇ-సి-ఎఫ్- ఫండ్స్ తెచ్చుకొంటే అది తప్పా? ఇక్కడ ప్రజలపై అప్పుల భారం పడుతోందా? ఇటువంటి వారి ద్వంద వైఖరి మంచిది కాదని తెలియచేస్తున్నాను- ద్వంద వైఖరిని విడనాడండి- మీకు ఉన్న మంచి పేరుతో ముందుకు కొనసాగండి-

(అంతరాయం)

శ్రీమతి ఎన్- లక్ష్మీపార్వతి:- వెస్ట్ బెంగాల్ అప్పులు తచ్చిందని వారు చెపుతున్నారు- అక్కడ ప్రతిపక్షాలు ఇట్లాగే గొడవ చేస్తూ ఉంటాయి- దానిని మర్చిపోవద్దు-

(అంతరాయం)

శ్రీ ఎం-ఎ- గఫూర్:- కేశవ్‌గారు మంచి భాషతో చెపుతారు- నాకు అభ్యంతరం లేదు అప్పు తేవడాన్ని మేము వ్యతిరేకిస్తున్నామని అన్నారు వారు ఉపాధ్యాయం చేసుకొన్నా ఉండాలి లేకపోతే మేము చెప్పింది వినకుండా అయినా ఉండి ఉండాలి- అప్పుతేవడాన్ని మేము ప్రశ్నించలేదు- ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ రిస్ట్రక్చరింగ్ ప్రాజక్టు క్రింద విమర్శిస్తున్నాము ఓ-ఇ-సి-ఎఫ్-ని విమర్శించామని అన్నారు- మేము ఎప్పుడూ విమర్శించలేదు- ప్రాజక్టుల గురించి విమర్శించ లేదు- ఏదో గుడ్డిగా నాలుగు రాళ్ళు వేయడమేమిటి?

శ్రీ పి- కేశవ్:- అధ్యక్షా, ఓ-ఇ-సి-ఎఫ్- వరల్డ్ బ్యాంకు, ఎ-పి-ఇ-ఆర్-పి-, ఎ-పి-ఐ-పి- ఏడ్నెనప్పటికే అది విదేశీ ఋణమే- ఆ రాష్ట్రానికి ఎట్లా వచ్చిందో ఇక్కడా అట్లాగే వచ్చింది- అక్కడ ఎట్లా అయితే రెతాంగానికి ఇచ్చారో ఇక్కడా చేయాలని అనుకుంటున్నారు- ఇంకా మెరుగైన పరిస్థితుల్లో ఎ-పి-ఇ-ఆర్-పి- మనకు వచ్చింది- 1/3 అమౌంట్ గ్యాంటుగా ఇచ్చిన దాఖలాలు ఎక్కడా లేవు- మూడు వేల కోట్ల రూపాయిల్లో వెయ్యి కోట్లు గ్యాంటుగా వస్తే రాష్ట్రి సిధుల్లో ప్రోజెక్టుకానికే, ఇరిగేషన్ ద్వారా కేటాయించుకొనే అవకాశం ఉందని తెలియచేస్తున్నాను- ఏదో ఒక్క సెంటెన్స్ పట్టుకొని వ్యాఖ్యానించడం మంచిది కాదు- ప్రభుత్వాన్ని ఏదో విధంగా విమర్శించాలని పెట్టుకొని ప్లాన్ అలకేషన్ ఒక విధంగా, బడ్జెటు అలకేషన్ ఒక విధంగా, ఎక్స్‌పెండిచర్ ఒక విధంగా ఉన్నాయని ఏదో మాట్లాడుతున్నారు- వారు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది- పంచపాండవులు మంచం కోళ్ళ విషయంలో మూడు మాపించాలనుకొని రెండు మాపించబోయి ఒకటి మాపించినట్లు వారి కాలంలో వారు చెప్పిన మాటలు ఒకటి, వాగ్దానాలు మరొకటి- అని తెలియ చేస్తున్నాను- ప్రాజెక్టుల్లోని 1994-95 నుండి 1999 వరకు ఉన్న గ్యాప్ తీసుకొంటే కేవలం 3 వేల 9 వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసారు- 1998 లో 6 వేల 3 వందల కోట్ల ఖర్చు చేసిన ఘనత ఈ ప్రభుత్వంకి ఉంది- కేవలం నాలుగు సంవత్సరాల కాలంలో 60 శాతం ఎక్కువ నిధులు ఖర్చు చేసిన ఘనత ప్రభుత్వానికి ఉంది- రాబోయే కాలంలో

4100 కోట్లు ఖర్చు చేయాలనే సదుద్దేశంతో ఉంది· ఈ విషయమ్మీద ప్రభుత్వాన్ని అభినందించాల్సి ఉందని తెలియచేస్తున్నాను·

(అంతరాయం)

8·20 రా· Sri Gade Venkata Reddy:- Sir, this is too much. ఈ ఫిగర్స్ నేను దాఖలు చేస్తున్నాను· ఈ పుస్తకంలో మూడి చెప్పండి· ఏదో చెప్పడం, సరి కాదు· అప్పుడు ఏది నిజం? ఏది వాస్తవం? ఏది అవాస్తవం? ఏది సత్యం, అసత్యం అన్నవి తెలుస్తుంది· ఏదో ఊరికే లెక్కలు చెప్పడం బాగా చెప్పారు, మీరు చెప్పారు తనడం కాదు· ఈనాడు···· I am the Government have given figures for the year 1999-2000. They differ with your figures. If you are going to prove that figures quoted by you are correct, then I am prepared to resign. Do not give false information.

శ్రీ పి· కేశవ్:- అధ్యక్షా, నాలుగు గంటలనుంచి 8 గంటల వరకు ఓపికగా నాలుగు గంటలు సేపు కూర్చున్నాము· ఇప్పుడు అవకాశం వచ్చింది· మాట్లాడడం మొదలు పెట్టి నాలుగు నిమిషాలు కూడా కాలేదు, నాలుగుసార్లు అబ్స్ట్రక్షన్స్ వచ్చే, ఏ విధంగా ముందుకు కొనసాగాలి?

(అంతరాయం)

ఈరోజు సంఖ్యాశాస్త్రంలో ప్రాముఖ్యతను···

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రిప్లయ్ మినిస్టరుగారు చెపుతారు·

శ్రీ ఎం·ఎ· గఫూర్:- అధికార పార్టీకి చెందిన వారు ఉదయం ప్రశ్నా సమయంలో కూడా ప్రతిపక్షంకంటే ఎక్కువగా అడిగారు· ఆయనను ప్రశ్నెక్కువ గురించి మీట్ అవ మనండి· గంటలు ఆ విషయంలో మాట్లాడమనండి, మాకు అభ్యంతరం లేదు·

(అంతరాయం)

శ్రీ పి· కేశవ్:- సార్, ఇంటరప్షన్స్‌ను ఆపవలసిన బాధ్యత మీ మీది ఉంది· నేను ఈ రోజు అఫిషియల్ రికార్డులను కోట్ చేస్తున్నాను· Sir, I am sticking to the figures quoted by me.

(అంతరాయం)

ప్రజాప్రతినిధిగా ఈ ప్రభుత్వం చేసినటువంటి మంచి పనులను గూర్చి చెప్పవలసిన బాధ్యతను గుర్తించి, అభినందివవలసిన, ప్రోత్సహించవలసిన బాధ్యత కలిగిన నేను ఇక్కడ వాటిని గూర్చి చెప్పడం జరుగుతోంది· మరొకసారి ఫిగర్స్ చెప్తు తున్నాను· 1990 నుంచి 1994 వరకు దాదాపు 3,900 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం

జరిగింది. 1994 నుంచి 1998 వరకు 6,300 కోట్ల రూపాయల పెట్టుబడులకు ఖర్చు పెట్టడం జరిగిందని, అంటే దాదాపు ఈ ప్రభుత్వం 60 శాతం ఎక్కువ ఖర్చు పెట్టడం జరిగిందని నేను తెలియచేస్తున్నాను. ఇవన్నీ అఫిషియల్ రికార్డులనుంచే కోట్ చేస్తున్నాను తప్ప, ఊహాజనితమైనవి, అలోచనా జనితమైనటువంటివి కాదని మరొకసారి తెలియచేస్తున్నాను. ఈ రోజు ఈ ప్రభుత్వం దేనికి అరనుంగా వరల్డ్ బ్యాంకు ద్వారా రెండు వేల కోట్ల రూపాయలను, ఓ.ఇ.సి. నుంచి, జపాను నుంచి 550 కోట్ల రూపాయలను నాబార్డ్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా దాదాపు 693 కోట్ల రూపాయలను, ఎ.బి.ఐ.బి. ద్వారా 562 కోట్ల రూపాయలను, ఇరిగేషన్ ఫండ్ 307 కోట్ల రూపాయలను, దాదాపు ఇంకా అదనంగా నాలుగు వేల కోట్ల రూపాయలను అంటే మొత్తం 10 వేల కోట్ల రూపాయలను ఈ ఇరిగేషన్ రంగంలో ఖర్చు పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని, ఈ సందర్భంగా నేను ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అంతేకాకుండా హజార్డ్ మిటిగేషన్ ద్వారా కూడా ప్రధానమైన డ్రైన్స్, ముంపుకు గురి అవుతున్న ప్రాంతాలలో డ్రైన్స్ తీయడం, ఇలాగే లింక్ డ్రైన్స్ తీయడం కోసం ఖర్చు పెడుతున్న ఈ ప్రభుత్వాన్ని ఈరోజు నేను ప్రజల తరఫున అభినందిస్తున్నాను. కేవలం ఈ రోజు నేను ఏదో అన్నాని స్పందింపవలసిన అవసరం లేదు. మరి ఈ రోజు గల్ఫ్ నుంచి ఫీల్డ్ వరకు ఈ రాష్ట్ర ప్రభుత్వమే వున్నప్పుడు, మరి ఆ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎన్ని ప్రాజెక్టులను సాధించాయన్న ఆత్మ విమర్శ వేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అంధ్రనుంచి ప్రధాని అయితే ఈ రాష్ట్రానికి ఏదో జరుగుతుందని ఇక్కడనుంచి పంపిస్తే, ఈ రాష్ట్రానికి ఏమీ జరిగిందన్న దానిని గూర్చి మనం సమీక్షించుకోవలసిన అవసరం ఉంది. కేవలం తమ నాయకత్వాన్ని నిలుపుకోవడం కోసమే అధికారంలో వుండటం, అధికారాన్ని నిలుపుకోవడం కోసమే ప్రజల వద్దకు పోవడం లాంటివాటిని, ఆ పార్టీలను, ఆ నాయులను ప్రజలు ఈరోజు స్పష్టంగా గుర్తించారు. ఈ రోజు ప్రజలకు రంగురుద్దాలు పెట్టి పంచరంగుల స్వప్నాలు చూపేటువంటి పార్టీలకు, ప్రభుత్వాలకు, మనుగడ లేదని మనవిచేస్తున్నాను. ఎందుకంటే ఈరోజు పునాది రాళ్లగురించి మాట్లాడుతున్నారు. కేవలం పునాది రాళ్లు వేసి, లేక శంకుస్థాపనలు చేసిన రెండు సంవత్సరాలలో ప్రాజెక్టులు నిర్మించడం పూర్తి కాదు. ఈ విషయాన్ని మనం గుర్తించుకోవాలి. రాష్ట్రంలో ఎప్పుడో ఒకప్పుడు, ఎవరి అవకాశం కొద్ది వారు అందిన వోటిల్లా శంకుస్థాపన చేసేవారు. ఇప్పుడు ఆ శంకుస్థాపనలు ఎక్కడ వున్నాయని వెదుక్కోవడానికి ఒక ప్రత్యేకమైన కమిటీని వేసుకోవలసిన అవసరం ఉందని, నేను ఈ సందర్భంగా తెలియచేస్తూ, మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే 1977 లో శంకుస్థాపన చేసిన వెంగళరాయ సాగర్‌ను ఈరోజు ఈ ప్రభుత్వం చేపట్టి పూర్తి చేసింది. అదేవిధంగా వట్టివాగు, వెయ్యేరు, అండ్ర ప్రాజెక్టులను మాపుకుంటూ పోతే 3 దశాబ్దాలు, రెండు దశాబ్దాలు క్రితం శంకుస్థాపన చేసినటువంటి ప్రాజెక్టులు స్మెతం, ఏనాయకుడు వేశారన్నది కాకుండా, ఏ ప్రజానీకానికి ఎంత అవసరం వుందన్నటువంటి దృష్టితో, చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం పని చేస్తున్నది అనడానికి ఇదీ నిదర్శనము. ఈ ప్రభుత్వం సాధించిన విజయాలలో....

(అంతరాయం)

శ్రీ డి. చినమల్లయ్య:– ఎక్కడా ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు.

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్:– ఈరోజు సోదరులు, పెద్దలు పితాని రెడ్డిగారు మాట్లాడుతూ హెచ్.ఎల్.సి. త్రాగ్వలేదన్నారు. బహుశా కొంచెం దొరవాటు అయిందని నేను కూడా ఊరుకున్నాము. ఇదివరకు పితాని రెడ్డిగారు చెప్పిన విషయాన్ని గురించి చెప్పాను. ఈ రోజు కొంచెం ఓపికతో వినాలని సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాను. కురోజు ఈ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను నేను చెప్పవలసిన అవసరం లేదు. ప్రతి ప్రాంతంలోని ప్రజానీకానికి తెలుసు. ఏ జిల్లాకు చెందిన వారు ఆ జిల్లాలో, ఆంచనాలు వేసుకుని ఒక అభిప్రాయానికి వస్తున్న పరిస్థితులు ఇప్పుడు వున్నాయి. 50 సంవత్సరాలలో జరిగిన ప్రగతి ఎంత? ఈ కొద్ది కాలంలో జరిగినటువంటి పరిస్థితి ఈ ప్రజానీకానికి స్పష్టంగా తెలుసు. ఒక అవగాహన ఏర్పడింది. ఈ పరిస్థితులలో ఈరోజు నీదో మన నాయకులు బాహాటంగా వేదికల మీద విమర్శించవచ్చును అయితే చాలామటుకు చెప్పుతున్న విషయాలు మా వద్ద వున్నాయి. "చేసే చంద్రబాబునాయుడే న్యాయం చేయాలి, లేకపోతే ఇది మావల్ల కాదు" అన్న సంఘటనలు కొల్లలుగా వున్నాయని ఈ రోజు నేను చెపుతున్నాను. విమర్శలు చేయడమే ధ్యేయంగా పెట్టుకునే, విమర్శించుకుంటూపోతే, ఎంతో ముందుకు పోవాలన్న ఉద్దేశ్యంతో కాకుండా పరిశ్రమించడం ద్వారా, పెర్ఫామెన్స్ ద్వారానే ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు నడుస్తున్నదని తెలియచేస్తున్నాను. ఈరోజు ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో నిరంతరాన్వేషి, నిత్య శ్రామికుడు అయినటువంటి ఈ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో వున్నటువంటి ప్రభుత్వానికి ఒక దృక్పథం, ఒక ధ్యేయం, నిర్దుష్టమైన ప్రణాళిక ఉంది, దానిని చేయడానికి కావలసిన విజన్, తపన, సామర్థ్యం పట్టుదల ఈ ప్రభుత్వానికి వున్నాయని తెలియచేస్తున్నాను. ఇరిగేషన్‌రంగం విషయంలో చేపట్టినటువంటి ప్రతి ఒక్క ప్రాజెక్టూ, ప్రతిపనీ ఈ ప్రభుత్వం వాధించి తీరుతుందని తెలియచెస్తున్నాను. ఈ ప్రభుత్వాన్ని ప్రోత్సహించవలసిన అవసరం ఉందనే, అందుకుగాను నేను వారిని అభినందిస్తున్నానని తెలుపుతున్నాను. ఈ ప్రభుత్వం చేపట్టేటటువంటి ప్రముఖ వ్యూహం ఇరిగేషన్‌రంగం. దానిమీదనే ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు ఎన్నయితే వున్నాయో, వాటిని పూర్తి చేసుకోవడానికి కావలసిన పరిస్థితులు, అవసరాలు ఏమిటని గుర్తించి, వాటికే ప్రాధాన్యత ఇవ్వడం, అదే విధంగా టేల్ ఎండ్ ఆయకట్టు ప్రాంతాలకు నీరు లేక సఫర్ అవుతున్నారు. ఆ పరిస్థితులలో నీటిని అందించే పనులు పూర్తి చేసుకోవడానికిగాని, మోడర్నైజేషన్ ద్వారా ఆ గ్యాప్‌ని ఫిల్ప్ చేసుకునే విధంగా ఒక ప్రణాళిక తయారు చేసుకోవడం, అదేవిధంగా సకాలంలో నీటిసరఫరా అందుకునే విధంగా రైతులను భాగస్వాములను చేసి ఈ రోజు నీటితీరువ సంఘాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సంఘాలు నేడు దాదాపు 10 వేలు వున్నాయి. అవి ఈ రాష్ట్రంలో సాధించిన ప్రగతి గురించి మనం చెప్పుకోనక్కరలేదు. ఎందుకంటే ఈరోజు ఈ నీటితీరువ సంఘాల ద్వారా సాధించిన ప్రగతిని అనుభవిస్తున్న రైతాంగానికి, తద్వారా ప్రజావికానికి, దాని గురించి పూర్తిగా తెలుసు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి చూసినట్లయితే, ఇప్పటికే ఈ ప్రభుత్వం ఎస్ ఎఫ్-టి-సి-కి అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది.

దానికిగాను డేట్ కూడా ఫిక్స్ చేసి ప్రభావమ్మెనటువంటి కాలువకు ఎప్పటిలోగా నీరు ఇవ్వాలన్నటువంటి నిర్ణయాన్ని కూడా చేసిన విషయాన్ని మనం గుర్తించాలి. అదే విధంగా ఈ ప్రభుత్వం ఫండ్స్ కోసం, మేడ్ మానేరు డ్యాం కోసం లేక శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువ కోసం అందవాలు చేయడం దానికి సంబంధించినటువంటి అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇవ్వడం గూర్చి ఈ సందర్భంలో ఈ ప్రభుత్వాన్ని తప్పక అభినందించవలసిన అవసరం ఉంది.

3.30 రా- కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలో ఉన్నటువంటి ప్రాజెక్టుల విషయం ముఖ్యంగా అనంతపురం ప్రజలకు జీవనాధారంగా ఉన్నటువంటి టి.బి.హెచ్.ఎల్.సి. పరిస్థితిపై మాట్లాడవలసి వున్నది. ఎప్పుడో 1960 సంవత్సరంలో ఆవిర్భవించినటువంటి కాల్వలు ఈనాటివరకు రిపేర్లకు నోచుకోకుండా కరువు సీమ రైతాంగం కన్నీటి కాల్వలగా వేరుపొందిన పరిస్థితులు ఉన్నాయి. 3 సంవత్సరాలనుంచి చంద్రబాబునాయుడు ప్రభుత్వం నడిపిన తరువాత దాదాపు 50 కోట్ల రూపాయల నాబార్డు నిధుల ద్వారా పనులు చేపట్టడం జరిగింది. ఇప్పటికి దాదాపు 50 శాతం పనులు పూర్తి చేసుకొన్నటువంటి పరిస్థితులు ఉన్నాయి. వీనికి నిధులు కేటాయించడం మోడర్నైజేషన్ చేయడం అన్నది అనంతపురం జిల్లా రైతు జీవన చరిత్రలో మార్పువచ్చినటువంటి ఘట్టం. ప్రభుత్వం మారినా కూడా కరువు సీమ కన్నీటి కాలువల పరిస్థితి మారినటువంటి దాఖలాలు లేవు. ప్రభుత్వం కేటాయించిన 45 కోట్ల రూపాయలతో పెడవల్లి – మద్దిలేరు ప్రాజెక్టు ఈ ప్రభుత్వం వచ్చి తిరిగి పనులు మొదలు పెట్టి 4 పంచవత్సరాలలో పూర్తి చేసుకొని వచ్చే సీజన్‌కి నీరు ఇచ్చే పరిస్థితి ఈ రోజు రాయలసీమ జిల్లాలకు కలగడం అభినందించవలసిన విషయం అని సభకు గుర్తు చేస్తున్నాను. కర్నూలు జిల్లాలో కె.సి. కెనాల్ మోడర్నైజేషన్ కూడా చేపట్టిన విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. పి.ఎ.బి.ఆర్. ఆధారంగా ఉన్న చెరువులు అన్నిటినీ కూడా నీరు నిల్చుచుండే ఘనత ఈ ప్రభుత్వానికి వున్నది. 3 సంవత్సరాలలో అన్నీ చెరువులోనూ పూర్తిస్థాయిలో నీరు ఇచ్చినటువంటి ప్రభుత్వాన్ని అభినందించవోయి ఏదో కుహకమర్మములు చేయడం అనేది ప్రజలు హర్షించరు: అని మీ దృష్టికి తీసుకునివస్తున్నాను. ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం ఫిబ్రవరి 15 వరకు హెచ్.ఎల్.సి. ఆయకట్టు చెరువులకు నీరు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉన్నది. హంద్రీ–నీవా ప్రాజెక్టును కుదింపు చేశారని అన్న విషయాన్ని ప్రచారంలో కాదు ఇది మొదటి ఫేజ్ 2వ ఫేజ్‌లలో చేపట్టడం జరుగుతున్నటు వంటి విషయాన్ని ప్రభుత్వం మరొకసారి స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. కృష్ణా జలాల వివాదం ప్రభుత్వం ఏమైనా ఇబ్బందులు రావడంవల్ల ఆ విధంగా రాయడం జరిగిందేమో తెలియదు కాని తాగు నీరు, సాగు నీరు ప్రాజెక్టును వర్తించడం జరిగింది. ఆల్‌మట్టి డ్యామ్ వివాదం సేవ్యంలో ఈ విధంగా ఇవ్వడం జరిగింది. అయినా రాష్ట్ర ప్రజానీకానికి ఈ సభ ద్వారా తెలియచేయవలసిన అవసరం ఉంది అని చెప్పి తెలియచేస్తున్నాను. హంద్రీ నీవా ఫస్ట్ ఫేజ్ ఏదైతే ఉన్నదో హెచ్.ఎల్.సి. మోపిడి డీప్‌కట్ వద్ద ఎండ్ చేయడం జరుగుతుందని చెప్పారు. కేవలం 7, 8 కిలోమీటర్లు ఎక్సటెండ్ చేయడం మూలానా నీరు అందించే అవకాశం ఉంది. ప్రభుత్వానికి 7, 8 కిలోమీటర్లు పెంచడం పెద్ద విషయం కాదు. కొకుంట్ల వెలుగోడు మధ్య ఉన్న ఈదుల వంక ద్వారా పి.ఎ.బి.ఆర్. జలాలను తీసుకొనిపోయే విధంగా చేపట్టాలని ఈ ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. రాయలసీమకు ప్రాముఖ్యత [illegible] జలాల గురించి మాట్లాడవలసిన అవసరం ఉంది. గత

ప్రభుత్వాల అలసత్వంవల్ల కాని అశ్రద్ధవల్ల కాని 1964 లో పునాది వేసిన ఆల్మట్టి డ్యామ్ పైన ఏమి జరుగుతున్నది రాష్ట్ర ప్రభుత్వం చూడకపోవడం వలన రాష్ట్ర ప్రజానీకానికి దెబ్బతగిలేటటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఈ ప్రభుత్వం చేపట్టినటువంటి చర్యలను గుర్తించవలసిన అవసరం ఉంది. పార్టీలకు అతీతంగా దీనిపైన ఏకాభిప్రాయం వ్యక్తం చేయాల్సినటువంటి అవసరం ఉంది. గోదావరి జలాల ఆధారంగా నిర్మించేటటువంటి పోలవరం, ఇచ్చంపల్లి ప్రాజెక్టులు, సూచనలు కోసం క్యాబినెట్ సబ్ కమిటీని వేసినందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందించవలసిన అవసరం ఉన్నది. ఇరిగేషన్ రంగంలో అనేక లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది. వాటర్ రీఛార్జ్ అవడం మూలానా ఎక్కువ ప్రాంతాలలో వాటర్ బోర్‌వెల్స్ వేసుకొనేటటువంటి అవకాశం ఉంది. అనంతపురం ప్రాంతంలో బోర్లు వేసేటటువంటి అవసరాన్ని గుర్తించి ప్రభుత్వానికి విన్నవించుకొంటున్నాను. పాలేరు, కలెకురి, స్కీమ్స్ సాధ్యామైనంత తొందరలో మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. ఈరోజు విద్యుత్ శాఖనుసరించి రెండు అంశాలు మాట్లాడవలసిన అవసరం వుంది. దేశ వ్యాప్తంగా భారతీయ జాతీయ కాంగ్రెస్ రిఫార్మ్స్ మేమే సాధించామని గొప్పగా చెప్పుకొంటుంటే రాష్ట్రంలో రిఫార్మ్స్ ఇంటర్‌డ్యూస్ చేసినపుడు స్థానికంగా కూడా ప్రతి ఒక్కరు దానిని విమర్శించడం జరిగింది. రిఫార్మ్స్ చేపట్టడం రాష్ట్రానికి చేటు అని వాదించడం జరిగింది. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో చెప్పినటువంటి విషయాలను ఈ సభ ముందుకు తీసుకురావలసిన అవసరం ఉంది. "The Government of Orissa has made for reaching radical reforms in power sector which have earned world wide acclaim." కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ధనిక ప్రపంచ వ్యాప్తంగా క్లిష్టంచబడి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ఇటువంటి రిఫార్మ్స్ చేపడుతున్నామని చెప్పిన కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు రిఫార్మ్స్ చేపడితే మాత్రం ప్రజలకు అనారోగ్యకరం, బాధించడం కోసం చేపడుతున్నారని చెప్పి ద్వంద వైఖరిని అవలంభిస్తున్నారు. ఇది ద్వంద వైఖరికి ఇంతకన్నా నిదర్శనం ఎక్కువ అవసరం లేదు. అవకాశవాదానికి వారు చేపడుతున్నటువంటి ద్వంద్వ వైఖరికి ఇది ప్రస్ఫుటమైన నిదర్శనం. భారతీయ జాతీయ కాంగ్రెస్ చెబుతున్నారా వాళ్ల అనుబంధ సంస్థలలో చెబుతున్నారా వాళ్లు ఇద్దరు ఏకీభవిస్తున్నారు. కేవలం శాసనసభలో ఉన్నటువంటి శాసనసభా పక్షం మాత్రమే ఎక్కువ దురుద్దేశంతో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపడుతున్న ఈ విషయంలో విమర్శిస్తున్నటువంటిది కనిపిస్తుంది తప్ప వారి విధానాలకు వ్యతిరేకం కాదు. ఈ ద్వంద వైఖరిని ప్రజలందరు తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఈరోజు దైనందిన జీవితం కూడా విద్యుత్ సంబంధంతో ముడిపడిపోయింది. వ్యవసాయ అవసరాలకు, గృహావసరాలకు విద్యుత్ లేనిదే ముందుకు పోలేనటువంటి పరిస్థితులు వచ్చాయి. విద్యుత్ బోర్డు 2,400 కోట్ల రూపాయల అప్పుతో తల్లడిల్లి పోతున్న బోర్డును ఆదుకోడానికి అవసరం ఏర్పడింది. ప్రభుత్వం 2,400 క్రోట్లు రూపాయలు ఇచ్చి బోర్డును ఆదుకొంటే ఇరిగేషన్, వెల్ఫేర్ రంగాలు ఫణంపెట్టాయి అనేటటువంటి విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. విద్యుచ్ఛక్తి బోర్డు స్వయంసమృద్ధిగా ఉండవలసిన అవసరం ఉంది. వారికి క్యాస్ సబ్సిడైజేషన్ ద్వారా రైతాంగానికి సబ్సిడీ ఇచ్చి ఆదుకోడానికి

పరిస్థితి మనం క్రియేట్ చేయాలి; తప్పు పూర్తిగా బోర్డు ప్రభుత్వం మీద ఆధారపడేటటువంటి దుస్థితికి దిగజారినటువంటి పరిస్థితులు మనం ఒకసారి చూసుకోవలసిన అవసరం
8·40 | ఉంది· ఈ రోజు ఎలక్ట్రిసిటీ రంగంలో మనం సాధించిన ప్రగతిని చూసి ఇంకా
రా· | చేపట్టాల్సిన పనులను మరువకుండా గుర్తుంచుకోవలసిన అవసరం ఉన్నది· ఈరోజు ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ విషయంలో భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ పొజిషన్‌లో ఉంది· గత ఎండాకాలంలో రైతాంగానికిగాని, గృహావసరాలకుగాని ఏ విధమైన పవర్ కట్ లేకుండా ఈ ప్రభుత్వం ప్రజలను ఆదుకోవాలనే చిత్తశుద్ధితో, తపనతో ఎంతో ఖరీదైనప్పటికీ కూడా ఇతర రాష్ట్రాలనుండి ముఖ్యంగా ఈస్టర్న్ గ్రిడ్‌నుండి ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేసిన విషయం గుర్తుంచుకోవాలి· ఈనాడు వర్షాలు పెరగటం మూలాన, గ్రౌండ్‌వాటర్ రీఛార్జ్ అవటం వలన అంచనాలకు మించి రైతాంగం పంటలను వేసుకుంది· అయినప్పటికీ ప్రభుత్వం భాద్యతలను విస్మరించలేదు· 24 గంటలూ పనిచేసే ప్రత్యేకమైన టువంటి మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటుచేసుకోవటం జరిగింది· వారు ఎట్లా పనిచేస్తున్నారనే దానికి చిన్న ఉదాహరణ ఏమంటే నిన్న సాయంత్రం అనంతపురంలో ప్రాబ్లమ్ ఈరోజు విద్యుత్ మంత్రిగారు నావద్దకు వచ్చి నేను చెప్పిన సమస్యకు పరిష్కారం గుర్తించబడిందని చెప్పారు· కాబట్టి వారు చేస్తున్నటువంటి కష్టాన్ని, పనితీరును గుర్తుంచుకోవలసిన అవసరం ఉన్నది· యావత్ రాంష్ట్రంలోని రైతాంగానికి ప్రభుత్వం తనకున్న పరిధిలో రోజుకు 9 గంటలు కరెంట్ ఇచ్చి వారందరి కష్టనష్టాలను గమనించి ప్రభుత్వం మెసలుతున్న విషయాన్ని గుర్తించిన రైతాంగం ఈ విషయమైన హర్షిస్తున్నారు· ఈ విషయాన్ని ప్రధాన ప్రతిపక్షాలు గుర్తుంచుకోవాలని మనవిచేస్తున్నాను· ప్రకృతి వైపరీత్యాల వలన శ్రీశైలం పవర్ ప్రాజెక్ట్ మునిగిపోయినప్పుడు ప్రపంచంలోనే రికార్డ్ సృష్టించే విధంగా అతి తక్కువ సమయంలో దీనిని పునరుద్ధరించటం జరిగింది· అదనంగా ఇంతవరకు విద్యుత్ ఉత్పత్తి కావటంలేదని అంటున్నారు· నాకు తెలిసినంతవరకు 1714 మెగావాట్స్ ఉత్పత్తి చేసే ప్లాంట్‌లు 1994 లో దేశం మొత్తంలోనే ప్రధమంగా సాధించుకోవటం జరిగింది· ఇదంతా ఈ రాష్ట్ర ప్రజానీక అవసరములకు వినియోగించబడుతోంది, దీనిని మరొకసారి గుర్తుచేసుకోవాలి· ఇరిగేషన్ రంగంలోనైనా, జనరేషన్ రంగంలోనైనా పి·ఎల్·ఎఫ్· తీసుకుంటే రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉంది· డిస్ట్రిబ్యూషన్ విషయానికి వస్తే అందులో కూడా దేశం మొత్తంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందనే విషయాన్ని ఈరోజు సభ దృష్టికి తీసుకువస్తున్నాను· ఈ విధంగా పని చేస్తున్న ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ డిమాండ్‌ను నా సంపూర్ణ మద్ధతును తెలియ చేయాల్సిన అవసరం ఉన్నది· సైన్స్ అండ్ టెక్నాలజీ విషయంలో ప్రభుత్వపరంగా ఈనాడు మనం సాధించిన ప్రగతికి దేశ విదేశాలనుండి వస్తున్న ప్రతినిధులే సాక్ష్యం· పర్యావరణ సరిరక్షన విషయానికి వస్తే జన్మభూమి కార్యక్రమాల ద్వారా మరియు ఇతర కార్యక్రమాల ద్వారా గ్రామస్థాయిల్లో, మారుమూల ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యలేనటువంటి వారు కూడా ఈనాడు పరిసరాల పరిశుభ్రత గురించి, పర్యావరణం గురించి, పచ్చదనం గురించి ఈ రోజు మాట్లాడుకోవటం జరుగుతుందంటే అర్థం చేసుకోవచ్చు· రాష్ట్రంలో వర్షాలు పడుతున్నాయంటే అది కేవలం ప్రకృతి వరంగానే భావించకూడదు, ప్రభుత్వ కృషి కూడా ఇందులో ఉందనేది గమనించాలి· పచ్చదనం పెరిగితే వర్షాలు వస్తాయనేది చిన్నప్పటినుండి

మనం చదువుకుంటున్నాము. ఆ పచ్చదనం పెంచటం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చిన్నచిన్న విద్యార్థులు కూడా గుర్తించారు, పెద్దపెద్ద వారు మాత్రం గుర్తించటం లేదు, గుర్తించాల్సిన అవసరం ఉన్నది. జన్మభూమి ద్వారా అయితేనేమి, ఇతర కార్యక్రమాల ద్వారా అయితేనేమి కాలుష్య నివారణకు సమయాత్మమయ్యారు. మొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు అదనంగా అధికారాలు ఇచ్చారు. కలుషితం వెదజల్లే ఇండస్ట్రియల్ పార్క్స్ ఎక్కడైతే ఉన్నాయో అక్కడ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు ఇచ్చారు. ఇంకా సూయేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు కూడా ఏర్పాటుచేసుకోవటం జరుగుతోంది, హుస్సేన్‌సాగర్‌లో జలాలు పూర్తిగా కలుషితమైనందున దగ్గరలో బోర్లు వేసినప్పటికీ ఈ కలుషితమైన నీరే వస్తుంది. అందువలన వాటిని శుద్ధిచేయుటకు అక్కడ కూడా సూయేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఒకటి ఏర్పాటు చేసుకున్నాము. ప్రతి రాష్ట్రానికి ఆదర్శంగా ఉండే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రవేశపెట్టిన డిమాండ్స్ మేమందరం ఆమోదిస్తూ ఈ సభ కూడా ఏకగ్రీవంగా ఆమోదించాలని హృదయపూర్వకంగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker:- The House is adjourned to meet again on 13.3.99 at 9.00 a.m.

(Then the House adjourned at 8.45 p.m. to meet again at 9.00 a.m. on Saturday, the 13th March, 1999).

8. 1999-2000 సం.నకు. వార్షిక ఆదాయ వ్యయ .. 403
పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన.

అభ్యర్థన నెం. XIV - విజ్ఞాన శాస్త్రం
సాంకేతిక రంగాలు
పర్యావరణం

అభ్యర్థన నెం. XXXVII - నీటిపారుదల

అభ్యర్థన నెం. XXXVIII - చిన్న తరహా నీటి
పారుదల

అభ్యర్థన నెం. XXXIX - విద్యుచ్ఛక్తి
అభివృద్ధి

(కొనసాగింపు)